
'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్య్రానికి అర్థం లేదు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 8.00 | సంపుటి: 16 | సంచిక: 71

SUNDAY Special | ఆదివారం 26-11-2023

SIMULTANEOUSLY PRINTED AT CHENNAI | VIJAYAWADA | BANGALORE | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



మరో విజయంపై భారత్ కన్ను

ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా.. ఇప్పుడు సిరీస్‌లో ఆధిపత్యం చాటేందుకు సిద్ధమైంది. ఆదివారం తిరువనంతపురంలో జరిగే రెండో టి20లో ఆస్ట్రేలియాతో తలపడనుంది. - వివరాలు 12లో



చిన్నారుల్లో బ్రెయిన్ ట్యూమర్లు

నెలలు నిండకుండా పుట్టిన చిన్నారులు బ్రెయిన్ ట్యూమర్ల బారిన పడుతుండటంపై తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. దీనికి సంబంధించిన లక్షణాలు, చికిత్స విధానంపై కథనం. - వివరాలు 11లో



కొచ్చిన్ వర్సిటీలో తొక్కిసలాట

కేరళలోని కొచ్చిన్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో జరిగిన తొక్కిసలాటలో నలుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. వివరాలు 6లో ▸



జర్నలిస్ట్ హత్య కేసులో తీర్పు

2008 నాటి టీవీ జర్నలిస్ట్ సౌమ్యా విశ్వనాథన్ హత్య కేసులో నలుగురు దోషులకు కోర్టు జీవిత ఖైదు విధించింది. వివరాలు 6లో ▸



తుది 'దశ'లో ఆదిత్య ఎల్1

ఇస్రో ప్రయోగించిన ఆదిత్య ఎల్-1 త్వరలోనే దాని ఎల్-1 పాయింట్‌లోకి చేరుకోనుందని ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ వెల్లడించారు. వివరాలు 6లో ▸



ఫైనల్లో సాత్విక్ - చిరాగ్

భారత అగ్రశ్రేణి షట్లర్లు సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ చైనా బ్యాడ్మింటన్ టోర్నీలో టైటిల్ పోరుకు అర్హత సంపాదించింది. వివరాలు 12లో ▸

ఫ్యాక్ట్‌చెక్

రేవులపై 'ఈనాడు' గావుకేకలు

- రేవుల్లో దొంగలు పడ్డారంటూ రామోజీ మరో తప్పుడు కథనం
- గతంలో టెండర్లు దక్కించుకున్న సంస్థ గడువు పూర్తి
- కొత్త ఏజెన్సీలకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆధ్వర్యంలో పారదర్శకంగా టెండర్లు ఖరారు
- వీటితో ఒప్పందాలు జరుగుతున్న దశలో ఈనాడు వికృత రాతలు

10లో

'సోలార్'పై వక్రించిన 'ఈనాడు' కథ

- సోలార్ పవర్ ప్రాజెక్టులపై శుద్ధ అబద్ధాలతో తప్పుడు కథనం
- చంద్రబాబు హయాంలోనే 750 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టులు కట్టబెట్టింది
- వాటి టెండర్లు, ఒప్పందాలన్నీ చేసింది కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీ
- ఇవన్నీ జరిగింది 2018, 2019ల్లో బాబు సీఎంగా ఉన్నప్పుడే
- వీటిలో 250 మెగావాట్ల ప్రాజెక్టు పొందిన ఎస్బీ ఎనర్జీ సెవెన్‌ను టేకోవర్ చేసిన అదానీ.. ఇందులో అదానీకి ప్రత్యేక లబ్ధి ఏమీ లేదు

14లో

పారిశ్రామికోత్సాహం

రూ.2,400 కోట్ల విలువైన యూనిట్లకు త్వరలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

- రూ.550 కోట్లతో నంద్యాలలో జేఎస్‌డబ్ల్యూ సిమెంట్
- ఎంఎస్‌ఎంఈల కోసం రూ.263 కోట్లతో 18 చోట్ల ఐడీ, ఎఫ్ఎఫ్‌సీల అభివృద్ధి
- రూ.402 కోట్లతో 5 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు
- ఇందులో రూ.230 కోట్లతో నెల్లూరులో గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ ఉత్పత్తికి సిద్ధం
- ఇంధన రంగంలో రూ.800 కోట్లతో రెండు యూనిట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన
- సీఎం జగన్ చేతుల మీదుగా ప్రారంభించడానికి ఏర్పాట్లు
- 15 రోజులకు ఒకసారి సమీక్షలు.. వేగంగా అనుమతులు
- వెంటనే కొత్త పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తున్న పారిశ్రామికవేత్తలు



రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి ఊపందుకుంది. ఆర్భాటానికి తావు లేకుండా వేలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ కొత్త పరిశ్రమలు వెలుస్తున్నాయి. అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుండటం, శర వేగంగా అనుమతులు మంజూరవుతుండటంతో పారిశ్రామిక వేత్తలు కొత్త యూనిట్ల ఏర్పాటుకు ముందుకొస్తున్నారు. ఒక్క ఎంఎస్‌ఎంఈల విషయాన్నే తీసుకుంటే రాష్ట్రంలో టీడీపీ సర్కారు దిగిపోయే నాటికి వాటి సంఖ్య 1,93,530 మాత్రమే ఉండగా, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఈ ఏడాది ఆగస్టు నాటికి ఈ సంఖ్య ఏకంగా 5,81,152కు చేరడమే ఇందుకు నిదర్శనం. ఈ లెక్కన కొత్తగా అర కోటి మందికి ఉపాధి లభించడం గమనార్హం.

సాక్షి, అమరావతి: ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు వేగంగా ఉత్పత్తి ప్రారంభించేలా పారిశ్రామికవేత్తలు అడుగులు వేస్తున్నారు. విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలతో పాటు ఇతర ప్రాజెక్టులను వేగంగా అమల్లోకి తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా త్వరలో సుమారు రూ.2,400 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా నిర్మాణ పనులకు భూమి పూజ, వాణిజ్య పరంగా ఉత్పత్తి ప్రారంభించడానికి పరిశ్రమల శాఖ రంగం సిద్ధం చేసింది. పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాలకు చెందిన సుమారు 12కు పైగా ప్రాజెక్టులను

మిగతా 10వ పేజీలో ▶

'తేజస్'లో మోదీ చక్కర్లు



ప్రధాని మోదీ బెంగళూరులో దేశీయంగా తయారైన తేలికపాటి యుద్ధ విమానం 'తేజస్'లో ప్రయాణించారు. 10 నిమిషాల పాటు చక్కర్లు కొట్టారు. - వివరాలు 6లో

నేడు తిరుపతికి ప్రధాని మోదీ

- రేణిగుంట విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతం పలకనున్న సీఎం జగన్
- రేపు తిరుమలలో శ్రీవారిని దర్శించుకోనున్న ప్రధానమంత్రి

సాక్షి, అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం, సోమవారం తిరుపతిలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం ఆయన తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి తిరుమల వెళ్లి.. రాత్రి బస చేస్తారు. 27వ తేదీ ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. అనంతరం తిరుపతికి చేరుకొని.. అక్కడి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరి వెళతారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం సాయంత్రం 5 గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరి రేణిగుంట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడ ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి జగన్ స్వాగతం పలకనున్నారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి తిరిగి తాడేపల్లిలోని తన నివాసానికి సీఎం చేరుకుంటారు. కాగా, ప్రధాని మోదీ, సీఎం జగన్ పర్యటనల నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని మోదీ విమానాశ్రయం నుంచి తిరుమల కొండపైకి చేరుకునే రోడ్డు మార్గం వెంబడి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

మన గిరిజన విద్యార్థులకు అమెరికా పిలుపు

- రెండు ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు ఆహ్వానం
- నానో టెక్నాలజీ సింపోజియం, 'సీఎస్‌డబ్ల్యూ-68'లో పాల్గొనాలని లేఖ

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ గిరిజన విద్యార్థులకు అరుదైన అవకాశం లభించింది. అమెరికాలో వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించనున్న రెండు ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆహ్వానాలు అందాయి. మార్చి 5వ తేదీన వాషింగ్టన్‌లో నానో టెక్నాలజీ సింపోజియం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రతినిధులుగా ఆంధ్రప్రదేశ్ నుంచి పది మంది గిరిజన విద్యార్థులను తీసుకురావాలని ఐక్యరాజ్య సమితి (యూఎన్‌వో) స్పెషల్ స్టేటస్ మెంబర్

మిగతా 14వ పేజీలో ▶

శనివారం కాకినాడ జిల్లా తునిలో జరిగిన సామాజిక సాధికార యాత్ర సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం



సాధికార జన హోరు..

సబ్బవరం, తునిలో సామాజిక సాధికార సభలకు భారీగా తరలివచ్చిన ప్రజలు

- వేలాదిగా యువత బైక్ ర్యాలీలు.. యాత్రలకు బ్రహ్మరథం పట్టిన మహిళలు
- వైఎస్ జగన్ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చేకూరిన లబ్ధిని వివరించిన మంత్రులు
- 'జగనే రావాలి-జగనే కావాలి' నినాదాలతో ప్రతిధ్వనించిన సభా ప్రాంగణాలు
- బడుగులను చంద్రబాబు వంచించిన వైనాన్ని తెలియజేసిన నేతలు

2లో

'సీఎం వైఎస్ జగన్‌తోనే రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల బతుకుల్లో మార్పు వచ్చింది. ఈ వర్గాలను గతంలో ఏ ప్రభుత్వమూ గుర్తించలేదు. ఈ వర్గాలను అక్కున చేర్చుకొని, అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలను నీచంగా చూసి, హేళనగా మాట్లాడిన చంద్రబాబుకు మరోసారి గుణపాఠం చెప్పాలి. చంద్రబాబును శాశ్వతంగా రాజకీయాలకు దూరం చేయాలి' అని మంత్రులు, వైఎస్సార్‌సీపీ నేతలు పిలుపునిచ్చారు.


పవన్ శ్వాస బాబు కోసమే



- చంద్రబాబును అధికారంలో చూడాలన్నదే ఆయన కాంక్ష
- మీ హయాంలో ఒక్క ఫిషింగ్ హార్బర్ జెట్టీ అయినా కట్టారా?
- సీఎం జగన్ సంక్షేమ కార్యక్రమాలతో మత్స్యకారులకు ఎంతో మేలు
- చంద్రబాబు కార్యాలయాలకు వందల కోట్లు దుబారా
- వావి వరుసల్లేకుండా పవన్, చంద్రబాబుల రాజకీయం
- తెలంగాణాలో ఒకలా, ఆంధ్రాలో మరోలా రాజకీయం
- పవన్‌కళ్యాణ్‌పై మాజీమంత్రి పేర్ని నాని ఫైర్

- వివరాలు 3లో

ఇదండీ సంగతి!



సీటు బెల్ట్ చెడిపోయిందంటే ఇంజిన్ చెక్ చేయాలంటావేంటయ్యా!!

కాల్చి పడేసిన సిగరెట్టే బోట్ల దగ్ధానికి కారణం

విశాఖ హార్బర్‌లో అగ్నిప్రమాదం కేసును ఛేదించిన పోలీసులు

- వాసుపల్లి నాని, అతని మామ అల్లిపల్లి సత్యం అరెస్టు
- వారిద్దరూ బాధ్యతా రాహిత్యంతో వ్యవహరించినట్లు వెల్లడి
- వారిద్దరూ మద్యం సేవించారు.. సగం కాలిన సిగరెట్‌ను పక్క బోటులోకి విసిరేశారు
- సిగరెట్ బోటులోని నైలాన్ వలపై పడటంతో మంటలు.. బోట్లలో సిలిండర్లు, డీజిల్ ఉండడంతో వేగంగా మంటలు వ్యాప్తి
- సీసీ కెమెరాల దృశ్యాల ద్వారా నిందితులు పట్టివేత
- విశాఖ నగర సీపీ రవిశంకర్ వెల్లడి



వివరాలు వెల్లడిస్తున్న విశాఖ సీపీ రవిశంకర్

దొండపర్తి (విశాఖ దక్షిణ): ఇద్దరు వ్యక్తుల బాధ్యతా రాహిత్యం, కాల్చి పడేసిన సిగరెట్ విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో భారీ అగ్నిప్రమాదానికి కారణమైంది. 48 బోట్లను దగ్ధం చేసింది. రూ.కోట్ల నష్టాన్ని తెచ్చి పెట్టింది. వారిద్దరూ మద్యం తాగి, సగం కాల్చిన సిగరెట్‌ను బోటులో విసిరేయడం వల్లే అగ్నిప్రమాదం జరిగినట్లు నిర్ధారణైంది. సీసీ కెమెరాల దృశ్యాలు, లోతైన దర్యాప్తు ద్వారా వాసుపల్లి నాని (23) అలియాస్ దొంగ కోళ్లు, అతని మామ

మిగతా 3వ పేజీలో ▶

నిన్న రాజంపేట.. నేడు నెల్లూరు

పచ్చ మూకల డేటా చౌర్యం

- నెల్లూరులో ప్రజల సున్నిత వ్యక్తిగత సమాచారం సేకరిస్తున్న టీడీపీ దొంగల ముఠా
- ఆధార్, ఓటర్ కార్డులు, మొబైల్ నంబర్, ఓటీపీ వివరాల సేకరణ
- ఓటర్ల తనిఖీ పేరుతో బరితెగింపు
- ఇంటింటికీ టీడీపీ మాజీ మంత్రి నారాయణ అనుచరులు
- మహిళలు, యువతుల ఫొటోలను కూడా వదలని వైనం
- ప్రజలు నిలదీయడంతో పరారు
- ఒకరిని చితకబాది పోలీసులకు అప్పగించిన స్థానికులు



వివరాలు సేకరిస్తున్న టీడీపీ కార్యకర్త

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: వచ్చే ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడటమే లక్ష్యంగా ఇప్పటి నుంచే టీడీపీ బరితెగిస్తోంది. 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' పేరుతోనూ, ఓటర్ల జాబితాలో ఓటు ఉందో, లేదో తెలుసుకునే పేరుతోనూ ప్రతి ఇంటికీ వెళ్తున్న టీడీపీ డేటా దొంగల ముఠా ప్రజల సున్నిత వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలిస్తోంది. ఆధార్ కార్డు, ఓటర్ కార్డు వివరాలు, ఓటీపీ వంటి అత్యంత సున్నిత సమాచారాన్ని ఈ ముఠా సేకరిస్తోంది. కొద్ది రోజుల క్రితం అన్నమయ్య జిల్లా రాజంపేటలోనూ ఈ పచ్చ మూకల దండు ప్రజల సున్నిత వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపైన వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. టీడీపీకి చెందిన

మిగతా 3వ పేజీలో ▶

రాజస్తాన్‌లో 68% పోలింగ్



చెదురుమదురు ఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతం

- ఫతేపూర్‌లో రెండు వర్గాల ఘర్షణ.. జవానుకు గాయాలు
- దీగ్ జిల్లా కమన్ గ్రామంలో రాళ్లురువ్విన గుంపు.. 12 రౌండ్ల కాల్పులు
- వచ్చే నెల 3న ఓట్ల లెక్కింపు

- వివరాలు 6లో

ఇవిగో నవరత్నాల వెలుగులు

ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 2019లో ఎన్నికలకు ముందు ప్రకటించిన మేనిఫెస్టోను.. ఎన్నికల్లో గెలిచి, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన క్షణం నుంచే మనసా వాచా ఆచరణలోకి తీసుకురావటం మొదలుపెట్టారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఆడిన మాట తప్పలేదు. ఆరంభించిన ఏ పథకాన్నీ ఆపలేదు. ఫలితంగా రాష్ట్రంలో కోట్లాది మందికి నవరత్న పథకాలు అండగా నిలిచాయి. చిన్నారులు మొదలు పండు ముదుసలి వరకు అందరూ ఆనందంగా జీవించేలా వనరులు సమకూరుతున్నాయి. కనీస అవసరాలైన కూడు, గూడు, ఆరోగ్యానికి ఢోకా లేదనే విషయం ఊరూరా కళ్లకు కడుతోంది. పేదల జీవిత కాల కల అయిన 'సొంతిల్లు' సాకారం కావడంతో కొత్తగా ఊళ్లకు ఊళ్లే వెలుస్తుండటం కనిపిస్తోంది. అక్క చెల్లెమ్మలు సొంత కాళ్లపై నిలబడేలా చేయూత, ఆసరా అండగా నిలుస్తోంది. పేదింటి పిల్లలకు పెద్ద చదువులు.. విదేశీ విశ్వవిద్యాలయాల్లో సైతం చదివేందుకు రాచబాట సిద్ధమైపోయింది. అన్నదాతకు వ్యవసాయం పండుగగా మారింది. వెరసి నవరత్నాల వెలుగులు ప్రతి ఊళ్లోనూ ప్రసరిస్తున్నాయి. సీఎం వైఎస్ జగన్ తపన, తాపత్రయం, ఆకాంక్ష ఫలించిన తీరు లబ్ధిదారుల మాటల్లోనే 'సాక్షి' మీ ముందుకు తెస్తోంది.

మా బాబు మాట్లాడుతున్నాడు..



మాది నంద్యాల జిల్లాలోని దొర్నిపాడు గ్రామం. నా భర్త పేరు రామయ్య. మేము వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాం. మా బాబు జాన్విత్ రెండేళ్ల వయస్సులో శబ్దాలకు స్పందించే వాడు కాదు. ఎంత చప్పుడు చేసినా వాడిలో చలనం ఉండేది కాదు. మా పరిస్థితి చూసి, ఇరుగు పొరుగు వారు కూడా మాకు సాయంగా బాబును వివిధ రకాలుగా శబ్దాలు చేస్తూ పరీక్షించేవారు. అయినా అలానే ఉండిపోయేవాడు. ఒక రోజు ఆళ్లగడ్డ ఆస్పత్రిలో చూపించాము. అక్కడి వైద్యులు బాబుకు వైద్య పరీక్షలు చేశారు. వినికిడి లోపం ఉందని నిర్ధారించారు. వినికిడి కోసం మందులు వాడుతూనే స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాం. అక్కడి ఉపాధ్యాయులకు జాన్విత్ పరిస్థితి గురించి వివరించాము. దీంతో వాళ్లు ప్రత్యేక శ్రద్ధతో పాఠాలు బోధించేవారు. అయినా అబ్బాయి చదువులో వెనుకబడ్డాడు. బాబు భవిష్యత్తు ఏమిటా అని దిగులు పడేవాళ్లం. మా అదృష్టం కొద్దీ మా ఊరిలో ఒక స్వచ్ఛంద సంస్థ ఉచిత వైద్య శిబిరం పెట్టింది. అక్కడికి అబ్బాయిని తీసుకువెళ్లాం. పరీక్షించిన ఒక ప్రభుత్వ వైద్యుడు.. బాబుకు సరైన చికిత్స అందించి ఆపరేషన్ చేస్తే వినడంతో పాటు మాట్లాడే అవకాశం ఉందన్నారు. ఆ వైద్యుడి మాటలు మాలో ఆశలు రేపాయి. ఆరోగ్య శ్రీ ద్వారా ఆపరేషన్ కూడా ఉచితంగా చేస్తారని సలహా ఇచ్చారు. దీంతో ఒక రోజు నంద్యాల పట్టణంలో మధుమణి ఆస్పత్రిలో సంప్రదించాం. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.12 లక్షల ఖర్చు అయ్యే కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్ ఉచితంగా చేశారు. బాబుకు ఇప్పుడు వినిపిస్తోంది. ఆడియో థెరపీ ద్వారా మాటలు వచ్చేందుకు వైద్యులు కృషి చేశారు. మాటలూ వచ్చాయి. జాన్విత్‌కు ఇప్పుడు తొమ్మిదేళ్లు. నాలుగో తరగతి చదువుతున్నాడు. బడిలో పాఠాలు వీడియో క్లాసెస్ ద్వారా బోధిస్తుండడంతో ఇంతకు ముందు కంటే బాగా అర్థం అవుతున్నాయని చెబుతున్నాడు. ఇపుడు బాబు భవిష్యత్తు గురించి మాకు ఎటువంటి బెంగ లేదు.

– రాయపాటి పద్మ, దొర్నిపాడు, నంద్యాల జిల్లా
(ఎం.హరిహరసాగర్, విలేకరి, నంద్యాల టౌన్)

నా ఆస్ట్రేలియా కల సాకారం



మాది శ్రీకాకుళం జిల్లా పొందూరు గ్రామం. విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనేది నా కోరిక. భవిష్యత్‌లో ఉన్నతంగా ఎదగాలని, తల్లిదండ్రులను చక్కగా చూసుకోవాలని, మంచిగా స్థిరపడాలనేది నా ధ్యేయం. నేను పదో తరగతి వరకు పొందూరులోని ప్రైవేటు పాఠశాలలో, ఇంటర్, డిగ్రీ విశాఖలో చదివాను. కరోనా సమయంలో విదేశాల్లో చదివేందుకు అవసరమైన సబ్జెక్టుల్లో ఇంటి వద్దే ప్రిపేర్ అయ్యాను. విదేశాల్లో ఉన్న ఉత్తమ కోర్సులు చదివేందుకు అవసరమైన పరీక్షలు పాసయ్యాను. నేను ఎంచుకున్నట్టే ఆస్ట్రేలియాలో మోనష్ యూనివర్సిటీలో సీటు వచ్చింది. సుమారు రూ.60 లక్షల ఫీజులో 8 లక్షలు తగ్గించారు. మిగిలిన రూ.52 లక్షలు ఎలా చెల్లించాలో తెలియక అయోమయంలో పడిపోయాను. ఆ డబ్బు సమకూర్చాలని నాన్నకు చెప్పలేకపోయాను. ఆస్ట్రేలియాలో చదివించే స్థోమత నాన్నకు లేదు. మా నాన్న గురుగుబెల్లి శ్యామలరావు పొందూరులోని వైఎస్సార్ క్రాంతి పథంలో ఎంఎస్‌సీసీగా పనిచేస్తున్నారు. ఆయనకు వచ్చే జీతం కుటుంబం గడిచేందుకు మాత్రమే సరిపోతుంది. దీంతో దిక్కు తోచ లేదు. సీఎం ఆదుకుంటారనే నమ్మకంతో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నాను. జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం కింద రూ.51,92,106 మంజూరు చేశారు. దీంతో నా గోల్ రీచ్ అవుతానన్న నమ్మకం ఏర్పడింది. 2023 జూలై 10న ఆస్ట్రేలియా వెళ్లాను. జగనన్న మంచి మనసు వల్ల నేను ఇవాళ ఆస్ట్రేలియాలోని మోనష్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ డేటా సైన్స్ చదువుతున్నాను. మొదటి సెమిస్టర్ పూర్తయ్యింది.

– గురుగుబెల్లి వంశీ,
మోనిష్ యూనివర్సిటీ, ఆస్ట్రేలియా
(పాయక మధుసూదనరావు, విలేకరి, పొందూరు)

ఇప్పుడు అప్పుల తిప్పల్లేవు



మాది కర్నూలు జిల్లా తుగ్గలి మండలం పెండేకల్ గ్రామం. ఎనిమిది ఎకరాల భూమి ఉంది. ఏటా పంట పెట్టుబడి కోసం మా దగ్గర డబ్బులు ఉండేవి కాదు. అప్పుల కోసం కాళ్లరిగేలా తిరిగేవాళ్లం. ఒక్కోసారి అప్పు పుట్టేది కాదు. ఈ పరిస్థితుల్లో ఇటు వ్యవసాయం వదులుకోలేక అటు పెట్టుబడులు పెట్టుకోలేక మానసికంగా కుంగిపోయేవాళ్లం. అప్పు చేసి, పెట్టుబడులు పెట్టినా పంట చేతికందుతుందన్న గ్యారెంటీ లేదు. ప్రకృతి కన్నెర్ర చేస్తే ఇక అంతేసంగతులు. తుపానులు వచ్చినా, వర్షాభావ పరిస్థితులు ఏర్పడినా పెట్టుబడులు, శ్రమ మట్టిలో కలిసిపోయేవి. అప్పులకు వడ్డీలు పెరిగిపోయేవి. అప్పు తీర్చలేక వడ్డీ వ్యాపారుల వద్ద మాట పడేవాళ్లం. మళ్లీ ఆ పొలాన్ని పంటసాగు చేసే స్థితికి తీసుకురావాలంటే, అదనపు పెట్టుబడులు పెట్టాల్సి వచ్చేది. పరిస్థితి పుండు మీద కారం చల్లినట్టు తయారయ్యేది. కళ్లలోంచి నీరు వచ్చేది. మా బాధ ఆ దేవుడికే తెలుసు. సీఎం వైఎస్ జగన్ పుణ్యాన ఇప్పుడు ఆ బాధ తప్పింది. ఊర్లో అప్పులు తీర్చలేదన్న అవమానాలు లేవు. గొప్ప రైతుగా తలెత్తుకొని జీవిస్తున్నాను. ఖరీఫ్, రబీ సాగు మొదలెట్టే సమయానికి వైఎస్సార్ రైతు భరోసా కింద ఆర్థిక సాయం అందుతోంది. ఇప్పుడు ఎంతో ఆనందంతో ఆముదం, కంది, సజ్జ వంటి పంటలు సాగు చేస్తున్నాము. గతంలో బ్యాంకులు కూడా పంట రుణాలు సకాలంలో ఇచ్చేవి కావు. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. ప్రభుత్వం ఏటా ఇచ్చే రూ.13,500 పెట్టుబడులకు బాగా ఉపయోగపడుతున్నాయి. వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా కింద కూడా పరిహారం లభిస్తోంది. నాలుగేళ్లుగా అప్పుల బాధలే లేవు. పైగా రైతు భరోసా కేంద్రాల వల్ల ఎప్పటికప్పుడు విలువైన సలహాలు, సూచనలు అందుతున్నాయి.

– వన్నూరప్ప, పెండేకల్, కర్నూలు జిల్లా
(గవిని శ్రీనివాసులు, విలేకరి, కర్నూలు అగ్రికల్చర్)

శ్రీసిటీలోని బ్లూస్టార్‌కు ఐజీబీసీ గోల్డ్ రేటింగ్ అవార్డు


సర్టిఫికెట్ అందుకుంటున్న బ్లూ స్టార్ పరిశ్రమ ప్రతినిధులు నవీన్, సంతోష్ దామోదరన్

వరదయ్యపాళెం(తిరుపతి జిల్లా): కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఇండస్ట్రీ (సీఐఐ), ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ), తమిళనాడు ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్-2023 (జీబీసీ-23) సదస్సు ఇటీవల చెన్నైలో జరిగింది. ఈ సదస్సులో శ్రీసిటీలోని బ్లూ స్టార్ ప్లాంట్ ఉత్తమ పర్యావరణ అనుకూల స్మార్ట్ డిజైన్ ఉత్పత్తి కేంద్రంగా ఎంపికై, ఐజీబీసీ గోల్డ్ రేటింగ్ సాధించింది. దీనిపై శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి బ్లూ స్టార్ బృందానికి అభినందనలు తెలిపారు. సుస్థిరతా చర్యలను మరింత మమ్మురం చేయడం ద్వారా శ్రీసిటీ భవిష్యత్తులో పారిశ్రామిక ప్రకృతి సంరక్షణకు సంబంధించి ఉత్తమ అభ్యసన మోడల్‌గా నిలుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీసిటీ జీఎం (పర్యావరణం) డాక్టర్ పి. వెంకటేశ్వరన్ మాట్లాడుతూ.. ప్రముఖ వ్యాపార కేంద్రంగా పురోగతి సాధిస్తున్న క్రమంలో సమగ్రవృద్ధి, కార్పొరేట్ కార్యాచరణ, పర్యావరణ పరిరక్షణ తదితర కార్యక్రమాలకు శ్రీసిటీ ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు.

సబ్బవరం.. బడుగు జనసంద్రం

- సామాజిక సాధికార యాత్రకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలు
- వందలాది బైక్‌లతో యువత ర్యాలీ
- సామాజిక నినాదంతో హోరెత్తిన యాత్ర
- 'జై జగన్' నినాదాలతో ప్రతిధ్వనించిన సభా ప్రాంగణం


అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం సామాజిక సాధికార సభకు తరలివచ్చిన అశేష జనవాహినిలో ఓ భాగం

సాక్షి, అనకాపల్లి: పెందుర్తి నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు శనివారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర జన సునామీని తలపించింది. పెందుర్తి మండలం వేపగుంట జంక్షన్‌లోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం ప్రారంభమైన ర్యాలీ సబ్బవరం మండలం మూడు రోడ్ల జంక్షన్‌లో బహిరంగ సభాస్థలి వరకూ భారీ ఎత్తున సాగింది. వేలాది ప్రజలు కడలిలా బస్సు యాత్రలో పాల్గొన్నారు. వందలాది బైక్‌లతో యువత ర్యాలీ చేశారు. యాత్ర ఆద్యంతం సామాజిక నినాదాన్ని హోరెత్తించారు. పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రూ.8 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రయోగశాల భవనాన్ని వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, మంత్రి అమర్‌నాథ్, ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ప్రారంభించారు. అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు ప్రసంగించారు. రాష్ట్రంలోని అణగారిన వర్గాలను సీఎం వైఎస్ జగన్ ఏ విధంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారో నేతలు వివరించినప్పుడు ప్రజలు 'జై జగన్' అంటూ పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసమే పనిచేస్తున్న సీఎం జగన్: స్పీకర్ సీతారాం


సభలో మాట్లాడుతున్న శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం

సామాజిక సాధికార సభలో స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిరంతరం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పని చేస్తున్నారని చెప్పారు. అంబేడ్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక సాధికారిత సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వంలో అమలవుతోందని తెలిపారు. సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో 139 కులాలను గుర్తించి, 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, వాటికి చైర్మన్లు, 700 మంది డైరెక్టర్లను నియమించారన్నారు. ఆటో డ్రైవర్‌గా పనిచేసిన దళితుడైన నందిగం సురేష్‌ను పార్లమెంట్‌కు, నలుగురు బీసీలను రాజ్యసభకు పంపించారన్నారు. అభివృద్ధి జరగలేదని దుష్ప్రచారం చేస్తున్న వారికి రాష్ట్రంలో రూ.2.30 లక్షల కోట్ల సంక్షేమం కనబడలేదా అని ప్రశ్నించారు. చిరిగిన నిక్కరు, చిరిగిన పుస్తకాలతో పెచ్చులూడిన భవనాల్లో చదువుకునే పేద పిల్లలకు ఉచితంగా కార్పొరేట్ తరహా విద్య అందించడం, ఇంగ్లిష్ మీడియంలో బోధించడం అభివృద్ధి కాదా అని నిలదీశారు. ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలు సైతం విశాఖలో పెట్టుబడులు పెట్టడం, తీరప్రాంత అభివృద్ధితో పాటు నూతన పోర్టులు, హార్బర్ల నిర్మాణం అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ఈ నాలుగున్నరేళ్లలో మీ కుటుంబాల్లో ఆనందాన్ని నింపిన సీఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లోనూ మద్దతివ్వాలని పిలుపునిచ్చారు. సామాజిక సాధికార యాత్రకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలు తండోపతండాలుగా వస్తుంటే ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. ఈ యాత్ర గురించి పొరుగు రాష్ట్రాల్లోనూ చర్చ జరుగుతోందని తెలిపారు.

జనమే జగన్ బలం: డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్ అని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు నాలుగు ఉపముఖ్యమంత్రి పదవులు కల్పించి అక్కున చేర్చుకున్నారన్నారు. జనమే జగన్ బలమని, ఈ సైన్యం వైఎస్సార్‌సీపీ విజయసారథులని అన్నారు.

జగనన్న పాలనలో సామాజిక న్యాయం: ఎంపీ సురేష్

రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలు బాగుంటేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని నమ్మిన సీఎం వైఎస్ జగన్ రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో సామాజిక న్యాయం చేశారని ఎంపీ నందిగం సురేష్ చెప్పారు. ఇది పెత్తందార్ల రాజ్యం కాదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల రాజ్యమని చూపించారన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మన ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు ఐక్యరాజ్య సమితిలో మాట్లాడటం ఓ విప్లవమని, సాధికారతకు నిదర్శనమని అన్నారు.

పెందుర్తిలో రూ.2,162 కోట్లతో సంక్షేమం: ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో పెందుర్తి నియోజకవర్గంలో సంక్షేమ పథకాలకు రూ.2,162 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. జెడ్పీ చైర్పర్సన్ సుభద్ర, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పాల్గొన్నారు.



కాకినాడ జిల్లా తుని సామాజిక సాధికార సభలో మాట్లాడుతున్న మంత్రి సీదిరి, సభకు పోటెత్తిన అశేష జన సందోహంలో ఓ భాగం

తునిలో జనహోరు

- ఘనంగా సామాజిక సాధికార బస్సు యాత్ర
- భారీగా తరలివచ్చిన ప్రజానీకం
- బైక్‌లతో ర్యాలీ చేసిన మహిళలు
- సభలో 'జగనే రావాలి – జగనే కావాలి' అంటూ ప్రజల నినాదాలు

సాక్షి ప్రతినిధి, కాకినాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండతో సాధికారత సాధించిన బడుగు, బలహీన వర్గాల ప్రజలు శనివారం కాకినాడ జిల్లా తునిలో విజయయాత్ర చేశారు. నియోజకవర్గం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహించాయి. పరిసర ప్రాంత గ్రామాలన్నీ తుని బాటపట్టాయి. కొట్టాం సెంటర్ వద్ద ప్రారంభమైన యాత్రకు దారిపొడవునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళల బైక్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆర్టీసీ కాంప్లెక్స్, శ్రీనివాససెంటర్, రైల్వే ఓవర్ బ్రిడ్జి, సినిమా రోడ్డు, శాంతినగర్ మీదుగా రాజా కళాశాల మైదానం వరకు భారీ ర్యాలీ జరిగింది. అనంతరం తుని ఎమ్మెల్యే, మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో రాజా కళాశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో వేలాదిగా ప్రజలు తరలి వచ్చారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సీఎం వైఎస్ జగన్ చేస్తున్న మేలు, సాధికారతకు చేస్తున్న కృషిని నేతలు వివరించారు. సభ ఆద్యంతం 'జగనే రావాలి – జగనే కావాలి' అంటూ ప్రజలు నినాదాలు చేశారు.

సీఎం జగన్‌తోనే అణగారిన వర్గాల బతుకుల్లో మార్పు : మంత్రి ధర్మాన

సీఎం వైఎస్ జగన్‌తోనే రాష్ట్రంలో అణగారిన వర్గాల బతుకుల్లో మార్పు వచ్చిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు చెప్పారు. దశాబ్దాలుగా నిస్పృహలో కొట్టుమిట్టాడుతున్న బడుగు, బలహీనవర్గాలకు సీఎం జగన్ అండగా నిలిచి, సాధికారత దిశగా నడిపించారని తెలిపారు. ఎవరికీ తలవంచకుండా, ఎవరికీ పైసా లంచం ఇవ్వాల్సిన అవసరం లేకుండా అన్ని సంక్షేమ పథకాలు అందరికీ అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సంస్కరణలకు నాంది పలికిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరో 30 ఏళ్ళు సీఎంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అంతరాలను తగ్గించడానికి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్న దమ్మున్న ముఖ్యమంత్రి జగన్ అని చెప్పారు.

చంద్రబాబును రాజకీయాలకు దూరం చేద్దాం: మంత్రి అప్పలరాజు

గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలను గతంలో ఏ ప్రభుత్వం గుర్తించలేదని మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. ఈ వర్గాలను అక్కున చేర్చుకొని, అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్ అని చెప్పారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలను నీచంగా చూసి, హేళనగా మాట్లాడిన చంద్రబాబుకి మరోమారు గుణపాఠం చెప్పాలన్నారు. చంద్రబాబును శాశ్వతంగా రాజకీయాలకు దూరం చేయాలని పిలుపునిచ్చారు.

సామాజిక విప్లవకారుల ఆశయాలను నిజం చేసిన జగన్: మంత్రి నాగార్జున

మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ అంబేడ్కర్, పూలే వంటి సామాజిక విప్లవకారుల ఆశయాలను నిజం చేసిన సీఎం దేశంలో జగన్ ఒక్కరేనని తెలిపారు. పేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల జీవన ప్రమాణాలను సీఎం జగన్ మెరుగుపరుస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమం అందని ఇల్లు లేదంటే అది సీఎం జగన్ సుపరిపాలనే అని తెలిపారు.

వంచనకు గురైన వర్గాలకు సీఎం జగన్ న్యాయం చేశారు: మంత్రి వేణుగోపాలకృష్ణ

బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ.. గత పాలనలో వంచనకు గురైన సామాజిక వర్గాలకు సీఎం జగన్ న్యాయం చేశారన్నారు. సామాజిక సాధికారత అంటే ఏమిటో దేశానికి చూపించారని తెలిపారు. బీసీల్లో మార్పు కోసం సీఎం జగన్ కుల గణన చేపడుతున్నారన్నారు. మోసం, అబద్ధం, కుట్ర, కుతంత్రం అంటే చంద్రబాబేనన్నారు.

ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన సీఎం జగన్: మంత్రి అనిల్‌కుమార్

అన్ని పదవుల్లో అధిక శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే ఇచ్చి, ఈ వర్గాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన సీఎం జగన్ మాత్రమేనని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ చెప్పారు. సీఎం జగన్‌ను మనమంతా గుండెల్లో పెట్టుకోవాలన్నారు. జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను విమర్శించిన చంద్రబాబు, పవన్ ఇప్పుడు అంతకు ఐదు రెట్లు పథకాలు అమలు చేస్తామని చెబుతున్నారని, మరోసారి మోసం చేసేందుకే ఈ రకమైన హామీలిస్తున్న ఆ ఇద్దరినీ ఎప్పటికీ నమ్మొద్దని చెప్పారు. ఎంపీ వంగా గీత, వైఎస్సార్‌సీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాల అమలు భేష్

- పక్కాగా టేక్ హోమ్ రేషన్ పంపిణీ
- స్మార్ట్ ఫోన్ ఆధారిత సాఫ్ట్‌వేర్
- పంపిణీ సమయంలో లోపాలకు చెక్
- టేక్ హోమ్ రేషన్ పంపిణీలో మంచి పద్ధతులపై నీతి ఆయోగ్ నివేదిక

NITI Aayog
National Institution for Transforming India
Government of India

సాక్షి, అమరావతి: వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కింద గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించే టేక్ హోమ్ రేషన్ పంపిణీ ఆంధ్రప్రదేశ్‌లో బాగా అమలవుతోందని నీతి ఆయోగ్ నివేదిక కితాబు ఇచ్చింది. వివిధ రాష్ట్రాల్లో టేక్ హోమ్ రేషన్ పంపిణీల్లో మంచి పద్ధతులపై నీతి ఆయోగ్ నివేదిక రూపొందించింది. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనత, పౌష్టికాహార లేమిని పూర్తిగా తొలగించడమే లక్ష్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించిగిరిజన ప్రాంతాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్, మైదాన ప్రాంతాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పక్కాగా అమలు చేస్తోందని నీతి ఆయోగ్ నివేదిక స్పష్టం చేసింది. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కోసం ఆంధ్రప్రదేశ్ మహిళా శిశు సంక్షేమ శాఖ స్మార్ట్ ఫోన్ ఆధారిత సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తోందని, తద్వారా టేక్ హోమ్ రేషన్ పంపిణీకి సంబంధించి బహుళ అంశాలను ట్రాక్ చేస్తున్నట్టు నీతి ఆయోగ్ నివేదిక పేర్కొంది. తద్వారా రేషన్ పంపిణీ సమయంలో లీకేజీలను నిరోధించడంతో పాటు పక్కాగా ధ్రువీకరణ జరుగుతోందని నీతి ఆయోగ్ తెలిపింది. అంగన్‌వాడీ కేంద్రాల వారీగా అంగన్‌వాడీ వర్కర్లు ప్రతినెలా వివిధ వర్గాలకు చెందిన లబ్ధిదారుల వివరాలను యాప్‌లో నమోదు చేయడంతోపాటు ప్రతినెలా ఆ డేటాను నవీకరిస్తున్నట్టు నీతి ఆయోగ్ నివేదిక పేర్కొంది.

నీతి ఆయోగ్ ఇంకా ఏం చెప్పిందంటే..

- ఈ–సాధన సాఫ్ట్‌వేర్ నుంచి లబ్ధిదారుల సంఖ్య ఆధారంగా ప్రతినెలా టేక్ హోమ్ రేషన్ సరుకులు ఎంత పరిమాణం అవసరమో అంచనా వేస్తారు. గత నెలకు సంబంధించి నిల్వలు ఏమైనా ఉన్నాయా అనే వివరాలను పరిగణనలోకి తీసుకుని, ప్రతినెలా బడ్జెట్ అంచనాలను అభివృద్ధి చేస్తారు.
- సాఫ్ట్‌వేర్ డేటాతో మరోసారి రీ వెరిఫికేషన్ చేస్తున్నారు. ప్రభుత్వంలో నమోదైన సరఫరాదారులకు పాలు, గుడ్లు తదితర డ్రై రేషన్ సరుకులు అంగన్‌వాడీ కేంద్రాల వారీగా ఎంత పరిమాణం కావాలో తెలియజేస్తారు.
- జిల్లాల వారీగా ఏయే అంగన్ వాడీ కేంద్రాలకు ఎంత పరిమాణంలో డ్రై రేషన్ అవసరమో అంచనా మేరకు సరఫరాదారు డెలివరీ చేస్తారు.
- అవసరమైన మెటీరియల్ సరఫరా చేసారా లేదా అనే విషయాన్ని అంగన్‌వాడీ వర్కర్ యాప్‌లోని డేటా ఎంట్రీ ద్వారా బయోమెట్రిక్ ప్రమాణీకరణతో ధ్రువీకరిస్తారు.
- ఆ వెంటనే అంగన్‌వాడీ కేంద్రానికి సరఫరా అయిన టేక్ హోమ్ రేషన్ పరిమాణాన్ని మహిళా సూపర్‌వైజర్ తనిఖీ నిర్వహిస్తారు. ఆ తరువాత శిశు అభివృద్ధి ప్రాజెక్టు డైరెక్టర్ మరోసారి తనిఖీ నిర్వహిస్తారు. నాణ్యతను కూడా నిర్ధారిస్తారు.

మరో 9 పాలిటెక్నిక్‌లకు ఎన్‌బీఏ గుర్తింపు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బీఏ) సాధించాలన్న సాంకేతిక విద్యా శాఖ ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తున్నాయని నైపుణ్యాభివృద్ధి శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే తొమ్మిది పాలిటెక్నిక్ కాలేజీల్లో అందిస్తున్న 17 ప్రోగ్రామ్స్‌కు ఎన్‌బీఏ గుర్తింపు దక్కగా, తాజాగా మరో తొమ్మిది ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు కొత్తగా ఎన్‌బీఏ గుర్తింపు సాధించాయని పేర్కొన్నారు. మొత్తం 16 ప్రోగ్రాముల్లో అక్రిడిటేషన్ లభించిందని, అన్ని పాలిటెక్నిక్‌లు ఈ గుర్తింపు పొందేలా సదుపాయాల కల్పన, కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నట్టు సురేశ్ కుమార్ వివరించారు. పాలిటెక్నిక్ విద్యను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్వహించాలన్న ప్రభుత్వ లక్ష్య సాధనలో ముందడుగు వేశామని పేర్కొన్నారు. 87 ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు ఉండగా తొలిదశలో 41 కళాశాలలు ఎన్‌బీఏ కోసం దరఖాస్తు చేసుకున్నాయనీ, వాటిలో 18 పాలిటెక్నిక్‌లకు గుర్తింపు లభించిందని, మరో 43 పాలిటెక్నిక్‌లకు 2024–2025లో గుర్తింపు వచ్చేలా కార్యాచరణ అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. వచ్చే రెండు నెలల్లో మరో 11 పాలిటెక్నిక్‌లకు ఎన్‌బీఏ గుర్తింపు లభించే అవకాశం ఉందని, దీనికి సంబంధించిన పనులు వేగంగా సాగుతున్నాయని సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

క్లుప్తంగా...

మాకు కష్టం వచ్చిన వెంటనే సీఎం ఆదుకున్నారు

విశాఖలో సీఎం జగన్ చిత్రపటానికి మత్స్యకారుల క్షీరాభిషేకం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మత్స్యకారులు

మహారాణిపేట: మత్స్యకారులకు కష్టం వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్పందించి ఆదుకున్నారని ఆంధ్రప్రదేశ్ మెకనైజ్డ్ బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసుపల్లి జానకీరామ్ చెప్పారు. విశాఖపట్నంలోని ఫిషింగ్ హార్బర్‌లో అగ్నిప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు నష్టపరిహారం చెల్లించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జానకీరామ్ ఆధ్వర్యాన శనివారం విశాఖలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మత్స్యకారులు, బోటు యజమానులు క్షీరాభిషేకం చేశారు. జానకీరామ్ మాట్లాడుతూ మత్స్యకారులంటే సీఎం జగన్‌కు ఎనలేని అభిమానమని చెప్పారు. అగ్ని ప్రమాదం జరిగిన తర్వాత అతి తక్కువ సమయంలోనే బాధిత మత్స్యకారులకు రూ.7.11 కోట్లు పరిహారం చెల్లించి సీఎం తన గొప్ప మనసును చాటుకున్నారని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ప్రశంసించారు. అసోసియేషన్ నాయకులు మైలపల్లి లక్ష్మణరావు, మైలపల్లి నరసింహులు, జి.దానయ్య, దూడ పోలయ్య, గనగళ్ల పోతయ్య, మున్నం బాలాజీ, యాగ శ్రీనివాసరావు, ఎస్.రాము, బోటు యాజమానులు, మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బోట్ల దుర్ఘటన మీ దృష్టికి రాలేదా!?

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలికి ఎంపీ విజయసాయిరెడ్డి సూటి ప్రశ్న



సాక్షి, అమరావతి: విశాఖలో మత్స్యకారుల బోట్లు అగ్నికి ఆహుతైన ఘటన మీ దృష్టికి రాలేదా పురందేశ్వరిగారూ? అంటూ వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. గతంలో అక్కడి నుంచి ఎంపీగా గెలిచారు.. వాళ్లంతా మీకు ఓట్లు వేసిన వారే.. వ్యక్తిగతంగానైనా, పార్టీ పరంగానైనా గంగపుత్రులను ఆదుకోవాలన్న ఆలోచన మీకు రాకపోవడం దురదృష్టకరమని శనివారం ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. బాధితులకు బోటు విలువలో 80 శాతం ఆర్థిక సాయం అందించి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుందన్నారు. కేంద్ర నిధులతో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని అంటున్న పురందేశ్వరిగారూ.. మరి కేంద్రానికి నిధులు రాష్ట్రాల నుంచి కాక ఆకాశం నుంచి వస్తాయా చెల్లెమ్మా? అని ప్రశ్నించారు. మీ నాన్న ఎన్టీఆర్ కేంద్రం ఒక మిథ్య అనేవారు.. కానీ, మీరు మాత్రం అంతా రివర్స్‌లా ఉన్నారు.. అవును లే.. తండ్రిని విభేదించిన పార్టీతోనే అంటకాగుతున్నారుగా అంటూ విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. చంద్రబాబు బీజేపీలోకి పంపించిన కోవర్టులంతా ఆ పార్టీని గాలికొదిలి టీడీపీ భజన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. క్రిమినల్ కేసుల్లో అరెస్టయి కడప జైలులో ఉన్న టీడీపీ జిల్లా నాయకులను పురందేశ్వరి సలహా మేరకు రాష్ట్ర బీజేపీ నాయకులు పరామర్శించి సానుభూతి ఒలకబోయడం ఢిల్లీ పెద్దల దృష్టికి వెళ్లిందన్నారు. ఇక రాష్ట్రంలో పలుచోట్ల ఈనాడు పత్రికను ఉచితంగా ఇళ్ల ముందు వేస్తున్నారని.. బలవంతంగా ఎల్లో స్టెరాయిడ్స్ ఎక్కించే ప్రయత్నమా డ్రామోజీ? అని విజయసాయిరెడ్డి అందులో ప్రశ్నించారు. చంద్రబాబు 'అనుకూల' మీడియా ఏది రాసినా, చూపినా ప్రజలు నమ్మడం లేదన్నారు.

ఫేక్ ఐడీల 'టీడీపీ'పై చర్యలు తీసుకోండి..

ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ డిమాండ్

నగరంపాలెం: అసత్య ప్రచారాలతో ఫేక్ ఐడీలు సృష్టించి, కులాల మధ్య గొడవలు పెట్టేందుకు ప్రయత్నించిన టీడీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర (అలియాస్ బంక్ నాని), అతని అనుచరులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ డిమాండ్ చేశారు. మేయర్ కావటి మనోహర్ నాయుడుతో కలసి శనివారం ఏఎస్పీ కె.సుప్రజను ఆయన కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ నాయకులు తనపై అసత్య ఆరోపణలతో ఫేక్ ఐడీలతో వాట్సాప్ మెసేజ్‌లను సృష్టిస్తున్నారని చెప్పారు. తద్వారా ఒక సామాజికవర్గంతోపాటు టీడీపీ ఓటర్లను తొలగిస్తున్నట్లు కోవెలమూడి రవీంద్ర (బంక్ నాని), అతని అనుచరులు పత్రికల్లో, ఫేస్‌బుక్, యూట్యూబ్, సోషల్ మాధ్యమాల్లో పోస్టులు చేసి మాట్లాడుతున్నారని అన్నారు. వారిపై విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఏఎస్పీని కోరారు.

'లోక్‌సభ'పై ఐదు రాష్ట్రాల ఫలితాల ప్రభావం: డి.రాజా

సాక్షి, అమరావతి: ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రభావం రాబోయే లోక్‌సభ ఎన్నికలపై పడుతుందని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణతో కలిసి శనివారం ఆయన విజయవాడలో విలేకరులతో మాట్లాడారు. పదేళ్ల మోదీ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు.

టీడీపీ నిర్వాకం..

లండన్‌లో ఏపీ ప్రజల వ్యక్తిగత డేటా

ప్రజల వ్యక్తిగత సమాచారంతో చంద్రబాబు రాజకీయ క్రీడ

- ఇళ్లలోకి చొరబడి వివరాలు సేకరిస్తున్న టీడీపీ కార్యకర్తలు
- టీడీపీ మేనిఫెస్టో వెబ్‌సైట్‌కి ఆ వివరాలు అనుసంధానం
- ఆ సమాచారం అంతా లండన్‌లోని సర్వర్‌లో నిక్షిప్తం
- ఇందుకోసం ప్రజల ఫోన్ నంబర్లు, వారి ఓటీపీ నంబర్ల కోసం ఒత్తిడి
- రాజకీయ అవసరాల కోసం ప్రజల భద్రతను పణంగా పెట్టిన చంద్రబాబు



సాక్షి, అమరావతి: ప్రజల వ్యక్తిగత సమాచారంతో చంద్రబాబు రాజకీయ క్రీడ ఆడుతున్నారు. టీడీపీ శ్రేణులను ప్రజల ఇళ్లలోకి పంపించి.. వారి వివరాల్ని సేకరిస్తున్నారు. మభ్యపెట్టి వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించడమే కాకుండా.. దాన్ని లండన్‌లోని సర్వర్‌లో నిక్షిప్తం చేయడం ద్వారా ప్రజల భద్రతకు పెనుముప్పు కలిగేలా వ్యవహరిస్తున్నారు. ఇలా చేయడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. అయినా.. చంద్రబాబు మాత్రం తన రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల జీవితాలతో చెలగాటమాడుతూనే ఉన్నారు.

ఓటర్ల వెరిఫికేషన్ పేరుతో..

ఓటర్ల వెరిఫికేషన్ పేరుతో ఇంటింటికీ వెళుతున్న టీడీపీ కార్యకర్తలు ఓటరు పేరు, ఓటరు కార్డు నంబర్, కులం, వృత్తి, కుటుంబ సభ్యుల వివరాలు, ఆ కుటుంబంలో 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయసు గల పిల్లల సంఖ్య, 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లల సంఖ్య, కుటుంబంలోని నిరుద్యోగ సభ్యులు, కుటుంబంలోని మహిళల సంఖ్య, మొబైల్ నంబర్, ఆ తర్వాత ఓటీపీ కూడా సేకరిస్తున్నారు. ఈ వివరాలన్నింటినీ ఒక యాప్‌లో నమోదు చేస్తున్నారు. అవన్నీ వెంటనే వారి వెబ్ అప్లికేషన్ టీడీపీ మేనేఫెస్టో.కామ్‌లో నిక్షిప్తమవుతున్నాయి. ఆ వెబ్‌సైట్ సర్వర్ లొకేషన్ యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉండటం విశేషం. అంటే ఏపీ ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని ఆ దేశానికి టీడీపీ తరలిస్తున్నట్టు స్పష్టమైంది. గోప్యంగా ఉంచాల్సిన ప్రజల సమాచారం అంతా నెట్టింట్లో పెట్టడం ద్వారా వారి వ్యక్తిగత జీవితాలకు ఇబ్బందులు కలిగించేలా టీడీపీ వ్యవహరిస్తోంది. ప్రతి కుటుంబంలోని సభ్యుల వివరాలన్నింటినీ తమ వెబ్‌సైట్‌కి అనుసంధానం చేసుకుని రాష్ట్ర ప్రజలకు తీవ్రమైన ముప్పు కలిగించేందుకు సైతం సిద్ధపడింది.

చట్టవిరుద్ధంగా ఓటీపీల సేకరణ

ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించే క్రమంలో చట్టవిరుద్ధంగా వారి ఫోన్ నంబర్లకు వచ్చే ఓటీపీని సైతం టీడీపీ కార్యకర్తలు సేకరిస్తున్నారు. యాప్‌లో వ్యక్తిగత వివరాలు నమోదు చేశాక, వారి ఫోన్ నంబర్లు తీసుకుని యాప్ నుంచి జనరేట్ అయ్యే ఓటీపీని అడుగుతున్నారు. ఓటీపీ ఇవ్వడానికి ఎవరైనా నిరాకరిస్తే.. వారిని బలవంతం చేస్తూ ఇబ్బంది పెడుతున్న ఘటనలు కూడా పలుచోట్ల చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని ఓ మహిళా టీడీపీ కార్యకర్త ఒక ఇంట్లోకి వెళ్లి వారి వ్యక్తిగత వివరాలు సేకరించి మొబైల్ ఓటీపీ తీసుకోవడంతో గొడవ జరిగింది. ఓటీపీ తీసుకోవడం పట్ల స్థానికులు అభ్యంతరం చెప్పడంతో టీడీపీ కార్యకర్తలు వారిపై దౌర్జన్యానికి దిగారు. ఈ విషయంలో టీడీపీ నేతలు శాంతిభద్రతల సమస్యలు సృష్టించడానికి సైతం వెనుకాడటం లేదు.

అబద్ధాలతో వివరాల సేకరణ

ఈ వివరాలన్నీ ఎందుకు సేకరిస్తున్నారో ప్రజలకు టీడీపీ కార్యకర్తలు ధైర్యంగా చెప్పలేకపోతున్నారు. ఓటర్ల వెరిఫికేషన్ ముసుగులో ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరిస్తున్నా వాస్తవానికి అవన్నీ 'బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకి గ్యారెంటీ' కార్యక్రమం కింద చేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా చంద్రబాబు ప్రకటించిన పథకాలకు ఎంపికయ్యారంటూ ప్రజలను మభ్యపెట్టేందుకు టీడీపీ కార్యకర్తలు ప్రయత్నిస్తున్నారు. కానీ.. చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేయడంలో దిట్ట కావడంతో ప్రజలు వారి మాటలను నమ్మడం లేదు. దీంతో వారు ఓటర్ల వెరిఫికేషన్ పేరుతో ఆ వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఇలా వివరాలు నమోదు చేసిన ప్రతి పౌరుడి పేరుతో టీడీపీ మేనేఫెస్టో.కామ్‌లో ఒక డ్యాష్‌బోర్డ్ పేజీని రూపొందిస్తున్నారు. ఇలా ప్రజల ఫోన్ నంబర్లను యాప్‌కు లింకు చేసి ప్రజల వ్యక్తిగత సమాచారం అంతటినీ లండన్‌లోని సర్వర్‌లో భద్రపరుస్తున్నారు. ఇలా వ్యక్తిగత సమాచారాన్ని సేకరించడం, ఇతర దేశాల్లోని సర్వర్లలో దాన్ని ఉంచడం ముప్పని తెలిసినా.. టీడీపీ అదే పనిని నిర్విఘ్నంగా చేస్తోంది. వన్‌టైమ్ పాస్‌వర్డ్ సేకరించడం ద్వారా ఆర్థిక లావాదేవీలతో సహా వివిధ ఆన్‌లైన్ లావాదేవీల ద్వారా ప్రజలు తీవ్రంగా నష్టపోతున్న ఘటనలు నిత్యం చోటుచేసుకుంటూనే ఉన్నాయి. ఇలాంటి సందర్భాల్లో టీడీపీ కార్యకర్తలు ఇళ్లల్లోకి చొరబడి ఓటీపీ నంబర్ల కోసం ఒత్తిడి చేయడంపై ఆందోళన వ్యక్తమవుతోంది.

పచ్చ మూకల డేటా చౌర్యం

▶ మొదటి పేజీ తరువాయి

పచ్చ దొంగల ముఠా ఊళ్ల మీదకొచ్చి పడుతోందని.. పట్టపగలే ఇళ్లలోకి చొరబడుతోందని.. ఆ ముఠా చేసే తప్పుడు ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఇటీవల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు ఇంతలోనే రాజంపేట కోవలోనే తాజాగా నెల్లూరులోనూ టీడీపీ దొంగల ముఠా ప్రజల సున్నిత వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించింది.

నెల్లూరులో నారాయణ గ్యాంగ్ బరితెగింపు..

నెల్లూరులో టీడీపీ మాజీ మంత్రి పొంగూరు నారాయణ గ్యాంగ్ శనివారం పట్టపగలే ప్రజల ఇళ్లలోకి చొరబడింది. ఇంటింటికీ తిరిగి ఓటర్ల వ్యక్తిగత సమాచారం సేకరించింది. ఓట్ల తనిఖీ కోసం వచ్చామంటూ సున్నిత వ్యక్తిగత సమాచారం రాబట్టింది. ఆధార్ కార్డు, ఓటర్ కార్డు నంబర్లు, మొబైల్ ఫోన్ నంబర్, దానికి వచ్చిన ఓటీపీ వివరాలు చెప్పాలని అడగడంతో నెల్లూరులో స్థానికులు తీవ్ర ఆందోళన చెందారు. నెల్లూరు నగరంలోని మూలాపేట డివిజన్‌లో ఓ ఇంటికి వెళ్లి వ్యక్తిగత సమాచారం సేకరిస్తున్న టీడీపీ ముఠా సభ్యుడ్ని స్థానికులు అడ్డుకున్నారు. తమ సున్నిత వ్యక్తిగత సమాచారం మీకెందుకంటూ నిలదీశారు. దీంతో ఆ డేటా దొంగ పరార్ కావడానికి ప్రయత్నించాడు. దీంతో స్థానికులు అతడికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. తన విద్యాసంస్థల్లో పనిచేసే చిరుద్యోగులను ముఠాగా ఏర్పాటు చేసి నారాయణ ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలిస్తున్నారు. నెల్లూరు నగర నియోజకవర్గంలో దాదాపు 75 వేల కుటుంబాలు ఉన్నాయి. 2.35 లక్షల ఓటర్లు ఉన్నారు. వీరందరి సున్నిత వ్యక్తిగత సమాచారాన్ని సేకరించేందుకు నారాయణ తన ముఠాను రంగంలోకి దింపినట్లు చెబుతున్నారు. 2019 ఎన్నికల్లో నెల్లూరు నగర నియోజకవర్గం నుంచి పోటీ చేసిన నారాయణకు రూ.కోట్లు కుమ్మరించినా ఓటమి తప్పలేదు. తన విద్యాసంస్థల ఉద్యోగులు, అధ్యాపకులను రంగంలోకి దింపి విచ్చలవిడిగా కోట్ల రూపాయలు వెదజల్లినా ఓటర్లు వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టారు. గత ఎన్నికల్లో తాను నమ్మిన వాళ్లే ఓటుకు నోటు సక్రమంగా చేర్చలేదన్న అభిప్రాయంతో ఉన్న నారాయణ ఈ దఫా వారిని నమ్మకుండా ఓటర్ల బ్యాంకు ఖాతాలను సేకరించి వారి బ్యాంకు ఖాతాల్లోకే డబ్బు జమ చేయడానికి కుట్ర పన్నారని చెబుతున్నారు.

ఎల్లో మీడియా తీరు మారదా?

రాష్ట్రంలో పచ్చ ముఠా ఇళ్లలోకి చొరబడి ఓటర్ల వ్యక్తిగత సమాచారం తస్కరిస్తూ అడ్డంగా దొరికిపోతున్నా.. ఎల్లో మీడియా మాత్రం ఓటర్ల సవరణలు, చేర్పులు, తొలగింపుల్లో వైఎస్సార్‌సీపీ నేతల ప్రమేయం ఉన్నట్లు తప్పుడు రాతలు రాస్తోంది. ఇటీవల సర్వేపల్లిలో టీడీపీ ముఠా వైఎస్సార్‌సీపీ మద్దతుదారుల ఓట్ల తొలగింపునకు ఫారం–7 నమోదు చేసి అడ్డంగా దొరికినా ఎల్లో మీడియా పచ్చ కళ్లకు కనిపించడం లేదు.

పచ్చ దొంగల డేటా తస్కరణ ఇలా..

టీడీపీ పచ్చ దొంగల ముఠా ప్రతి ఇంటికి వెళ్లి ఓట్ల తనిఖీ కోసం వచ్చామంటూ చెబుతున్నారు. ఆ ఇంటి ఓటర్ల పేర్లు చదువుతున్నారు. ఆపై వారిని మాటల్లో పెట్టి సున్నిత వ్యక్తిగత సమాచారం దొంగిలిస్తున్నారు. ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్ తీసుకుంటున్నారు. ఒకవేళ ఆ కుటుంబం వైఎస్సార్‌సీపీ మద్దతుదారులైతే వారి ఓట్లు తొలగింపు ఫారం–7 నమోదు చేసి మీ ఫోన్ నెంబర్‌కు ఓటీపీ వచ్చిందని.. దాన్ని చెప్పాలని దబాయిస్తున్నారు. కొందరు అమాయకులు ఓటీపీ చెబుతుండటంతో వారి ఓట్లు తొలగింపునకు ఫారం–7 నమోదవుతుంది. దాంతో పాటు ఓటర్ల బ్యాంకు ఖాతా వివరాలు సేకరిస్తున్నారు. ఎందుకని ప్రశ్నిస్తే మాత్రం టీడీపీ నేత నారాయణ మీ ఖాతాలో నగదు జమ చేస్తాడని చెబుతూ మాయ చేస్తున్నారు. టీడీపీ మేనిఫెస్టో ద్వారా ప్రకటించిన పథకాల నగదు కూడా జమ అవుతుందని పచ్చి అబద్ధాలకు దిగుతున్నారు.

ఓటీపీ క్లిక్ చేస్తే అంతే సంగతులు

పట్టపగలే దొంగల్లా ప్రజల ఇళ్లలోకి చొరబడుతున్న టీడీపీ దొంగల ముఠా ప్రజల సున్నిత వ్యక్తిగత సమాచారాన్ని తీసుకుని తమ దగ్గర ఉన్న ఒక యాప్‌లో నమోదు చేస్తున్నారు. మొబైల్ నంబర్‌కు ఓటీపీ, మేసేజ్ వస్తే దాన్ని క్లిక్ చేయమంటున్నారు. క్లిక్ చేస్తే 'భవిష్యత్తుకు గ్యారెంటీ' అంటూ కార్డు వస్తోంది. ఆ కార్డులో.. 'ఐదేళ్లలో రూ.2.40 లక్షలు పొందేందుకు మీరు అర్హత సాధించారు. మీకు అభినందనలు. 2024 జూన్ నుంచి ఈ మొత్తం మీ అకౌంట్లో జమ చేయడం ప్రారంభమవుతుంది' అంటూ కనిపిస్తోంది. ఇటీవల అన్నమయ్య జిల్లా రాజంపేటలో మర్రి మౌనిక అనే మహిళను ఇలాగే టీడీపీ దొంగల ముఠా బురిడీ కొట్టించింది. అంతటితో ఆగటంలేదు.. చంద్రబాబు సంతకం చేశారంటూ ఒక గ్యారెంటీ పత్రాన్ని ఇస్తుండటం ఈ ముఠా బరితెగింపుకు నిదర్శనం. ఆలూ లేదు.. సూలూ లేదు.. అల్లుడి పేరు సోమలింగం అన్నట్టు చంద్రబాబే అధికారంలోకి వచ్చేసినట్లు ప్రతిజ్ఞ చేస్తూ సంతకం చేసి మరీ ఇస్తుండటం వీరి పైత్యానికి పరాకాష్ఠ.

కాల్చి పడేసిన సిగరెట్టే బోట్ల దగ్ధానికి కారణం

▶ మొదటి పేజీ తరువాయి

అల్లిపల్లి సత్యం అలియాస్ పట్టా ఇందుకు కారణంగా పోలీసులు గుర్తించారు. శనివారం వారిద్దరినీ అరెస్టు చేసినట్లు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ తెలిపారు. ఆయన శనివారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. నాలుగు ప్రత్యేక బృందాలు 47 సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించి, ఆ ఘటన సమయంలో సెల్ టవర్ ఆధారంగా జట్టీలో ఉన్న వారి వివరాలను సేకరించామని, పూర్తి ఆధారాలతో నిందితులను గుర్తించామని చెప్పారు. నాని పేరుతో ముగ్గురు ఉండడం వల్ల యూట్యూబర్ నానిని కూడా విచారణలో భాగంగా అదుపులోకి తీసుకున్నామని, ఈ ఘటనతో అతనికి సంబంధం లేదని నిర్ధారణ అయిన తరువాత పంపించేశామని వివరించారు. కమిషనర్ తెలిపిన వివరాల ప్రకారం.. భీమిలి మండలం ఉప్పాడకు చెందిన వాసుపల్లి నాని వన్‌టౌన్ చెంగలరావుపేట బజార్ వద్ద ఉంటున్నాడు. నాని ఒక బోటుకు వాచ్‌మేన్‌గా ఆరేళ్లు, మత్స్యకారుడిగా రెండేళ్లు పనిచేశాడు. అతను పనిచేసే పుక్కళ్ల మసేను బోటు మరమ్మతుకు గురవడంతో ఆరు నెలలుగా ఖాళీగా ఉంటున్నాడు. మద్యం సేవించేందుకు నిత్యం హార్బర్‌కు వెళుతున్నాడు. అలాగే ఈ నెల 19న సాయంత్రం 6.30కి నాని అతని మావయ్య అల్లిపల్లి సత్యంతో కలిసి హోండా డియో స్కూటర్ మీద వెళ్లి రాణీ బొమ్మ జంక్షన్ వద్ద లిక్కర్, జీరో జెట్టీ వద్ద సిగరెట్లు, అగ్గిపెట్టె కొన్నారు. రాత్రి 8.30కు అల్లిపిల్లి వెంకటేష్‌కు చెందిన 887 నంబరు బోటులోకి వెళ్లారు. లోపల గ్యాస్ స్టవ్‌పై ఎండు చేపలు గ్రిల్ చేసుకొని, మద్యం తాగారు. కొంత సేపటి తరువాత నాని సిగరెట్ సగం కాల్చి పక్కన ఉన్న మున్నెం హరి సీతారామ్‌కు చెందిన 815 నంబరు బోటులో విసిరాడు. సిగరెట్ అందులోని నైలాన్ వలపై పడడంతో మంట రాజుకుంది. కొంత సేపటికి భారీగా పొగ, మంట రావడంతో వారిద్దరూ భయంతో అక్కడి నుంచి ఇళ్లకు వెళ్లిపోయారు.

సిలిండర్లు, డీజిల్ ఉండడంతో మంటలు వ్యాప్తి

మరునాడు వేటకు వెళ్లేందుకు మత్స్యకారులు బోట్లలో సిలిండర్లు, భారీగా డీజిల్ సిద్ధం చేసుకున్నారు. వీటి కారణంగా మంటలు మరింత ఎగసిపడ్డాయి. సిలిండర్లు పేలడం, అదే సమయంలో తీవ్రమైన గాలుల కారణంగా మంటలు పక్కన ఉన్న బోట్లకు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో 30 బోట్లు పూర్తిగా దగ్ధమవగా.. 18 బోట్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. మొత్తంగా రూ.8.9 కోట్ల మేర నష్టం వాటిల్లింది.

47 సీసీ కెమెరాలు పరిశీలించి..

ఈ ప్రమాదంపై దర్యాప్తు చేసేందుకు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ హార్బర్ ఏసీపీ మోజెస్ పాల్ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. స్థానికుల సమాచారం మేరకు కొందరు అనుమానితులను విచారించారు. యూట్యూబర్ నాని, అదే పేరుతో ఉన్న మరో ఇద్దరిని కస్టడీలోకి తీసుకున్నారు. మరికొంత మందిని కూడా విచారించారు. యూట్యూబర్ నాని ప్రమాద సమయంలో ఒక హోటల్‌లో ఉన్నట్లు గుర్తించి అతని ప్రమేయం లేదని నిర్ధారణకు వచ్చారు. మిగిలిన వారు చెప్పిన వివరాలతో పాటు ఆ సమయంలో హార్బర్‌లో ఉన్న వారి మొబైల్ సిగ్నల్స్ ఆధారంగా కేసు దర్యాప్తు చేశారు. ఘటన స్థలంలో ఫోరెన్సిక్ నిపుణులు ఆధారాలు సేకరించారు. ప్రమాద సమయంలో హార్బర్ నుంచి హడావుడిగా వెళుతున్న వాసుపల్లి నాని, సత్యంలను సీసీ కెమెరాల్లో గుర్తించారు. వారిని విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. పూర్తి సాంకేతిక ఆధారాలతో వీరిద్దరినీ అరెస్టు చేసినట్లు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ తెలిపారు. వీరిపై 437, 438, 285 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ కేసును ఛేదించిన ఇన్‌స్పెక్టర్లు బి.భాస్కరరావు, ఇ.నరసింహారావు, జి.డి.బాబు, వి.వి.సి.ఎం.యర్రంనాయుడు బృందాలను సీపీ అభినందించారు. ఈ సమావేశంలో డీసీపీ–2 కె.ఆనందరెడ్డి, హార్బర్ ఏసీపీ మోజెస్ పాల్, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ప్రమేయం లేకుండానే అరెస్టు చేస్తారా?

దాబాగార్డెన్స్: ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాదం కేసులో వాసుపల్లి నాని, సత్యం ప్రమేయం లేకుండానే అరెస్టు చేశారంటూ వారి కుటుంబ సభ్యులు శనివారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. మత్స్యకార మహిళలు రోడ్డుపై బైఠాయించారు. ఘటన సమయంలో వాసుపల్లి నాని, సత్యం అక్కడ లేరని, తప్పుడు సాక్ష్యాలతో అరెస్టు చేశారని, వారిని విడిచి పెట్టాలని డిమాండ్ చేశారు.

తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం: రఘువీరారెడ్డి

మడకశిర: తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ స్పష్టమైన మెజార్టీ సాధించి అధికారాన్ని చేపట్టడం తథ్యమని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యుడు ఎన్.రఘువీరారెడ్డి చెప్పారు. ఆయన శనివారం శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందన్నారు.

జనసైనికుల్లారా.. పవన్‌ను ప్రశ్నించండి: సీపీఎం

సాక్షి, అమరావతి: ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకుండా పాచిపోయిన లడ్డూలు ఇచ్చారని నరేంద్రమోదీపై తీవ్ర విమర్శలు చేసిన పవన్‌కళ్యాణ్.. రాష్ట్రానికి ఇప్పుడేం ఒరగబెట్టారని మోదీకి, ఆర్‌ఎస్‌ఎస్ శక్తులకు వంత పాడుతున్నారో.. జనసైనికులు ప్రశ్నించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆయన శనివారం విజయవాడలో విలేకరులతో మాట్లాడుతూ గతంలో అన్న చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే.. తమ్ముడు పవన్ జనసేనను ఆర్‌ఎస్‌ఎస్‌లో విలీనం చేయాలనుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

తెలంగాణ

పెళ్లి బృందం బస్సు బోల్తా

- పెళ్లి కుమారుడి నాయనమ్మ మృతి.. మరో 16మందికి గాయాలు
- వినుకొండ నుంచి హైదరాబాద్ వెళుతుండగా ప్రమాదం

చింతపల్లి (నల్లగొండ): నల్లగొండ జిల్లా చింతపల్లిలో శనివారం తెల్లవారుజామున పెళ్లి బృందం బస్సు అదుపుతప్పి బోల్తాకొట్టడంతో పెళ్లికుమారుడి నాయనమ్మ మృతిచెందిందారు. మరో 16మందికి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్‌లోని హయత్‌నగర్ పరిధి కుంట్లూరుకు చెందిన హరీశ్‌రెడ్డికి ఏపీలోని పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన అనూషారెడ్డితో ఈ నెల 24న అక్కడే వివాహం జరిగింది. వేడుకలో పాల్గొనేందుకు హరీశ్‌రెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు 40 మంది శుక్రవారం హైదరాబాద్ నుంచి ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో వినుకొండ వెళ్లారు. పెళ్లి వేడుక ముగిసిన తర్వాత శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత హైదరాబాద్‌కు బస్సులో తిరుగు ప్రయాణమయ్యారు. చింతపల్లిలోని సాయిబాబా దేవాలయం సమీపంలోకి రాగానే డ్రైవర్ గఫూర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో బస్సు అదుపుతప్పి ఒక్కసారిగా రోడ్డుకు ఎడమవైపునకు దూసుకెళ్తున్న క్రమంలో పెళ్లి బృందం సభ్యులు కేకలు వేశారు. దీంతో డ్రైవర్ తేరుకుని బస్సును కుడివైపు తిప్పి రోడ్డు ఎక్కించే క్రమంలో వేగ నియంత్రణ లేక బోల్తా కొట్టింది. ప్రమాదంలో పెళ్లి కుమారుడి నాయనమ్మ సప్పిడి భారతమ్మ(64) అక్కడికక్కడే మృతిచెందగా, మరో 16 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికులు ప్రైవేట్ అంబులెన్స్, 108 వాహనాల్లో స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

పవన్ శ్వాస బాబు కోసమే..

మాజీమంత్రి పేర్ని నాని ఫైర్

చిలకలపూడి (మచిలీపట్నం): జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ శ్వాస పీల్చినా, వదిలినా అది పూర్తిగా చంద్రబాబు కోసమేనని మాజీమంత్రి, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని ఎద్దేవా చేశారు. ప్రజలకు మతిమరుపు ఉందేమోనన్నట్లుగా పవన్ వ్యాఖ్యలు చేయటం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ మత్స్యకారులకు ఏమీచేయలేదని, మన ప్రభుత్వం రాగానే మత్స్యకారులకు ఎంతో చేస్తామని మాట్లాడటంపట్ల ఆయన తీవ్రంగా స్పందిస్తూ.. 2014–19 వరకు ఉన్న చంద్రబాబు ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి ఏ మేరకు పాటుపడిందో తెలుసుకోవాలన్నారు. అప్పట్లో ఎక్కడైనా ఫిషింగ్ హార్బర్‌గాని, ల్యాండింగ్ సెంటరుగాని, జట్టీగాని కట్టారా అని ఆయన ప్రశ్నించారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ ఆవరణలో శనివారం నాని మీడియాతో మాట్లాడుతూ.. పవన్‌కళ్యాణ్ విశాఖపట్నం హార్బర్‌లో అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన అనంతరం సీఎం వైఎస్ జగన్‌పై అసూయ, ద్వేషంతో విషం చిమ్మారన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

పవన్ మాటలతో ఊసరవెల్లికి సైతం కంగారు

ప్రమాదం జరిగిన మూడ్రోజుల్లోనే మత్స్యకారులకు రూ.7.11 కోట్ల నష్టపరిహారాన్ని అందించిన సీఎం జగన్‌పై వ్యాఖ్యలు చేయటం దుర్మార్గం. నిజానికి.. పవన్ రాజకీయ ఉపన్యాసం చేస్తే ఊసరవెల్లి కూడా కంగారుపడే పరిస్థితి ఉంది. ఎంతసేపు మోసపు మాటలు, దగాకోరు కబుర్లు, సినిమా డైలాగులు చెప్పటమే తప్ప ఏ రోజూ ఆయన ప్రజల సంక్షేమం పట్టించుకోలేదు. చంద్రబాబును అధికారంలో చూడాలనే కాంక్షతోనే పవన్ పనిచేస్తున్నారు. వారిద్దరూ వావివరసలు లేని రాజకీయాలు చేస్తున్నారు. తెలంగాణలో బీజేపీతో, ఆంధ్రాలో టీడీపీతో పొత్తు పెట్టుకుని ప్రచారాలు నిర్వహించటం పిట్టలదొర కబుర్లులా పవన్ వ్యాఖ్యలు ఉన్నాయి.

మత్స్యకారులకు ఎంతో మేలు..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మత్స్యకారులకు నాలుగున్నర సంవత్సరాల్లో ఎంతో మేలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 10 ఫిషింగ్ హార్బర్లను నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఉప్పాడ, నిజాంపట్నం, మచిలీపట్నం, జువ్వలదిన్నె హార్బర్లు దాదాపుగా పూర్తయ్యాయి. మిగిలినవి నిర్మాణదశలో ఉన్నాయి. అలాగే, రూ.127 కోట్లతో ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లను ఏర్పాటుచేస్తున్నారు. ప్రాణాలను పణంగా పెట్టి చేపల వేటకు వెళ్లే మత్స్యకారుల కోసం అహర్నిశలు ఆలోచిస్తున్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే.

బాబు ఆఫీసులకే రూ.వందల కోట్లు దుబారా..

ఇక 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే హైదరాబాద్‌లోని సచివాలయం హెచ్–బ్లాక్ అభివృద్ధికి రూ.7 కోట్లు, ఎల్–బ్లాక్ అభివృద్ధికి రూ.17 కోట్లు, క్యాంపు కార్యాలయం నిమిత్తం ఏపీ గెస్ట్‌హౌస్‌కు రూ.10 కోట్లు ఖర్చు చేయలేదా? మదీనగూడ ఫామ్‌హౌస్‌కు రూ.5 కోట్లు, బాబు సొంతింటికి రూ.65 కోట్లు, అద్దెకున్న ఇంటికి రూ.50కోట్లు, ఓటుకు నోటు కేసులో దొరికి విజయవాడ వచ్చినప్పుడు ప్రత్యేక బస్సుకు రూ.6 కోట్లు, ఇరిగేషన్ బంగ్లా అభివృద్ధికి రూ.75 కోట్లు, లంచం రూపంలో తీసుకున్న లింగమనేని గెస్ట్‌హౌస్‌కు కోట్లాది రూపాయలు దుబారా చేసిన విషయాలు పవన్‌కు గుర్తులేవా? పవన్‌కళ్యాణ్ కేవలం కాపులను చంద్రబాబుకు బేరం పెట్టడానికే చూస్తున్నారు. విశాఖపట్నం వెళ్లడానికి విమానం దొరక్కపోతే దానిని కూడా పవన్ రాజకీయం చేయటం సిగ్గుచేటు.



దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.

– క్రైస్తవ ధర్మం

పేదల సాధికారతపై ఉచిత పత్రిక ఉక్రోషం!

సూర్యుడు తూర్పు దిక్కుననే ఉదయించును. ఇది ఒక నిత్య సత్యం. పేద ప్రజల సాధికారతను పెత్తందార్లు అంగీకరించరు. ఇది కూడా అటువంటిదే. అనుదిన సత్యమే. నిత్యం ఉషోదయంతో సత్యం నినదించుగాక... ఈ సుభాషితాన్ని 'ఈనాడు' పత్రికవాళ్లు అప్పుడెప్పుడో బ్రాండ్ క్యాంపెయిన్‌కు వాడుకున్నట్టు గుర్తు. ఇప్పుడు పైన చెప్పిన రెండో సత్యాన్ని నిలబెట్టడం కోసం ఆ పత్రిక యాజమాన్యం 'త్యాగాలకు' కూడా సిద్ధమైంది. ఇంటింటికీ ఉచితంగా పత్రికను పంపిణీ చేసే కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌లో 'ఈనాడు' శ్రీకారం చుట్టింది.

'సత్యం నినదించు గాక' అనే క్యాంపెయిన్‌ను 'ఈనాడు' చాలాకాలం కిందటే నిలిపివేసింది. చంద్రబాబు-యెల్లో కూటమి అండ్ సన్స్ ప్రయోజనాలకు అనుగుణంగా నిత్యం అసత్యాలను అచ్చొత్తడమే పనిగా పెట్టుకొన్నందున ఆ క్యాంపెయిన్‌ను కొనసాగించడానికి వాళ్లకే సిగ్గేసింది కాబోలు. ఏదో సినిమాలో మెడలో రుద్రాక్ష మాల ఉన్నంత వరకూ అల్లు అర్జున్ నాన్‌వయలెంట్‌గా ఉండిపోతాడు. ఫైటింగ్ చేయాల్సి వచ్చినప్పుడు ఆ మాలను తీసి పక్కన పెడతాడు. ఈ తీసుకోవడం, వేసుకోవడం గొడవంతా ఎందుకని 'ఈనాడు' వాళ్లు సత్యం నినదించుగాక అనే క్యాంపెయిన్ను శాశ్వతంగా నిద్రపుచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సమయం సమీపిస్తున్నకొద్దీ అసత్య కథనాల వంటకాన్ని 'ఈనాడు' భారీగా పెంచేసింది. పేజీకో పొయ్యి చొప్పున వెలిగించి నిత్యాగ్నిహోత్రాన్ని నిర్వహిస్తున్నది. అసత్య కథనాలతో అధికార పక్షం మీద బురద జల్లడానికే అది పరిమితం కాలేదు. మానవ నాగరికత వికాసానికి మోకాలొడ్డే సాహసం చేస్తున్నది. ప్రజాస్వామ్య పరిణతి ప్రస్థానాన్ని వెక్కిరించే విదూషక పాత్రను పోషిస్తున్నది. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపాలనే తింగరి చేష్టకు తెగబడుతున్నది. కష్టజీవులు తలపెట్టిన సాధికారత యజ్ఞంపై మారీచ మాయలు ప్రయోగిస్తున్నది.



మహిళలూ – పేదవర్గాల సాధికారత అనేది ఈ దేశ రాజ్యాంగం ఇచ్చిన హామీ. ఈ హామీని అమలుపరచడంలో విఫలమైన ప్రభుత్వాధినేతలందరూ ఈ విషయంలో దోషులే. ఎటువంటి వివక్ష లేకుండా అందరికీ సమాన హక్కులూ, సమాన అవకాశాలూ కల్పించడం ద్వారానే క్రమంగా సాధికారత సాధ్యమవుతుంది. ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఈ క్రమం నెమ్మదించింది. ఇన్నాళ్లకు ఇప్పుడొక రాష్ట్ర ప్రభుత్వం దాని వేగాన్ని పెంచే పని ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భారత రాజ్యాంగం ఆశయాల మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలకు, అన్నివర్గాల మహిళలకు ఒక్కొక్కటిగా ఆర్థిక రాజకీయ సాంఘిక హోదాలను కట్టబెడుతూ వెళుతున్నారు.

ఈ అవకాశాలను ఉపయోగించుకొని సాధికారత పథంలో పరుగు తీయాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో సామాజిక సాధికార యాత్ర పేరుతో ఒక జన జాగృత కార్యక్రమానికి వారు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్లు భుజాన వేసుకున్న మాట నిజమే. ఆ పార్టీ ప్రభుత్వమే, ఆ పార్టీ అధినేతే స్వయంగా పేదవర్గాల సాధికారతను ఒక పవిత్ర లక్ష్యంగా పరిగణిస్తున్నప్పుడు అదే పార్టీ ఈ కార్యక్రమానికి ముందు నడవడం అసహజమేమీ కాదు. వెనుకబడిన వర్గాలను వెన్నెముక వర్గంగా మలిచే కార్యక్రమం వల్ల పాలక పార్టీ పలుకుబడి మరింత పెరుగుతుందనడం కూడా వాస్తవమే. ఈ ఒక్క కారణం చాలదా యెల్లో మీడియా కళ్లు మంటెక్కడానికి! దానికి తోడు శ్రామిక వర్గాల సాధికారతను సిద్ధాంతపరంగానే చంద్రబాబు కూటమి వ్యతిరేకిస్తున్నది.

కబుర్లు ఏవైనా చెప్పవచ్చు. ఆచరణ ఏమిటన్నదే కీలకం. వైఎస్ జగన్ ప్రభుత్వం చేపట్టిన సాధికారతకు బాటలు వేసే ప్రతి కార్యక్రమాన్ని చంద్రబాబు పార్టీ – యెల్లో మీడియా తీవ్రంగా వ్యతిరేకించాయి. పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం విద్యాబోధనను వ్యతిరేకించాయి. ఇప్పటికీ అభాసుపాలు చేయడానికి, విఫలం చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. మహిళల పేరు మీద సొంత ఇల్లు కట్టించే కార్య క్రమాన్ని వ్యతిరేకించాయి. కోర్టు మెట్లెక్కాయి. అమరావతి శాసన రాజధాని పరిధిలో బలహీనవర్గాల ప్రజలకు ఇళ్ల పట్టాలిస్తే ఘోరమైన, క్రూరమైన అపచారం జరిగినట్టు గావుకేకలు పెట్టాయి. బాబు గార్లు ఉండాల్సిన చోట బడుగులు నివసించడమేమిటని వాదించాయి. కుల భ్రష్టమైపోతారట, మైలపడిపోతారట! ఇదే విషయాన్ని పాలిష్ చేసి చెప్పారు. జనాభా సమతుల్యత దెబ్బతింటుందని! కోర్టులో కూడా ఇదే వాదన చేశాయి.

పేదింటి ఆడబిడ్డల చదువు మధ్యలో ఆగిపోకుండా, బాల్య వివాహాల రుగ్మతను రూపుమాపే విధంగా పెళ్లి కానుకల కార్యక్రమాన్ని డిజైన్ చేస్తే కూడా ఈ కూటమి మండిపడింది. కారణం ఆడపిల్లల మీద అభిమానం కాదు. వారి అభివృద్ధి మీద ద్వేషం. అమ్మ ఒడి, చేయూత, ఆసరా వంటి కార్యక్రమాలను ఎద్దేవా చేశారు. ఇలాగైతే ఈ రాష్ట్రం దివాళా తీస్తుందని శాపనార్థాలు పెట్టారు. ఖర్చు చేయడానికి ప్రజల చేతిలో డబ్బులుంచాలని అభిజిత్ బెనర్జీ వంటి ఆర్థిక వేత్తలు చెప్పినా మన యెల్లో కూటమికి తలకెక్కలేదు. జనం సొమ్ముతో సొంత వ్యాపారాలు చేసుకునే మన 'చీ'ట్ ఫండ్ ముఠాకు అభిజిత్ ముఖర్జీలు, అమర్త్యసేన్‌లతో ఏం పని? చివరకు ఆర్థిక వేత్తలు చెప్పిందే నిజమైంది. జీఎస్‌డీపీ గ్రోత్ రేట్‌లో ఏపీ అగ్రగామిగా నిలబడింది. ఆర్థిక వ్యవస్థ పటిష్ఠమవడంతో పాటు లక్షలాది పేద కుటుంబాల ఆత్మగౌరవం పెరిగింది. ఆత్మ విశ్వాసం ఇనుమడించింది.

పేద వర్గాల ప్రజలు సాధికారతను సంతరించుకోవడానికి ఉపయోగపడే ప్రతి కార్యక్రమం మీదా చంద్రబాబు – యెల్లో ముఠా దాడులు చేస్తూనే వస్తున్నది. సాధికారత కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా మలిచి ప్రజలను చైతన్యం చేయడానికి సిద్ధమవగానే 'ఈనాడు' పత్రిక అన్ని విలువల్నీ వదిలేసింది. దిగంబరంగా నిలబడింది. చివరకు ఉచిత పత్రిక అవతారమెత్తింది. 'సాక్షి' చదివే పాఠకులందరికీ ఫ్రీగా పత్రికను పంచడం మొదలుపెట్టింది. ఇది తొలి దశ. క్రమంగా పాఠకులందరికీ పంచడానికి సిద్ధమవుతున్నది. ఇప్పటికే 'ఈనాడు' పాఠకులుగా వున్నవారు వచ్చేనెల బిల్లు కట్టే పరిస్థితి లేదు. పక్కింట్లో ఫ్రీగా వేస్తున్నప్పుడు తాను మాత్రం ఎందుకు బిల్లు కట్టాలి. చివరికి ఫ్రీగా పేపర్ వేయించుకోవడానికి కూడా నెలకు రెండు ప్రియా పచ్చడి సీసాలు గిఫ్టుగా ఇవ్వాల్సిన దుస్థితిలోకి మన ఉచిత పత్రిక కూరుకొనిపోవచ్చు. స్వర్ణోత్సవ సంవత్సరంలోకి అడుగిడిన వేళ ఈ విషాదం దాని స్వయంకృతం.

సామాజిక సాధికారత యాత్ర మొదలవగానే ఫ్రీ పేపర్ కార్యక్రమాన్ని ఈ పత్రిక ప్రారంభించింది. ఈ కార్యక్రమం వల్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందనేది ఒక కారణం కావచ్చు. అసలు కారణం పేదల, మహిళల సాధికారతకు యెల్లో కూటమి వ్యతిరేకమన్న విషయం గతంలో అనేక మార్లు రుజువైంది. బీసీలు జడ్జీలుగా పనికిరారని కేంద్ర న్యాయశాఖకు లేఖ రాసిన వారెవరు? చంద్రబాబు. ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని ఈసడించుకున్న వారెవరు? చంద్రబాబు.

పేద వర్గాల ప్రజలు సాధికారతను సంతరించుకోవడానికి ఉపయోగపడే ప్రతి కార్యక్రమం మీదా చంద్రబాబు – యెల్లో ముఠా దాడులు చేస్తూనే వస్తున్నది. సాధికారత కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా మలిచి ప్రజలను చైతన్యం చేయడానికి సిద్ధమవగానే 'ఈనాడు' పత్రిక అన్ని విలువల్నీ వదిలేసింది. దిగంబరంగా నిలబడింది. చివరకు ఉచిత పత్రిక అవతారమెత్తింది. 'సాక్షి' చదివే పాఠకులందరికీ ఫ్రీగా పత్రికను పంచడం మొదలుపెట్టింది. ఇది తొలి దశ. క్రమంగా పాఠకులందరికీ పంచడానికి సిద్ధమవుతున్నది. ఇప్పటికే 'ఈనాడు' పాఠకులుగా వున్నవారు వచ్చేనెల బిల్లు కట్టే పరిస్థితి లేదు. పక్కింట్లో ఫ్రీగా వేస్తున్నప్పుడు తాను మాత్రం ఎందుకు బిల్లు కట్టాలి. చివరికి ఫ్రీగా పేపర్ వేయించుకోవడానికి కూడా నెలకు రెండు ప్రియా పచ్చడి సీసాలు గిఫ్టుగా ఇవ్వాల్సిన దుస్థితిలోకి మన ఉచిత పత్రిక కూరుకొనిపోవచ్చు. స్వర్ణోత్సవ సంవత్సరంలోకి అడుగిడిన వేళ ఈ విషాదం దాని స్వయంకృతం.

సామాజిక సాధికారత యాత్ర మొదలవగానే ఫ్రీ పేపర్ కార్యక్రమాన్ని ఈ పత్రిక ప్రారంభించింది. ఈ కార్యక్రమం వల్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందనేది ఒక కారణం కావచ్చు. అసలు కారణం పేదల, మహిళల సాధికారతకు యెల్లో కూటమి వ్యతిరేకమన్న విషయం గతంలో అనేక మార్లు రుజువైంది. బీసీలు జడ్జీలుగా పనికిరారని కేంద్ర న్యాయశాఖకు లేఖ రాసిన వారెవరు? చంద్రబాబు. ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని ఈసడించుకున్న వారెవరు? చంద్రబాబు. దళితులు... మీకెందుకురా అధికారాలు, రాజకీయాలు... అవన్నీ మేం చూసుకుంటామని బోధించిన వారెవరు? బాబు శిష్యపరమాణువు చింతమనేని ప్రభాకర్. కోడలు మగపిల్లాడిని కంటానంటే అత్త వద్దంటుందా అని మీడియా సమావేశంలోనే ప్రవచించిన వారెవరు? చంద్రబాబు. మహిళా అధికారి పట్ల వందలాదిమంది సాక్షిగా దుశ్శాసనుడిలా ప్రవర్తించింది ఎవరు? చంద్రబాబు శిష్య పరమాణువు చింతమనేని ప్రభాకర్.

బీసీల తోకలు కత్తిరిస్తానని బెదిరించిందెవరు? చంద్రబాబునాయుడు. ఎస్సీ పిల్లలు శుభ్రంగా ఉండరు, స్నానాలు చెయ్యరని తిట్టిపోసిందెవరు? చంద్రబాబు కొనుగోలు చేసిన ఆదినారాయణరెడ్డి. ముస్లిం మైనారిటీలకూ, గిరిజనులకూ మంత్రి పదవి లేకుండా చేసిందెవరు? చంద్రబాబు నాయుడు. రాజ్యాంగబద్ధమైన గిరిజన సలహా మండలి ఏర్పాటును అటకెక్కించిందెవరు? చంద్రబాబు నాయుడు. ఈ రకమైన దుర్నీతిని ప్రశ్నించకుండా, ప్రస్తావించకుండా, ఎండ గట్టకుండా ఆమోదముద్ర వేసిన ప్రముఖ పత్రికారాజము ఏది? మన ఉచిత పత్రిక, దాని తోకపత్రిక. ఇటువంటి ముఠా ప్రజా సాధికారతను ఏ రకంగా సహిస్తుంది?



జనతంత్రం


వర్ధెల్లి మురళి

రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో రోజూ వేలాదిమంది బహుజనులు సాధికారత కోసం నినదిస్తూ ప్రదర్శనలు చేస్తున్నారు. సభల్లో సగటున ఇరవై నుంచి పాతికవేల మంది చొప్పున మూడు ప్రాంతాల్లో ప్రజలు పాల్గొంటున్నారు. ఉష్ట పక్షికి భయం వేసినప్పుడు దాని తలను ఇసుకలో దాచేస్తుందట! అప్పుడేమీ కనపడదు. భయం తగ్గిన తర్వాత మళ్లీ బయటకు తీస్తుంది. ఉచిత పత్రికకు కూడా అటువంటి భయమేదో ఉన్నట్టుంది. బాటలు నడిచీ, పేటలు కడచీ, కోటలన్నిటినీ దాటుకుంటూ వచ్చే శ్రామిక జనాన్ని చూస్తే భయం. అందుకే సభ ప్రారంభం కాకముందూ, ముగిసిన తర్వాత ఫోటోలు తీసి అచ్చేసుకొని సంబర పడుతున్నది. ఉష్ట్రపక్షి మాదిరిగా ఉచిత పత్రిక దాని తలను ఎక్కడో దాచుకుంటే నిజం దాగుతుందా? ఎన్నో టీవీ చానెళ్లు, పత్రికలు అసలు విషయాన్ని చూపెడుతున్నాయి కదా! అయినా సరే – నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు!

✧

కృత్రిమ గాలులు పనిచేస్తాయా?

ఇంకో నాలుగు రోజులు మాత్రమే! ఈనెల 30న తెలంగాణ రాష్ట్రం మూడో సర్కార్ ఎన్నికకు రంగం సిద్ధం చేసుకుంటున్నది. మూడో అసెంబ్లీ ఎన్నిక ముక్కోణపు పోటీగా మారడం విశేషం. ఎన్నికలన్న తర్వాత సర్వేలు, ప్రజాభిప్రాయ నాడీ జ్యోతిష్యాలు, 'గాలి' వేగాన్ని అంచనా వేసి చెప్పడాలు... ఇటువంటివన్నీ షరా మామూలే! ఒకదానికొకటి పొంతన లేకుండా రకరకాల సర్వే ఫలితాలు ఇప్పటికే వెల్లడయ్యాయి. ఇలా పొంతన లేకపోడానికి కారణం... ఇందులో కొన్ని 'ఉద్దేశపూర్వకమైనవి' కావడమే!



అన్ని రకాల సర్వే ఫలితాలను క్రోడీకరిస్తే, ఒక మూడు అంశాలు నిగ్గుతేలుతున్నాయి. ఒకటి – ఈసారి అధికార పార్టీ బీఆర్ఎస్ గట్టి పోటీని ఎదుర్కొంటున్నది. కొన్ని జిల్లాల్లో పాత బలాన్ని కాపాడుకున్నట్లు కనిపిస్తున్నా కొన్ని జిల్లాల్లో బలహీన పడినట్టు స్పష్టమవుతున్నది. రెండు – కాంగ్రెస్ పార్టీ గతంతో పోలిస్తే పుంజుకున్నది. అయితే ఈ పరిణామం కొన్ని ప్రాంతాలకే పరిమితం. రాష్ట్రవ్యాప్తంగా కనిపించడం లేదు. మూడు – బీసీ ముఖ్యమంత్రి ప్రకటన తర్వాత బీజేపీ పరిస్థితి గణనీయంగా మెరుగుపడింది. ఇదే ప్రకటన ఒక రెండు మూడు నెలల ముందు చేసి ఉన్నట్లయితే ఆ పార్టీ పరిస్థితి ఇంకా మెరుగ్గా ఉండేదన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

రాష్ట్రాన్ని భౌగోళికంగా విభజించి చెప్పవలసి వచ్చినప్పుడు ఉత్తర, దక్షిణ తెలంగాణలుగా చెప్పడం రివాజు. కానీ ఇప్పటి రాజకీయ పరిస్థితికి ఆ విభజన నప్పడం లేదు. రాష్ట్రానికి పడ మటి దిక్కున ఉన్న గ్రేటర్ హైదరాబాద్ (24), మెదక్ (10), నిజామాబాద్ (9) ప్రాంతాల్లోని అసెంబ్లీ స్థానాల్లో ఇప్పటికీ బీఆర్ఎస్ బలంగానే కనిపిస్తున్నది. మొత్తం సీట్లు 43. ఇందులో అనవాయితీగా మజ్లిస్ గెలిచే సీట్లు 7 తీస్తే మిగిలినవి 36. ఇందులో అత్యధిక సీట్లలో బీఆర్ఎస్ బలంగా ఉంటుందనీ, రెండో స్థానం కోసం బీజేపీ నుంచి కాంగ్రెస్ గట్టి పోటీ ఎదుర్కోవచ్చనీ క్షేత్రస్థాయి పరిశీలనలో తెలుస్తున్నది.

ఖమ్మం జిల్లాను ఉత్తర తెలంగాణగానూ, నల్లగొండను దక్షిణ తెలంగాణను పరిగణిస్తుంటారు. సరిహద్దు జిల్లాలైన ఈ రెండింటినీ కలిపి తూర్పు తెలంగాణగా భావించవచ్చు. ఈ రెండు ఉమ్మడి జిల్లాల్లో కలిపి 22 సీట్లున్నాయి. ఇక్కడ మెజారిటీ సీట్లలో కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం ఉన్నదని చెబుతున్నారు. బీజేపీ పరిస్థితి అట్లా కాదు. వాయవ్య దిక్కు ఎంట్రీ పాయింట్లో (ముధోల్, ఆదిలాబాద్, బోథ్, నిర్మల్, ఆర్మూర్, కోరుట్ల) బలంగా కనిపిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా పాకెట్ల మాదిరిగా విస్తరించింది.

బీఆర్ఎస్ స్థావరంలో 36 సీట్లు ఉండటమే గాక రెండో స్థానం కోసం బీజేపీ నుంచి గట్టి పోటీని కూడా కాంగ్రెస్ ఎదుర్కోవలసి ఉన్నది. ఇందుకు విరుద్ధంగా కాంగ్రెస్ స్థావరంలోని 22 సీట్లలో బీఆర్ఎస్ కచ్చితంగా గెలవగలిగే సీట్లు ఆరున్నాయి. మరో ఆరు సీట్లలో నువ్వా నేనా అనే పరిస్థితులున్నాయి. ఇది అధికార పార్టీకి సానుకూల అంశం. ఈ స్థావరాల నుంచి బయల్దేరి ఉమ్మడి జిల్లాలైన మహబూబ్‌నగర్, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో సీట్ల కోసం మూడు పార్టీలు వేటాడవలసి ఉన్నది. ఆదిలాబాద్ జిల్లాపై మూడు పార్టీలకూ భారీగానే ఆశలున్నాయి. గాలివాటం ఎటువైపున్నా మూడు పార్టీలు కూడా కచ్చితంగా బోణీ కొట్టే అవకాశం ఉన్నది. బొగ్గు బెల్ట్‌లో కాంగ్రెస్ బలంగా ఉన్నదనీ, మిగిలిన ప్రాంతాల్లో బీఆర్ఎస్, బీజేపీలకు అవకాశాలున్నాయనీ స్థానిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సిర్పూర్‌లో బీఎస్పీ అభ్యర్థి కూడా బలంగా కనిపిస్తున్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మూడు సీట్లు గెలుస్తామన్న నమ్మకంతో బీజేపీ నాయకులు పనిచేస్తున్నారు. పెద్దపల్లి బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉషకు కూడా రాష్ట్రవ్యాప్త గుర్తింపు లభించింది. రెండు ప్రధాన పార్టీల తరఫున రెడ్డి, వెలమ కులాలకు చెందిన ఇద్దరు బడా బాబులు హోరాహోరీ తలపడుతున్న చోట ఐఐటీ గ్రాడ్యుయేట్, పాతికేళ్ల పద్మశాలి యువతి గెలిస్తే బాగుండను కునే వాళ్లు రాష్ట్రవ్యాప్తంగా చాలామందే ఉన్నారు. ఇటువంటి కలలు ఫలించాలంటే మన ప్రజాస్వామ్యంలో చాలా పరిణతి రావాలి.

అన్ని రకాల సర్వే ఫలితాలను క్రోడీకరిస్తే, ఒక మూడు అంశాలు నిగ్గుతేలుతున్నాయి. ఒకటి – ఈసారి అధికార పార్టీ బీఆర్ఎస్ గట్టి పోటీని ఎదుర్కొంటున్నది. కొన్ని జిల్లాల్లో పాత బలాన్ని కాపాడుకున్నట్లు కనిపిస్తున్నా కొన్ని జిల్లాల్లో బలహీనపడినట్టు స్పష్టమవుతున్నది. రెండు – కాంగ్రెస్ పార్టీ గతంతో పోలిస్తే పుంజుకున్నది. అయితే ఈ పరిణామం కొన్ని ప్రాంతాలకే పరిమితం. రాష్ట్రవ్యాప్తంగా కనిపించడం లేదు. మూడు – బీసీ ముఖ్య మంత్రి ప్రకటన తర్వాత బీజేపీ పరిస్థితి గణనీయంగా మెరుగుపడింది. ఇదే ప్రకటన ఒక రెండు మూడు నెలల ముందు చేసి ఉన్నట్లయితే ఆ పార్టీ పరిస్థితి ఇంకా మెరుగ్గా ఉండేదన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

రాష్ట్రాన్ని భౌగోళికంగా విభజించి చెప్పవలసి వచ్చినప్పుడు ఉత్తర, దక్షిణ తెలంగాణలుగా చెప్పడం రివాజు. కానీ ఇప్పటి రాజకీయ పరిస్థితికి ఆ విభజన నప్పడం లేదు. రాష్ట్రానికి పడమటి దిక్కున ఉన్న గ్రేటర్ హైదరాబాద్ (24), మెదక్ (10), నిజామాబాద్ (9) ప్రాంతాల్లోని అసెంబ్లీ స్థానాల్లో ఇప్పటికీ బీఆర్ఎస్ బలంగానే కనిపిస్తున్నది. మొత్తం సీట్లు 43. ఇందులో అనవాయితీగా మజ్లిస్ గెలిచే సీట్లు 7 తీస్తే మిగిలినవి 36. ఇందులో అత్యధిక సీట్లలో బీఆర్ఎస్ బలంగా ఉంటుందని, రెండో స్థానం కోసం బీజేపీ నుంచి కాంగ్రెస్ గట్టి పోటీ ఎదుర్కోవచ్చనీ క్షేత్రస్థాయి పరిశీలనలో తెలుస్తున్నది.

ఇప్పటి నుంచి ప్రయత్నిస్తే గదా ఏదో ఒకరోజు ఆ నవయుగం ఆవిష్కృతమయ్యేది. నిజానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సంస్థాగతంగా బీఆర్ఎస్ చాలా బలంగా ఉన్నది. అయినా కాంగ్రెస్ పార్టీ బాగా పుంజుకున్నట్టు జరుగు తున్న ప్రచారం నేపథ్యంలో ఈ జిల్లాను హోరాహోరీ పోటీ కోటాలో వేయాల్సి వస్తున్నది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కూడా రెండు మూడు సీట్లలో సంచలనం సృష్టిస్తామని బీజేపీ నాయకత్వం చెప్పుకొస్తున్నది. అందుకు అనుగుణంగానే చాప కింద నీరు మాదిరిగా పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయి. జిల్లాలో ప్రత్యేక ఆకర్షణ పాలకుర్తి నియోజ కవర్గం. ఇక్కడి నుంచి రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు బీఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్నారు. ఓటమి ఎరగకుండా అనేక పోరాటాల్లో గెలిచిన వార్ వెటరన్ ఎర్రబెల్లి. కానీ ఈసారి ఒక పాతికేళ్ల యువతితో హోరాహోరీ పోటీని ఎదుర్కొంటున్నట్టు వార్తలు వస్తున్నాయి. అమెరికాలో చదువుకొని వచ్చిన యశస్విని రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా మంత్రికి గట్టి పోటీని ఇస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇప్పుడు రాజకీయ కురుక్షేత్రాన్ని తలపిస్తున్నది.

పద్నాలుగు నియోజకవర్గాలున్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రస్తుతం టాప్ ట్రెండింగ్‌లో కొల్లాపూర్ నియోజకవర్గం ఉన్నది. రెడ్డి, వెలమ వర్గాలకు చెందిన ఇద్దరు దొరలు అక్కడ తలపడుతున్నందుకు కాదు. ఒక నిరుపేద దళిత యువతి... పేరు కర్నె శిరీషా అలియాస్ బర్రెలక్క. అక్కడ బరిగీసి నిలబడింది. ఏ పార్టీ అండ లేదు. ఇండిపెండెంట్‌గానే! పుట్టెడు పేదరికం కారణంగా చిన్న టిఫిన్ సెంటర్ నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్న తల్లికి అండగా ఉంటూ ఓపెన్ యూని వర్సిటీ ద్వారా డిగ్రీ పూర్తి చేసింది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలించలేదు. నాలుగు బర్రెలు కొనుక్కొని పోషిస్తూ సోషల్ మీడియా ద్వారా బర్రెలక్క పేరుతో ప్రజా జీవితంలోకి ఎంట్రీ ఇచ్చింది.

నిరుద్యోగ యువత తరఫున తాను నిరసనను వ్యక్తం చేయడానికి ఎన్నికలను ఒక సాధనంగా మలుచుకోవాలని నామినేషన్ వేసింది. ఈమె పోస్ట్ చేసిన వీడియోలు ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తిస్తున్నాయి. రాష్ట్రం నలుమూలల నుంచి యువతీ యువకులు తండోపతండాలుగా కొల్లాపూర్‌కు వెళ్లి బర్రెలక్కకు మద్దతును ప్రకటిస్తున్నారు. దీనర్థం అక్కడ బర్రెలక్క గెలుస్తుందని కాదు. అంత ఆశలేదు. ఒకవేళ కొల్లాపూర్ ప్రజల్లో హఠాత్తుగా ఏదో ఒక నవ చైతన్యం ప్రవేశించి బర్రెలక్క గెలిస్తే అదొక యుద్ధ ప్రకటనే! నోట్ల కట్టల ప్రజాస్వామ్యానికి రోజులు దగ్గర పడినట్టే!

ఉమ్మడి పాలమూరులో బీజేపీ మూడు సీట్లపై ఆశలు పెట్టుకున్నది. కర్ణాటక సరిహద్దుల్లోని ఒక నియోజకవర్గాన్ని, గతంలో రెండుసార్లు గట్టి పోటీ ఇచ్చిన మరో నియోజక వర్గాన్ని ఖాయంగా గెలుస్తామని ఆ పార్టీవారు చెబుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఈ జిల్లాలో మెజారిటీ సీట్లు గెలుస్తామని ఢంకా బజాయించి చెబుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక పవనం బాగా బలంగా ఉంటే తప్ప బీఆర్ఎస్ ఆధిక్యాన్ని తగ్గించడం ఈ జిల్లాలో సాధ్యం కాకపోవచ్చు.

బీఆర్ఎస్‌ను ఓడించి అధికారంలోకి ఖాయంగా వస్తామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ అందుకు దోహదపడే కారణ మేమిటో స్పష్టంగా చెప్పలేకపోయింది. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత కారణమా? లేక కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను చూసి జనం మురిసిపోతున్నారనుకోవడమా? ప్రభుత్వ వ్యతిరేకతే కారణమైతే కాంగ్రెస్‌కే జనం ఎందుకు ఓట్లేయాలి? బీజేపీ రూపంలో మరో ప్రత్యామ్నాయం కూడా ఉన్నది కదా! పైగా బీసీ ముఖ్యమంత్రిని ఇస్తామని బీజేపీ చేసిన వాగ్దానం మెజారిటీ రాష్ట్ర ప్రజలను ఆకర్షి స్తున్నప్పుడు కాంగ్రెస్‌నే ప్రత్యామ్నాయంగా ఎందుకు ఎంచుకోవాలి?

కాంగ్రెస్ మేనిఫెస్టో పట్ల సానుకూలత పెల్లుబకడానికి అందులో ఏమున్నది? కేసీఆర్ అమలు చేస్తున్న కార్యక్రమాలనే కొంచెం అటూ ఇటూ మార్చి అచ్చేశారు. ఆయన ఇస్తున్న డబ్బుల కంటే ఎక్కువ ముట్ట చెబుతామని చెప్పారు. కాలానుగుణంగా ఎవరైనా ఈ పెంపుదల చేయాల్సిందే. అంతకుమించిన మౌలికమైన మార్పుల ప్రతిపాదన ఈ మేనిఫెస్టోలో ఏమీ లేదు. అంతకంటే బీజేపీ చెప్పిన బీసీ ముఖ్యమంత్రే వ్యవస్థలో ఒక గుణాత్మకమైన మార్పును సూచించే హామీ అవుతుంది. కనుక కాంగ్రెస్ చేసిన వాగ్దానాలకు అనుగుణంగా ప్రజాస్పందన ఉన్నదనేది అవాస్తవం. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉన్నదని అనుకుంటే ప్రతిపక్షానికి జరిగే లబ్ధిలో బీజేపీ కూడా కచ్చితంగా భాగస్వామి అవుతుంది. ఆ పార్టీ చెబుతున్నట్టు రాబోయే ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రభుత్వ వ్యతిరేకత ఒక ప్రభంజనంలా లేకుండా సాధారణ స్థాయిలోనే ఉంటే బీఆర్ఎస్ పార్టీ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించే అవకాశాలే ఉంటాయి.

పదేళ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వంపై ఎంతోకొంత వ్యతిరేకత వ్యక్తమవడం సర్వసాధారణం. కానీ తెలంగాణలో ఇప్పుడు ప్రచార మవుతున్నంత తీవ్రస్థాయిలో ఉన్నదా అనేది సందేహాస్పదం. అంత తీవ్ర వ్యతిరేకతకు తగిన ప్రాతిపదిక లేదు. ఇప్పుడు అందుతున్న సమాచారం మేరకు హైదరాబాద్‌లో వ్యాపార ప్రయోజనాలున్న కొందరు కోటీశ్వరులు గత కొంతకాలంగా కేసీఆర్ ప్రభుత్వాన్ని తప్పించే ఉపాయాలను అన్వేషిస్తున్నారు. సలహాలు – సంప్రతింపుల కోసం యెల్లో మీడియా పెద్దలను కూడా తరచూ కలుస్తున్నట్టు ఇప్పుడిప్పుడే వార్తలు బయటకొస్తున్నాయి. ఈ వ్యవహారానికి అందుబాటులో ఉండి మార్గదర్శనం చేయడం కోసమే చంద్రబాబు లేని జబ్బులు తెచ్చుకొని మెడికల్ బెయిల్ సంపాదించారన్నది నిర్ద్వంద్వంగా రూఢి అవుతున్నది. ఆయన రహస్య భేటీలు నిరాఘాటంగా జరిగిపోతున్నాయి.

ఈ మొత్తం స్కీములో భాగంగానే తెలంగాణ రాజకీయ వాతావరణంలోకి కృత్రిమ పవనాలను ప్రవేశ పెట్టినట్టు తెలుస్తున్నది. కొన్ని సర్వే సంస్థలను వశపరచుకొని అనుకూలమైన రిపోర్టులను ప్రచారంలో పెట్టారు. సరికొత్త ఎత్తుగడగా రూమర్ స్ప్రెడర్‌లను (వదంతుల వ్యాపకులను) రంగంలోకి దించారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ద్గర ఈ రూమర్ స్ప్రెడర్స్ తమ వృత్తి నైపుణ్యాలను ప్రదర్శించారు. కాంగ్రెస్ పార్టీ వేవ్ రాబోతున్నదని, ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉన్నదని సోషల్ మీడియా ప్రచారానికి ఆజ్యం పోశారు. దసరా సెలవులను కూడా ఈ ప్రయోజనానికి వాడు కున్నారు. ఈ ప్రభుత్వం కొనసాగితే పిల్లలకు ఉద్యోగాలు రావనే ప్రచారం విస్తృతంగా చేశారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ వ్యతిరేక ప్రచారాలను అధికార వర్గాలు గానీ, అధికార పార్టీ కార్యకర్తలు గానీ పసిగట్టలేకపోయారు.

ఒక స్వార్థ వ్యాపార – రాజకీయ ముఠా రూమర్ స్ప్రెడర్స్‌నూ, సోషల్ మీడియా సైన్యాన్నీ రంగంలోకి దించి బీజేపీ సింగిల్ డిజిట్ దాటదనీ, ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉన్నదనీ గత రెండు మాసాలుగా పెద్దఎత్తున ప్రచారంలో పెట్టింది. ఇప్పుడు కాంగ్రెస్‌కు అనుకూలంగా గాలి వీస్తున్నదనే ప్రచారాన్ని మొదలు పెట్టారు. ఈ కృత్రిమ 'గాలుల' ప్రభావం ప్రజల మీద ఏ మేరకు పడిందనే విషయం మరో వారం రోజుల్లో వెలువడే ఎన్నికల ఫలితాలతో తేలిపోతుంది. ఎన్నికల ఫలితాలను హైజాక్ చేయడానికి ఈ ముఠా ఇంత తీవ్రంగా ఎందుకు ప్రయత్నిస్తున్నదో, ఇన్ని వ్యయ ప్రయాసలకు ఎందుకోర్చుకుంటున్నదో ప్రజలు తెలుసుకోవలసిన అవసరం ఉన్నది.

vardhelli1959@gmail.com

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, కార్తీక మాసం, తిథి: శు.చతుర్దశి ప.3.09 వరకు, తదుపరి పౌర్ణమి, నక్షత్రం: భరణి ప.2.10 వరకు, తదుపరి కృత్తిక, వర్జ్యం: రా.2.00 నుండి 3.32 వరకు, దుర్ముహూర్తం: ప.3.55 నుండి 4.43 వరకు, అమృతఘడియలు: ఉ.9.32 నుండి 11.03 వరకు, కార్తీక పౌర్ణమి; రాహుకాలం: సా.4.30 నుంచి 6.00 వరకు, యమగండం: ప.12.00 నుంచి 1.30 వరకు, సూర్యోదయం: 6.14, సూర్యాస్తమయం: 5.20.



సాక్షి ఫొటోగ్రాఫర్లకు అవార్డులు

హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో సాక్షి ఫొటోగ్రాఫర్లు అవార్డులు గెల్చుకున్నారు. విజయవాడ వన్‌టౌన్‌లోని ఓ ఫంక్షన్ హాలులో శనివారం జరిగిన కార్యక్రమంలోవి.రూబెన్, మనువిశాల్, సనకా లక్ష్మీపవన్, చక్రపాణి, ప్రసాద్ అవార్డులు అందుకున్నారు.

– సాక్షి, విజయవాడ

శ్రీవారి మెట్టు మార్గంలో డీఎస్పీ మృతి



కృపాకర్ మృతదేహం

తిరుమల: భద్రతా విధుల నిమిత్తం శ్రీవారి మెట్టుమార్గం నుంచి కాలినడకన తిరుమలకు వస్తున్న ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్(ఐఎస్‌డబ్ల్యూ) డీఎస్పీ కృపాకర్ శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ప్రధాని మోదీ తిరుమల పర్యటన నేపథ్యంలో భద్రత నిమిత్తం కృపాకర్ తిరుపతి చేరుకున్నారు. శనివారం కాలినడకన శ్రీవారిమెట్టు మార్గం నుంచి తిరుమలకు వస్తుండగా 1805 మెట్టు వద్ద గుండెపోటుతో కుప్పకూలిపోయారు. దీన్ని గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే ఆయన్ని తిరుమలలోని అశ్విని ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. కృపాకర్ స్వస్థలం కృష్ణాజిల్లా పోరంకి. ఆయన మృతిపై కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. మృతదేహాన్ని తిరుమల అశ్విని ఆసుపత్రిలో భద్రపరచి, అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

భారత రాజ్యాంగం.. అత్యుత్తమం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు



మాట్లాడుతున్న ఘంటా రామారావు

చేబ్రోలు: ప్రపంచదేశాలలోని రాజ్యాంగాలలో మన దేశ రాజ్యాంగం అత్యుత్తమమైనదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు అన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నేషనల్ లా డే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఘంటా రామారావు మాట్లాడుతూ.. న్యాయశాస్త్రాన్ని అభ్యసించే విద్యార్థులు ప్రతి రోజు కొత్త విషయాలను, సరికొత్త టెక్నాలజీని నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఢిల్లీలోని యూనివర్సిటీ ఆఫ్ లా ఫ్యాకల్టీ డాక్టర్ పరిక్షిత్ సిరోహి మాట్లాడుతూ.. సమాజంలోని ప్రతి సమస్యను పరిష్కరించేది లాయరేనన్నారు. ప్రస్తుతం డిజిటలైజేషన్, సైబర్ నేరాలు పెరుగుతున్నందు వలన న్యాయశాస్త్రం చదివే విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి కొత్త టెక్నాలజీలపై పట్టు సాధించాలని సూచించారు. నేషనల్ లా డేను పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు సర్టిఫికెట్లను, మెమోంటోలను అందజేశారు. విజ్ఞాన్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీల్లో 'పంచతంత్ర' ప్రణాళిక

పది, ఇంటర్‌లో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా 100రోజుల యాక్షన్ ప్లాన్

- పబ్లిక్ పరీక్షలు రాయనున్న 30,964 మంది కేజీబీవీ విద్యార్థినులు
- ఉత్తమ ఫలితాలు సాధిస్తే నగదు పురస్కారాలు
- టీచర్లు లేనిచోట గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి ఆదేశాలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల(కేజీబీవీ)లోని విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థినులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంపై దృష్టి సారించింది. ఈ మేరకు 100 రోజుల 'పంచతంత్ర' ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందులో ఆయా విద్యాలయాల ప్రిన్సిపాల్స్, టీచర్లతోపాటు డీఈవోలు, ప్రాజెక్టు కో–ఆర్డినేటర్లు, జీసీడీవోలు, ఎంఈవోలు చేపట్టాల్సిన విధివిధానాలను సమగ్ర శిక్ష ఉన్నతాధికారులు రూపొందించి కేజీబీవీలకు పంపారు. శనివారం నుంచి వచ్చే ఏడాది మార్చి 6వ తేదీ వరకు (100 రోజులు) అనుసరించాల్సిన రోజువారీ ప్రణాళికను పాటించాలని ఆదేశాలు జారీ చేశారు.

ప్రతి టీచర్ 15 మంది విద్యార్థులపై శ్రద్ధ పెట్టేలా..

కేజీబీవీల్లో 2022–23 విద్యా సంవత్సరం పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో రాష్ట్ర సగటు కంటే తక్కువ ఉత్తీర్ణత నమోదైంది. పదో తరగతిలో 67 శాతం, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం విద్యార్థులు 59.37 శాతం, రెండో సంవత్సరం విద్యార్థులు 41.84 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలు పునరావృతం కాకుండా ఉండేందుకు విద్యాశాఖ వందరోజుల ప్రణాళికను అమలు చేస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలోని 352 కేజీబీవీల్లో పదో తరగతి విద్యార్థులు 13,217 మంది, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 9,654 మంది, రెండో ఏడాది విద్యార్థులు 8,093 మంది, మొత్తం 3,0964 మంది ఉన్నారు. వీరందరూ ఉత్తీర్ణులయ్యేలా పాఠ్యాంశాల వారీగా యాక్షన్ ప్లాన్‌ను తయారు చేశారు. ఇందులో స్టడీ ప్లానింగ్, వారాంతపు పరీక్షలు, చదువులో వెనుకబడినవారిపై ప్రత్యేక శ్రద్ధ, ఉన్నతాధికారుల పర్యవేక్షణ, ఉపాధ్యాయులు–తల్లిదండ్రుల సమావేశాలు కీలకంగా ఉన్నాయి. ప్రతి టీచర్ 15 మంది విద్యార్థినులపై వ్యక్తిగత పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఈసారి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు రూ.5 వేలు, నూరు శాతం ఫలితాలు సాధించిన విద్యాలయాలకు రూ.50 వేల నగదు బహుమతి ఇస్తామని సమగ్ర శిక్ష ప్రకటించింది. ఉపాధ్యాయుల కొరత ఉన్న విద్యాలయాల్లో గెస్ట్ ఫ్యాకల్టీని నియమించాలని ఇప్పటికే సమగ్ర శిక్ష ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. కాగా, వచ్చే నెలాఖరు నాటికి విద్యార్థినులకు డబుల్ బంకర్ బెడ్లు అందించనున్నారు.



ఉత్తమ ఫలితాలకు పురస్కారం



గత ఏడాది ఫలితాలు ఈసారి పునరావృతం కాకుండా చర్యలు తీసుకున్నాం. పది, ఇంటర్మీడియెట్ పరీక్షలు రాసే విద్యార్థినులు, ఉపాధ్యాయులపై ఈ వంద రోజులు రాష్ట్ర స్థాయిలో అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి పెడతారు. అన్ని సబ్జెక్టులను కవర్ చేస్తూ రోజువారీ స్టడీ ప్లాన్, టైం టేబుల్ ఇచ్చాం. వెనుకబడిన విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక స్టడీ మెటీరియల్‌ను కూడా ఇస్తాం. ఇంటర్‌లో బాగా చదివేవారి కోసం ప్రత్యేక స్టడీ మెటీరియల్‌ను ఇస్తాం. వారు నీట్, జేఈఈ మెయిన్స్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలు రాసేందుకు వీలుగా శిక్షణ ఉంటుంది.

– డి.మధుసూదనరావు, కేజీబీవీ కార్యదర్శి

ఐఎంఏ అధ్యక్షుడిగా జేసీ నాయుడు



ఐఎంఏ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న జేసీ నాయుడు

సాక్షి ప్రతినిధి, విజయనగరం:ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా విజయనగరానికి చెందిన డాక్టర్ ముర్రు జయచంద్రనాయుడు (జేసీ నాయుడు) శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌వీ అశోకన్, ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రీహరిరావు, రాష్ట్ర అసోసియేషన్ తాజా మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ, కార్యదర్శి డాక్టర్ పి.ఫణిదర్, వైద్యుడు జి.సమరం సమక్షంలో శనివారం రాత్రి మంగళగిరిలోని డాక్టర్స్ స్పోర్ట్ అకాడమీ (డీఎస్‌ఏ) గ్రౌండ్స్‌లో ఏపీకాన్–2023 వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా జయ చంద్రనాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా 'సాక్షి'తో మాట్లాడుతూ.. దాడుల నుంచి వైద్యుల రక్షణకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి యాక్ట్ 11/2008 తీసుకొచ్చారని గుర్తు చేశారు. అందులో సాంకేతికంగా కొన్ని మార్పులు చేస్తే వైద్యులకు సంపూర్ణంగా రక్షణ లభిస్తుందన్నారు. ఈ విషయమై ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశామని, ఆయన సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. ఆస్పత్రులు, క్లినిక్‌లకు ప్రతి ఐదేళ్లకోసారి సింగిల్ విండో రిజిస్ట్రేషన్ విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని సింగిల్ స్పెషాలిటీ 20 బెడ్ల ఆస్పత్రులకూ ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తే మరింత మందికి వైద్య సౌకర్యం అందుబాటులోకి వస్తుందని సూచించారు. విధాన పరిషత్‌లో వైద్యులకు ప్రత్యేకంగా ఒక ఎమ్మెల్సీ సీటును ప్రభుత్వం కేటాయించాలని కోరారు.

విశాఖకు ప్రభుత్వ శాఖల తరలింపు హర్షణీయం

1,154వ రోజు రిలే నిరాహార దీక్షలో బహుజన పరిరక్షణ సమితి నాయకులు



రిలే నిరాహార దీక్షలో బహుజన పరిరక్షణ సమితి నాయకులు

తాడికొండ: విశాఖపట్నానికి వివిధ ప్రభుత్వ శాఖలను తరలించేందుకు వీలుగా కార్యాలయాలు కేటాయించడం హర్షణీయమని బహుజన పరిరక్షణ సమితి నాయకులు అన్నారు. దీంతో పరిపాలనా రాజధానిగా విశాఖలో కార్యకలాపాలు నిర్వహించేందుకు మార్గం సుగమం అవుతుందని అభిప్రాయపడ్డారు. మూడు రాజధానులకు మద్దతుగా గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 1,154వ రోజుకు చేరాయి. పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను సైతం వ్యతిరేకిస్తూ అమరావతి పేరుతో కులవాదులు చేస్తున్న రాద్ధాంతం అంతా ఇంతా కాదన్నారు. కేవలం 29 గ్రామాలను అడ్డుపెట్టుకుని ప్రపంచ స్థాయి రాజధాని పేరుతో మాజీ సీఎం చంద్రబాబు చేసిన భారీ అవినీతి బయటపడకుండా ఉండేందుకే కులవాదులు డ్రామాలు ఆడుతున్నారనేది బహిరంగ సత్యమన్నారు. బహుజన పరిరక్షణ సమితి నాయకులు పులి దాసు, ఈపూరి ఆదాం, మాదిగాని గురునాథం, కొలకలూరి లోకేష్, నూతక్కి జోషి పలువురు దళిత నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

తెలంగాణ

తెలంగాణలో రూ.వంద కోట్ల విలువైన మద్యం పట్టివేత

అక్రమంగా మద్యం తరలింపుపై ఎక్సైజ్ ఉక్కుపాదం

సాక్షి, హైదరాబాద్: ఎన్నికల వేళ.. రాజకీయ పార్టీల మద్యం పంపిణీపైన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఉక్కుపాదం మోపింది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు అక్రమంగా తరలిస్తున్న సుమారు రూ.వంద కోట్లకు పైగా విలువైన 36.02 కోట్ల లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ శాఖ తెలిపింది. ఈ నెల 24వ తేదీన ఒక్క రోజే రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన తనిఖీల్లో రూ.1,91,48,544 విలువైన 71,189.70 లీటర్ల మద్యం బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే 30.31 కిలోల ఎన్‌డీపీఎస్ (మాదక ద్రవ్యాలు)ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.7,57,750 ఉంటుందని చెపుతున్నారు. ఎన్నికల ప్రకటన వెలువడినప్పటి నుంచి ఇప్పటి వరకు 2,47,460 కిలోల ఎన్‌డీపీఎస్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని మొత్తం విలువ రూ.10,65,78,642 ఉంటుందని అధికారులు తెలిపారు. మరో నాలుగు రోజుల్లో ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఎక్సైజ్ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్ శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఇప్పటి వరకు మద్యం నియంత్రణకు చేపట్టిన చర్యలను సమీక్షించారు. అలాగే రానున్న నాలుగైదు రోజులు ఎంతో కీలకం కావడంతో మద్యం అక్రమ సరఫరాను అరికట్టేందుకు ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లు, అసిస్టెంట్ సూపరింటెండ్‌లు, సీఐలు, ఎస్‌ఐలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలతో సమావేశమయ్యారు. అక్రమ మద్యం పంపిణీపైన నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు.

లిక్కర్ స్కాంకు బీజమిక్కడే: ఎంపీ మనోజ్ తివారీ

సాక్షి, హైదరాబాద్: 'ఢిల్లీ లిక్కర్ స్కాంకు ఇక్కడే బీజం పడింది. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు అరెస్టు అయ్యారు. అవినీతికి పాల్పడిన వారెవరూ తప్పించుకోలేరు. కోడ్ వర్డ్స్‌తో చాటింగ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా జైలుకు వెళ్తారు' అని బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ వ్యాఖ్యానించారు. శనివారం ఇక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో తాను అనేక ప్రాంతాల్లో పర్యటించినప్పుడు లక్ష ఉద్యోగాలు ఎక్కడా అని యువత అడుగుతున్నారని చెప్పారు. నిరుద్యోగ భృతి, కేజీ టు పీజీ ఉచితవిద్య, 7 లక్షల మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు వంటి హామీలు అమలు చేయలేదని విమర్శించారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం ఆలోచనలన్నీ ఒకేలాగా ఉంటాయన్నారు.

నిశ్శబ్దం విప్లవం మొదలైంది: జీవీఎల్

తెలంగాణను సీఎం కేసీఆర్ రాజకీయాల కోసం వాడుకొని దగా చేశారని బీజేపీ ఎంపీ జీవీఎల్ నర్సింహారావు మండిపడ్డారు. 'ధరణి పేరుతో దొరికిందల్లా దోచుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో అవినీతి చేశారు' అని ఆరోపించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోదీ చెప్పిందే చేస్తారని, బీసీ సీఎం నినాదంతో ఇక్కడ నిశ్శబ్ద విప్లవం మొదలైందని, ఈ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వస్తాయని అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి దమ్ముంటే బీసీ సీఎం ప్రకటన చేయాలని సవాల్ విసిరారు.

ఒక్కో ఓటునూ ఒడిసిపట్టండి

- పోలింగ్ ముగిసేదాకా అప్రమత్తంగా ఉండండి
- బీఆర్‌ఎస్ కీలక నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం కేసీఆర్

సాక్షి, హైదరాబాద్: ఎన్నికల ప్రచారంతోపాటు పోలింగ్ ముగిసేదాకా కూడా పార్టీ యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండాలని.. క్షేత్రస్థాయిలో ఒక్కో ఓటును ఒడిసిపట్టాలని బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలకు ఆ పార్టీ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. అన్ని స్థాయిల నేతలు, కార్యకర్తలు సర్వశక్తులూ ఒడ్డి పనిచేయాలని ఆదేశించారు. పార్టీ కేడర్ ప్రతీ గడపకూ వెళ్లాలని, బీఆర్‌ఎస్‌కే ఓటేసేలా ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ నెల 28న ఎన్నికల ప్రచారం ముగుస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పార్టీ అభ్యర్థుల ప్రచార తీరుతెన్నులపై కేసీఆర్ శనివారం సుదీర్ఘంగా సమీక్షించారు. పార్టీ అభ్యర్థులు, ఇన్‌చార్జులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పలువురితో ఫోన్లలో మాట్లాడారు. శనివారం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరగాల్సిన బీఆర్‌ఎస్ బహిరంగ సభ రద్దయిన నేపథ్యంలో.. కేసీఆర్ రోజంతా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో సమీక్షలు నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా ప్రచార తీరుతెన్నులు, అభ్యర్థుల పనితీరు, ఇతర పార్టీల స్థితిగతులపై పార్టీ నేతలతో చర్చించారు. గెలుపు అవకాశాల ఆధారంగా నియోజకవర్గాలను కేటగిరీలుగా వర్గీకరించి, మెరుగుపడాల్సిన నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన దిద్దుబాటు చర్యలపై అభ్యర్థులు, నియోజకవర్గ ఇన్‌చార్జులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ గెలుపోటములపై మౌఖిక ప్రచారాలతో గందరగోళానికి గురికావద్దని, తాజా సర్వే ఫలితాలు పార్టీకి అనుకూలంగా ఉన్నాయని, ఆత్మవిశ్వాసంతో పనిచేయాలని నేతలకు కేసీఆర్ సూచించారు.

'స్కాంగ్రెస్' ప్రకటనను తొలగించాలి

- కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీని 'స్కాంగ్రెస్'గా పేర్కొంటూ బీఆర్‌ఎస్ పార్టీ ఓ ఆంగ్ల పత్రికకు జారీ చేసిన ప్రకటనను తక్షణమే పత్రిక ఈ–పేపర్ నుంచి తొలగించాలని కేంద్ర ఎన్నికల సంఘం శనివారం ఆదేశించింది. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ(ఎంసీఎంసీ) నుంచి అనుమతి తీసుకోకుండా ఈ ప్రకటన జారీ చేశారని నిర్ధారణ కావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ పార్టీ చేసిన ఫిర్యాదుపై ఈ మేరకు ఈసీ చర్యలు తీసుకున్నట్టు అధికారులు తెలియజేశారు. రాజకీయ పార్టీలు పత్రికలకు జారీ చేసే ప్రకటనలను ముందుగా ఎంసీఎంసీ కమిటీ పరిశీలనకు సమర్పించాల్సి ఉంటుంది. ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా ప్రకటన ఉందా? లేదా? పరిశీలించి అవసరమైతే మార్పులను ఎంసీఎంసీ కమిటీ సూచిస్తుంది. ఎంసీఎంసీ ఆమోదించిన ప్రకటనలను మాత్రమే మీడియాకు జారీ చేయాల్సి ఉంటుంది.

తెలంగాణ

పోటీ చేయని స్థానాల్లో కాంగ్రెస్‌కే మద్దతు!

- సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి వెల్లడి
- చంద్రబాబుపై కేసులో నిజానిజాలు కోర్టులోనే తేలుతాయని వ్యాఖ్య

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సీపీఎం మద్దతు ప్రకటించింది. తెలంగాణలో తాము పోటీ చేయని నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు ఓటేయాలని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు. బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్‌కు ఓటేస్తామని, బీజేపీని ఓడించడమే తమ లక్ష్యమన్నారు. శనివారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ల ఆధ్వర్యంలో జరిగిన 'మీట్ ది మీడియా' కార్యక్రమంలో సీతారాం ఏచూరి మాట్లాడారు. తెలంగాణలో హంగ్ వస్తే కూడా సీపీఎం మద్దతు కాంగ్రెస్‌కేనన్నారు. సీపీఎం పోటీ చేయని చోట ఎవరికి మద్దతు ఇస్తారన్న దానిపై పార్టీ కేంద్ర కమిటీ వైఖరి ఒకరకంగా, రాష్ట్ర కమిటీ వైఖరి ఒకరకంగా ఉందన్న ప్రశ్నపై ఆయన పై విధంగా సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో హంగ్ పరిస్థితి వస్తే బీఆర్‌ఎస్‌కు బీజేపీ మద్దతు ఇస్తుందని కూడా ఆయన సంచలన వ్యాఖ్య చేశారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం, రాజస్తాన్‌లలో బీజేపీ గెలవడం కష్టంగానే ఉందని ఏచూరి అన్నారు. తెలంగాణలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు ఎవరికివారు తాము గెలుస్తామన్న ధీమాతో ఉన్నారన్నారు. ఎలక్షన్ కమిషన్, ఈడీ, సీబీఐలు బీజేపీ చేతిలో బందీ అయ్యాయని ఆరోపించారు. బీజేపీకి ఎక్కడ తక్కువ సీట్లు వచ్చినా ఈడీ, సీబీఐ ద్వారా ఎలాగో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విమర్శించారు. కాగా, చంద్రబాబు అరెస్ట్‌పై అడిగిన ప్రశ్నకు ఏచూరి సమాధానమిస్తూ, 'చంద్రబాబు అరెస్ట్‌ను ఖండించాం. ఆ కేసులో అనేకమంది ఉన్నారు. వాస్తవమేంటనేది కోర్టు ముందుకు వచ్చినప్పుడు ఆ కేసు వ్యవహారం బయటపడుతుంది. అప్పుడు నిజానిజాలు వెలుగుచూస్తాయి' అన్నారు.

నివేదన పూలతో ప్రధానికి టీటీడీ జ్ఞాపిక

- టీటీడీ ఆలయాల్లో ఉపయోగించిన పూల పొడులతో శ్రీవారి చిత్రపటం
- 27న దర్శనం తర్వాత ప్రధానమంత్రికి అందించనున్న అధికారులు
- ఈ టెక్నాలజీతో దేశంలోనే ప్రథమ జ్ఞాపికగా రికార్డు



శ్రీవారి చిత్రపటాన్ని పూల పొడులతో తయారు చేసిన శ్రీవారి పుష్పప్రసాద సిబ్బంది

తిరుపతి రూరల్: తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని ఆలయాల్లో దేవతామూర్తులకు నివేదించిన పూలతో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి టీటీడీ అరుదైన జ్ఞాపికను అందించనుంది. దేవుళ్లకు వినియోగించిన పవిత్రమైన పూలను ప్రత్యేక పద్ధతుల్లో వాటి రంగు, సువాసన చెక్కు చెదరకుండా ఎండబెట్టి ఇప్పటి వరకు శ్రీవారి, పద్మావతి అమ్మవార్ల చిత్రపటాలను తయారు చేస్తున్నారు. అయితే అందివచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో ఈసారి శ్రీవారి చిత్రపటాన్ని తయారు చేస్తున్నారు. దేశంలోనే పూల పొడులతో ఇలా చిత్రపటాలు చేయడం ఇదే ప్రథమం. ఈనెల 26, 27 తేదీల్లో శ్రీవారి సేవకు విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఈ సరికొత్త విధానంతో తయారు చేసిన శ్రీవారి చిత్రపటం జ్ఞాపికను అందించాలని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ధర్మారెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు తిరుపతిలోని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన వర్సిటీకి చెందిన చీని, నిమ్మ పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ రాచకుంట నాగరాజు ఆధ్వర్యంలో శ్రీవారి పుష్పప్రసాద తయారీ కేంద్రంలో జ్ఞాపిక పనులు నిర్వహించారు. ఈ టెక్నాలజీని ప్రధానమంత్రికి వివరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ భాగస్వామ్యంతో టీటీడీ శ్రీవారి పుష్పప్రసాదం పేరుతో ఇప్పటికే పూల రెమ్మలతో శ్రీవారి, అమ్మవారి చిత్రపటాలు, కీ చైన్లు, డాలర్స్‌ను తయారు చేసి భక్తులకు అందిస్తోంది. ప్రారంభించిన ఏడాదిలోనే దాదాపు రూ.1.20 కోట్ల ఉత్పత్తులను భక్తులకు అందించింది.

తెలంగాణ

పెరిగిన నేర చరితులు!

ఈసారి పోటీలో ఉన్న అభ్యర్థుల్లో 23% మందిపై క్రిమినల్ కేసులు

మొత్తం 2,290 మందిలో 521 మంది నేర చరితులు

- టాప్ ప్లేస్‌లో కాంగ్రెస్, తర్వాత బీజేపీ, ఆ తర్వాత బీఆర్‌ఎస్
- 2018 ఎన్నికలలో 368 మంది పైనే కేసులు
- 2023 అసెంబ్లీ బరిలో 25 శాతం మంది కోటీశ్వరులు
- పది శాతానికే పరిమితమైన మహిళా అభ్యర్థులు
- అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ వెల్లడి

సాక్షి, హైదరాబాద్/సాక్షి, న్యూఢిల్లీ: గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈసారి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల్లో నేర చరితులు పెరిగారు. నేర చరిత్ర, పెండింగ్ కేసులు ఉన్న వారికి ఎన్నికల్లో సీట్లు కేటాయించవద్దని సుప్రీంకోర్టు సూచించినప్పటికీ రాజకీయ పార్టీలు అది పాటించక పోవడం గమనార్హం. మొత్తం 2,290 మంది అభ్యర్థుల్లో 23 శాతం మంది తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్టుగా అఫిడవిట్లలో పేర్కొన్నారని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) వెల్లడించింది. 2018 ఎన్నికలలో 1,777 మంది అభ్యర్థులకు గాను 21 శాతం (368) మంది అభ్యర్థులపై క్రిమినల్ కేసులు ఉండగా, ఈ ఎన్నికల్లో క్రిమినల్ కేసులు ఉన్నవారు 521 మంది ఉన్నారని ఏడీఆర్ వివరించింది. 353 మంది అభ్యర్థులపై సీరియస్ క్రిమినల్ కేసులు (5 ఏళ్ల అంతకు మించి శిక్షపడే కేసులు) ఉండగా, ఈ సంఖ్య 2018లో 321గా ఉన్నట్టు తెలిపింది. ఈ నెల 30న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. కాగా అభ్యర్థుల అఫిడవిట్లను పరిశీలించి వారిపై పెండింగ్ కేసులు, విద్యార్హతలు, ఆర్థిక స్థితిగతులు, వయస్సులు, మహిళలు, పురుషుల సంఖ్య తదితర వివరాలతో ఓ నివేదిక రూపొందించినట్టు ఏడీఆర్ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్లు రాకేశ్ దుబ్బుడు, వై.రాజేంద్రప్రసాద్ తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.

కాంగ్రెస్‌లో ఎక్కువ..

అన్ని ప్రధాన పార్టీలు క్రిమినల్ కేసులు ఉన్న అభ్యర్థులకు టిక్కెట్లు (14% నుంచి 72% వరకు) ఇచ్చాయి. అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ నుంచి 85 (72%) మంది, బీజేపీ నుంచి 79 (71%) మంది, అధికార బీఆర్‌ఎస్ పార్టీ నుంచి 57 (48%) మంది, బీఎస్పీ నుంచి 40 (37%) మంది, సీపీఐ(ఎం) నుంచి 12 (63%) మంది, ఏఐఎంఐఎం నుంచి ఐదుగురు (56%), ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి 10 (24%) మంది క్రిమినల్ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారని ఏడీఆర్, తెలంగాణ ఎలక్షన్ వాచ్ సంస్థలు వెల్లడించాయి.

కోటీశ్వరులూ పెరిగారు

గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల్లో కోటీశ్వరుల సంఖ్య పెరిగింది. మొత్తం అభ్యర్థుల్లో 25 శాతం మంది కోటీశ్వరులు కాగా, రూ.10 లక్షల లోపు ఆదాయం ఉన్న వారు 41.48% ఉన్నారు. ఇక ముగ్గురుకు మించి అభ్యర్థులపై క్రిమినల్ కేసులు ఉన్నట్లయితే అటువంటి నియోజకవర్గాలను రెడ్ అలర్ట్ నియోజకవర్గాలుగా గుర్తించారు. 2018లో రెడ్ అలర్ట్ నియోజకవర్గాలు 78 ఉండగా, ప్రస్తుత (2023) ఎన్నికల్లో ఇవి 96కు పెరిగాయి. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో ఈ ఎన్నికల్లో మహిళలకు ఆయా పార్టీలు ఇచ్చే సీట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని అంచనా వేసినా అది జరగలేదు. అన్ని పార్టీల్లో కలిపి పోటీలో ఉన్న (2,290 మంది) అభ్యర్థుల్లో 10% మంది మాత్రమే మహిళా అభ్యర్థులు కావడం గమనార్హం.

ప్రధాన పార్టీలదే హవా

ప్రధాన రాజకీయ పార్టీలన్నీ సంపన్న అభ్యర్థులకే అత్యధికంగా సీట్లు కేటాయించాయి. మొత్తం 2,290 మంది అభ్యర్థులలో 580 (25%) మంది కోటీశ్వరు లు ఉన్నారు. బీఆర్‌ఎస్‌కు చెందిన 114 (96%) మంది, కాంగ్రెస్‌కు చెందిన 111 (94%) మంది, బీజేపీకి చెందిన 93 (84%)మంది, బీఎస్పీకి చెందిన 30 (28%) మంది, ఏఐఎంఐఎంకి చెందిన 8 (89%) మంది, సీపీఐ(ఎం)కి ఏడుగురు (37%) కోటి రూ పాయల కంటే ఎక్కువ ఆస్తులను ప్రకటించారు. 25 మంది తమకు ఒక్క రూపాయి కూడా ఆస్తి లేదని ప్రకటించడం గమనార్హం. కాగా 1,185 (52%) మంది తమకు అప్పులు ఉన్నాయని తెలిపారు. వీరిలో బీఆర్‌ఎస్ అభ్యర్థులే ఎక్కువగా ఉన్నారు.

ఆస్తుల్లో వివేక్ ఫస్ట్

చెన్నూర్ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేకానంద్ తన ఆస్తుల వి లువ రూ.606+ కోట్లుగా ప్రకటించి ప్రథమ స్థానంలో నిలిచారు. రూ.458+ కోట్లతో మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, రూ.433 కోట్లతో పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీని వాస్‌రెడ్డి రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. సీఎం కేసీఆర్ తన సంపద రూ.58+ కోట్లుగా, ఈటల రాజేందర్, కేటీఆర్‌లు రూ.53+ కోట్లుగా, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రూ.30+ కోట్లుగా ప్రకటించారు.

దాదాపు సగం యువ అభ్యర్థులే

979 (43%) మంది తమ విద్యార్హతలను 5 నుంచి 12వ తరగతి మధ్య ఉన్నట్లు ప్రకటించగా, 1,143 (50%) మంది గ్రాడ్యుయేట్ లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగి ఉన్నట్లు ప్రకటించారు. 26 మంది అభ్యర్థులు కేవలం అక్షరాస్యులని, 89 మంది నిరక్షరాస్యులని తెలిపారు. 1,027 (45%) మంది అభ్యర్థులు తమ వయస్సు 25 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉన్నట్లు ప్రకటించగా, 1,062 (46%) మంది 41–60 మధ్య ఉన్నట్లు తెలిపారు.

అభ్యర్థుల ఆదాయం, ఆస్తుల విలువ రూ.కోట్లలో ..

ఆస్తుల విలువ రూ.ల్లో	అభ్యర్థులు	అభ్యర్థుల%
రూ.5 కోట్లు అంతకంటే ఎక్కువ	270	11.79 శాతం
రూ.2 కోట్ల నుంచి రూ.5 కోట్లు	150	6.55 శాతం
రూ.50 లక్షల నుంచి రూ.2 కోట్లు	381	16.64 శాతం
రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షలు	539	23.54 శాతం
రూ.10 లక్షల లోపు	950	41.48 శాతం

రాజస్తాన్‌లో 75% పోలింగ్

చెదురుమదురు ఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతం

జైపూర్

రాజస్తాన్ అసెంబ్లీకి శనివారం జరిగిన ఎన్నికల్లో 75 శాతం పోలింగ్ నమోదైంది. చెదురుమదురు ఘటనలు మినహా మొత్తమ్మీద ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని అధికారులు తెలిపారు. పోలింగ్ బూత్‌ల నుంచి పూర్తి స్థాయిలో సమాచారం అందాక తుది పోలింగ్ గణాంకాలను వెల్లడిస్తామని చీఫ్ ఎలక్టోరల్ అధికారి ప్రవీణ్ గుప్తా అన్నారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 74.06% పోలింగ్ నమోదైంది. ఈ దఫా కనీసం ప్రతి నియోజకవర్గంలో 75 శాతం పోలింగ్‌ను ఎన్నికల కమిషన్ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర అసెంబ్లీలోని 200 సీట్లకు గాను 199 స్థానాలకు పోలింగ్ జరిపారు. ఓటర్ల సంఖ్య 5.25 కోట్లు. మొత్తం 51వేల పోలింగ్ బూత్‌లలో ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్, సాయంత్రం 6 గంటలతో ముగిసింది. అప్పటికే క్యూల్లో ఉన్న వారు ఓటు వేసేందుకు అవకాశమిచ్చినట్లు అధికారులు చెప్పారు. సాయంత్రం 5 గంటల సమయానికి 68.2శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా జైసల్మేర్, ఆ తర్వాత హనుమాన్‌గఢ్, ధోల్‌పూర్ జిల్లాల్లో భారీ పోలింగ్ నమోదైనట్లు సీఈవో గుప్తా తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆకస్మిక మృతితో శ్రీగంగానగర్ జిల్లాలోని కరణ్‌పూర్ నియోజకవర్గం ఎన్నిక వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. భద్రత కోసం 1.70 లక్షల మంది భద్రతా సిబ్బందిని రంగంలోకి దించారు. శనివారం ఉదయం ఓటు హక్కు మొదటగా వినియోగించుకున్న ప్రముఖుల్లో సీఎం అశోక్ గెహ్లోత్, కేంద్రమంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, కైలాశ్ చౌదరి, మాజీ సీఎం వసుంధరా రాజె, మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్ తదితరులున్నారు. గెహ్లోత్, షెకావత్ జోధ్‌పూర్‌లో, చౌదరి బలోత్రాలో, రాజె ఝులావర్‌లో, పైలట్ జైపూర్‌లోనూ ఓటేశారు. ఓట్ల లెక్కింపు డిసెంబర్ 3న ఉంటుంది.



జీవర్ జిల్లా సెంద్రా గ్రామంలోని పోలింగ్ బూత్ వద్ద ఓటేసేందుకు క్యూలో నిలబడిన మహిళలు

స్వల్ప ఘటనలు..

దీగ్ జిల్లా కమన్ గ్రామంలో రాళ్లు రువ్వుకున్న ఘటనలో పోలీస్ అధికారి సహా ఇద్దరు గాయపడ్డారు. 'గుమికూడిన గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు 12 రౌండ్ల కాల్పులు జరిపారు. కొన్ని నిమిషాలపాటు పోలింగ్‌కు అంతరాయం ఏర్పడింది'అని దీగ్ జిల్లా ఎస్పీ చెప్పారు. సికార్ జిల్లా ఫతేపూర్‌లో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. రాళ్లు రువ్వడంతో ఒక జవాను గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ చెప్పారు. ధోల్‌పూర్ బారి నియోజకవర్గంలోని ఓ బూత్ వద్ద పోలింగ్ ఏజెంట్, మరో వ్యక్తికి మధ్య జరిగిన గొడవతో పోలింగ్ కొద్దిసేపు నిలిచిపోయినట్లు కలెక్టర్ అనిల్ కుమార్ చెప్పారు. టోంక్ జిల్లా ఉనియారాలో 40 మంది వ్యక్తులు పోలింగ్ బూత్‌లోకి ప్రవేశించేందుకు యత్నించగా అడ్డుకున్నట్లు ఎస్పీ రాజశ్రీ రాజ్ చెప్పారు. సుమేర్‌పూర్ స్థానం బీజేపీ అభ్యర్థి తరఫు ఏజెంట్ శాంతి లాల్, ఉదయ్‌పూర్‌లో సత్యేంద్ర అరోరా(62) అనే ఓటరు పోలింగ్ బూత్‌ల వద్దే గుండెపోటుతో చనిపోయారు. కొద్ది చోట్ల రీపోలింగ్ చేపట్టే విషయంలో పరిశీలకుల నివేదిక అందాక నిర్ణయం తీసుకుంటామని సీఈవో గుప్తా వివరించారు. పోలింగ్ ప్రక్రియ నిలిచిపోయినట్లు సమాచారం లేదన్నారు. కొన్ని బూత్‌లలో ఈవీఎంలు మొరాయించినట్లు ఫిర్యాదులు వచ్చినా అవి చాలా తక్కువగానే ఉన్నాయని చెప్పారు. ప్రత్యేకించి యువ ఓటర్ల కోసం పోలింగ్ బూత్‌ల వద్ద సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేశారు.



సచిన్ పైలట్



వసుంధరా రాజె



ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్

తేజస్‌లో మోదీ





సాక్షి బెంగళూరు: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం బెంగళూరులోని హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్)కు విచ్చేసిన సందర్భంగా దేశీయంగా తయారైన తేలికపాటి యుద్ధ విమానం తేజస్‌లో ప్రయాణించారు. యుద్ధ విమానంలో దేశ ప్రధాని ప్రయాణించడం ఇటీవలి కాలంలో ఇదే తొలిసారి కావడం విశేషం. శనివారం ఉదయం 9.30 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బెంగళూరులోని హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హాల్)కు చెందిన తయారీ యూనిట్‌కు ప్రధాని నరేంద్ర మోదీ వచ్చారు. పైలట్ యూనిఫామ్ ధరించి తేజస్ యుద్ధ విమానంలో సుమారు 10 నిమిషాల పాటు ప్రయాణించారు. తన యుద్ధవిమాన ప్రయాణం తాలూకు ఫొటోలు, వీడియోలను ఆ తర్వాత ప్రధాని మోదీ తన సామాజిక మాధ్యమ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. 'తేజస్‌లో ప్రయాణం విజయవంతంగా పూర్తయింది. ఈ ప్రయాణ అనుభవం భారతదేశ దేశీయ సామర్థ్యాలపై నా నమ్మకాన్ని మరింతగా పెంచింది. దేశీయ టెక్నాలజీ, వైమానిక సత్తా, కృషి, అంకితభావం చూస్తే గర్వంగా ఉంది. స్వావలంబనలో ప్రపంచంలోని ఏ దేశంతోనూ భారత్ తీసిపోదు. భారతీయులుగా మనందరం ఈ విషయంలో భారత వాయుసేన, డీఆర్‌డీవో, హాల్‌ను అభినందించాల్సిందే'' అని మోదీ ట్వీట్ చేశారు. విమాన ప్రయాణం తర్వాత హాల్‌లోని తయారీ కేంద్రం పనితీరును ఆయన స్వయంగా పర్యవేక్షించారు.

క్లుప్తంగా...

తుది'దశ'లో ఆదిత్య ఎల్1

తిరువనంతపురం: సూర్యుడి సంబంధ అంశాలపై మరింత లోతైన అధ్యయనం కోసం ఇస్రో ప్రయోగించిన ఆదిత్య ఎల్–1 వ్యోమనౌక త్వరలోనే దాని ఎల్–1 పాయింట్‌లోకి చేరుకోనుందని ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ వెల్లడించారు. తొలి సౌండింగ్ రాకెట్‌ను ప్రయోగించి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్(వీఎస్ఎస్‌సీ)లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా సోమనాథ్ మాట్లాడారు. 'ఆదిత్య తన దిశలో దూసుకుపోతోంది. ఇది దాదాపు తన తుదిదశకు చేరుకుంది. ఎల్–1 పాయింట్‌లోకి దానిని చేర్చేందుకు సన్నాహక కార్యక్రమాలు చేపడుతున్నాం. వచ్చే ఏడాది జనవరి ఏడో తేదీకల్లా ఎల్–1లోకి ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు సిద్ధంచేశాం'' అని చెప్పారు.

ఢిల్లీలో 25 స్వైన్ కేసులు

సాక్షి, న్యూఢిల్లీ: వాయు కాలుష్యంతో తల్లడిల్లుతున్న దేశ రాజధాని ఢిల్లీలో స్వైన్ ఫ్లూ కేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా ఢిల్లీలో శనివారం ఒక్క రోజే 25 స్వైన్‌ఫ్లూ కేసులు నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ వెల్లడించింది. వీటితో కలుపుకుని ఈ ఏడాదిలో ఇప్పటి వరకు నమోదైన కేసులు 153కు చేరాయని పేర్కొంది. స్వైన్ ఫ్లూతో పాటు ఇన్‌ఫ్లూయెంజా (హెచ్3ఎన్2) కేసులు కూడా పెరగడంపై వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రోగుల్లో న్యుమోనియా ఇన్ఫెక్షన్ కూడా కనిపిస్తోందని చెబుతున్నారు.

కీవ్‌పై భారీగా డ్రోన్ల దాడి

కీవ్: ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పైకి రష్యా భారీ స్థాయిలో డ్రోన్ల దాడికి పాల్పడింది. 2022లో తమపై దురాక్రమణ మొదలయ్యాక రష్యా పాల్పడిన అతిపెద్ద డ్రోన్ దాడిగా ఉక్రెయిన్ మిలటరీ పేర్కొంది. శనివారం ఉదయం రాజధానితోపాటు చుట్టుపక్కల ప్రాంతాలపైకి రష్యా ప్రయోగించిన 75 ఇరాన్ తయారీ షహీద్ డ్రోన్లలో 66 డ్రోన్లను కూల్చివేసినట్లు తెలిపింది. వేకువజామున 4 గంటలకు మొదలై దాదాపు ఆరు గంటలపాటు కొనసాగిన ఈ దాడుల్లో పలు భవనాలు ధ్వంసం కాగా 11 ఏళ్ల బాలుడు సహా అయిదుగురు పౌరులు గాయపడ్డారు.

విపక్ష ఎంపీల ఐఫోన్లకు అలర్టులు...

భారత్‌కు యాపిల్ బృందం

న్యూఢిల్లీ: దిగ్గజ ఐటీ కంపెనీ యాపిల్ సైబర్ సెక్యూరిటీ ప్రతినిధులు త్వరలో భారత్‌కు రానున్నారు. గత నెలలో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే సహా పలువురు ప్రతిపక్ష పార్టీల నేతల ఐఫోన్లలో వార్నింగ్ నోటిఫికేషన్లు ప్రత్యక్షమవడంతో తీవ్ర దుమారం రేగిన తెలిసిందే. కేంద్ర ప్రభుత్వమే తమ ఫోన్లను హ్యాక్ చేయిస్తోందంటూ వారు ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ శాఖ ఆధ్వర్యంలోని సీఈఆర్‌టీ–ఐఎన్(కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం) యాపిల్ సంస్థకు నోటీసులిచ్చింది. భారత్‌లోని యాపిల్ సంస్థ ప్రతినిధులు సీఈఆర్‌టీ–ఐఎన్ నిపుణులను కలుసుకున్నారు. అయితే, ఈ సమస్య వారి సామర్థ్యానికి మించినదని తేలింది. దీంతో త్వరలోనే అమెరికా నుంచి యాపిల్ సైబర్ సెక్యూరిటీ ప్రతినిధుల బృందం ఇక్కడికి రానుందని ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వివరించారు.

ఒడిశాలో రోడ్డుప్రమాదం

ఆరుగురు మృతి, ఏడుగురికి గాయాలు

మల్కన్‌గిరి: ఒడిశాలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు చనిపోగా మరో ఏడుగురు గాయాలపాలయ్యారు. ఒడిశాలోని మల్కన్ గిరి జిల్లా కలిమెల సమితిలోని హంతాల్‌గూడ ఘాట్ రోడ్డులో శనివారం సిమెంట్, ఇనుప రాడ్లతో వెళ్తున్న టిప్పర్ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో టిప్పర్‌లో లోడుపై కూర్చున్న ఆరుగురు కూలీలు మృత్యువాత పడ్డారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు నవరంగ్‌పూర్ జిల్లా వాసులు.

2న అఖిల పక్ష భేటీ

న్యూఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు వచ్చే నెల 4వ తేదీ నుంచి ప్రారంభం కానుండగా 2వ తేదీన అఖిల పక్ష సమావేశాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. సెషన్‌కు ఒక రోజు ముందుగా అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఆనవాయితీ. కానీ, ఈసారి రెండు రోజులు ముందుగా ఈ భేటీని ఏర్పాటు చేసింది. డిసెంబర్ 4న మొదలై 22వ తేదీ వరకు సమావేశాలు కొనసాగనున్నాయి.

రాహుల్, ప్రియాంకా గాంధీలపై ఈసీకి బీజేపీ ఫిర్యాదు

న్యూఢిల్లీ: రాజస్తాన్‌లో ఎన్నికల వేళ ప్రచార గడువు ముగిశాక కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వాద్రా 'ఎక్స్'లో పెట్టిన పోస్టులు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని బీజేపీ పేర్కొంది. వీరిద్దరి సోషల్ మీడియా ఖాతాలను సస్పెండ్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలంటూ ఆ పార్టీ శనివారం ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. శనివారం కాంగ్రెస్‌ను గెలిపించాలంటూ ఆ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ 'ఎక్స్'లో.. 'రాజస్తాన్ ఉచిత వైద్యాన్ని ఎంపిక చేసుకుంటుంది. రాజస్తాన్ సబ్సిడీ సిలిండర్‌ను ఎంచుకుంటుంది. రాజస్తాన్ వడ్డీ లేని వ్యవసాయ రుణాన్ని కోరుకుంటుంది. రాజస్తాన్ ఇంగ్లిష్ విద్యను ఎంపిక చేసుకుంటుంది. రాజస్తాన్ పాత పింఛను విధానాన్నే కోరుకుంటుంది. రాజస్తాన్ కుల గణనకు ఎంచుకుంటుంది'అని రాహుల్ పేర్కొన్నారు. 'మీ ఓటు హక్కుల కోసం...' అంటూ కాంగ్రెస్ ఎన్నికల హామీలను ప్రియాంకా ఎక్స్‌లో జాబితాగా ఇచ్చారు.

డ్రిల్లింగ్‌కు భారీ అవాంతరం

- పూర్తిగా దెబ్బతిన్న ఆగర్ డ్రిల్లింగ్ మెషీన్ బ్లేడ్లు
- ఇక మాన్యువల్ డ్రిల్లింగ్ తప్పదేమో!
- కార్మికులు ఇంకొన్ని రోజులు లోపలే గడపాల్సిన పరిస్థితి

ఉత్తరకాశీ/న్యూఢిల్లీ: ఒకటి రెండు రోజుల్లో కార్మికులు సొరంగం నుంచి బయటకొస్తారన్న ఆశలకు గండి పడింది. ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లా సిల్‌క్యారా సొరంగం కూలిన ఘటనలో చిక్కుకున్న 41 మంది కార్మికులను కాపాడేందుకు చేస్తున్న ఆగర్ మెషీన్ డ్రిల్లింగ్‌ను నిలిపేశారు. శిథిలాల్లో ఉన్న ఇనుప కడ్డీలు డ్రిల్లింగ్ మెషీన్ బ్లేడ్లను నాశనం చేయడమే ఇందుకు అసలు కారణం. సొరంగం అంతర్గత నిర్మాణంలో వాడిన ఇనుప కడ్డీలు సొరంగం కూలాక శిథిలాల్లో చిందరవందరగా పడి ఆగర్ మెషీన్ ముందుకు కదలకుండా అడ్డుపడుతున్నాయి. దీంతో డ్రిల్లింగ్ వేళ మెషీన్ బ్లేడ్లన్నీ ధ్వంసమయ్యాయి. డ్రిల్లింగ్ ప్లాన్‌ను పక్కనబెట్టి ఇక మాన్యువల్‌గా తవ్వాలని అధికారులు ప్రాథమిక అంచనాకొచ్చారు. ఇంకా దాదాపు 12 మీటర్లమేర శిథిలాల గుట్టను తొలగించాల్సి ఉంది. ''ఇదంతా తొలగించి కార్మికులను బయటకు తెచ్చేందుకు ఇంకొన్ని రోజులు/వారాలు పట్టొచ్చు' అంటూ జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ సభ్యుడు, మాజీ లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అతా హస్నాయిన్ చేసిన మీడియా ప్రకటన కార్మికుల కుటుంబాల్లో భయాందోళనలు పెంచేసింది. క్రిస్మస్ పండుగ లోపు కార్మికులను రక్షిస్తామంటూ అంతర్జాతీయ టన్నెలింగ్ నిపుణుడు ఆర్నాల్డ్ డిక్స్ చెప్పడంచూస్తుంటే ఈ మొత్తం ప్రక్రియకు నెలరోజులు పట్టేట్టు ఉందని తెలుస్తోంది. ' మరో ప్రత్యామ్నాయ ప్రణాళిక సిద్ధంగా ఉంది. కొండ పైనుంచి నిట్టనిలువునా డ్రిల్లింగ్ వచ్చే 24–36 గంటల్లో మొదలెడతాం'' అని సయ్యద్ చెప్పారు. ' 25 మీటర్ల డ్రిల్లింగ్ పనులు పూర్తిచేసేందుకు హైదరాబాద్ నుంచి ప్లాస్మా కట్టర్‌ను తెప్పిస్తున్నాం' అని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ ఘటనాస్థలిలో చెప్పారు. డ్రిల్లింగ్‌ను నిలిపేయడంతో డ్రిల్లింగ్ చోటుదాకా వెళ్లి తాజా పరిస్థితిని ధామీ పర్యవేక్షించారు.

లోపలికి ల్యాండ్‌లైన్, ఘటనాస్థలిలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్

ప్రస్తుతానికి కార్మికులు క్షేమంగా ఉన్నారు. అయితే లోపల ఉన్న కార్మికుల మానసిక స్థైర్యం దెబ్బతినకుండా ఉండేందుకు సహాయకంగా లూడో వంటి బోర్డ్ ఆట వస్తువులతోపాటు మొబైల్ ఫోన్లను పంపించారు. నిరంతరం మాట్లాడేందుకు వీలుగా 'ల్యాండ్‌లైన్'ను పంపుతున్నారు. ఇప్పటికే ఘటనాస్థలిలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ను బీఎస్ఎన్ఎల్ ఏర్పాటుచేసింది. అక్కడి పరిస్థితిని ప్రత్యక్షంగా చూసేందుకు ఎండోస్కోపిక్ కెమెరాను వాడుతున్నారు.





హమాస్ చెర నుంచి తిరిగొచ్చిన భార్యబిడ్డలతో అషెర్, 9 ఏళ్ల కుమారునితో అవీ

కన్నలూ, నన్ను మిస్సయ్యారా!?

జెరుసలేం/టెల్ అవీవ్: శుక్రవారం రాత్రి వేళ. ఇజ్రాయెల్‌లోని ష్నెయిడర్ పిల్లల ఆస్పత్రి. ప్రధాన ద్వారమంతటా భావోద్వేగ పరిస్థితులు నెలకొని ఉన్నాయి. 57 ఏళ్ల అవీ జిబ్రీ చాలాసేపటి నుంచి ఎంతో ఆత్రుతతో, ఉద్వేగంతో అటూ ఇటూ తిరుగుతున్నాడు. మాటిమాటికీ ప్రధాన ద్వారం కేసి చూస్తూ గడుపుతున్నాడు. ఎట్టకేలకు అతని ఎదురుచూపులు ముగిశాయి. తొమ్మిదేళ్ల చిన్నారి ఒహద్ అతని వైపు మెరుపు వేగంతో పరుగెత్తుకొచ్చాడు. వస్తూనే, 'నాన్నా!' అంటూ గట్టిగా కరుచుకుపోయాడు. ఆ క్షణాన వారి ఆనందానికి అంతు లేకుండా పోయింది. ఆ వెనకే అవీ భార్య, తల్లి కూడా వచ్చి అతన్ని అమాంతం వాటేసుకున్నారు! ఆ పక్కనే ఉన్న 38 ఏళ్ల అషెర్‌దీ అతని పరిస్థితే! తన భార్య డొరాన్, కూతుళ్లు అవివ్ (4), రజ్ (2) ఆస్పత్రి ప్రాంగణంలో రెడ్ క్రాస్ వాహనం దిగీ దిగగానే వారి దగ్గరికి పరుగులు తీశాడు. ముగ్గురినీ బిగ్గరగా వాటేసుకున్నాడు. తనను చూసిన ఆనందంలో కేరింతలు కొడుతున్న కూతుళ్లను పదేపదే ఆప్యాయంగా తడిమి చూసుకుంటూ కన్నీటిపర్యంతమయ్యాడు. ''కన్నలూ, నన్ను మిస్సయ్యారా? నన్నే తలచుకుంటూ బాధ పడ్డారు కదూ!'' అంటూ కూతుళ్లపై ముద్దుల వర్షం కురిపించాడు.

49 రోజుల హమాస్ నిర్బంధం నుంచి తొలి విడతలో విడుదలైన 13 మంది ఇజ్రాయెల్ బందీలు తమవారిని కలుసుకున్న సందర్భంలో కనిపించిన భావోద్వేగ సన్నివేశాలివి. వీటికి సంబంధించి ఆస్పత్రి విడుదల చేసిన వీడియోలు వైరల్‌గా మారాయి. అక్టోబర్ 7 నాటి మెరుపు దాడిలో వీరంతా హమాస్ మిలిటెంట్లకు బందీలుగా చిక్కారు. చిన్నారి ఒహద్ హమాస్ చెరలోనే తొమ్మిదో పుట్టినరోజు చేసుకోవడం విశేషం! ఆ రోజు ఇజ్రాయెల్ అంతా అతని పుట్టినరోజు వేడుకలు జరిపి సంఘీభావం ప్రకటించింది! ఒహద్‌తో పాటే అతని తల్లి, నాయనమ్మ విడుదలైనా తాతయ్య హమాస్ చెరలోనే ఉన్నాడు. ఎమిలియా అలోనీ అనే ఐదేళ్ల చిన్నారి కూడా తల్లితో పాటు విడుదలైంది. తమకోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న నాయనమ్మను కలుసుకుని ఆనందంలో మునిగిపోయింది.

తిరుగుబాటు గళానికి స్వేచ్ఛ

రమల్లా: ఆమె పేరు మారా. పాలస్తీనా యువతి. వయసు 24 ఏళ్లు. కానీ ఎదిగే దశలో అత్యంత కీలకమైన 8 ఏళ్లు ఇజ్రాయెల్ చెరలో జైలు గోడల నడుమ గడిపింది! వందేళ్లకు సరిపడా అనుభవాలు చవిచూసింది. టీనేజీలో అత్యంత అవసరమైన అమ్మ ఆసరా కోసం ఎంతగానో అంగలార్చింది. అలాగని ధైర్యం మాత్రం కోల్పోలేదు. ఉత్తర ఇజ్రాయెల్‌లో తనను ఉంచిన డామన్ జైల్లోని పాలస్తీనా మహిళలు, మైనర్ల తరఫున గళమెత్తింది. చూస్తుండగానే ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య కీలక రాజకీయాంశంగా కూడా మారిపోయింది. దాంతో అక్టోబర్ 7న హమాస్ మెరుపుదాడి అనంతరం ముందు జాగ్రత్త చర్యగా మారాను మరో జైలుకు మార్చి ఇతరులతో కలిసే అవకాశం లేకుండా ఒంటరిగా ఉంచింది ఇజ్రాయెల్ ప్రభుత్వం! బందీల పరస్పర విడుదలలో భాగంగా శుక్రవారం ఇజ్రాయెల్ వదిలిపెట్టిన 39 మంది పాలస్తీనియన్లలో ఆమె కూడా ఉంది. లాంఛనాలన్నీ పూర్తై ఎట్టకేలకు శుక్రవారం రాత్రి విడుదలై రమల్లా చేరింది. తల్లి సౌసన్ అప్పటికే అక్కడ ఆమె కోసం క్షణమో యుగంగా ఎదురు చూస్తోంది. కూతురు వాహనం దిగుతూనే పరుగెత్తుకెళ్లి ఆప్యాయంగా హృదయానికి హత్తుకుంది. ఎనిమిదేళ్ల ఎడబాటును తలచుకుంటూ వారిద్దరూ కన్నీటి పర్యంతమయ్యారు. తల్లీకూతుళ్ల కలయికను చూసిన వాళ్లందరిలోనూ హర్షాతిరేకాలు పెల్లుబికాయి. ''నేను చెప్పలేదూ! నా కూతురు పోరాటాలతో రాటుదేలి అంతర్గత సౌందర్యంతో మెరిసిపోతోంది'' అని పాలస్తీనా మీడియాతో చెబుతూ మురిసిపోయింది సౌసన్.

స్కూలుకు వెళ్తుండగా...

మారా స్వస్థలం ఇజ్రాయెల్ నిర్బంధంలో ఉన్న తూర్పు జెరూసలేం. కొద్ది దూరంలోని స్కూలుకు వెళ్లే క్రమంలో తూర్పు, పశ్చిమ జెరూసలేం మధ్య ఉన్న ఎక్స్‌ప్రెస్ వేను దాటాల్సి వచ్చేది. 2015 అక్టోబర్లో 16 ఏళ్ల టీనేజర్‌గా స్కూలుకు వెళ్తుండగా ఎక్స్‌ప్రెస్ వే మీద ఇజ్రాయెల్ సైన్యం ఆమెపై కాల్పులకు దిగింది. గాయాలతో పడున్న మారాను అరెస్టు చేసింది. ఇజ్రాయెలీ సైనికాధికారిని పొడిచేందుకు ప్రయత్నించిందన్న అభియోగాలపై ఎనిమిదిన్నరేళ్ల జైలు శిక్ష పడింది. చేతిని తూట్లు పొడిచిన 12 తూటా గాయాలు శాశ్వతంగా అవిటిగా మార్చేశాయి. జైల్లో రోజులు అత్యంత దుర్భరంగా గడిచాయి. ముఖ్యంగా ఓ టీనేజర్‌గా తల్లి తోడు అత్యంత అవసరమైన తొలి రోజులు!'' అని తల్లి చేతులను గట్టిగా పట్టుకుంటూ గుర్తు చేసుకుంది మారా. కష్టాన్నైనా తట్టుకునే శక్తిని కూడా ఇచ్చాయని చెప్పుకొచ్చింది.



8 ఏళ్ల తర్వాత తల్లి చెంతకు మారా (ఎడమ)

నిలిచిన బందీల విడుదల!

జెరుసలేం: ఇజ్రాయెల్–హమాస్ బందీల విడుదల ఒప్పందానికి రెండో రోజే అవాంతరం ఎదురైంది. శనివారం దాదాపు 14 మంది ఇజ్రాయెలీలను వదిలేయాల్సిన హమాస్ అడ్డం తిరిగింది. గాజాకు అత్యవసర సాయం అందడంలో ఆలస్యంపై కినుక వహించింది. ఒప్పందంలో భాగంగా గాజాకు మరింత సాయాన్ని అనుమతించేందుకు ఇజ్రాయెల్ అంగీకరించడం తెలిసిందే. ఆ మేరకు గత రెండు రోజుల్లో 340కి పైగా ట్రక్కులు ఈజిప్టు వైపు నుంచి రఫా క్రాసింగ్ దాటాయి. కానీ ఇప్పటికీ అవి గాజాకు చేరుకోకపోవడంపై హమాస్ ఆగ్రహంగా ఉంది. వాటన్నింటినీ అనుమతించడంతో పాటు మరింత సాయం కూడా అందాల్సిందేనని పట్టుబడుతోంది. అప్పటిదాకా బందీలను వదిలేది లేదని చెప్పడంతో గందరగోళం నెలకొంది. అయితే గాజాలోకి వెళ్తున్న ట్రక్కులన్నింటినీ క్షుణ్నంగా తనిఖీ చేసి గానీ పోనిచ్చేది లేదని ఇజ్రాయెల్ సైన్యం చెబుతోంది. దానికి సమయం పడుతోంది తప్ప మరేమీ లేదని చెప్పింది. ఈ నేపథ్యంలో కాస్త ఆలస్యమైనా ఒప్పందం మేరకు బందీల విడుదల ప్రక్రియ కొనసాగుతుందని ఇజ్రాయెల్ విశ్వాసం వెలిబుచ్చింది. ఇజ్రాయెల్–హమాస్ మధ్య బుధవారం నాలుగు రోజుల కాల్పుల విరామణ ఒప్పందం కుదరడం తెలిసిందే. అందులో భాగంగా 50 మంది ఇజ్రాయెలీ బందీల విడుదలకు హమాస్, ప్రతిగా 150 మంది పాలస్తీనియా ఖైదీలను వదిలేసేందుకు ఇజ్రాయెల్ అంగీకరించాయి. గాజాకు మరింత అత్యవసర సాయాన్ని అనుమతించేందుకు కూడా ఇజ్రాయెల్ ఒప్పుకుంది. శుక్రవారం తొలి రోజు 24 మందిని హమాస్, 39 మంది పాలస్తీనియన్లను ఇజ్రాయెల్ విడుదల చేశాయి. శనివారం 14 మందిని వదిలేయనున్నట్టు హమాస్ ప్రకటించింది. 42 మంది పాలస్తీనియన్లను విడుదల చేస్తామని ఇజ్రాయెల్ ప్రకటించింది.

కొచ్చిన్ వర్సిటీలో తొక్కిసలాట...

నలుగురు విద్యార్థుల దుర్మరణం

కొచ్చి: కేరళలోని కొచ్చిన్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ఘోరం జరిగింది. వర్సిటీ టెక్ ఫెస్ట్‌లో భాగంగా శనివారం రాత్రి జరిగిన సంగీత విభావరిలో భారీ తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో నలుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఇద్దరు అమ్మాయిలు కాగా ఇద్దరు అబ్బాయిలు. మరో 64 మందికి విద్యార్థులు పైగా గాయపడ్డారు. నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్టు చెబుతున్నారు.

వర్షం, మెట్లే కారణం!

సంగీత విభావరి వర్సిటీ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో ఏర్పాటైంది. ప్రఖ్యాత నేపథ్య గాయని నికితా గాంధీ తదితరులు రావడంతో ఏకంగా 2 వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. దాంతో ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. విభావరి ఊపులో ఉండగా ఉన్నట్టుండి వర్షం కురవడంతో వెనక వైపున్న వాళ్లంతా తల దాచుకునేందుకు ముందుకు తోసుకొచ్చారు. ఆ తాకిడిని తాళలేక వేదిక ముందున్న వాళ్లంతా బయటికి పరుగులు తీశారు. అదే సమయంలో బయట తడుస్తున్న వాళ్లు కూడా లోనికి తోసుకొచ్చారు. దాంతో తీవ్ర గందరగోళం నెలకొంది. ఆడిటోరియంలోకి వచ్చేందుకు, వెళ్లేందుకు ఒకటే ద్వారం ఉండటంతో చూస్తుండగానే అక్కడ తోపులాట పెరిగిపోయింది. పలువురు విద్యార్థులు ఎత్తయిన మెట్ల మీది నుంచి పడిపోయారు. వారిని మిగతా వారు తొక్కుకుంటూ పరుగులు తీయడంతో పలువురు తీవ్ర గాయాల పాలయ్యారు. ఆరుగురి పరిస్థితి విషమించడంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. వారిలో నలుగురు అప్పటికే మరణించినట్టు వైద్యులు ధ్రువీకరించారు. దారుణంపై కేరళ సీఎం పినరాయి విజయన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇద్దరు మంత్రులను వెంటనే వర్సిటీకి పంపించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా ఆదేశించారు. ఉదంతంపై లోతుగా దర్యాప్తు జరిపిస్తామని ప్రకటించారు. విద్యార్థులు భారీగా రావడం, ఆకస్మిక వర్షమే ప్రమాదానికి దారి తీసినట్టు వర్సిటీ వీసీ డాక్టర్ శంకరన్ అభిప్రాయపడ్డారు.

బర్త్‌డేకు దుబాయ్ తీసుకెళ్లలేదని

భర్తను గుద్ది చంపేసింది

పుణె: తన పుట్టినరోజును పురస్కరించుకుని దుబాయ్‌కు తీసుకెళ్లి వేడుక చేయలేదనే వీరావేశంతో భర్తను భార్య పిడిగుద్దులు కురిపించి చంపేసిన ఘటన మహారాష్ట్రలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పుణెకు చెందిన 38 ఏళ్ల నిఖిల్ ఖన్నా వాన్‌వాడియా ప్రాంతంలో వ్యాపారం చేస్తుండేవారు. అతనికి 36 ఏళ్ల భార్య రేణుక ఉంది. ఆమె పుట్టినరోజు సెప్టెంబర్ 18. అదే రోజున తనను దుబాయ్‌కు తీసుకెళ్లి పుట్టినరోజు వేడుక జరపాలని పట్టుబట్టింది. అందుకు భర్త ససేమిరా అన్నాడు. ఈ నెల ఐదో తేదీన వీరి వివాహ వార్షికోత్సం జరిగింది. ఆ రోజూ తనకేమైనా ప్రత్యేక బహుమతులు ఇస్తాడేమో అని ఆశపడి భంగపడింది. ఢిల్లీలోని తన బంధువుల వేడుకలకూ వెళ్లాలని భావించినా అదీ నెరవేరలేదు. ఒకదాని వెంట మరోటి ఏ ఒక్క ఆశ తీరకపోవడంతో నవంబర్ 24వ తేదీన భర్తతో వాగ్వాదానికి దిగింది. తీవ్ర వాదులాట సందర్భంగా వీరావేశంతో భర్త ముఖంపై పిడిగుద్దులు కురిపించింది. దీంతో ముక్కు నుంచి రక్తం కారుతూ అతను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. భార్యభర్త ఘర్షణ పడుతున్న విషయం తెల్సి ఇరుగుపొరుగు వారు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి భర్తను వెంటనే దగ్గర్లోని ససూన్ జనరల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆస్పత్రికి తీసుకొచ్చేలోపే ఆయన ప్రాణం పోయిందని వైద్యులు ధ్రువీకరించారు.

సౌమ్యా విశ్వనాథన్ హత్య కేసు..

నలుగురు దోషులకు జీవిత ఖైదు

న్యూఢిల్లీ: 2008 నాటి టీవీ జర్నలిస్ట్ సౌమ్యా విశ్వనాథన్ హత్య కేసులో నలుగురు దోషులకు కోర్టు జీవిత ఖైదు విధించింది. మరో దోషికి మూడేళ్ల జైలు శిక్ష విధించింది. రవి కపూర్, అమిత్ శుక్లా, బల్జీత్ మాలిక్, అజయ్ కుమార్ అనే దోషులకు జీవిత ఖైదు, అయిదో దోషి అజయ్ సేథికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ అడిషనల్ సెషన్స్ కోర్టు జడ్జి రవీంద్ర కుమార్ పాండే శనివారం తీర్పు వెలువరించారు. దీంతోపాటు, మొదటి నలుగురికి రూ.1.25 లక్షల చొప్పున, అయిదో దోషికి రూ.7.25 లక్షల జరిమానా కూడా విధించారు. జరిమానా మొత్తం రూ.12 లక్షలను మృతురాలి కుటుంబానికి అందజేయాలని పేర్కొన్నారు. ఢిల్లీలోని ప్రముఖ ఇంగ్లిష్ వార్తా చానెల్‌లో సౌమ్యా విశ్వనాథన్ జర్నలిస్టుగా పనిచేసేవారు. 2008 సెప్టెంబర్ 30న రాత్రి కొందరు దుండగులు ఆఫీసు నుంచి కారులో నెల్సన్ మండేలా మార్గ్ గుండా ఇంటికి వెళ్తుండగా వెంబడించారు. రవి కపూర్ తన దేశవాళీ తుపాకీతో సౌమ్యపై కాల్పులకు దిగాడు. ఈ కాల్పుల్లో ఆమె ప్రాణాలు కోల్పోయారు. అనంతరం ఆమె వద్ద ఉన్న వస్తువులను దోచుకుని, తమ కారులో పరారయ్యారు. అనంతరం పోలీసులు వారి కారును స్వాధీనం చేసుకుని, అయిదుగురినీ అదుపులోకి తీసుకున్నారు. ఇది అత్యంత అరుదైన ఘటన కాదని భావించినందునే దోషులకు మరణ శిక్ష విధించాలన్న వినతిని తిరస్కరించినట్లు జడ్జి పాండే వివరించారు.

సీఎం బఘేల్‌కు డబ్బు పంపలేదు

- మహాదేవ్ బెట్టింగ్ యాప్ కేసులో నన్ను ఇరికించారు
- ఈడీ వాంగ్మూలంపై మాట మార్చిన కొరియర్

రాయ్‌పూర్: మహదేవ్ బెట్టింగ్ యాప్ కేసులో ఇటీవల ఈడీ అరెస్ట్‌చేసిన నగదు కొరియర్ ఆసిమ్ దాస్ తాజాగా మాటమార్చాడు. బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్‌కు రూ.508 కోట్ల నగదు పంపించారని విచారణలో అతడు అంగీకరించాడని ఈడీ వెల్లడించడం తెల్సిందే. ఆసిమ్ తన లాయర్ షోయబ్ అల్వీ ద్వారా మరో వాంగ్మూలమిస్తూ ఈడీ డైరెక్టర్, ప్రధాని కార్యాలయానికి లేఖ రాశారు. ''ఈ కేసులో నన్ను బలిపశువును చేస్తున్నారు. వాస్తవానికి సీఎం బఘేల్‌సహా ఏ రాజకీయనేతకూ నేను డబ్బులు అందజేయలేదు. ఈడీ అధికారులు ఇంగ్లిష్‌లో ఉన్న వాంగ్మూలంపై బలవంతంగా నా సంతకం చేయించుకున్నారు. నాకు ఇంగ్లిష్ రాదు. ఎవరో వచ్చి డబ్బు సంచులు కారులో పెట్టి వెళ్లిపోయాడు. డబ్బుతో నేను హోటల్‌రూమ్‌కి వెళ్లగానే ఈడీ అధికారులొచ్చి అరెస్ట్‌చేశారు. కేసులో నన్ను కావాలనే ఇరికించారని నాకప్పుడు అర్థమైంది'' అని దాస్ వివరించారు.

సాక్షి 24|7 తమిళనాడు
TAMILNADU
ఆదివారం । 26 । నవంబర్ । 2023

రత్నంను వీడని ఈడీ

సాక్షి, చెన్నై: ఇసుక కాంట్రాక్టర్, రియలర్ట్ దిండుగల్ రత్నంను ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెంటాడుతోంది. ఆయన ఇంట్లో శనివారం నుంచి మళ్లీ సోదాలు ప్రారంభమయ్యాయి. వివరాలు.. రాష్ట్రంలో ఇసుకాసురుల భరతం పట్టే విధంగా గత రెండు నెలలుగా ఈడీ సాగిస్తున్న తనిఖీల గురించి తెలిసిందే. దిండుగల్‌కు చెందిన ప్రముఖ ఇసుక కాంట్రాక్టర్, రియల్టర్ రత్నం, ఆయన బంధువు గోవిందన్‌ను టార్గెట్ చేసి ఇప్పటికే మూడు రోజుల పాటు ఈడీ సోదాలు జరిగాయి. ఇందులో లభించిన ఆధారాలు, సమాచారం మేరకు మరోసారి ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. శనివారం ఉదయం నుంచి నిఘా నీడలో దిండుగల్‌లోని ఆయన నివాసం, బంధువు నివాసాలు, కార్యాలయాల్లో తనిఖీలు చేపడుతున్నారు.

న్యూస్‌రీల్

అన్ని భాషల్లో యూపీఎస్సీ పరీక్షకు వినతి

• హైకోర్టులో పిటిషన్



సాక్షి, చెన్నై: దేశంలోని 22 భాషలలో యూపీఎస్సీ పరీక్షల నిర్వహణకు విజ్ఞప్తి చేస్తూ మద్రాసు హైకోర్టులో శనివారం పిటిషన్ దాఖలైంది. సామాజిక కార్యకర్త బాలమురుగన్ ఈ పిటిషన్ వేశారు. వివరాలు.. ఏటా యూపీఎస్సీ ద్వారా ఐఏఎస్, ఐపీఎస్ తదితర పోస్టుల భర్తీ జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ పరీక్షల ప్రశ్న పత్రాలు ఆంగ్లం, హిందీలో మాత్రమే అందుబాటులో ఉంటున్నాయని, ఈ కారణంగా ఆ భాషలు తెలిసిన వారికే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని పేర్కొన్నారు. ఇతర భాషల విద్యార్థులు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దృష్ట్యా దేశంలోని 22 భాషల్లో ఈ పరీక్షల నిర్వహణకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు పరిగణనలోకి తీసుకుని, విచారణకు నిర్ణయించింది.

రూ. 200 కోట్లతో స్టార్టప్ తమిళా



లోగోను ఆవిష్కరిస్తున్న మంత్రి అన్బరసన్

సాక్షి, చెన్నై: తమిళనాడులోకి విస్తృత పెట్టుబడులను ఆహ్వానించడమే లక్ష్యంగా రూ. 200 కోట్లతో స్టార్టప్ తమిళా పేరిట టీవీ షోకు సిద్ధమయ్యారు. విస్తృత శ్రేణి స్టార్టప్‌ల కోసం టీవీ షోను ప్రారంభించామని ఎంఎస్ఎంఈ మంత్రి టీ అన్బరసన్ తెలిపారు. స్థానికంగా శనివారం జరిగిన కార్యక్రమంలో టీవీ షో లోగోను మంత్రి ఆవిష్కరించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, ఏంజెల్ పెట్టుబడిదారుల నుంచి రూ. 200 కోట్ల సమీకరణతో ప్రీమియర్ టీవీ చానెల్‌లో ప్రసారాల నిమిత్తం ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. స్టార్టప్, ఇన్నోవేషన్ కోసం తమిళనాడు ప్రభుత్వ పరిధిలోని స్టార్టప్ టీఎన్ చొరవతో మూడు సీజన్‌లతో ఈ షో నిర్వహించనున్నామని వివరించారు. మొదటి సీజన్ ఫిబ్రవరి 2024లో సిద్ధం అవుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ అధికారులు అర్చనా పట్నాయక్, అరుణ్ రాయ్, విష్ణు, స్టార్టప్ టీఎన్ మిషన్ డైరెక్టర్ శివరాజ రామనాథన్, పారిశ్రామిక వేత్తలు డాక్టర్ వేలుమణి, హేమచంద్రన్, బాలచందర్, దినేష్‌కుమార్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.


బాంబు పేరుతో ఫేక్ పోస్టు

• కాంగ్రెస్ నాయకుడి అరెస్టు

అన్నానగర్: నెల్‌లై పార్లమెంటరీ నియోజకవర్గ పోలింగ్ ఏజెంట్ల శిక్షణ సదస్సు దిసైవిలైలో త్వరలో జరగనుంది. తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేఎస్ అళగిరి ఈ సమావేశానికి హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ వాట్సాప్ గ్రూపులో నాంగునేరి కాంగ్రెస్ నాయకుడు ఆంబ్రోస్ దిసైన్‌విలై సమావేశానికి అళగిరి రాగానే బాంబు పేలుతుందంటూ ఫేక్ పోస్టు చేశారు. దీనిపై నాంగునేరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్తుకృష్ణన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఆంబ్రోస్‌ను అరెస్టు చేసి ప్రశ్నిస్తున్నారు.

ఆమ్నీ బస్సు బోల్తా

• 10 మందికి తీవ్ర గాయాలు



ప్రమాదంలో దెబ్బతిన్న బస్సు

అన్నానగర్: చెన్నై నుంచి మదురైకి శుక్రవారం రాత్రి ఓ ప్రైవేట్ ఆమ్నీ బస్సు బయలుదేరింది. ఈ బస్సు శనివారం తెల్లవారుజామున 5.30 గంటలకు ఉలుందూర్ పేట తాలూకా పరిక్కల్ గ్రామ సమీపంలో చెన్నై–తిరుచ్చి జాతీయ రహదారిపై వెళ్తుండగా.. ముందు టైరు పగిలి బోల్తా కొట్టింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న 40 మందిలో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రమాదం విషయం తెలుసుకున్న తిరునావలూరు పోలీసులు క్షతగాత్రులను రక్షించి చికిత్స నిమిత్తం ఉలుందూరుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అలాగే క్రేన్ రప్పించి బోల్తా పడిన బస్సును రోడ్డు పక్కకు తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ ప్రమాదం కారణంగా గంటపాటు రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి.

అశ్వ వాహనంలో ఊరేగుతున్న చండికేశ్వరుడు, పురుష ముని వాహనంలో విహరిస్తున్న స్వామివారు, విద్యుత్ దీపాల వెలుగులో అరుణాచలేశ్వరాలయం, మూషిక వాహనంలో ఊరేగుతున్న వినాయకుడు, ఆలయం ముందు పుష్పాలంకరణలో స్వామివారు







అపురూపం.. కార్తీక దీపం

కాంచిన కనులదే భాగ్యం..! ప్రతిష్టాత్మక అరుణాచలేశ్వరాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం కార్తీక దీపోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అర్చకులు మహాకొండపై మహా దీపాన్ని వెలిగించనుండగా.. భక్తులు ఆ దివ్యజ్యోతిని దర్శించుకుని తన్మయత్వం చెందనున్నారు.

- నేడు అరుణాచలేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవం
- 2,668 అడుగుల ఎత్తయిన కొండపై మహాదీపానికి పూర్తయిన ఏర్పాట్లు
- తిరువణ్ణామలైకు లక్షలాదిగా తరలివస్తున్న భక్తులు
- భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు, రైళ్లు
- భారీగా పోలీస్ బందోబస్తు

వేలూరు: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరాలయంలో ఈనెల 17న కార్తీక బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. గత తొమ్మిది రోజులుగా స్వామివారు వివిధ వాహనాలపై ఉదయం, సాయంత్రం మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 10వ రోజైన ఆదివారం ఉదయం 4 గంటలకు ఆలయం ఎదుటనున్న మూలవర్ సన్నిధిలో భరణిదీపం వెలిగిస్తారు. సాయంత్రం 6 గంటలకు అర్ధనారేశ్వరుడు ప్రత్యేక వాహనంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఇదే సమయంలో అరుణాచలేశ్వరాలయం వెనుకనున్న 2,668 అడుగుల ఎత్తుగల కొండపై మహా దీపాన్ని వెలిగించనున్నారు. మహాదీపాన్ని వెలిగించే సమయంలో ఆలయం వద్దనున్న భక్తులు అరుణాచలేశ్వరునికి హరోహరా నామస్మరణతో చేరుకుంటారు. కాగా ఈ మహా దీపోత్సవాన్ని తిలకించేందుకు వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా 25 లక్షల మంది భక్తులు తిరువణ్ణాలైకు రానున్నారు. కార్తీక దీపోత్సవం దృష్ట్యా అరుణాచలేశ్వరాలయాన్ని అత్యంత సుందరంగా నిర్వాహకులు ముస్తాబు చేశారు. ఈ ఆలయంలో శివ దేవుడు అగ్నిరూపం దాల్చి భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ ఉత్సవానికి దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా హాజరుకానున్నారు.

10 వేల మందితో భారీ బందోబస్తు

మహా దీపోత్సవానికి పటిష్ట పోలీస్ 10 వేల మందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ కార్తికేయన్ తెలిపారు. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ఐదీ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా ఆలయం లోపల, వెలుపల 64 కెమరాలను ఉంచి ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు తెలిపారు. పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో 54 డూమ్ కెమెరాలు, 39 ప్రాంతాల్లో తాత్కాలిక పోలీస్ స్టేషన్‌లు ఏర్పాటు చేశామన్నారు. వీటితో పాటు పైలెట్ రహిత విమానంతో నిఘా పర్యవేక్షిస్తామన్నారు. 40 మందికి పైగా కమెండోలు, 200 స్పెషల్ పార్టీ పోలీసులు అందుబాటులో ఉంటారన్నారు. ఉదయం భరణి దీపం వెలిగించే సమయంలోనూ, సాయంత్రం మహాదీపం వెలిగించేటప్పుడు ముందస్తు అనుమతి పొందిన 2,500 మంది భక్తులను మాత్రమే ఆలయంలోకి అనుమతిస్తామన్నారు.

ప్రత్యేక బస్సులు

దీపోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే భక్తుల కోసం ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు కలెక్టర్ మురుగేష్ తెలిపారు. ఈ సంవత్సరం పుదుచ్చేరి, చెన్నై, తిరిచ్చి, బెంగుళూరు, సేలం, విల్లుపురం, కాట్పాడి తదితర ప్రాంతాల నుంచి ఈనెల 24,25,26వ తేదీల్లో 2,650 ప్రత్యేక బస్సులను నడిపేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఇప్పటికే బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు పట్టణంలోనికి రాకుండా ముందస్తుగా 16 తాత్కాలిక బస్టాండ్‌లు, అక్కడక్కడా కారు పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా ఐదు ప్రత్యేక రైళ్లను నడపనున్నారు. గిరివలయం రోడ్డులో ఎక్కడ బడితే అక్కడ కర్పూరం వెలిగించేందుకు భక్తులకు అనుమతి లేదన్నారు.



భక్తులకు దర్శనమిస్తున్న పిచ్చాండవర్

దీపోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఇక వర్షం వస్తే.. తొక్కిసలాట చోటు చేసుకోకుండా చూసేందుకు కూడా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.

35 కిలో మీటర్లు కనిపించే మహాదీపం

ఉత్సవాల్లో పదో రోజు వేకువన 4 గంటలకు ఆలయం ముందు భరణి దీపాన్ని గర్భగుడిలో ప్రజ్వలింప జేయడం ఆనవాయితీ. అదే రోజు సాయంత్రం 6 గంటలకు 2,668 అడుగుల ఎత్తు గల శివుడిగా భావించే కొండపైనా మహా దీపాన్ని వెలిగిస్తారు. ఈ దీపం 35 కిలో మీటర్ల దూరం నుంచి చూసినా ఈ దీప కాంతి స్పష్టంగా కనిపించడం విశేషం. ఈ దీపం 10 రోజుల పాటూ వెలుగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనుంది.

కైలాస వాహనంపై అరుణాచలేశ్వరుడు

ఉత్సవాల్లో భాగంగా శుక్రవారంరాత్రి స్వామి వారు కైలాస వాహనంలో మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 9 గంటలకు మూషిక వాహనంలో వినాయకుడు, హంస వాహనంలో వళ్లి దైవాని సమేత మురుగన్, కైలాస వాహనంలో ఉన్నామలై సమేత అన్నామలైయార్, కామధేను వాహనంలో పరాశక్తి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం ఉదయం మూషిక వాహనంలో వినాయకుడు, పురుష ముని వాహనంలో చంద్రశేఖరుడు మాడ వీధుల్లో ఊరేగారు.

వర్షాన్ని లెక్క చేయని భక్తులు

తిరువణ్ణామలై జిల్లాలో వర్షాలు కురుస్తున్నప్పటికీ భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. ఫలితంగా ఆలయ పరిసరాలు భక్తజన సంద్రంగా మారాయి. అదే విధంగా లాడ్జీలు, హోటళ్లు, అన్ని ప్రాంతాల్లోనూ భక్తులతో కిటకిటలాయి.



పుష్పాలంకరణలో స్వామి అమ్మవార్లు



మాడ వీధుల్లో పంచ మూర్తుల ఊరేగింపు



కొండపైకి రాక్షస కొప్పరిని తీసుకెళ్తున్న ఆలయ సిబ్బంది

మరోసారి ఢిల్లీకి గవర్నర్

• ఇక నైనా తీరు మార్చుకోవాలన్న మంత్రులు

సాక్షి, చెన్నై: రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి శనివారం మరోసారి ఢిల్లీ వెళ్లారు. ఈనేపథ్యంలో సుప్రీంకోర్టు అక్షింతల నేపథ్యంలో ఇకనైనా రాష్ట్రాల గవర్నర్‌లలో మార్పులు రావాలని మంత్రులు దురై మురుగన్, రఘుపతి వ్యాఖ్యానించారు. వివరాలు.. రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య జరుగుతున్న వివాదం సుప్రీం కోర్టుకు చేరిన విషయం తెలిసిందే. రాష్ట్రాల గవర్నర్‌ల తీరుపై శుక్రవారం ఓ కేసు విచారణ సమయంలో సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర గవర్నర్ రవి ఢిల్లీ వెళ్లడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్ర ప్రభుత్వం 10 ముసాయిదాలను మళ్లీ అసెంబ్లీ ఆమోదించి తనకు పంపించిన దృష్ట్యా, వాటిపై ఇప్పటికే గవర్నర్ చట్ట నిపుణులతో చర్చించినట్టు సమాచారం. తాజాగా ఈవ్యవహారంపై ఆదివారం ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో పాటు అధికారులు, చట్ట నిపుణులతో గవర్నర్ చర్చించే అవకాశాలు ఉన్నట్టు సమాచారాలు వెలువడ్డాయి. ఇదిలా ఉండగా, సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో గవర్నర్‌లు ఇకనైనా మారాలని రాష్ట్రమంత్రి దురై మురుగన్ హితవు పలికారు. న్యాయ మంత్రి రఘుపతి పేర్కొంటూ, ముసాయిదాలపై గవర్నర్ మంచి నిర్ణయం తీసుకుంటారని ఎదురు చూస్తున్నామన్నారు. ఒక వేళ ఆయన వెనక్కి పంపిస్తే మళ్లీ ఆమోదించి రాజ్ భవన్‌కు పంపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.



గవర్నర్ రవి

షేర్ మార్కెట్‌లో రూ. 30 లక్షలు నష్టం

• రైతు ఆత్మహత్య

అన్నానగర్: క్రిష్ణగిరి జిల్లా చూళగిరి తాలూకా ఉత్తనపల్లి సమీపంలో ఉన్న పోడూరు గ్రామానికి చెందిన రైతు అమ్రేష్ (32). ఇతని భార్య శశికళ. అమ్రేష్ తన సొంత భూమిలో కూరగాయలు, ఆకుకూరలు సాగు చేస్తూ మార్కెట్‌లో విక్రయిస్తుంటారు. కొత్త ఇల్లు కట్టుకోవడానికి కొంత అప్పు తీసుకున్నాడు. అలాగే షేర్ మార్కెట్‌లో రూ.30 లక్షలు నష్టం వచ్చింది. రుణదాతలు ఒత్తిడి చేయడంతో అమ్రేష్ శనివారం ఇంట్లో ఉంచిన పురుగుమందు తాగి స్పృహ తప్పి పడిపోయాడు. అతనిని భార్య శశికళ గుర్తించి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ అమ్రేష్ మృతి చెందాడు. కృష్ణగిరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్వలింగ సంపర్కుడి ఇంట్లో మనిషి ఎముకలు

• కొందరిని హత్య చేసి మాంసం వండితిన్నట్లు నిందితుడి వెల్లడి

తిరువొత్తియూరు: తంజావూరు సమీపంలో అరెస్టయిన స్వలింగ సంపర్కుడి ఇంటి ఆవరణలో తవ్వగా ఎముకలు బయటపడ్డాయి. వివరాలు.. తంజావూరు జిల్లా కుంభకోణం సమీపంలోని చోళపురానికి చెందిన నకిలీ సిద్ధ వైద్యుడు కేశవ మూర్తి(47). గతేడాది 3వ తేదీన మందు కోసం వచ్చిన అదే ప్రాంతానికి చెందిన డ్రైవర్ అశోక్‌రాజ్(27)కు మత్తుమందు ఇచ్చి లైంగిక దాడికి పాల్పడి, అతడిని హత్య చేసి మృతదేహాన్ని ఇంటి వెనుక పూడ్చిపెట్టాడు. దీంతో పోలీసులు కేశవమూర్తిని అరెస్టు చేసి, జరిపిన విచారణలో అశోక్‌రాజ్‌ను హత్య చేసి ముక్కలుగా నరికి ఇంట్లోనే మసాలా వేసి కాలేయాన్ని వండి తిన్నట్టు తెలిపాడు. అలాగే నవంబర్ 27, 2021, 30వ తేదీన అదే ప్రాంతానికి చెందిన తప్పిపోయిన ఆటో డ్రైవర్ మహ్మద్ అనస్ (26)ని కూడా హత్య చేసి, అతని శరీర భాగాలను ముక్కలుగా చేసి ఇంటి పెరట్లో పూడ్చిపెట్టాడు. కొన్ని భాగాలను వండుకుని తిన్నట్టు తెలిపాడు. ఈ ఘటనలో మహ్మద్ అనాస్ మృతదేహాన్ని పోలీసులు ఇంకా వెలికితీయకపోగా.. ఇతడిని కూడా కేశవ మూర్తి హత్య చేసి ఉంటాడని పోలీసులు సందేహించారు. ఈ కేసులో చోళపురంలో ఉన్న సిద్ధ వైద్యుడు కేశవమూర్తి ఇంటిలో, వేలిముద్రల నిపుణులు ఏడీఎస్పీ హేమ, సహాయ సహాయకుడు రామచంద్రన్ (27) సమక్షంలో తిరువిడైందూరు డీఎస్పీ జబర్ సిద్ధిక్ నేతృత్వంలో కేశవ మూర్తి ఇంట్లో విచారణ చేపట్టారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి పోలీసు జాగిలాలు సోదాలు చేశాయి. ప్రొక్లెన్ సాయంతో ఇంటిపక్కన చెట్లు, ఇంటిముందు పచ్చిమిర్చి మొక్క, అరటి చెట్లను నరికి తొలగించారు. వరుసగా 2 చోట్ల 3 అడుగుల లోతు తవ్వగా 30కి పైగా ఎముకలు బయటపడ్డాయి. వాటిని తంజావూరు ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలించారు.

చెన్నైలో కుండపోత వర్షం

• రోడ్లపై పోటెత్తిన వరద నీరు

సాక్షి, చెన్నై: చెన్నైలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు కుండపోత వర్షం కురిసింది. ఫలితంగా అనేక మార్గాలలో రోడ్లు జలమయం అయ్యాయి. దీంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పలేదు. వివరాలు.. రాష్ట్రంలో ఈశాన్య రుతు పవనాలు , బంగాళా ఖాతంలో ఉపరితల ఆవర్తనం వెరసి పలు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. నీలగిరి, కోయంబత్తూరు, తిరునల్వేలి, తేని, కన్యాకుమారిలో ఇప్పటి వరకు అధిక వర్షం పడింది. మిగిలిన జిల్లాలో మోస్తారు వర్షం పడింది. గత రెండు రోజులుగా చెన్నైలో వాతవరణం ఆహ్లాదకరంగా మారింది. ఈ పరిస్థితులో శుక్రవారం రాత్రి నుంచి చెన్నై, శివారు జిల్లాలు చెంగల్పట్టు, కాంచీపురం పరిధిలోని అనేక ప్రాంతాలలో భారీగానే వర్షం కురిసింది. చెన్నైలో అనేక చోట్ల ఉరుములు మెరుపుల వర్షం కురిసింది. వర్ష సూచన ఉండడంతో బడులకు సెలవు ప్రకటించారు.

జనం అవస్థలు

చెన్నైలో రాత్రంతా కురిసిన వర్షానికి వేప్పేరి, పురసైవాక్కం, కోయంబేడు, గిండి, మైలాపూర్, సైదాపేట పరిసరాలలోని మార్గాలలో రోడ్లపై నీళ్లు చేరాయి. వర్షంపు నీటి కాలువల్లోకి నీరు వెళ్లకుండా రోడ్లపై చేరడంతో వాహనదారులకు ఇబ్బందుల తప్పలేదు. రోడ్డుపై నిలిచిన నీటిని తొలగించేందుకు కార్పొరేషన్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదిన సహాయక చర్యలు చేపట్టారు. వర్షపు నీటి కాలువల మార్గాలలో చేరిన చెత్త తొలగించారు. అడయార్ పరిసరాలలో 8 సెం.మీ వర్షం పడ్డట్టు వాతావరణ కేంద్రం ప్రకటించింది. అలాగే దక్షిణ అండమాన్ సమీపంలోని ఈనెల 27వ తేదీన అల్పపీడనం బయలు దేరనుంని, ఇది 29వ తేదీ వాయుగుండంగా మారుతుదని ప్రకటించారు. ఈ ప్రభావంతో డిసెంబరు 1వ తేదీ వరకు రాష్ట్రంలోని కడలూరు, నాగపట్నం, తిరువారూర్, తంజావూరు, పుదుకోట్టై, రామనాథపురం, మైలాడుతురై తదితర జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షం పడే అవకాశాలు ఉన్నట్టు వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే చెన్నై, శివారు జిల్లాలో ముసురు వర్షం పడుతుందని వివరించారు.



చెన్నై నగరంలో భారీ వర్షం

మాస్క్‌లు ధరించండి

వర్షాల నేపథ్యంలో సీజన్ జ్వరాలు స్వైర విహారం చేస్తున్న విషయం తెలిసిందే. క్లినిక్‌లు, ప్రభుత్వ ఆస్పత్రులలో జ్వరాలతో క్యూ కడుతున్న వారి సంఖ్య పెరగడంతో ముందు జాగ్రత్తలపై జిల్లాల ఆరోగ్య శాఖ అధికారులకు రాష్ట్ర ఆరోగ్య శాఖ డైరెక్టర్ సెల్వ వినాయగం ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారు. ఆస్పత్రులు, జన సంచారం ఉండే ప్రాంతాలలో ముందు జాగ్రత్తగా ప్రజలు మాస్క్‌లు ధరించడం మంచిదని, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రూ. 500 కోట్ల విలువైన స్థలం స్వాధీనం

సాక్షి, చెన్నై: ప్రభుత్వానికి చెందిన రూ. 500 కోట్లు విలువైన స్థలాన్ని శనివారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆలందూరు – మౌంట్ – పూందమల్లి మార్గంలోని బట్ రోడ్డు వద్ద ప్రభుత్వానికి చెందిన ఎకరానికి పైగా స్థలం ఉంది. దీనిని గతంలో లీజుకు తీసుకున్న వారు నిర్మాణాలు సైతం ఈ స్థలంలో చేశారు. లీజు కాలం ముగిసినా ప్రభుత్వానికి అప్పగించ లేదు. దీంతో చెంగల్పట్టు కలెక్టర్ రాహుల్‌నాథ్ ఆదేశాలతో పల్లావరం తహసీల్దార్ ఆర్ముగం నేతృత్వంలోని రెవెన్యూ అధికారులు పోలీసు సాయంతో ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు.

క్షమాపణ చెప్పను : మంత్రి తంగరాజ్

• దావా వేస్తానన్న అన్నామలై



బీజేపీ నేత అన్నామలై, మంత్రి మనో తంగరాజ్

సాక్షి, చెన్నై : మంత్రి మనో తంగరాజ్, బీజేపీ అధ్యక్షుడు అన్నామలై మధ్య మాటల యుద్ధం ముదిరింది. తనకు క్షమాపణ చెప్పాలన్న అన్నామలై డిమాండ్‌ను మంత్రి తోసి పుచ్చారు. దీంతో ఆయనపై దావా వేయబోతున్నట్టు అన్నామలై ప్రకటించారు. వివరాలు.. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆవిన్‌పై అన్నామలై చేసిన వ్యాఖ్యలు రచ్చకెక్కిన విషయం తెలిసిందే. ఇందుకు సమాధానం ఇచ్చే క్రమంలో పాడి పరిశ్రమల శాఖ మంత్రి మనో తంగరాజ్ చేసిన వ్యాఖ్యలు అన్నామలైలో ఆగ్రహాన్ని రేపాయి. ఉత్తరాది పాల సంస్థలకు తొత్తులుగా పనిచేస్తూ, వారి మోచేతి నీళ్లు తాగే కూలీలుగా కొందరు పనిచేస్తున్నారని మంత్రి చేసిన వ్యాఖ్యలను అన్నామలై తీవ్రంగా పరిగణించారు. 48 గంటల్లో తనకు క్షమాపణ చెప్పాలని, ఎవరు కూలీగా పనిచేస్తున్నారో ఆధారాలతో సమర్పించాలని డిమాండ్ చేశారు. ఇందుకు శనివారం మంత్రి మనో తంగరాజ్ స్పందిస్తూ, అన్నామలైకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం తనకు లేదని స్పష్టం చేశారు. తనకే 48 గంటల గడువు ఇస్తూ, బెదిరింపులు ఇస్తారా? క్షమాపణ చెప్పకుంటే తల తీసేస్తారా? అని మంత్రి ప్రశ్నించారు. తాను అన్నామలైను ఉద్దేశించి వ్యాఖ్యలు చేయలేదని, రఫేల్ వాచ్ కట్టుకున్న మేకల కాపరీ కథను గుర్తు చేశానని వివరించారు. అయితే గుమ్మిడి కాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్టుగా అన్నామలై తానే ఈ వ్యవహారంలో ముందుకు వచ్చి అడ్డంగా బుక్కయ్యాడని ఎద్దేవా చేశారు. కాగా మంత్రి క్షమాపణ చెప్పనని స్పష్టం చేయడంతో ఆయనపై కోటి రూపాయలకు పరువునష్టం దావా వేయనున్నట్లు అన్నామలై పేర్కొనడం గమనార్హం.

చెన్నై
ఆదివారం । 26 । నవంబర్ । 2023
సాక్షి

క్లుప్తంగా

నీట్ రద్దు కోసం సంతకాల ఉద్యమం

కొరుక్కుపేట: చెన్నైలోని ఉత్తర జిల్లా డీఎంకే యువజన విభాగం తరఫున శనివారం నీట్ రద్దు కోసం సంతకాల ఉద్యమాన్ని శనివారం నిర్వహించారు. ఈ ఉద్యమానికి విద్యార్థులు, ప్రజలు నుంచి అనూహ్య స్పందన లభించింది. క్రీడల మంత్రి ఉదయనిధి స్టాలిన్ గత నెలలో నీట్ రద్దు చేయాలని సిగ్నేచర్ డ్రైవ్‌ను ప్రారంభించారు. దీని ద్వారా సామాన్య ప్రజలు, కళాశాల విద్యార్థులు, రాజకీయ పార్టీల నాయకులు తదితరుల నుంచి సంతకాల నుంచి సేకరిస్తున్నారు. దీనికి కొనసాగింపుగా శనివారం ఉదయం పాత చాకలిపేట ఎంసీ రోడ్డులో చెన్నై నార్త్ జిల్లా డీఎంకే యూత్ తరఫున సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. జిల్లా యూత్ డిప్యూటీ ఆర్గనైజర్ సోమ సుందరమూర్తి అధ్యక్షత వహించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఇళయ అరుణ, ఆర్కే నగర్ ఎమ్మెల్యే ఎబినేజర్ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే కామాక్షి అమ్మన్ ఆలయ గురువులు నీట్ పరీక్షకు వ్యతిరేకంగా సంతకం చేశారు. కార్యక్రమంలో రాయపురం విభాగం కార్యదర్శి సెంథిల్‌కుమార్, న్యాయవాది గణేష్, యూత్ వింగ్ డిప్యూటీ ఆర్గనైజర్ పాన్. ప్రిన్స్, స్టూడెంట్ ఆర్గనైజర్ సత్యనారయణన్ ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, డీఎంకే నాయకులు పాల్గొని నీట్‌కు వ్యతిరేకంగా సంతకాలు చేశారు.

వీరరాఘవుడికి బంగారు కవచం



శ్రీదేవి భూదేవి సమేత వైద్య వీరరాఘవుడు

తిరువళ్లూరు: పట్టణంలోని శ్రీ వైద్య వీరరాఘవుడి ఆలయంలో స్వామివారు బంగారు కవచంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఆలయానికి తిరువళ్లూరుతో పాటు ఆంధ్రా, కర్ణాటక, కేరళ నుంచి ప్రతి అమావాస్యకు వేలాది మంది భక్తులు వస్తుటారు. ఏటా కార్తీక మాసంలో మూలవర్ బంగారు కవచం, తైలకాపు ధరించి భక్తులకు దర్శనమిస్తారు. శుక్రవారం రాత్రి నుంచి మూలవర్‌కు బంగారు కవచాన్ని ధరింపజేసి భక్తులకు దర్శనం కల్పించారు. స్వామివారు బంగారు కవచంతో ఈనెల 27వ తేదీ వరకు భక్తులకు దర్శనమిస్తారు. 28 నుంచి డిసెంబర్ 22వ తేదీ వరకు స్వామి వారికి తైలకాపును ధరింపజేస్తారు. ఈ సమయంలో స్వామి వారు ముఖం, పాదాలను మాత్రమే భక్తులు దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

వేలూరు కలైంజ్ఞర్ శత జయంతి వేడుకలు



కలైంజ్ఞర్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న మంత్రి దుర్గై మురుగన్

వేలూరు: మాజీ ముఖ్యమంత్రి కలైంజ్ఞర్ శత జయంతి వేడుకలను వేలూరులో జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని రాష్ట్ర మంత్రి, పార్టీ ప్రధాన కార్యదర్శి దురై మురుగన్ అన్నారు. వేలూరులో కలైంజ్ఞర్ శత జయంతి వేడుకలను వేలూరులోని ప్రవేటు కల్యాణ మండపంలో కలెక్టర్ కుమరవేల్ పాండియన్ అధ్యక్షతన శనివారం ఉదయం జరిగింది. ముందుగా ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి ఫొటోలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మ, విష్ణుకు శివుడు ఆఖరి జడను తెలుసుకునేందుకు పోటీ పడ్డారని అయితే ఎవరి వల్లా కాలేదన్నారు. అదేవిధంగా కలైంజ్ఞర్ జీవిత చరిత్రలో సాధించలేని శాఖలు లేవని ఆయన గురించి తెలుసుకునేందుకు ఎవరి వల్లా కాలేదన్నారు. మీసా చట్టం సమయంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ తనకు మద్దతు ఇవ్వాలని కలైంజ్ఞర్‌ను కోరారని అయితే తనకు సిద్ధాంతాలు మాత్రమే ముఖ్యమని తెలిపారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవంలో గవర్నర్ జాతీయ జెండాను ఎగరవేశారని దీంతో కలైంజ్ఞర్ అప్పట్లో తాము ప్రజలచే ఎన్నుకోబడినామని తమకు జాతీయ జెండాను ఎగరవేసే హక్కును కల్పించాలని కోరారన్నారు. దీంతోనే జాతీయ జెండాను ఎగరవేసే హక్కు మనకు వచ్చిందన్నారు. అటువంటి మహానుభావుని జీవిత చరిత్రను తెలుసుకోనేందుకు ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపాలన్నారు. అనంతరం సాయంత్రం భరత నాట్యం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగింది. మంత్రులు ముత్తుస్వామి, చక్రపాణి, ఆర్ గాంధీ, ఎంపీ కదీర్ ఆనంద్, ఎమ్మెల్యేలు నందకుమార్, కార్తికేయన్, అములు, విల్వనాథన్, ఈశ్వరప్పన్, మేయర్ సుజాత, డిప్యూటీ మేయర్ సునీల్‌కుమార్, జెడ్పీ చైర్మన్ బాబు, నీటి పారుదల శాఖ అదనపు కార్యదర్శి సందీప్ సక్సేనా పాల్గొన్నారు.

తిరుత్తణిలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు



పోటీలు ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ హరి

తిరుత్తణి: తిరుత్తణిలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు నిర్వహించనున్న పోటీల్లో 50కుపైగా జట్లు తలపడనున్నాయి. తిరువళ్లూరు జిల్లా వాలీబాల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తిరుత్తణి దళపతి వినాయకం మహిళల డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను అన్నాడీఎంకే ఆర్గనైజింగ్ కార్యదర్శి, మాజీ ఎంపీ హరి ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకల్లో పీకాక్ మల్టీ హాస్పిటల్ చైర్మన్ శ్రీకిరణ్, దళపతి వినాయకం కళాశాల కరస్పాండెంట్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. సీనియర్ విభాగంలో పురుషులకు నిర్వహించే పోటీల్లో చెన్నై, తిరువళ్లూరు, వేలూరు, రాణిపేట, కాంచీపురం సహా పది జిల్లాల నుంచి 50కు పైగా జట్లు పాల్గొంటున్నాయి. ఆదివారం సాయంత్రం ఫైనల్స్ నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు. పోటీల కోసం వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు తిరుత్తణికి చేరుకోవడంతో సందడి నెలకొంది.

కార్తీక దీపోత్సవానికి ప్రత్యేక బస్సులు

కొరుక్కుపేట: కార్తీక దీపోత్సవం రోజున తిరువణ్ణామలైకి 40 లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. ప్రజల సౌకర్యార్థం తమిళనాడు ఆర్టీసీ ఈ నెల 27వ తేదీ వరకు ప్రత్యేక బస్సులను నడపనుంది. చెన్నైతో పాటు తమిళనాడులోని ఇతర ప్రధాన నగరాలు, బెంగళూరు, పుదుచ్చేరి నుంచి తిరువణ్ణామలైకి 2,700 ప్రత్యేక బస్సులు నడపుతున్నారు. అలాగే 20కిపైగా ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. భక్తుల రద్దీ తగ్గే వరకు బస్సులు నడపాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి శివశంకర్ రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్లను ఆదేశించారు. రైళ్లకు సంబంధించి చెన్నై బీచ్ నుంచి తిరువణ్ణామలైకి శని, ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక రైలు నడుస్తున్నాయి. అలాగే 26, 27 తేదీల్లో ఉదయం 8.40 గంటలకు తాంబరం నుంచి ప్రత్యేక రైలు నడపనున్నట్లు దక్షిణ రైల్వే ప్రకటించింది.

కూలిన పురాతన భవనం

తిరువొత్తియూరు: చెన్నై రాయపురంలో 50 ఏళ్ల నాటి భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో చిన్నారి కాలికి స్వల్ప గాయాలయ్యాయి. చెన్నై రాయపురం ఆంజనేయనగర్‌కు చెందిన రమేష్ (24) ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నాడు. ఇతనికి 50 ఏళ్ల నాటి పాత ఇల్లు ఉంది. ఇది శిథిలావస్థకు చేరుకుంది. ఈ భవనాన్ని కూల్చివేసి కొత్త ఇల్లు నిర్మాణానికి పనులు చేపట్టారు. ఈ క్రమంలో చెన్నైలో కొద్ది రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఆ భవనం శుక్రవారం కుప్పకూలింది. ఆ సమయంలో అక్కడ ఆడుకుంటున్న బాలిక (15)కు స్వల్ప గాయాలయ్యాయి. బాలికను సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. రమేష్ ఇచ్చిన సమాచారం మేరకు రాయపురం అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని భవన శిథిలాలను తొలగించారు. రాయపురం ఎమ్మెల్యే ఐడ్రీమ్ మూర్తి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

నేడు అన్నమయ్య సంకీర్తనావళి

కొరుక్కుపేట: వేద విజ్ఞాన వేదిక, శ్రీవాణి శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో తరతరాల తెలుగు కవిత ఉపన్యాస ధారావాహిక 143వ ప్రసంగం (అన్నమయ్య సంకీర్తనావళి పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని) ఆదివారం నిర్వహించనున్నట్లు వేదవిజ్ఞాన వేదిక అధ్యక్షులు జేకే రెడ్డి తెలిపారు. ప్రతీ నెల చివరి ఆదివారం వేద విజ్ఞాన వేదిక తరఫున తెలుగు సాహితీ ఉపన్యాస కార్యక్రమాలు చేపడుతున్నట్టు వెల్లడించారు. అందులో భాగంగా నవంబర్ మాసం ప్రత్యేక కార్యక్రమంగా అన్నమయ్య సంకీర్తనావళిని నిర్వహించనన్నామని పేర్కొన్నారు. తిరుపతి శ్వేత- మాజీ సంచాలకులు భూమన్ భావ వ్యక్తీకరణ, తిరుపతి అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు కె.సరస్వతీ ప్రసాద్ గానాలాపన ఉంటుందన్నారు. చెన్నై టి.నగర్‌లోని ఆంధ్రా క్లబ్‌లోని గోదావరి హాలు వేదికగా సాయంత్రం 6 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు.

వేపంబట్టు రైల్వేస్టేషన్‌లో అలారం ఏర్పాటు



రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన అలారం

తిరువళ్లూరు: ఇటీవల వేపంబట్టులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు రైలు ఢీకొని మృతి చెందిన నేపథ్యంలో ప్రయాణికులు, స్థానికుల వినతి మేరకు వేపంబట్టు రైల్వేస్టేషన్‌లో ప్రత్యేక అలారమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ నెల 19వ తేదీ ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు లెవల్ క్రాసింగ్ చేస్తూ రైలు ఢీకొని మృతి చెందిన సంఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. రైలు రావడాన్ని గమనించకుండా ట్రాక్ దాటే క్రమంలో ప్రమాదం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రమాదానికి రైల్వే అధికారుల నిర్లక్ష్యమే కారణమని, బ్రిడ్జి పనులు పూర్తి చేయకపోవడంతో రైలు వచ్చే సమయంలో అలారమ్ లేనందన ప్రమాదం జరిగిందని ఆరోపిస్తూ స్థానికులు రాస్తారోకో చేపట్టారు. దీంతో మూడు గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతో కలెక్టర్ ప్రభుశంకర్ నాలుగు రోజుల క్రితం వేపంబట్టు, సెవ్వాపేట బ్రిడ్జీలను పరిశీలించి పనులు వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆ సమయంలో కలెక్టర్‌ను కలిసిన స్థానికులు వేపంబట్టులో రైల్వే బ్రిడ్జి పూర్తయ్యే వరకు 24 గంటల పాటు భద్రత కోసం కానిస్టేబుల్‌ను నియమించాలని.. రైలు వచ్చే సమయంలో ప్రయాణికుల అప్రమత్తత కోసం అలారమ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యలను విన్న కలెక్టర్ రైల్వే అధికారులతో చర్చించి ఆ రెండింటిని అమలు చేశారు.

అందరి సహకారంతో పారదర్శక ఓటర్ల జాబితా



ప్రత్యేక శిబిరాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ ప్రభుశంకర్

తిరువళ్లూరు: ప్రజలు, అధికారుల సహకారంతో పారదర్శక ఓటర్ల జాబితా రూపొందిస్తామని కలెక్టర్ ప్రభుశంకర్ అన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పుల కోసం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక శిబిరాలతో పాటు ఆన్‌లైన్ ద్వారా 50 వేలకు పైగా వినతులు వచ్చినట్లు వెల్లడించారు. జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారిని ఓటర్ల జాబితాలో చేర్చడంతో పాటు ఆధార్ అనుసంధానం, చిరునామ మార్పు కోసం తిరువళ్లూరు జిల్లాలోని 3,655 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. తిరువళ్లూరులోని టీఈఎల్‌సీ పాఠశాలలోని కేంద్రాన్ని కలెక్టర్ ప్రభుశంకర్, మనవాలనగర్‌లోని కేఈఎస్‌సీ పాఠశాలలో ఎన్నికల విభాగం డిప్యూటీ కలెక్టర్ మాలతీ తనిఖీ చేశారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పుల కోసం ఇప్పటి వరకు 50,737 వినతులు రాగా, వీటిలో 22,169 వినతులను పరిష్కరించామని తెలిపారు. మిగిలిన వాటిని పరిశీలనలో ఉంచినట్టు చెప్పారు. వారి వెంట తహసీల్దార్‌లు సోమసుందరం, సురేష్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్‌లు పన్నీర్‌సెల్వం, భారతి, వెంకటేషన్ పాల్గొన్నారు.

విజయ్ సేతుపతి, మిష్కిన్ కాంబోలో..



దర్శకుడు మిష్కిన్‌తో విజయ్ సేతుపతి

తమిళసినిమా: వైవిధ్య భరిత కథా చిత్రాల నటుడిగా పేరు గాంచిన నటుడు విజయ్ సేతుపతి. ఇక విభిన్న కథా చిత్రాల దర్శకుడు మిష్కిన్. వీరిద్దరి కాంబినేషన్‌లో చిత్రం అంటే ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. విజయ్ సేతుపతి గురించి ఇప్పుడు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. జవాన్ చిత్రంతో పాన్ ఇండియా నటుడిగా గుర్తింపు పొందారు. ఇక చిత్తిరం పేసుదడి, అంజాదే, పిశాచి వంటి చిత్రాలతో తానేమిటో నిరూపించుకున్న దర్శకుడు మిష్కిన్. కాగా అలాంటి రేర్ కాంబినేషన్‌లో ఒక చిత్రం రూపొందనుందని సమాచారం. ఇది ట్రైన్ ట్రావెలింగ్ కథా చిత్రంగా ఉంటుందని తెలుస్తోంది. రైలులో జరిగే కథ కావడంతో దీనికి ట్రైన్ అనే టైటిల్‌ను పెట్టే ఆలోచనలో దర్శకుడు ఉన్నట్లు సమాచారం. జయరాం ప్రతినాయకుడి పాత్రను పోషించనున్నారని.. దర్శకుడు మిష్కిన్ సంగీతాన్ని అందించనున్నట్లు సమాచారం. ఈయన ఇటీవలే డెవిల్ అనే చిత్రం ద్వారా సంగీత దర్శకుడిగా పరిచయం అయ్యారు.. ఇదే విధంగా మిష్కిన్ తాజాగా దర్శకత్వం వహించిన పిశాచి 2 చిత్రం త్వరలో తెరపైకి రావడానికి ముస్తాబవుతోంది. ఇక చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న నటుడు విజయ్ సేతుపతి కథానాయకుడిగా నటించిన 50వ చిత్రం మహారాజా సిద్ధమవుతోంది. నిదిలన్ స్వామినాథన్ దర్శకత్వం వహించిన ఈ చిత్ర విజయంపై యూనిట్ వర్గాలు చాలా నమ్మకంతో ఉన్నాయి.

కోలీవుడ్ టాక్స్

మమ్మల్ని క్షమించండి



దర్శకుడు గౌతమ్ మీనన్‌తో నటుడు విక్రమ్

తమిళ సినిమా: సాయశక్తులా ప్రయత్నించాం కానీ సాధ్యపడలేదు క్షమించండి అంటూ దర్శకుడు గౌతమ్ మీనన్ ప్రేక్షకులకు విన్నవించుకుంటూ తన ఎక్స్ మీడియాలో పేర్కొన్నారు. ఈయన దర్శకత్వం వహించి, నిర్మించిన చిత్రం ధృవ నక్షత్రం. విక్రమ్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో రీతు వర్మ నాయకిగా నటించారు. పార్తీబన్, వినాయకన్, సిమ్రాన్ తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు. హారిస్ జైరాజ్ సంగీతం అందించారు. సుదీర్ఘకాలం నిర్మాణంలో ఉన్న ఈ చిత్రం అనివార్య కారణాల వల్ల విడుదల తేదీని పలుమార్లు ప్రకటించినా తెరపై రాలేదు. తాజాగా ఈనెల 24వ తేదీ విడుదల చేయనున్నట్లు దర్శకుడు ప్రకటించారు. అయినా కోర్టు తీర్పు కారణంగా చిత్రం శుక్రవారం తెరపైకి రాలేదు. ఇందుకు కారణం ఆర్థిక సమస్యలే. దర్శకుడు గౌతమ్ మీనన్ ఆల్ ఇన్ పిక్చర్స్ సంస్థ నుంచి తీసుకున్న అడ్వాన్సు తిరిగి చెల్లించలేదు. ఆ సంస్థ నిర్వాహకులు చెన్నై హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు శుక్రవారం ఉదయం 10:30 లోపు తీసుకున్న అడ్వాన్సు దర్శకుడు గౌతమ్ మీనన్ ఆల్ ఇన్ పిక్చర్స్ సంస్థకు తిరిగి చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసింది. లేని పక్షంలో ధృవ నక్షత్రం చిత్రాన్ని విడుదల చేయరాదని ఆదేశాలు జారీ చేసింది. దీంతో దర్శకుడు గౌతమ్ మీనన్ న్యాయస్థానం ఆదేశాల మేరకు అడ్వాన్సును తిరిగి చెల్లించడంలో విఫలం కావడంతో ధృవ నక్షత్రం చిత్రం విడుదల కాలేదు. ఈ నేపథ్యంలో దర్శకుడు గౌతమ్ మీనన్ పైవిధంగా ఎక్స్ మీడియా ద్వారా స్పందించారు. చిత్రాన్ని విడుదల చేయడానికి సాయశక్తులా ప్రయత్నించామని, అయితే అందుకు మరో రెండు మూడు రోజులు అవసరం అవుతుందని పేర్కొన్నారు. కాబట్టి అడ్వాన్స్ బుకింగ్‌తో సరైన విధానంలో చిత్రాన్ని విడుదల చేసి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగిస్తామని నమ్ముతున్నట్లు పేర్కొన్నారు. చిత్ర యూనిట్‌కు లభిస్తున్న ఆదరణకు సంతోషం కలుగుతోందన్నారు.

‘పార్కింగ్’తో పెద్ద సమస్యనే చూపించారు



పార్కింగ్ చిత్ర యూనిట్

తమిళ సినిమా: హరీష్ కళ్యాణ్, హిందుజా జంటగా నటించిన చిత్రం పార్కింగ్. నటుడు ఎంఎస్ భాస్కర్, రామ రాజేంద్ర, ప్రార్థన నాథన్, ఇళవరసు తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. రామ్ కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వంలో ప్యాషన్ స్టూడియోస్ సోల్జర్స్ ఫ్యాక్టరీ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. ఈ చిత్రం నిర్మాణ కార్యక్రమాలు పూర్తిచేసుకుని డిసెంబర్ ఒకటో తేదీ విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా శుక్రవారం చిత్ర ప్రీ రిలీజ్ ఫంక్షన్ చెన్నైలోని ప్రసాద్ ల్యాబ్‌లో నిర్వహించారు. ఇందులో దర్శకుడు లోకేష్ కనకరాజ్, అరుణ్ రాజ్ కామరాజా, రవికుమార్, రతన్ కుమార్, రంజిత్ జయక్కొడీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్ర కథానాయకుడు హరీష్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఒక చిత్రం జయాపజయాలు అనేవి ప్రేక్షకుల చేతుల్లోనే ఉంటాయన్నారు. అయితే పా ర్కింగ్ వంటి ఒక మంచి కథ చిత్రాన్ని వదులుకుంటే కచ్చితంగా తాను బాధ పడేవాడినని పేర్కొన్నారు. అలాంటి మంచి కథలో నటించే అవకాశాన్ని కలిగించిన దర్శకుడికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు. అదేవిధంగా ఈ చిత్రంపై నమ్మకంతో ఈ వేదికపై ప్రసంగించిన దర్శకులందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. లోకేష్ కలర్స్ మా ట్లాడుతూ.. ఈ చిత్రాన్ని తాను ఇంతకుముందే చూశానని చెప్పారు. పార్కింగ్ అనే పేరుతో ఒక పెద్ద సమస్యను ఈ చిత్రంలో చూపించారని దర్శకుడిని అభినందించారు. చిత్రంలో అందరూ చాలా బాగా నటించారని పేర్కొన్నారు.

నయన్ మెగా ఫోన్ పట్టనుందా?



నయనతార

తమిళసినిమా: అగ్ర కథానాయిక నయనతార కొత్త అవతారం ఎత్తనుందా అంటే ఆమె అభిమానులు అవుననే అంటున్నారు. ఎక్కడో కేరళ రాష్ట్రంలోని మారుమూల గ్రామంలో పుట్టిన డయానా కురియన్ అనే మలయాళ కుట్టి నయనతార నటిగా సినీ విశ్వరూపం దాల్చుతుందని ఆమె కూడా ఊహించి ఉండరు. నటిగా రంగప్రవేశం చేసి అగ్ర కథానాయికి స్థాయికి చేరుకుని ఆ తరువాత రౌడీ పిక్చర్స్ పేరుతో చిత్ర నిర్మాణ సంస్థను ప్రారంభించి నిర్మాతగా అవతారం ఎత్తారు. అంతటితో ఆగకుండా వ్యాపార రంగంలోకి ఎంట్రీ ఇచ్చి సక్సెస్ ఫుల్‌గా రాణిస్తున్నారు. మరో పక్క వాణిజ్య ప్రకటనల్లోనూ నటిస్తూ నాలుగు చేతులా ఆర్జిస్తున్నారు. ప్రస్తుతం తన కవల పిల్లలతో ముద్దు, మురిపాలు కురిపిస్తూనే మరో పక్క హీరోయిన్‌గా టాప్ లెవెల్‌లో సాగిపోతున్నారు. తాజాగా ఈమె కథానాయకి పాత్రకు ప్రాధాన్యత కలిగిన పాత్రలో నటించిన అన్నపూరణి చిత్రం డిసెంబర్ ఒకటో తేదీ తెరపైకి రానుంది. అదే విధంగా నయనతార నటిస్తున్న మరో చిత్రం మన్నాంగట్టి. ఈ చిత్రం నిర్మాణ దశలో ఉంది. ఈ సందర్భంగా ఈమె కెమెరా వెనుక నిలబడి చూస్తున్న ఫొటోను తన ఇన్‌స్టాగామ్‌లో పోస్ట్ చేశారు. అందులో ఇది న్యూ అవతారం నమ్మండి అని పేర్కొన్నారు. దీంతో మెగా ఫోన్ పట్టడానికి రెడీ అవుతున్నారని ఆమె అభిమానులు సంబరపడుతున్నారు. అయితే ఇది పబ్లిసిటీ స్టంటా, లేక నయనతార భవిష్యత్తులో దర్శకత్వం వహించడానికి సిద్ధం అవుతున్నారా? అనే చర్చ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది.

త్రిష క్షమించారు..

సమస్య తీరినట్లేనా?



త్రిష

తమిళసినిమా: వారం రోజులుగా పెద్ద వివాదానికి దారి తీసిన ఘటన ఏదైనా ఉందంటే అది నటుడు మన్సూర్ అలీఖాన్ నటి త్రిషపై చేసిన అనుచిత వ్యాఖ్యల అంశమే. ఈ వ్యవహారంలో పలువురు సినీ తారలు త్రిషకు మద్దతుగా నిలిస్తే కొందరు రాజకీయ నాయకులు మన్సూర్ అలీ ఖాన్ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోరాదంటూ ఆయనకు సపోర్ట్ చేశారు. ఇక మహిళా కమిషన్ ఈ వివాదంలో కలుగచేసుకోవడంతో పరిణామాలు తీవ్ర రూపం దాల్చాయి. ఆ కమిషన్ నిర్వాహకులు మన్సూర్ అలీ ఖాన్ పై డీజీపీకి ఫిర్యాదు చేయడం సమన్లు, విచారణ, కోర్టు పిటిషన్లు వెంట వెంటనే జరిగి పోయాయి. వ్యవహారం ముదిరి పాకాన పడటంతో మన్సూర్ అలీ ఖాన్ తన పంతాన్ని పక్కన పెట్టి త్రిషమ్మా క్షమించమ్మా అంటూ ఆమె ప్రసన్నం అయ్యేలా మాట్లాడారు. దీంతో త్రిష శాంతి కాముకురాలిగా తప్పులు చేయడం మానవ లక్షణం. క్షమించడం దైవీకం అంటూ పెద్ద పెద్ద డైలాగ్‌తో ఓ స్టేట్‌మెంట్ ఇచ్చేసింది. దీంతో ఈ వివాదం సమసిపోయినట్లేనా? అంటే అది ప్రశ్నార్థకంగా మారుతోంది. కారణం మన్సూర్ అలీ ఖాన్ కోర్టులో దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణకు గురికావడమే. ఇప్పుడు ఈ వ్యవహారంలో పోలీసులు నటి త్రిషను విచారించడానికి సిద్ధం అవుతున్నారు. మరి దీనికి ఎక్కడ ఎండ్ కార్డ్ పడుతుందో అనే చర్చ సాగుతోంది.

క్లుప్తంగా

గుర్తు తెలియని వృద్ధుడి మృతి

తిరువళ్లూరు: అనారోగ్యంతో బాధపడుతూ తిరువళ్లూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వృద్ధుడు శనివారం ఉదయం మృతి చెందాడు. తిరువళ్లూరు పట్టణం పెద్ద కుప్పం బస్టాండ్ వద్ద అపస్మారక స్థితిలో వృద్ధుడు పడి ఉన్నట్టు వీఏఓ ఆనందన్‌కు ఈ నెల 21న తేదీ స్థానికులు సమాచారం అందించారు. ఆయన సంఘటన స్థలానికి వచ్చిన వృద్ధుడిని 108 అంబులెన్స్‌లో తిరువళ్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. వీఏఓ ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

నీట మునిగి విద్యార్థి..

అన్నానగర్: నీటి కుంటలో పడి విద్యార్థి మృతి చెందిన ఘటన శుక్రవారం కోయంబత్తూరులో జరిగింది. పెరియనాయకన్ పాళయం సమీపంలోని కూడలూరు కొండం పాళయం భారతీనగర్‌కు చెందిన మాణిక్యం కార్మికుడు. ఇతని కుమారుడు జెర్రీజోస్వాన్ (11) ఆ ప్రాంతంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం జెర్రీ జోస్వాన్ పాఠశాలకు వెళ్లలేదు. ఇంటిలోనే ఉన్నాడు. సాయంత్రం తన స్నేహితులతో కలిసి ఆ ప్రాంతంలోని నీటి కుంటలో స్నానానికి వెళ్లాడు. లోతైన ప్రాంతానికి వెళ్లడంతో నీటిలో మునిగిపోయాడు. అతడిని కాపాడేందుకు స్నేహితులు శ్రమించినా వీలుకాలేదు. సాయం కోసం కేకలు వేశారు. స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది నీటి కుంటలోకి దిగి మృతదేహాన్ని వెలికి తీశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అనుమానాస్పద మృతి

అన్నానగర్: నెల్‌లై జిల్లా నాంగునేరిలో యువతి అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. మంజంకులం నడుతెరుకు చెందిన ఉయిక్కాట్టన్, మురుగమ్మాల్ దంపతులకు కుమారుడు వేల్ మురుగన్, కుమార్తె కార్తీక(25) ఉన్నారు. ఉయిక్కాట్టన్ తూత్తుకుడిలోని థర్మల్ పవర్ స్టేషన్‌లో పనిచేస్తున్నాడు. ఇతని మృతితో కుమారుడికి ఉద్యోగం వచ్చింది. కార్తీక డిగ్రీ పూర్తి చేసి పట్టణంలోని స్కూల్ పిల్లలకు చదువు చెబుతోంది. శనివారం ఉదయం వేల్ మురుగన్ పనికి వెళ్లగా, తల్లి మురుగమ్మాల్ సమీపంలోని దుకాణానికి వెళ్లింది. ఇంటికి వచ్చేసరికి కార్తీక కాలిన స్థితిలో శవంగా కనిపించింది. మురుగమ్మాల్ రోదనలు విన్న స్థానికులు అక్కడికి చేరుకున్నారు. నాంగునేరి పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్‌లై ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

ప్రాణం తీసిన పరోట

అన్నానగర్: పరోట తిన్న కొద్దిసేపటికే ఛాతి నొప్పితో వ్యక్తి మృతిచెందాడు. వివరాలు.. తేని జిల్లా ఆండిపట్టి సమీపంలోని సిత్తర్‌పట్టికి చెందిన రామకృష్ణన్ (39) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 15వ తేదీ సదురగిరిలోని ఓ ప్రైవేట్ కంపెనీలో లారీ డ్రైవర్‌గా చేరాడు. అదే పట్టణానికి చెందిన వీరముత్తు, రామకృష్ణన్ లారీలో సరుకులు ఎక్కించుకుని నిలకోట్టై సమీపంలోని విలంపట్టి ప్రైవేట్ మిల్లుకు వచ్చారు. గురువారం రాత్రి ఇద్దరూ అక్కడున్న ఓ కేఫ్‌లో పరోటా తిన్నారు. కొద్దిసేపటికి రామకృష్ణన్‌కు ఒక్కసారిగా ఛాతి నొప్పి వచ్చింది. వెంటనే చికిత్స నిమిత్తం నిలకోట్టై ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే అతను మృతి చెందాడు. అతని తల్లి ఇన్బవల్లికి.. పోలీసులకు సమాచారం అందించారు. విలంపట్టి పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలిని హత్య చేసి నగలు చోరీ

తిరువొత్తియూరు: తేని జిల్లా కంభంలో ఒంటరిగా నివాసముంటున్న వృద్ధురాలిని హత్య చేసి నగలు నగదు చోరీ చేసిన దుండగుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. కంభం అరులిపట్టి రోడ్డు చిన్నవాయికాల్ వీధికి చెందిన మణిముత్తు భార్య రాముతాయి (80) భర్త మృతి చెందడంతో ఒంటరిగా నివాసం ఉంటున్నారు. మనవడు పోతిరాజు రాము తాయికి ఆహారం ఇచ్చి వెళ్లేవాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం ఆమె ఇంటి తలుపులు తెరిచి ఉంది. చాలా సమయం వరకు రాముతాయి మాటలు వినిపించకపోవడంతో స్థానికులు అనుమానంతో అక్కడికి వెళ్లి చూశారు. ఆమె రక్తపు మడుగులో పడి ఉంది. గుర్తు తెలియని వ్యక్తులు ఆమెపై దాడి చేసి బీరువాలో ఉన్న 2 సవర్ల నగలు, నగదు చోరీ చేసినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు వృద్ధురాలి మృతదేహాన్ని శవ పరీక్ష కోసం కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి ఆ ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా దుండగులను గుర్తించే పనిలో ఉన్నారు.

కుటుంబ కలహాలతో బలవన్మరణం

తిరువళ్లూరు: కుటుంబ కలహాలతో యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి తాలుకా ఆత్తుపాక్కం గ్రామానికి చెందిన సెల్వం కుమారుడు సుజిత్(24) కుటుంబ గొడవల కారణంగా ఈ నెల 18న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. ఆలస్యంగా గుర్తించిన బంధువులు పొన్నేరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన తరువాత మెరుగైన చికిత్స కోసం చెన్నై వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం రాత్రి మృతిచెందాడు. మృతుడి తండ్రి సెల్వం ఫిర్యాదు మేరకు గుమ్మిడిపూండి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల నమోదు ప్రక్రియ

- తిరువణ్ణామలైకు మినహాయింపు



రాణిపేటలో ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న అధికారులు

సాక్షి, చెన్నై : తిరువణ్ణామలై మినహా రాష్ట్రంలోని 37 జిల్లాల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఆదివారం కూడా ఈ శిబిరాలు కొనసాగనున్నాయి. వివరాలు.. రాష్ట్రంలో మాదరి ఓటరు జాబితాను గత నెల ఎన్నికల ప్రధాన అధికారి సత్యప్రద సాహూ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు రాష్ట్రంలో 6.11 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ప్రకటించారు. జనవరిలో తుది ఓటర్ల జాబితా ప్రకటనకు నిర్ణయించారు. అంతలోపు కొత్త ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు చేర్పులకు అవకాశం కల్పించారు. ఇందులో భాగంగా ఈ నెల మొదటి శని, ఆదివారాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. మలి విడతగా తాజాగా శిబిరాలు నిర్వహిస్తున్నారు. శని, ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 68,154 పోలింగ్ కేంద్రాలలో ఈ శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. ఆదివారం కూడా శిబిరం నిర్వహించనుండడంతో మార్పులు, చేర్పుల కోసం పెద్దసంఖ్యలో దరఖాస్తులు దాఖలయ్యే అవకాశాలు ఉన్నాయి. గత శిబిరంలో 10 లక్షల మంది వరకు దరఖాస్తులు చేసుకోగా, ప్రస్తుతం 5 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక తిరువణ్ణామలైలో అరుణాచలేశ్వర ఆలయం కార్తీక దీపోత్సవం దృష్ట్యా, అక్కడ శిబిరాలు నిర్వహించ లేదు.



వధూవరులకు ఆశీర్వాదం

చెన్నైలోని విజయ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ మాజీ చీఫ్ కొండూరు డాక్టర్ ప్రభాకర్, షకీలా దంపతులు రెండో కుమార్తె సంజన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం మాజీ ఎంపీ, కురుపం జమిందార్ కుటుంబం వైరిచెర్ల ప్రదీప్ కుమార్ దేవ్ ,సుదాని దేవి దంపతుల పెద్ద కుమారుడు వైరిచెర్ల వీరేష్ చంద్రదేవ్ వివాహ వేడుక చెన్నై నీలంగరైలోని ఆర్‌కే కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం ఉదయం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, వైఎస్‌ఆర్ సీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు, ఒడిశా మంత్రి ఉషాదేవి, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, చెన్నైలోని తెలుగు ప్రముఖులు అనిల్ కుమార్ రెడ్డి, డాక్టర్ సీఎంకే రెడ్డి, కెన్సస్ నరసారెడ్డి తదితర ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

– కొరుక్కుపేట

తల్లిదండ్రులతో వెళ్లిన ప్రియురాలు

–మనస్తాపంతో ప్రియుడి ఆత్మహత్య

అన్నానగర్: ప్రేమ వివాహం చేసుకున్న ప్రియురాలు తల్లిదండ్రులతో వెళ్లిపోవడంతో మనస్తాపంతో ప్రియుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు.. విరుదునగర్ జిల్లా సాత్తూర్ సమీపంలోని ఒత్తైక్కల్ గ్రామానికి చెందిన మరియప్పన్ చిన్న కుమారుడు బాలమురుగన్ (22) ఐటీఐ పూర్తి చేసి శివకాశిలోని ఓ కారు కంపెనీలో పనిచేసేవాడు. అదే కంపెనీలో పనిచేస్తున్న నారాణాపురానికి చెందిన యువతితో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. వేర్వేరు వర్గాలకు చెందిన వారు కావడంతో పెళ్లికి తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ స్థితిలో దీపావళి మరుసటి రోజు ఇద్దరూ ఇంటి నుంచి వెళ్లిపోయారు. ఆ ప్రాంతంలోని ఓ గుడిలో పెళ్లి చేసుకున్నట్లు తెలిసింది. కాగా, తమ కుమార్తె కనిపించడం లేదని తండ్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఇద్దరూ వివాహం చేసుకుని కోయంబత్తూరులో ఉంటున్నట్లు తెలిసింది. పోలీసులు అక్కడికి వెళ్లి వారిద్దరినీ శివకాశి స్టేషన్‌కు తీసుకొచ్చారు. అమ్మాయి తల్లిదండ్రులు తమ కుమార్తెతో కాసేపు ఒంటరిగా మాట్లాడారు. ఆ తర్వాత తల్లిదండ్రులతో వెళ్లడానికే యువతి మొగ్గు చూపింది. దీంతో పోలీసులు ఆమెను తల్లిదండ్రులతో పంపించారు. పెళ్లి జరిగిన 12 రోజుల్లోనే భార్య వెళ్లిపోవడంతో మనస్తాపం చెందిన బాలామురుగన్ శనివారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

సమావేశం



సేలం: వచ్చే పార్లమెంట్ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో ఈరోడ్ అన్నాడీఎంకే బూత్ కమిటీ అధికారులతో సమావేశం శనివారం నిర్వహించారు. ఈరోడ్ అన్నాడీఎంకే కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపూర్ శివసామి, మాజీ మంత్రి, జిల్లా సంఘం కార్యదర్శి కేవీ రామలింగం , మాజీ తూర్పు అసెంబ్లీ సభ్యుడు తెన్నరసు, మాజీ డిప్యూటీ మేయర్ కె.సి. పళనిచామి, పవర్ ఫౌండేషన్ చైర్మన్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

బెళగావి కంటోన్మెంట్ సీఈఓ ఆత్మహత్య



ఆనంద (ఫైల్)

యశవంతపుర: కర్ణాటక రాష్ట్రం బెళగావిలోని ఆర్మీ కంటోన్మెంట్ సీఈఓ కె.ఆనంద (40) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. భారత రక్షణశాఖ ఆస్తుల సర్వీసు (ఐడీఈఎస్)కు చెందిన ఆనంద్ ఏడాదిన్నర కిందట కంటోన్మెంట్ సీఈఓగా బాధ్యతలు తీసుకున్నారు. ఆయన తమిళనాడు వాసి. కుటుంబం చెన్నైలో ఉంటోంది. శనివారం ఆత్మహత్య చేసుకున్నారు.లేఖను స్వాధీనం చేసుకున్నారు. కాగా ఇటీవల కంటోన్మెంట్‌లో ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. బుధ, గురువారమే సీబీఐ అధికారులు కార్యాలయంలో దాడులు నిర్వహించారు. సోదాల తర్వాతి రోజే ఆనంద ఆత్మహత్య చేసుకోవడం గమనార్హం.

తిరుత్తణిలో చెరుకు క్రషింగ్ ప్రారంభం



చెరుకు క్రషింగ్ ప్రారంభిస్తున్న మంత్రి గాంధీ

తిరుత్తణి: తిరుత్తణి సహకార చక్కెర ఫ్యాక్టరీలో 2500 మెట్రిక్ టన్నుల క్రషింగ్ లక్ష్యంగా ఉంచినట్లు మంత్రి ఆర్.గాంధీ తెలిపారు. తిరువలంగాడులోని తిరుత్తణి సహకార చక్కెర కర్మాగారంలో శుక్రవారం క్రషింగ్ ప్రారంభోత్సవం తిరువళ్లూరు కలెక్టర్ శంకర్‌ప్రభు అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆర్.గాంధీ చెరుకు క్రషింగ్ ప్రారంభించారు. తిరుత్తణి, తిరువలంగాడు, పళ్లిపట్టు, ఆర్కేపేట, అరక్కోణం సహా ఏడు డివిజన్ల నుంచి 3వేలకు పైగా చెరుకు రైతులు తమపేర్లు నమోదు చేసుకుని తిరుత్తణి సహకార చక్కెర కర్మాగారానికి చెరుకు సరఫరా చేస్తున్నారు. కాగా ఈ ఏడాది క్రషింగ్ 2500 మెట్రిక్ టన్నులు లక్ష్యంగా ఉంచినట్లు నవంబర్ నుంచి మార్చి వరకు క్రషింగ్ నిర్వహిస్తామని, రైతుల నుంచి సకాలంలో చెరుకు కొనుగోలు చేసి బకాయిలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తిరుత్తణి ఎమ్మెల్యే చంద్రన్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'కలైంజ్ఞర్ ప్రగతి' ప్రదర్శన



డీఎంకే దివంగత నేత ఎం కరుణానిధి సీఎంగా ఉన్న కాలంలో చేసిన అభివృద్ధి, ప్రగతిని చాటే విధంగా కలైవానర్ అరంగంలో ప్రదర్శనను ఏర్పాటు చేశారు. 41 శాఖల సమన్వయంతో కలైంజ్ఞర్ ప్రగతి పేరిట ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. దీనిని మంత్రులు కేఎన్ నెహ్రూ, రఘుపతి, శేఖర్‌బాబు, ఎం సుబ్రమణియన్, అన్బరసన్ తదితరులు ప్రారంభించారు. కరుణ శతజయంతి స్మారకంగా ఈ ప్రదర్శన జరుగుతోంది. – సాక్షి, చెన్నై

మత్తు పదార్థాల విక్రయం.. ఇద్దరి అరెస్ట్

తిరువొత్తియూరు: చెన్నై ఎంకేబీనగర్‌లోని చిల్లర దుకాణంలో గుట్కా, మత్తు పదార్థాలను విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ప్రాంతంలో గుట్కాలు విక్రయిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌కు సమాచారం అందింది. వ్యాసర్‌పాడి, సరస్వతి నగర్‌లోని ఓ దుకాణంలో తనిఖీ చేశారు. ఆ చిల్లర దుకాణంలో 75 గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. వాటిని విక్రయిస్తున్న పెరియ కరుప్పన్న (70)ని అరెస్టు చేశారు. అలాగే భారతి నగర్ మెయిన్ రోడ్డులో ఉన్న చిల్లర దుకాణంలో తనిఖీ చేయగా 15 గుట్కా ప్యాకెట్లు లభ్యమయ్యాయి. వాటిని స్వాధీనం చేసుకుని సరస్వతీ నగర్‌కు చెందిన కుమార్ (30)ను అరెస్టు చేశారు. ఇద్దరినీ కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించారు.

వేయి కన్నుల అలంకరణ



ఈరోడ్ కరుంగల్‌పాళయం చిన్న మారియమ్మన్ ఆలయంలో కరుంగల్‌పాళయం పెద్ద మారియమ్మన్ కుండ పండుగ సందర్భంగా శనివారం అమ్మవారికి వేయి కన్నుల అలంకరణ చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. – సేలం

చెన్నైలో కుక్కల గణన

- మంత్రి సుబ్రమణియన్

కొరుక్కుపేట: చెన్నైలో కుక్కల లెక్కింపు చేపట్టనున్నట్లు మంత్రి కె.సుబ్రమణియన్ తెలిపారు. రాయపేటలో జరుగుతున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 4 వారాల పాటు వైద్య శిబిరాలు నిర్వహించామని చెప్పారు. రోజుకు 1000 వైద్య శిబిరాలు ప్రకటించి 2 వేలకుపైగా వైద్య శిబిరాలు నిర్వహించామని తెలిపారు. ఈ వైద్య శిబిరం డిసెంబర్ 30తో ముగుస్తుందన్నారు. 2018 జనవరి నుంచి ఇప్పటివరకు 7,059 మంది డెంగీతో మరణించారని వెల్లడించారు. 27 మంది కుక్క కాటుకు గురై స్టాన్లీ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. వీధుల్లో పిచ్చి కుక్క కనిపిస్తే వెంటనే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రస్తుతం చెన్నైలో కుక్కల సంఖ్యను లెక్కించే పనిని చెన్నై కార్పొరేషన్ చేపట్టనుందని.. పెంపుడు కుక్కలు, వీధి కుక్కల వివరాలను సేకరిస్తారన్నారు.

అవార్డు ప్రదానం



గ్రేటర్ చెన్నై కార్పొరేషన్‌కు ఐసీసీసీ స్మార్ట్ గవర్నెన్స్ సెంటర్‌కు ఐజీబీసీ ప్లాటినం గుర్తింపు దక్కింది. నందంబాక్కం ట్రేడ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఐజీబీసీ ప్రతినిధులు త్యాగరాజన్, గురిమత్ సింగ్ , అజిత్‌కుమార్ చోర్డియాల నుంచి అవార్డును కార్పొరేషన్ కమిషనర్ జె. రాధాకృష్ణన్ అందుకున్నారు.

– సాక్షి, చెన్నై

కాంగ్రెస్ చచ్చిన పాము!: కుష్బు

సాక్షి, చెన్నై : కాంగ్రెస్ పార్టీ చచ్చిన పాము అని సినీ నటి, బీజేపీ మహిళా నేత కుష్బు ఎద్దేవా చేశారు. శనివారం ఆమె చెన్నై విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడారు. తనకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తే ప్రచారం బాగానే ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు భావించినట్టుందని వ్యాఖ్యలు చేశారు. అందుకే తనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టినట్టున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చచ్చిన పాము అని, అది లేచి ఆడితే ఏమి ఆడకుంటే ఏమీ అని ఎద్దేవా చేశారు. చేరి భాష వ్యాఖ్య విషయంలో తాను వెనక్కి తగ్గనని స్పష్టం చేశారు. ఫ్రెంచ్ భాషలో చేరి అంటే అనురాగం(అన్బు) అని గుర్తు చేశారు.

గంజాయి విక్రేత అరెస్ట్



అరెస్టయిన కేరళ యువకుడు దీపక్



స్వాధీనం చేసుకున్న గంజాయి

తిరువళ్లూరు: ఒడిశా నుంచి రైలు ద్వారా గంజాయిని అక్రమంగా తీసుకొచ్చి రైల్వేస్టేషన్‌లో విక్రయించడానికి యత్నించిన కేరళకు చెందిన యువకుడిని ఆవడి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తిరువళ్లూరు జిల్లా ఆవడి కమిషనరేట్ పరిధిలోని కొరట్టూరు రైల్వేస్టేషన్ సమీపంలో యువకుడు గంజాయి విక్రయిస్తున్నట్టు స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు సమాచారం అందింది. సంఘటన స్థలానికి వచ్చిన ఇన్‌స్పెక్టర్ ధనమ్మాల్ నేతృత్వంలోని ప్రత్యేక పోలీసుల బృందం తనిఖీ నిర్వహించింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో పట్టుబడిన వ్యక్తి కేరళ రాష్ట్రం కొట్టాయం ప్రాంతానికి చెందిన సుభాష్ కుమారుడు దీపక్(22)గా గుర్తించారు. అనంతరం పూందమల్లి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

వైద్యుల నిర్లక్ష్యానికి బాలింత మృతి

- భర్త ఆత్మహత్యాయత్నం

అన్నానగర్: వైద్యుల నిర్లక్ష్యంతో బాలింత మృతి చెందింది. మనస్తాపంతో భర్త ఆత్మహత్యకు యత్నించాడు. వివరాలు.. రెడ్‌హిల్స్ పడియానల్లూరులోని బాలగణేషన్ నగర్‌కు చెందిన అజిత్(27)కు సుకన్య (27)తో రెండేళ్ల క్రితం వివాహమైంది. గర్భం దాల్చింది. మొదటి 5 నెలలు మాధవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకుంది. కాగా చెన్నై టీ.నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి డెలివరీ సమయంలో మహిళ భర్త ఆమెతో ఉండవచ్చని, ప్రసవాన్ని చూడవచ్చని సోషల్‌లో ఉంచిన పోస్టు చూశారు. దీంతో అజిత్ తన భార్య సుకన్యను ఆ ఆస్పత్రిలో చేర్పించాడు. 4 నెలలుగా పరీక్షలు చేశారు. ఈ నెల 16వ తేదీ సుకన్యకు పురిటి నొప్పులు రావడంతో ఆస్పత్రికి తీసుకెళ్లారు. కొన్ని ఇంజక్షన్లు వేయగా సుకన్య ఒక్కసారిగా అస్వస్థతకు గురైందని బంధువులు చెబుతున్నారు. దీంతో సుకన్య స్పృహతప్పి పడిపోవడంతో శస్త్రచికిత్స ద్వారా బాబును బయటకు తీశారు. అపస్మారక స్థితిలో ఉన్న సుకన్యను వేరే ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యులు ఆమె భర్త అజిత్, బంధువులకు చెప్పారు. దీంతో సుకన్యను చెన్నైలోని ఎగ్మూర్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో చేర్పించారు. ఆమె శుక్రవారం సాయంత్రం మృతి చెందింది. బాబును కూడా ఇంక్యుబులేటర్‌లో ఉంచారు. దీంతో సుకన్య బంధువులు ఆస్పత్రిని ముట్టడించి నిరసనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి వారితో మాట్లాడారు. ఈ క్రమంలో అటుగా వస్తున్న లారీకి ఎదురుగా మృతురాలి భర్త అజిత్ పరిగెత్తేందుకు ప్రయత్నించడంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. వైద్యుల నిర్లక్ష్యం వల్లే తన భార్య చనిపోయిందని, సంబంధిత ఆసుపత్రిపై తగిన చర్యలు తీసుకోవాలని అజిత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

అధిక వడ్డీ పేరుతో రూ.1200 కోట్ల మోసం

- ప్రైవేటు కంపెనీ ఎండీ అరెస్టు

సేలం: ఈరోడ్‌లోని మెట్టూరు రోడ్డులో యునిక్ ఎక్స్‌పోర్ట్ అనే ప్రైవేట్ కంపెనీ తన ప్రధాన కార్యాలయంతో పనిచేస్తోంది. దీని శాఖలు తమిళనాడు అంతటా ఉన్నాయి. దీని మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ కుమార్. ఈ కంపెనీలో లక్ష పెట్టుబడి పెడితే నెలకు రూ.9 వేలు చొప్పున ఇచ్చే విధంగా పలు పథకాలను ప్రవేశపెట్టారు. ఈరోడ్, మదురై, కృష్ణగిరి, తిరుపత్తూరు తదితర జిల్లాల నుంచి 30 వేల మందికి పైగా మాజీ సైనికుల నుంచి రూ.1200 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని సమాచారం. ఈ సందర్భంలో, పెట్టుబడి పెట్టిన మొదటి రెండు నెలలు, ప్రాజెక్ట్ నోటిఫికేషన్ ప్రకారం కంపెనీ డబ్బును తిరిగి ఇచ్చింది, ఆ తర్వాత వారు చెల్లింపులో జాప్యం చేస్తూ వచ్చారు. దీనిపై డబ్బులు పెట్టుబడి పెట్టిన వ్యక్తులు అడగ్గా సరైన వివరణ ఇవ్వలేదు. ఆ తర్వాత హఠాత్తుగా కంపెనీ మూతపడింది. మేనేజింగ్ డైరెక్టర్ సెల్ నంబర్ స్విచ్ ఆఫ్ చేసి అదృశ్యమయ్యాడు. దీంతో కంపెనీలో పెట్టుబడులు పెట్టిన మాజీ సైనికులు, సైనికులు, వారి బంధువులు ఈరోడ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించి అనంతరం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయంలో అర్జీ ఇచ్చారు. ఈ పిటిషన్‌పై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జవహర్ జిల్లా క్రైం బ్రాంచ్‌ను ఆదేశించారు. దాని పేరుతో జిల్లా క్రైంబ్రాంచ్ పోలీసులు మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ కుమార్ కోసం వెతుకుతున్నారు. అతను పరారీలో ఉన్నాడు. ఈ స్థితిలో నవీన్ కుమార్ విదేశాలకు పారిపోయేందుకు చెన్నై విమానాశ్రయానికి వచ్చినట్లు ఈరోడ్ క్రైం బ్రాంచ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో క్రైం బ్రాంచ్ పోలీసులు చెన్నై విమానాశ్రయానికి చేరుకుని నవీన్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తమిళనాడు ఇన్వెస్టర్ల ప్రత్యేక కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించారు.

ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభం



ఢిల్లీ ఆహార రుచులను ఆహార ప్రియులకు అందించేలా ఎస్‌ఆర్‌ఎం హోటల్స్ తరపున ఢిల్లీ–6 ఫుడ్ ఫెస్టివల్‌ని ప్రారంభించింది. ఢిల్లీకి చెందిన ప్రఖ్యాత చెఫ్ దిలీప్ జోఫ్రీతో పాటు ఎస్‌ఆర్ ఎగ్జిక్యూటివ్ చెఫ్ రమేష్ సంయుక్తంగా కలసి వివిధ రకాలైన రుచికరమైన వంటకాలను పరిచయం చేశారు.

– కొరుక్కుపేట

దిండివనంలో వరుస చోరీలు.. ఇద్దరి అరెస్ట్

తిరువొత్తియూరు: దిండివనంలో వరుస చోరీలకు పాల్పడుతున్న ఇద్దరిని పోలీసుల అరెస్టు చేశారు. దాదాపురం పిల్లయార్ ఆలయ వీధికి చెందిన కృష్ణమూర్తి (56) అన్నాడీఎంకే యూనియన్ కార్యదర్శి. శుక్రవారం ఇతని ఇంటి తాళాలు పగులగొట్టి 30 సవర్ల నగలు, రూ. 2.5 లక్షల నగదును గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఇలాగే మేటు వీధిలో నివాసముంటున్న ధనమ్మాల్ (80) ఇంటి తలుపులు పగులగొట్టి 15 సవర్ల నగలు రూ. 20 వేల నగదు అపహరించారు. అదే విధంగా పెరుమాళ్ ఆలయం వీధిలో నివాసం ఉంటున్న సురేష్ కుమార్ (41) ఇంట్లో నగలు..అగ్రహారం వీధిలోని లక్ష్మణన్ (65) ఇంట్లో నగదు చోరీ చేశారు. చోరీలపై వరుస ఫిర్యాదులు అందడంతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించి సురేష్ కుమార్ (41), లక్ష్మణ్ (26)ను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 10 సవర్ల నగలను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించారు.

అమెరికా వృద్ధురాలికి అరుదైన శస్త్రచికిత్స

- 4.5 సెంటీమీటర్ల కణితి తొలిగింపు



శస్త్ర చికిత్స పొందిన వృద్ధురాలితో వైద్యులు క్రిష్ శ్రీధర్

కొరుక్కుపేట: యూఎస్‌కు చెందిన ఓ 81 ఏళ్ల వృద్ధురాలి నుంచి 4.5 సెంటీమీటర్లు పైగా ఉన్న మెదడులోని భారీ కణితిని 10 గంటలపాటు శ్రమించి చెన్నై వైద్యులు విజయవంతంగా తొలగించి పునర్జన్మ ప్రసాదించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉన్నట్టు ఆసుపత్రిలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్రెయిన్ అండ్ స్పైన్ డైరెక్టర్ వైద్యులు క్రిష్‌శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూఎస్‌లోని బోస్టన్‌లో తన కుమార్తె ఇంట్లో నివసిస్తున్న 81 ఏళ్ల వృద్ధురాలికి గత మూడు నెలలుగా వృద్ధాప్యం కారణంగా అనేక సమస్యలతోపాటు అంతేకాకుండా మెదడులో కణితి ఉన్నట్టు తెలింది. దీంతో చెన్నై రేడియల్ రోడుడ్లోని కావేరీ ఆసుపత్రిలో ఆక్టోజెనేరియన్‌లోకు రాగా వైద్య పరీక్షలు చేసి కణితి తొలిగింపుకు శస్త్ర చికిత్స చేయాలని నిర్ధారించామన్నారు . హై–ఎండ్ ఆపరేటింగ్ మైక్రోస్కోప్ , స్థిరమైన న్యూరో మానిటరింగ్‌ని ఉపయోగించి పెద్ద కణితి (వ్యాసం 4.5 సెం.మీ కంటే ఎక్కువ)ను విజయవంతంగా తొలగించినట్టు తెలిపారు. కావేరీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్రెయిన్ అండ్ స్పైన్‌లోని బృందం బ్రెయిన్ ట్యూమర్‌ను విజయవంతంగా తొలగించినందుకు వృద్ధురాలు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

బాలికపై లైంగిక దాడి..ఇద్దరి అరెస్టు

అన్నానగర్: నామక్కల్‌లో పని కల్పిస్తామని తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడిన కేసులో బాలుడితో పాటు మరో వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. సహకరించిన మహిళ కోసం గాలిస్తున్నారు. నామక్కల్ చెట్టిపట్టికి చెందిన బాలిక (15)ను ఆమె సన్నిహితురాలు అనుష్క (22) ఈ ఏడాది సెప్టెంబర్ 20న పనికి తీసుకెళ్లింది. అయితే ఆ రాత్రి బాలిక ఇంటికి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన బాలిక తల్లిదండ్రులు తమ కూతురు కనిపించడం లేదంటూ నామక్కల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. బాలిక తిరుపూర్‌లో ఉన్నట్లు గుర్తించి ఆమెను నామక్కల్‌కు తీసుకొచ్చారు. అనుష్క, బాలికను పనికి తీసుకెళుతానని చెప్పి తిరుపూర్ తీసుకెళ్లిందని గుర్తించారు. అక్కడ ఓ బాలుడు, సురేష్‌కుమార్ బలవంతంగా బాలికను అత్యాచారం చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. శనివారం మేట్టూరు సమీపంలోని కలయనూరుకు చెందిన సురేష్‌కుమార్ (23), తిరుపూర్ జిల్లా కామాచిపురానికి చెందిన బాలుడిని అరెస్టు చేసి ఇద్దరిపై పాక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అలాగే పరారీలో ఉన్న అనుష్క కోసం గాలిస్తున్నారు.

క్లుప్తంగా...

రఘురామకృష్ణరాజుకు ఈడీ షాక్

ఫెమా నిబంధనలు ఉల్లంఘించారంటూ రూ.40 కోట్ల జరిమానా

సాక్షి, అమరావతి: ఎంపీ కె.రఘురామకృష్ణరాజుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. ఫెమా నిబంధనల్ని ఉల్లంఘించి దేశీయ కంపెనీల్లోకి విదేశీ పెట్టుబడులను తరలించారంటూ రూ.40 కోట్ల జరిమానా విధించింది. రఘురామకృష్ణరాజుకు చెందిన ఇండ్ భారత్ సన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్(ఐబీఎస్ఈపీఎల్)లోకి మారిషస్‌కు చెందిన స్ట్రాటజిక్ ఎనర్జీ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ రూ.202 కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 2011 మార్చి 24న ఇన్వెస్ట్ చేసింది. ఇండ్ భారత్ సన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సేకరించిన రూ.202 కోట్లలో రూ.200 కోట్లను ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా.. ఇండ్ భారత్ ఎనర్జీ లిమిటెడ్ (ఉత్కల్)కు మళ్లించింది. ఇలా నిబంధనలకు విరుద్ధంగా నిధుల తరలింపుపై ఈడీ విచారించి 2017లో షోకాజ్ నోటీసులిచ్చింది. పూర్తిస్థాయి విచారణ జరిపి ఫెమా ఉల్లంఘనలు జరిగాయని నిర్ధారించి ఈ నెల 3న రూ.40 కోట్ల జరిమానా విధించింది. దీనిపై రఘురామకృష్ణరాజు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

ఏపీలో 'స్వచ్ఛ' సేవలు భేష్

ఎస్బీఎం సంయుక్త కార్యదర్శి రూపా మిశ్రా ప్రశంస



వ్యర్థ పూలతో అగరబత్తీల తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న రూపా మిశ్రా

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాలు అమలు చేస్తున్న తీరు బాగుందని స్వచ్ఛ భారత్ మిషన్ సంయుక్త కార్యదర్శి రూపా మిశ్రా సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పురపాలక సంఘాల పరిధిలో స్వచ్ఛ కార్యక్రమాల అమలుపై శనివారం పురపాలక సంఘాల కమిషనర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తడి, పొడి చెత్త సేకరణ తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. క్లీన్ టాయిలెట్ ఛాలెంజ్ కార్యక్రమం కొనసాగుతున్న తీరుపైనా రూపా మిశ్రా సమీక్షించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను ఎండీ గంధం చంద్రుడు ఆమెకు వివరించారు. అంతకు ముందు రూపా మిశ్రా టీటీడీ ఆధ్వర్యంలో వ్యర్థ పూలతో అగరబత్తీల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు.

1 నుంచి ఇంటింటికీ ఆరోగ్యశ్రీ

ఆరోగ్యశ్రీ సీఈఓ డాక్టర్ వెంకటేశ్వర్



సాక్షి, అమరావతి: జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమాన్ని జనవరి 1 నుంచి నిర్వహించనున్నట్టు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈఓ డాక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. దీనికనుగుణంగా డిసెంబర్ 1 నుంచి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ అధికారులను ఆదేశించారు. శనివారం మంగళగిరిలోని ఆరోగ్యశ్రీ కార్యాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో 26 జిల్లాల ఏఎన్ఎంల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్యశ్రీ బ్రోచర్లు అందజేయాలన్నారు.

'సైబర్' కింగ్ పిన్ కోసం జమ్మూకు 'అనంత' పోలీసులు

అనంతపురం క్రైం: దేశవ్యాప్తంగా సైబర్ మోసాలతో అమాయకుల డబ్బు కొల్లగొడుతున్న నేరగాళ్ల ముఠా అధిపతి కింగ్ పిన్ కోసం అనంతపురం జిల్లా పోలీసులు వేట ముమ్మరం చేశారు. అతను జమ్మూకు సమీపంలోని ఓ పట్టణంలో ఉంటున్నట్లు ఆధారాలను సేకరించారు. ఈ మేరకు అక్కడికి ప్రత్యేక బృందం చేరుకుంది. అతన్ని ఎలాగైనా పట్టుకుని రావాలని ప్రయత్నిస్తోంది. కింగ్‌పిన్ నెట్‌వర్క్ దేశ, విదేశాల్లో కూడా ఉన్నట్లు తెలిసింది. పలు మాఫియా గ్యాంగ్‌లతోనూ కింగ్‌పిన్ సత్సంబంధాలు కొనసాగిస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ నెట్‌వర్క్‌ను కింగ్ పిన్ ఒక్కడే నడుపుతున్నాడా? అతని వెనుక ఇంకా పెద్ద నెట్‌వర్క్ ఏదైనా పనిచేస్తోందా అన్నది విచారిస్తున్నారు.

ఎన్నికలతో సినిమాకు లింకేంటి?

సీబీఎఫ్‌సీపై హైకోర్టుకు 'వ్యూహం' నిర్మాత

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో ఎన్నికల కోడ్ కారణంగా తమ సినిమాకు సర్టిఫికెట్ ఇవ్వని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) చర్యను సవాలు చేస్తూ వ్యూహం చిత్ర నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ హైకోర్టును ఆశ్రయించారు. న్యాయవాది పాశం మోహిత్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందా విచారణ చేపట్టారు. నిర్మాత తరఫు సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ.. తెలంగాణలో ఎన్నికల కారణంగా సినిమా ధ్రువీకరణ ఆలస్యం చేయాల్సిన అవసరం లేదని, అలాంటి నిర్ణయం తీసుకునే అధికారం ఎన్నికల కమిషన్‌కే ఉంటుందన్నారు. వెంటనే సర్టిఫికెట్ మంజూరు చేసేలా సీబీఎఫ్‌సీకి ఆదేశించాలని కోరారు. దీనిపై సీబీఎఫ్‌సీ నుంచి వివరాలు తెలుసుకునేందుకు సమయం కావాలని స్టాండింగ్ కౌన్సిల్ విజ్ఞప్తి చేయడంతో విచారణను ఈ నెల 28కి వాయిదా వేశారు.

రేవులపై ఈనాడు గావుకేకలు

రేవుల్లో దొంగలు పడ్డారంటూ రామోజీ మరో తప్పుడు కథనం

- గతంలో టెండర్లు దక్కించుకున్న సంస్థ గడువు పూర్తి
- కొత్త ఏజెన్సీలకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆధ్వర్యంలో పారదర్శకంగా టెండర్లు ఖరారు
- వీటితో ఒప్పందాలు జరుగుతున్న దశలో ఈనాడు వికృత రాతలు
- ప్రస్తుతం ఇసుక కొరత రాకుండా పాత ఏజెన్సీతోనే ఇసుక తవ్వకాలు
- దీనిపైనా ఈనాడు కుట్రపూరితంగా క్షుద్ర రాతలు
- ప్రతిసారీ సంబంధంలేని సీఎంఓపై ఆరోపణలు
- ప్రజల్లో అపోహలు పెంచడమే లక్ష్యంగా రామోజీ అసత్య కథనాలు : వీజీ వెంకటరెడ్డి



సాక్షి, అమరావతి : గతంలో టెండర్లు దక్కించుకున్న సంస్థ గడువు పూర్తయింది.. కొత్త టెండర్ల ప్రక్రియ పారదర్శకంగా పూర్తయింది.. ఈలోపు ఇసుక కొరత రాకూడదన్న ఉద్దేశ్యంతో పాత సంస్థతో తవ్వకాలు జరిపిస్తున్నారు.. ఈ పద్ధతి ప్రతీ కాంట్రాక్టు విధానంలో ఉన్నదే.. అయినా, ఇదంతా ఈనాడు రామోజీరావుకు తెలియంది ఏమీకాదు.. కానీ, ఆయన ఎందుకు దీనిపై పదేపదే టన్నులకొద్దీ విషం కక్కుతున్నారు? ఇందుకు జవాబు ఒక్కటే.. సీఎం జగన్‌ను, రాష్ట్ర ప్రభుత్వాన్ని గుడ్డిగా వ్యతిరేకించడమే ఆయన లక్ష్యం. ఈ క్రమంలో ఆయన జరగని తప్పుని జరిగిందని నమ్మించేందుకు పదేపదే విషం చిమ్ముతూ తన వికృత రూపాన్ని మళ్లీమళ్లీ ఆవిష్కరించుకుంటున్నారు. ఇసుక తవ్వకాల్లో ఎలాంటి లోపాల్లేవని, అంతా పారదర్శకంగా ఉందని తెలిసినా బురదజల్లడం ద్వారా ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు ఆయన నానాగడ్డి కరుస్తున్నారు. 'రేవుల్లో దొంగలు పడ్డారు' అంటూ పచ్చి అబద్ధాల కథనాన్ని ఈనాడు మరోసారి వండి వార్చింది. చంద్రబాబు హయాంలో ఉచిత ఇసుక విధానం పేరుతో జరిగిన అడ్డగోలు దోపిడీ.. దాడులకు అడ్డుకట్ట వేస్తూ సీఎం వైఎస్ జగన్ అత్యంత పారదర్శక ఇసుక విధానాన్ని అమలుచేస్తుండడం రామోజీకి అస్సలు నిద్రపట్టనీయడంలేదు. అందుకే నిత్యం దానిపై చిలువలు పలువలుగా వక్రీకరించి తప్పుడు కథనాలు రాస్తున్నారు.

ఇసుక కొరత రాకూడదనే..

కొత్త ఏజెన్సీలు ఇసుక ఆపరేషన్స్ ప్రారంభించే వరకు నిర్మాణ రంగానికి ఇసుక కొరత ఉండకూడదనే ఉద్దేశంతోనే గనుల శాఖ పాత ఏజెన్సీతో ఇసుక ఆపరేషన్స్ చేయిస్తోంది. ఏ కాంట్రాక్టులో అయినా ఇలాంటి నిబంధనలు సర్వసాధారణంగా ఉంటాయి. దీనికి సీఎంఓతో సంబంధం ఏమిటి? ఇసుక ఆపరేషన్స్ అనేది గనుల శాఖకు సంబంధించిన వ్యవహారం. రీచ్‌లకు లీజు అనుమతుల మంజూరు గనుల శాఖ ద్వారా జరుగుతుందే తప్ప సీఎంఓ నుంచి కాదు. ఈనాడుకు ఈ విషయం తెలిసినా కనీస అవగాహన లేనట్లు నటిస్తూ అబద్ధాల బురద జల్లుతోంది. మరోవైపు.. ఇసుక అక్రమాలపై నిఘా కోసం ఈ ప్రభుత్వం ఎస్ఈబీని ఏర్పాటుచేసింది. జిల్లా స్థాయిలో రెవెన్యూ, పోలీస్, గనుల శాఖ అధికారులు కూడా తమకు ఫిర్యాదు అందిన వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. గనుల శాఖలో ప్రతి జిల్లాకు ఒక విజిలెన్స్ స్క్వాడ్ కూడా పనిచేస్తోంది. అంతేకాక.. రాష్ట్ర సరిహద్దులతో పాటు కీలకమైన ప్రాంతాల్లో చెక్ పోస్టులతో అక్రమాలు నిరోధిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఒకే అబద్ధాన్ని పదేపదే చెప్పడం ద్వారా దానిని నిజంగా చిత్రీకరించడానికి ఈనాడు తెగ తాపత్రయపడుతోంది.

ఈ ప్రభుత్వ చర్యలతో ఎన్జీటీ సంతృప్తి..

కానీ, ఎలాంటి విమర్శలకు అవకాశంలేకుండా కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ, మినీరత్నగా గుర్తింపు పొందిన ఎంఎస్‌టీసీ ద్వారా ఈ ప్రభుత్వం ఇసుక టెండర్లు నిర్వహించింది. పారదర్శక విధానం, సులభతరంగా ఇసుక లభ్యత, అందుబాటు ధరల్లో వినియోగదారులకు చేరువ చేయడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. అదే క్రమంలో పర్యావరణానికి ఎటువంటి విఘాతం ఏర్పడకుండా, పూర్తి అనుమతులతో ఇసుక ఆపరేషన్స్ జరిగేలా చర్యలు తీసుకుంది. దీంతో.. ఇసుక పాలసీ ద్వారా ప్రభుత్వం తీసుకున్న చర్యలను పరిశీలించిన ఎన్జీటి సంతృప్తి వ్యక్తంచేస్తూ, గత ప్రభుత్వ తప్పిదాలవల్ల విధించిన రూ.100 కోట్ల జరిమానాను కూడా రద్దుచేసింది. ఈ విషయం 'ఈనాడు'కు తెలియనిదేం కాదు. వాస్తవాలిలా ఉంటే.. జిల్లాల్లో అక్రమ ఇసుక దందా జరుగుతోందని ఈనాడు అబద్ధాలను పోగేసి అవాస్తవాలతో కూడిన కథనాన్ని ఇష్టానుసారం రాసిపారేసింది.

ప్రభుత్వంపై గుడ్డి వ్యతిరేకతతోనే..



ఇసుక ఆపరేషన్స్ విషయంలో పకడ్బందీగా వ్యవహరిస్తున్నాం. పలు దశల్లో పర్యవేక్షణ జరుగుతున్నా ఈనాడు పత్రిక అదే పనిగా వ్యతిరేక కథనాలు ప్రచురించడం విడ్డూరంగా ఉంది. కళ్ల ముందు కనిపిస్తున్న దానిని చూడకుండా, ప్రభుత్వంపై గుడ్డి వ్యతిరేకతతో, నిత్యం ఏదో ఒక రకంగా దుష్ప్రచారం చేయాలనే లక్ష్యంతోనే ఇసుకపై తప్పుడు కథనాలను ప్రచురిస్తోంది. ఇలా ఇష్టమొచ్చినట్లు వార్తలు ప్రచురిస్తున్న ఈనాడుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.

– వీజీ వెంకటరెడ్డి, డైరెక్టర్, గనుల శాఖ

గతంలోని అక్రమాలు ఈనాడుకు కనిపించలేదా?

టీడీపీ హయాంలో ఉచిత ఇసుక విధానం పేరుతో పెద్దఎత్తున ఇసుక మాఫియా జేబులు నింపుకున్న రోజుల్లో ఈనాడుకు ఆ అక్రమాలు కనిపించలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత పారదర్శకంగా ఇసుక విధానాన్ని తీసుకొచ్చి, ప్రజలకు అందుబాటు ధరలో, కొరతలేకుండా ఇసుకను అందిస్తుంటే ఈనాడు తట్టుకోలేకపోతోంది. నిజానికి.. టీడీపీ హయాంలో ఇసుక దోపిడీకి బరితెగించిన చంద్రబాబు ఉచిత విధానం ముసుగులో నిర్లజ్జగా అన్ని విధి విధానాలను ఉల్లంఘించారు.

- కేంద్ర ప్రభుత్వ చట్టం, గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాలను తుంగలో తొక్కడంతోపాటు కేబినెట్‌ను చీకట్లో ఉంచి మరీ దోపిడీకి తెగబడ్డారు.
- కానీ, ఇప్పుడు పారదర్శకంగా ఇసుక తవ్వకాలను నిర్వహిస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా రూ.760 కోట్లకు పైగా ఆదాయం సమకూరుతోంది.
- అంటే గత చంద్రబాబు సర్కారు ఐదేళ్ల పాలనలో ఖజానాకు రూ.3,825 కోట్ల మేర చంద్రబాబు గండి కొట్టినట్లు స్పష్టమవుతోంది.
- ప్రభుత్వానికి రావాల్సిన ఈ ఆదాయం అంతా చంద్రబాబు బినామీలు, సన్నిహితులు, టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు చేరిపోయింది.

ఎంఎస్‌టీసీ ద్వారా టెండర్ల ప్రక్రియ కనిపించడం లేదా?

రాష్ట్రంలో ఇసుక ఆపరేషన్స్ కోసం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థగా గుర్తింపు పొందిన మినీరత్న ఎంఎస్‌టీసీ ద్వారా టెండర్లు నిర్వహిస్తున్న విషయం పచ్చవిషం నింపుకున్న రామోజీ కళ్లకు కనిపించడంలేదు. గతంలో నిర్వహించిన టెండర్లలో జయప్రకాష్ వెంచర్స్ ఎంపిక కాగా.. దానికి ఇచ్చిన గడువు పూర్తవ్వడంతో మరోసారి ఎంఎస్‌టీసీ ద్వారా గనుల శాఖ టెండర్ల ప్రక్రియ నిర్వహించింది. ఇందులో రెండు ఏజెన్సీలు ఎంపికయ్యాయి. ఇదే విషయాన్ని ఈనాడు కూడా రాసింది. వాటితో ఒప్పందాలు జరుగుతున్నాయి. ఇవి కూడా తుది దశలో ఉన్నాయి. అగ్రిమెంట్లపై సంతకాలు కాగానే ఆ సంస్థలు ఇసుక ఆపరేషన్స్ ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయి. అప్పటివరకు పాత ఏజెన్సీ ద్వారానే అనుమతి ఉన్న అన్ని రీచ్‌ల్లో ఇసుక ఆపరేషన్స్ జరగడం సహజం. ఇదే విషయాన్ని గనుల శాఖ గతంలోనూ స్పష్టం చేసింది. అయినా.. 'పచ్చ' కామెర్లు సోకిన ఈనాడుకు అదేమీ అర్థంకావడంలేదు.

అప్పట్లో విచ్చలవిడిగా దాడులు..

అంతేకాక.. ఉచితం ముసుగులో టీడీపీ నేతలు విచ్చలవిడిగా దాడులకు తెగబడుతూ దోపిడీ పర్వం సాగించారు. వినియోగదారులు బ్లాక్ మార్కెట్ నుంచి అధిక ధరలకు ఇసుకను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెద్దఎత్తున ఇసుక లారీలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయేవి. వీటిని అడ్డుకున్నందుకు ఎమ్మార్వో వనజాక్షిపై నాటి టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ విచక్షణారహితంగా దాడులకు బరితెగించారు. అసలు ఉచితంగా ఇసుక ఇస్తే ఈ దాడులకు పాల్పడాల్సిన అవసరం ఏమొచ్చింది? అలాగే, స్వయంగా నాటి సీఎం చంద్రబాబు కరకట్ట నివాసం పక్కనే ఇష్టారాజ్యంగా ఎడాపెడా ఇసుక లూటీ జరుగుతున్నా కళ్లు మూసుకుని కూర్చోవడాన్ని జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) తీవ్రంగా తప్పుబడుతూ రూ.100 కోట్ల జరిమానా సైతం విధించింది. రాష్ట్ర సంపదను దోచేస్తున్నారని ఆక్షేపించినా చంద్రబాబు పట్టించుకోలేదు.

వంచనకు నిలువెత్తు రూపం చంద్రబాబు

చారిత్రాత్మకంగా కులగణన • మంత్రి చెల్లుబోయిన వేణు



తుని రూరల్: వంచనకు నిలువెత్తు రూపం చంద్రబాబు అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. శనివారం కాకినాడ జిల్లా తునిలో జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సాధికార యాత్రలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కులగణన ప్రక్రియ చరిత్రాత్మకంగా ప్రారంభమవుతుందని తెలిసిన వెంటనే టీడీపీ కూసాలు కదిలిపోయాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అబద్ధం అనే ఒక రూపం, మోసమనే ఒక రూపం, వంచన అనే ఒక రూపం, కుట్ర అనే ఒక రూపం, విలువల్లేని నాయకత్వమనే ఒక రూపం చంద్రబాబు అని స్పష్టం చేశారు. ఆయన పరిపాలన కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు తనవేనంటూ ఆ వర్గాలను వంచించి కేవలం తన సామాజిక వర్గానికే సాధికారత చేకూర్చాడన్నారు. సామాజిక, సాధికారత అంటే చంద్రబాబు వల్ల వివక్షకు గురైన.. సమాజంలో వెనుకబడిన, అణగారిన వర్గాలను తన వర్గాలుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జనగణనే తప్ప కులగణన జరగలేదని గుర్తించి.. బీసీల మనోగతానికి అనుగుణంగా కులగణన జరిపిస్తున్నారని చెప్పారు.

చంద్రబాబు అబద్ధం ఆరు తలల ప్రచారం

చంద్రబాబు అబద్ధం ఆరు తలల ప్రచారంగా వస్తోందని మంత్రి చెల్లుబోయిన చెప్పారు. ఆయన చెప్పే అబద్ధం మాధ్యమం, పవన్ కల్యాణ్, లోకేశ్, రామోజీరావు, రాధాకృష్ణ, బీఆర్ నాయుడు రూపాల్లో ప్రజలను మోసగిస్తోందన్నారు. నిజం తెలుసుకున్న ప్రజలు నిజం మాట్లాడే వైఎస్ జగన్ పక్షాన నిలిచారన్నారు. ఆ వర్గాల ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వ పరిపాలన సాగుతుందన్నారు. ఆ వర్గాల జీవనస్థితిని మార్చడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. చంద్రబాబు బీసీల విద్యకోసం చర్చించడానికి రావాలన్నారు. సీనియర్ నాయకుడనని చెప్పుకునే యనమల రామకృష్ణుడు తాము గెలిస్తే కులగణన చేస్తామనడం, అచ్చెన్నాయుడు తాము కులగణన కోసం కేంద్రానికి నివేదించామనడం విడ్డూరంగా ఉన్నాయన్నారు. కులగణన చేసే దమ్ము, ధైర్యం సీఎం జగన్‌కే ఉన్నాయన్నారు. బీసీల ఆకాంక్షలు తీర్చగలిగేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

నిబద్ధతతో పనిచేస్తే మంచి ఫలితాలు

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్



భీమవరంలో తాత్కాలిక కోర్టు సముదాయాన్ని ప్రారంభిస్తున్న జస్టిస్ కృష్ణమోహన్

భీమవరం/ఏలూరు (టూటౌన్): నిబద్ధతతో పని చేసినప్పుడే మంచి ఫలితాలను సాధించగలమని పశ్చిమ గోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ అన్నారు. భీమవరంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పశ్చిమ గోదావరి జిల్లా తాత్కాలిక కోర్టుల సముదాయాన్ని శనివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయితో కలిసి జస్టిస్ కృష్ణమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో ఉన్నవారంతా కలిసి పనిచేసి న్యాయవ్యవస్థను మరింత పటిష్ట స్థితికి తీసుకువెళ్లాలని సూచించారు. జస్టిస్ ఆకుల వెంకటశేషసాయి మాట్లాడుతూ తపన, కష్టపడి పనిచేసే తత్వం, నిబద్ధత ఉన్నప్పుడే న్యాయవాద వృత్తిలో రాణించగలరని చెప్పారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా భీమవరం ఏఆర్‌కేఆర్ మున్సిపల్ హైస్కూల్లో 'బాలల దినోత్సవం ప్రాముఖ్యత' అనే అంశంపై భీమవరం మండల న్యాయసేవా కమిటీ ఆధ్వర్యాన విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు న్యాయమూర్తులు సర్టిఫికెట్లు అందజేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జడ్జి సి.పురుషోత్తంకుమార్, జడ్జిలు పి.శ్రీసత్యాదేవి, బి.అప్పలస్వామి, పి.పవన్‌కుమార్, జి.సురేష్ బాబు, డి.ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు జిల్లా కోర్టు ముఖద్వారం ప్రారంభం

ఏలూరులోని జిల్లా ప్రధాన న్యాయస్థానం ప్రాంగణంలో పునర్‌నిర్మించిన ముఖద్వారాన్ని జస్టిస్ బి.కృష్ణమోహన్ శనివారం ప్రారంభించారు. అనంతరం ఏలూరు బార్ అసోసియేషన్ కార్యాలయం, కోర్టు ప్రాంగణాన్ని పరిశీలించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జడ్జి సి.పురుషోత్తంకుమార్, మొదటి అదనపు జిల్లా జడ్జి జి.రామగోపాల్, ఏపీ రాష్ట్ర బార్ అసోసియేషన్ సభ్యుడు బీవీ కృష్ణారెడ్డి, ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.విజయ్‌కుమార్, డీఆర్వో ఎస్.వెంకటేశ్వర్లు, ఆర్డీవో ఖాజావలి, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఏసీబీకి పట్టుబడి.. అవమాన భారంతో ఆత్మహత్య

చెన్నైలోని లాడ్జిలో ఉరేసుకుని బుక్కపట్నం సబ్ రిజిస్ట్రార్ బలవన్మరణం



పుట్టపర్తి: ఓ రైతు నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన శ్రీసత్యసాయి జిల్లా బుక్కపట్నం సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్ నాయక్ (42).. ఏసీబీ అధికారుల నుంచి తప్పించుకుని పారిపోయి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఏసీబీ వలలో చిక్కినందుకు అవమాన భారంతో కుంగిపోయిన నాయక్ చెన్నై చేరుకుని.. అక్కడి లాడ్జిలో ఉరి వేసుకుని మృతి చెందినట్టు ఇక్కడకు సమాచారం అందింది. శ్రీసత్యసాయి జిల్లా గోనిపెంట తండాకు చెందిన శ్రీనివాస్ నాయక్ ఈ నెల 22న సురేందర్‌రెడ్డి అనే రైతు నుంచి రూ.10 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు మిగిలిన తతంగం పూర్తి చేస్తుండగా.. అదే రోజు రాత్రి గోడ చాటుకు వెళ్లిన శ్రీనివాస్ నాయక్ పారిపోయి చెన్నైలోని మాధవాపురంలో ఓ లాడ్జిలో దిగారు. అదే గదిలో ఉరి వేసుకోగా.. శనివారం లాడ్జి నిర్వాహకులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చినట్టు సమాచారం.

పారిశ్రామికోత్సాహం

▶ మొదటి పేజీ తరువాయి

సిద్ధం చేశారు. వీటి ద్వారా సుమారు 5,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. కర్నూలు జిల్లా ఓర్వకల్లు వద్ద రూ.280 కోట్లతో సిగాచీ ఇండస్ట్రీస్ ఫార్మా యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. అక్కడే రూ.90 కోట్లతో ఆర్‌పీఎస్ ఇండస్ట్రీస్ న్యూట్రాస్యూటికల్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ రెండు యూనిట్ల నిర్మాణ పనులను వర్చువల్‌గా ప్రారంభించనున్నట్లు పరిశ్రమల శాఖ అధికారులు వెల్లడించారు. నంద్యాల వద్ద రూ.550 కోట్లతో జేఎస్‌డబ్ల్యు సిమెంట్ ఏర్పాటు చేసిన సిమెంట్ యూనిట్ వాణిజ్యపరంగా ఉత్పత్తిని ప్రారంభించడానికి సిద్ధమయ్యింది. వీటితో పాటు మరికొన్ని యూనిట్లను ప్రారంభించడానికి పరిశ్రమల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ఎంఎస్ఎంఈలకు పెద్ద పీట

అత్యధిక మందికి ఉపాధి కల్పించే ఎంఎస్ఎంఈ రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో భాగంగా సుమారు రూ.263 కోట్ల వ్యయంతో 18 చోట్ల పారిశ్రామిక పార్కుల అభివృద్ధి, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (ఎఫ్ఎఫ్‌సీ)లను అభివృద్ధి చేస్తున్నారు. ప్రతి జిల్లాకు కనీసం రెండు ఎంఎస్ఎంఈ క్లస్టర్లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంలో భాగంగా 18 ప్రాజెక్టుల నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. వైఎస్సార్ నవోదయం, రీస్టార్ట్ వంటి ప్యాకేజీలకు తోడు ఎంఎస్ఎంఈలకు అన్ని రకాలుగా చేయూత అందిస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలు భారీ ఎత్తున ఏర్పాటవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈలకు ఎప్పటికప్పుడు ప్రోత్సహకాలు అందజేస్తోంది. వచ్చే ఫిబ్రవరి నెలలో కూడా ప్రోత్సహకాలు విడుదల చేయనుంది. ఇప్పటివరకు కేవలం ఎంఎస్ఎంఈలకే రూ.1,706 కోట్లు ప్రోత్సాహక రాయితీలను అందజేసింది. దీంతో గడిచిన నాలుగున్నరేళ్లలో రాష్ట్రంలో కొత్తగా 3.87 లక్షల ఎంఎస్ఎంఈ యూనిట్లు ఏర్పాటైనట్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యమ్ పోర్టల్ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. టీడీపీ సర్కారు దిగిపోయే నాటికి రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల సంఖ్య 1,93,530 మాత్రమే కాగా, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఈ ఏడాది ఆగస్టు నాటికి వాటి సంఖ్య ఏకంగా 5,81,152కు చేరడం గమనార్హం. వచ్చే నాలుగేళ్లల్లో కొత్తగా 6 లక్షల ఎంఎస్ఎంఈ యూనిట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా క్లస్టర్లను పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నారు. వీటితోపాటు రైతులకు అదనపు ఆదాయం ఇచ్చేలా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ఇందులో భాగంగా సుమారు రూ.402 కోట్లతో అయిదు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు సంబంధించి ముఖ్యమంత్రి భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో రూ.230 కోట్లతో ఏర్పాటు చేసిన గోకుల్ ఆగ్రో రిసోర్సెస్, విజయనగరంలో రూ.2.5 కోట్లతో ఏర్పాటు చేసిన ఎల్ కోటా సీసేమి యూనిట్‌ను ప్రారంభిస్తారు. ఏలూరులో రూ.144 కోట్లతో మొక్క జొన్న నుంచి గంజి పౌడర్‌ను తయారు చేసే వెంకటేశ్వరా బయోటెక్, విజయనగరంలో రూ.15 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఆలూ చిప్స్, పాస్తా, న్యూడిల్స్ తయారు చేసే బ్లూఫిన్ ఎంటర్‌ప్రైజెస్, కర్నూలులో రూ.11 కోట్లతో ఏర్పాటు చేసే టమాట ప్యూరీ యూనిట్ నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. ఇంధన శాఖకు సంబంధించి సత్యసాయి జిల్లాలో రూ.700 కోట్లతో హెచ్‌పీసీఎల్ ఏర్పాటు చేయనున్న సోలార్ విద్యుత్ ప్రాజెక్టు, ఎన్టీఆర్ జిల్లా నున్నలో అవేరా సంస్థ రూ.100 కోట్లతో ఏర్పాటు చేయనున్న స్కూటర్ బ్యాటరీ స్టోరేజ్ యూనిట్ల నిర్మాణ పనులను సైతం ప్రారంభించనున్నారు.

పారిశ్రామిక పార్కు	జిల్లా	వ్యయం రూ.కోట్లల్లో
పగిలి బ్లాక్–2	తిరుపతి	10.30
తటిగుంటపల్లి	అన్నమయ్య	15.92
గుట్టపాడు	కర్నూలు	21.40
జగదర్తి	నంద్యాల	10.45
గోపవరం	వైఎస్సార్	15.25
వెంకటాపురం	చిత్తూరు	14.30
కప్పలబండ	సత్యసాయి	11.71
చందలూరు	ప్రకాశం	10.76
నారంపేట	నెల్లూరు	23.43
వీరపనేనిగూడెం	కృష్ణ	14.70
కాలవచర్ల	తూర్పుగోదావరి	20.65
కోడూరు	అనకాపల్లి	26.86
నెల్లిమర్ల	విజయనగరం	6.46
తణుకు	పశ్చిమగోదావరి	9.87
ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లు		
పైడి భీమవరం	శ్రీకాకుళం	14.60
పెదగంట్యాడ	విశాఖ	7.57
పెద్దాపురం	కాకినాడ	13.30
అచ్యుతాపురం నాన్‌సెజ్	అనకాపల్లి	15.11

వాస్తవ రూపంలోకి జీఐఎస్ ఒప్పందాలు

విశాఖ వేదికగా మార్చి నెలలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ సదస్సు (జీఐఎస్)లో కుదిరిన ఒప్పందాలను వేగంగా అమల్లోకి తీసుకువచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. జీఐఎస్ సమావేశంలో రూ.13.11 లక్షల కోట్ల విలువైన 386 ఒప్పందాలు కుదరగా, అందులో ఇప్పటికే రూ.1.35 లక్షల కోట్ల విలువైన 111 యూనిట్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. వీటిలో 24 యూనిట్లు ఇప్పటికే ఉత్పత్తిని ప్రారంభించడం విశేషం. ఇందులో 24 యూనిట్ల ద్వారా రూ.5,530 కోట్ల విలువైన పెట్టుబడులతో 16,908 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించింది. గ్రీన్‌ల్యామ్, డీపీ చాక్లెట్స్, ఆర్ఎస్‌బీ ట్రాన్స్‌మిషన్స్, గోద్రేజ్ ఆగ్రోవెట్, సీసీఎల్ ఫుడ్ అండ్ బేవరేజ్, సూక్ష్మ గామా ఎల్ఎల్‌పీ వంటి ప్రముఖ సంస్థలు ఉత్పత్తిని ప్రారంభించాయి. ఇవేకాకుండా రూ.1,29,832 కోట్ల విలువైన మరో 87 యూనిట్లు భూ కేటాయింపులు పూర్తి చేసుకొని నిర్మాణ పనులు కొనసాగిస్తున్నాయి. ఈ కంపెనీల ద్వారా 1,31,816 మందికి ఉపాధి లభించనుంది. మరో 194 యూనిట్లు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)లు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించే దశలో ఉన్నాయి.

చేయిపట్టి నడిపిస్తున్నాం..



జీఐఎస్‌లో కుదిరిన ఒప్పందాలను వేగంగా అమల్లోకి తీసుకురావాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా పరిశ్రమలను చేయిపట్టి నడిపిస్తున్నాం. అనుమతులన్నీ వేగంగా ఇప్పించేలా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అధ్యక్షతన 17 మంది అధికారులతో కమిటీ వేసి.. ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షలు నిర్వహిస్తున్నాం. ఇప్పటికే పలు ఒప్పందాలు అమల్లోకి రాగా, మిగిలినవి కూడా అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం

– ఎన్ యువరాజ్, పరిశ్రమల శాఖ కార్యదర్శి

ఆహార పరిశ్రమల రంగానికి మరింత ఊతం



రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా ఆహార శుద్ధి పరిశ్రమల రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులేస్తోంది. ఇప్పటికే రెండు విడతల్లో రూ.775 కోట్లతో 9 యూనిట్లలో ఉత్పత్తి ప్రారంభించగా, 1,130 మందికి ఉపాధి కల్పించారు. 1,510 మందికి ఉపాధి కల్పించేలా రూ.2,226 కోట్లతో మరో 9 యూనిట్లకు శంకుస్థాపన చేశారు. తాజాగా రూ.232.5 కోట్లతో ఏర్పాటు చేసిన మరో రెండు పరిశ్రమల్లో ఉత్పత్తి ప్రారంభించేందుకు రంగం సిద్ధమైంది. రూ.169 కోట్లతో మూడు యూనిట్లకు శంకుస్థాపన చేయబోతున్నారు. తద్వారా 1,625 మందికి ఉపాధి, 3,654 మంది రైతులకు లబ్ధి కలగనుంది.

– చిరంజీవి చౌదరి, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ





వైరల్

కళాపూర్ణోదయం



తమిళనాడులోని కోవిల్‌పట్టి అనే చిన్న పట్టణం అద్భుత చిత్రకారులకు నెలవు. క్యాలెండర్‌లు, మ్యాగజైన్‌లు, బుక్ కవర్‌లు, ఇన్విటేషన్‌లు, గ్రీటింగ్‌కార్డ్స్... మొదలైన వాటికి వేసిన అద్భుత పెయింటింగ్‌లు గత కాల జ్ఞాపకాలుగానే మిగిలిపోయాయి. ఆ చిత్రకారుల గురించి నామమాత్రంగా కూడా తెలియకుండా పోయింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని 'కోవిల్‌పట్టి: ది టౌన్ దట్ పేపర్డ్ ఇండియా' పేరుతో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. వీటికి సంబంధించిన అద్భుత పెయింటింగ్‌లు నెట్‌లో చక్కర్లు కొడుతూ 'ఆహా' అనిపిస్తున్నాయి.

97 నుంచి 77 కట్ చేస్తే... ఆ కరేజ్ ఇలా ఉంటుంది!

97 సంవత్సరాల వయసులో రెండు అడుగులు వేగంగా వేయాలంటేనే కష్టం. అలాంటిది 'పారా మోటరింగ్ అడ్వెంచర్' చేస్తే... మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన ఉషా తూసే 97 సంవత్సరాల వయసులో పారామోటరింగ్ సాహసం చేసి నెటిజనులు 'వావ్' అనేలా చేసింది. 'ఎక్స్'లో పోస్ట్ చేసిన ఈ వీడియో 1.2 మిలియన్‌ల వ్యూస్‌ను దక్కించుకుంది.

ఆర్మీ పారా-కమాండో పైలట్స్, ఎయిర్ ఫోర్సు వెటరన్స్ ఆపరేట్ చేసే ఫ్లైయింగ్ రైనో పారామోటరింగ్ విభాగం బామ్మ చేత ఈ సాహసాన్ని చేయించింది.

'97 ఇయర్ వోల్డ్ కరేజ్ అండ్ 20 ప్లస్ ఇయర్స్ ఆఫ్ ఎక్స్‌పీరియన్స్' అనే కాప్షన్‌తో 'ఎక్స్'లో ఈ వీడియో క్లిప్‌ను పోస్ట్ చేసింది.



'సాహసంలో జీవనోత్సాహం కూడా ఉంటుంది అనే వాస్తవాన్ని ఆవిష్కరించే వీడియో ఇది'

'ఎంతోమందిని ఇన్‌స్పైర్ చేసే వీడియో'.... ఇలాంటి కామెంట్స్ ఎన్నో కనిపించాయి.

నిజానికి ఉషాకు సాహసం కొత్త కాదు. భర్త ఆకస్మిక మరణం, పిల్లల బరువు బాధ్యతల సమయంలో కూడా ఆమె డీలా పడిపోలేదు. ఒంటి చేత్తో కుటుంబాన్ని ధైర్యంగా పోషించింది.



మంకీ డ్యాన్స్ చాలెంజ్

ఎప్పటికప్పుడు కొత్త కొత్త డ్యాన్స్‌లు వస్తూ ఇంటర్‌నెట్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. ఈ నందడి ఇంటర్‌నెట్‌కే పరిమితం కావడం లేదు. బయట రకరకాల ఫంక్షన్‌లలో నృత్యాభిమానులు ఈ ట్రెండింగ్ డ్యాన్స్‌లను ఫాలో అవుతున్నారు.

'గాంగ్నమ్' డ్యాన్స్ తరువాత రకరకాల డ్యాన్సులు వచ్చాయి.

తాజాగా 'మంకీ డ్యాన్స్ చాలెంజ్' ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రెండింగ్‌గా మారింది. బాలీవుడ్ హీరోయిన్ ఫాతిమ సనా షేక్ 'నేను సైతం' అంటూ ఈ చాలెంజ్‌ను స్వీకరించింది. పింక్ శారీలో మెరిసిపోతూ తన బృందంతో కలిసి చేసిన మంకీ డ్యాన్స్ వీడియో వైరల్ అయింది. 'దిస్ ఈజ్ అమేజింగ్'లాంటి కామెంట్స్‌తో కామెంట్ సెక్షన్ నిండిపోయింది. కొత్త స్టైల్లో డ్యాన్స్ ట్రై చేయాలనుకుంటున్నావారికి ఈ వీడియో బెస్ట్ ఛాయిస్.



వితిన్ వన్ మంత్... డాడీ మళ్లీ నవ్వుతాడు!

వరల్డ్ కప్ ఫైనల్ ఫలితం 'అయ్యయ్యో' అనిపించింది. కన్నీళ్ల పర్యంతం అయిన రోహిత్‌శర్మను చూసిన తరువాత ఈ 'అయ్యయ్యో'లు రెట్టింపు అయ్యాయి. ఈ అయ్యయ్యోల సంగతి ఎలా ఉన్నా రోహిత్‌శర్మ కూతురు సమైర వీడియో క్లిప్ ఇంటర్‌నెట్‌లో నవ్వుల పువ్వులు పూయిస్తోంది. ఈ వీడియోలో... సమైర తల్లితో కలిసి వస్తుంటే రోహిత్ గురించి 'ఎక్కడ ఉన్నారు? ఎలా ఉన్నారు?' అని ఎవరో అడిగారు. 'రూమ్‌లో ఉన్నారు. వితిన్ వన్ మంత్ ఆయన మళ్లీ నవ్వుతాడు' అన్నది సమైర. ఈ చిన్నారి పెద్దరికానికి నెటిజనులు మురిసిపోతున్నారు. ఇంతకీ ఇది తాజా వీడియో కాదు. గత ఏడాది ఏదో సందర్భంలో ఒక అభిమాని షేర్ చేసిన వీడియో. అయితే మాత్రం ఏమిటీ తాజా పరిస్థితికి జిరాక్స్‌లా ఉంది.

అమ్మ ఎక్కడైనా అమ్మే

నెలల పసికందు. తల్లి ఆస్పత్రిలో.
బిడ్డ పోలీసు వొడిలో.
బిహార్‌కు చెందిన ఒక కూలి మనిషి
కేరళలో హాస్పిటల్ పాలైంది.
ఆలనా పాలనా చూసేవారులేక
బిడ్డ పోలీస్ స్టేషన్‌కు చేరింది.
వెక్కి వెక్కి ఏడుస్తున్న పసిగుడ్డును
చూసి ఒక పోలీసు గుండె ఆగలేదు.
వెంటనే పాలిచ్చింది.
ఈ వీడియో చూసినవారు
అమ్మ ఎక్కడైనా అమ్మే అంటున్నారు.

ఖాకీ యూనిఫామ్ వేసుకున్న మాత్రాన తల్లి గుండె తల్లి గుండె కాకుండా పోతుందా? ఏ తల్లి మనసైనా తన బిడ్డను ఒకలా మరొకరి బిడ్డను ఒకలా చూస్తుందా? ప్రాణం పోసే స్వభావం కదా తల్లిది.

ఎర్నాకుళానికి పట్నా నుంచి వలస వచ్చిన ఒక కుటుంబంలో తల్లికి గుండె జబ్బు రావడంతో ఐసియులో చేరింది. అప్పటికే ఆమె భర్త ఏదో కారణాన జైల్లో ఉన్నాడు. ఆమెకు నలుగురు పిల్లలు. ఆఖరుది నాలుగు నెలల పాప. హాస్పిటల్ వాళ్లు దిక్కులేని ఆమె పిల్లల గురించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వెళ్లి స్టేషన్‌కు తీసుకొచ్చారు. పసిపాప ఏడ్వడం మొదలెట్టింది. ఆర్య అనే పోలీసు ఆఫీసర్ మనసు ఊరికే ఉండలేకపోయింది. ఆమెకు కూడా 9 నెలల పసిపాప ఉంది. అందుకే చటుక్కున పసిదాన్ని ఒడిలోకి తీసుకొని పాలు ఇచ్చింది. ఊరుకో బెట్టింది. పై అధికారులు ఇందుకు అనుమతించారు. కొచ్చి పోలీసులు ఈ వీడియోను ఫేస్‌బుక్ పేజీలో లోడ్ చేశారు. సాటి మహిళా పోలీసులే కాదు నెటిజన్లు కూడా ఆర్యను మెచ్చుకున్నారు.



ఆ బిహార్ మహిళ పూర్తిగా కోలుకునే వరకు పిల్లలను స్టేట్ హోమ్‌కు తరలించి అక్కడ ఉంచుతామని అధికారులు తెలిపారు. పాలిచ్చిన బంధంతో ఆర్య ఆ పసిగుడ్డును హోమ్‌కు వెళ్లి చూడకుండా ఉంటుందా?

నా పెళ్లి నా ఇష్టం

పెళ్లిలో పెళ్లికొడుకు మెడలో పూలదండ కనిపించడం సాధారణమే. హరియాణ రాష్ట్రం ఖురేషీపూర్ గ్రామానికి చెందిన ఈ వరుడు మాత్రం సంప్రదాయానికి భిన్నంగా ఖరీదైన కొత్తరకం దండ తయారు చేయించాడు. దీని అర్థం... ఖరీదైన పువ్వులతో దండ తయారు చేయించాడు అని కాదు. అది కరెన్సీ దండ. 20 లక్షల అయిదు వందల నోట్లతో తయారు చేయించిన ఈ వరుడి దండ సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో క్లిప్‌పై నెటిజనులు రకరకాలుగా స్పందించారు.



కొందరు 'ఆహా! అద్భుతం' అంటే-

మరికొందరు 'ఏమిటీ అతి' అని చురకలు అంటించారు. 'ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ వాళ్లకు ఫిర్యాదు చేస్తాం' అని కొందరు బెదిరించారు.

ఎవరి స్పందన ఎలా ఉన్నా ఈ వీడియో క్లిప్ 15 మిలియన్‌ల వ్యూస్‌ను దక్కించుకుంది.




'కీడా కోలా' చిత్రంలో ఓ దృశ్యం

ఈ మధ్య వచ్చిన 'కీడా కోలా' సినిమాలో హీరో బార్బీ డాల్ మీద మనసు పడతాడు. పెళ్లంటూ చేసుకుంటే బార్బీ డాల్‌నే చేసుకుంటానని ప్రతిన పూనుతాడు. అది సినిమా కాబట్టి నవ్వుకుంటాం. 'నిజజీవితంలో ఇంత సీన్ ఉంటుందా!' అనుకుంటాం. అయితే బ్రెజిల్‌కు చెందిన రోచా మోరీస్ వివాహ వేడుకను చూస్తే 'నిజ జీవితంలో కూడా ఇలాంటివి జరుగుతుంటాయి' అనే వాస్తవం బోధపడుతుంది. రోచా 'మార్సెల్'ను పెళ్లి చేసుకుంది. సదరు ఈ మార్సెల్ మానవమాత్రుడు కాదు. ఓ బొమ్మ. 40 మంది గెస్ట్‌లతో ఈ పెళ్లి ఘనంగా జరిగింది.


హెల్త్

చిన్నారుల్లో బ్రెయిన్ ట్యూమర్‌లు...!



ఇటీవల చిన్నారుల్లో బ్రెయిన్ ట్యూమర్ల (మెదడులో గడ్డల) కేసులు చాలా ఎక్కువగా వస్తుండటం అటు తల్లిదండ్రులు, ఇటు వైద్యులు... ఇలా అన్ని వర్గాల్లోనూ బెంబేలు పుట్టిస్తోంది. మరీ ముఖ్యంగా మన దేశంలో నెలలు నిండకుండానే పుట్టిన బిడ్డల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా వస్తుండటం వైద్యవర్గాల్లో ఆందోళన పెంచుతోంది. మామూలుగానైతే బిడ్డ తన తల్లి కడుపులో 37 వారాలు పెరగాలి. తల్లి కడుపులో అంతకంటే తక్కువగా ఉన్న పిల్లల్లో కొన్ని శారీరక వ్యవస్థలు పూర్తిగా ఎదగకుండా పోయే ప్రమాదముంటుంది. ఇలాంటి చిన్నారుల్లోనే మెదడు గడ్డలు ఎందుకు ఎక్కువగా వస్తున్నాయనే అంశంపై వైద్యవర్గాలు ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరిస్తున్న ఈ తరుణంలో... చిన్నారుల్లో మెదడు గడ్డల సమస్యపై అవగాహన కోసం ఈ కథనం.

చిన్నారులు తమ తల్లి కడుపులో ఉండాల్సిన వ్యవధి కన్నా తక్కువ కాలం ఉండటం వల్ల... ప్రీ-మెచ్యూర్ బేబీస్‌లో కొన్ని అవయవాలు పూర్తిగా ఎదగకపోవచ్చు. మిగతా అవయవాల సంగతి ఎలా ఉన్నా, అన్ని అవయవాల్లోకెల్లా మెదడు ఎదుగుదల చాలా కీలకం. కాబట్టి అదొక్కటి ఎదగకపోవడం వల్ల చాలా వ్యవస్థలు ప్రభావితం అయ్యే అవకాశముంటుంది.



ప్రీమెచ్యూర్ బేబీస్‌కీ, అవయవాల పెరుగుదల లోపాలకీ సంబంధమేమిటంటే...

కడుపులో పూర్తికాలం లేకపోవడం వల్ల మెదడు సహా, కొన్ని అవయవాలు పూర్తిగా ఎదగకపోవడం ఒక ముప్పు (రిస్క్ ఫ్యాక్టర్)కాగా... మెదడులో గడ్డలు రావడం, క్రమేణా అవి పెరగడం, దాంతో... కొన్ని వ్యవస్థలను నియంత్రించే సెంటర్లను ఆ పెరిగే గడ్డలు నొక్కేయడంతో ఈ ముప్పు మరింత పెరుగుతుంది. కడుపులో పూర్తిగా ఎదిగిన బిడ్డలతో పోలిస్తే... ప్రీ-టర్మ్ చిన్నారుల్లో ఈ ముప్పు పెరిగేందుకు ఈ అంశాలు దోహదపడతాయి. దానికి తోడు జన్యుపరమైన సమస్యలతో పుట్టుకతోనే (కంజెనిటల్‌గా) వచ్చే ఆరోగ్య సమస్యలూ, పర్యావరణ కారణాలతో వచ్చే ఆరోగ్యలోపాలూ... ఇవన్నీ కలిసి ప్రీ-మెచ్యూర్ బేబీల రిస్క్‌ను మరింతగా పెంచేస్తాయి.

లక్షణాలు

మెదడులో గడ్డలున్న పిల్లల్లో కొన్ని సాధారణ లక్షణాలు కనిపిస్తాయి. అవి...

- ఎంతకూ తగ్గని తలనొప్పి... ఇది నిరంతరమూ చిన్నారులను వేధిస్తుంటుంది.
- కారణం తెలియకుండా కనిపించే వాంతులు
- పిల్లల ప్రవర్తనలో తేడాలు, మెదడులో గడ్డలు ప్రభావితం చేసే చోటు (సెంటర్)ను బట్టి కొన్నిసార్లు పిల్లలు వింతగా ప్రవర్తించవచ్చు. అలా ఎందుకు ప్రవర్తిస్తున్నారో కారణం వెంటనే తెలియక పోవచ్చు.
- చిన్నారుల ఎదుగుదల ఆలస్యం కావడం (డెవలప్‌మెంటల్ డిలే)

సమస్యను గుర్తించడం, త్వరగా నిర్ధారణ చేయడమెలా...

పిల్లలు తమ సమస్యను పెద్దవారిలా చెప్పలేరు. పైగా మెదడులో గడ్డలు ఉన్నప్పుడు పిల్లల్లో కనిపించే లక్షణాలు కూడా మామూలు పిల్లల్లోనూ ఏదో ఒక సమయంలో కనిపించేవే. ఈ అంశం కూడా సమస్యను గుర్తించడం, త్వరగా నిర్ధారణ చేయడంలో సమస్యగా మారుతుంది.

ఇక నిర్ధారణ కోసం లక్షణాలను బట్టి ఈఈజీ, అల్ట్రా సౌండ్ లేదా ఎమ్మారై స్కాన్‌లాంటి మెదడు స్కానింగ్ ప్రక్రియలతో పాటు మరికొన్ని పరీక్షలు చేయించాల్సి ఉంటుంది.

చిన్నారుల్లోని మెదడులో గడ్డలు ఉన్నట్లుగా ఎంత త్వరగా గుర్తిస్తే... చికిత్సకు అంతగా మేలు చేస్తుంది. నిజానికి ఈ అంశమే చికిత్సలో చాలా కీలకం. అందుకే తల్లిదండ్రులు మాత్రమే కాకుండా... పిల్లల స్కూలు టీచర్లు, ఇతరత్రా వారికి సేవలందించేవారు, సహాయకులు (కేర్ గివర్స్), డాక్టర్ల వంటి హెల్త్ కేర్ ప్రొఫెషన్స్ అందరూ చిన్నారుల మెదడులో గడ్డలున్నప్పుడు కనిపించే లక్షణాలు, ఇతరత్రా అంశాలూ, సవాళ్లపై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్లు సూచిస్తున్నారు.



చికిత్స

ఒకసారి సమస్య నిర్ధారణ జరిగాక చికిత్స అన్నది కేవలం ఒక స్పెషలిస్టు డాక్టరుతో కాకుండా అనేక రకాలుగా (మల్టీ డిసిప్లినరీ అప్రోచ్) జరగాల్సిన అవసరం ఉంటుంది. మందులతో పాటు మెదడులో గడ్డ ఉన్న ప్రాంతాన్ని బట్టి... కొన్ని సందర్భాల్లో కీమోథెరపీ, రేడియేషన్ వంటి చికిత్సలూ అవసరమవుతాయి. ఒకవేళ శస్త్రచికిత్స చేయాల్సి వస్తే... మెదడులో గడ్డ ఎలాంటి ప్రాంతంలో ఉంది, దానికి శస్త్రచికిత్స చేసే సమయంలో ఏయే వ్యవస్థలు ప్రభావితమయ్యే అవకాశముంది...లాంటి అనేక అంశాను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. కొన్నిసార్లు సునిశితమైన, అనుభవజ్ఞులైన పీడియాట్రిక్ ఆంకాలజీ కేర్ స్పెషలిస్టుల ఆధ్వర్యంలో చికిత్స జరగాల్సి రావచ్చు. అందుకే ఇలాంటి పిల్లల తల్లిదండ్రులకూ... ఈ సమస్యలపై ప్రత్యేక అవగాహన ఉండటం చాలా అవసరం.

ఎన్నో కొత్త పరిశోధనలు

ఇటీవల మెదడులో వచ్చే రకరకాల గడ్డలు... అందునా మరీ ముఖ్యంగా నెలలు నిండకుండానే పుట్టిన చిన్నారుల్లో వచ్చే మెదడు గడ్డల విషయంలో చాలా కీలకమైన పరిశోధనలు జరుగుతున్నాయి.

మరిన్ని అధునాతన పరిశోధన ఫలితాలు ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి. ఉదాహరణకు మెదడు సర్జరీల్లో 'న్యూరోనావిగేషన్', 'న్యూరోమానిటరింగ్), అలాగే కోత తక్కువగా ఉండే విధానాలు. ఈ పద్ధతుల్లో చేసే శస్త్రచికిత్సలో మెదడులోని అత్యంత సంక్లిష్టమైన భాగాలను 3-డీ ఇమేజ్‌లో గడ్డ నిర్దిష్టంగా ఎక్కడ ఉందో చూస్తూ, సర్జన్ సరిగ్గా అక్కడికే చేరడానికి వీలవుతుంది. తక్కువ కోతతో శస్త్రచికిత్స చేయడం వల్ల నొప్పి బాగా తగ్గడంతో పాటు, కోత కూడా తక్కువ కావడంతో బాధితులైన చిన్నారులు చాలా త్వరగా కోలుకుంటారు. మెదడులోని అత్యంత సున్నితమైన భాగాలకు చేరే సమయాల్లో కలిగే రిస్కులను అంచనా వేసి, మిగతా భాగాలకు ఎలాంటి విఘాతం లేకుండా గడ్డ ఉన్న చోటికి చేరడానికి ఇప్పుడు అందుబాటులో ఉన్న అత్యాధునిక సునిశిత పరికరాలు బాగా తోడ్పడతాయి. అందువల్ల గతంతో పోలిస్తే ఇప్పుడీ సమస్య పట్ల అంతగా ఆందోళన పడాల్సిన అవసరం లేదు.



డా॥ శ్రీకాంత్ రెడ్డి,
సీనియర్ కన్సల్టెంట్
న్యూరో అండ్ స్పైన్ సర్జన్

కొలాజెన్ వాస్క్యులార్ డిసీజెస్ అంటే!



కొన్ని వ్యాధులు ప్రధానంగా చర్మం, ఎముకలు, కీళ్లు, కండరాల వంటి వాటి చుట్టూ ఉండే కొలాజెన్ అనే మృదు కణజాలాన్ని ప్రభావితం చేస్తాయి. ఇలా వాటిని ఏకకాలంలో ప్రభావితం చేసే రకరకాల వ్యాధుల సమాహారాన్ని కలిపి 'కొలాజెన్ వాస్క్యులార్ డిసీజెస్'గా చెబుతారు. వీటిల్లో జోగ్రెన్స్ డిసీజ్, సిస్టమిక్ స్క్లిరోసిస్, మిక్స్‌డ్ కనెక్టివ్ టిష్యూ డిసీజ్‌తో పాటు వెజెనెర్స్, పాలీకాండ్రయిటిస్, లూపస్, రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ వంటి జబ్బులు ఉంటాయి. ఇవి తమ ఆటో యాంటీబాడీస్ కారణంగా ఎముకలనూ, మృదులాస్థిని దెబ్బతీస్తాయి. పురుషులతో పోలిస్తే ఇవి మహిళల్లోనే ఎక్కువ. ఈ కొలాజెన్ వాస్క్యులార్ డిసీజెస్ లక్షణాలూ, ఇవి చేసే హానీ, వీటికి చికిత్స వంటి అనేక అంశాలపై అవగాహన కోసం ఈ కథనం.


కొలాజెన్ వాస్క్యులార్ డిసీజెస్‌లో ప్రధానమైనది లూపస్ అని పిలిచే వ్యాధి. లూపస్ అంటే తోడేలు అని అర్థం. ముక్కుకు ఇరువైపులా మచ్చతో చూడగానే తోడేలులా కనిపించే అవకాశం ఉంది కాబట్టి దీన్ని లూపస్ అంటారు. అలాగే రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ చిన్న కీళ్లపై చూపే ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

లక్షణాలు...

- లూపస్‌లో కనిపించే ఈ (మాలార్) ర్యాష్ సూర్యకాంతి పడ్డప్పుడు మరింత పెరగవచ్చు.
- కొందరిలో వెంట్రుకమూలాలు మూసుకుపోతాయి. లూపస్‌లో ఇది ఒక రకం. దీన్ని డిస్కాయిడ్ లూపస్ అంటారు. ఇది వచ్చిన వారిలో చేతులు, ముఖం మీద వస్తుంది. కొన్నిసార్లు ఒళ్లంతా కూడా ర్యాష్ రావచ్చు.
- తరచూ జ్వరం వస్తుంటుంది.
- బరువు తగ్గుతుంది.
- కొందరిలో జుట్టు రాలిపోవచ్చు.
- మరికొందరిలో నోటిలో, ముక్కులో పుండ్లు (అల్సర్స్) కూడా రావచ్చు. ఈ అల్సర్స్ వల్ల నొప్పి ఉండదు.
- కొందరిలో డిప్రెషన్ కనిపించి ఉద్వేగాలకు లోనవుతుంటారు. దాంతో దీన్ని ఓ మానసికమైన లేదా నరాలకు సంబంధించినది సమస్యగా పొరబాటు పడేందుకు ఆస్కారం ఉంది. అయితే డిప్రెషన్ తాలూకు లక్షణాలు కనిపించినప్పుడు ఏఎన్ఏ పరీక్ష నిర్వహించి... మెదడుపై ఏదైనా దుష్ప్రభావం పడిందేమో తెలుసుకోవాలి.
- కొందరిలో ఫిట్స్ రావచ్చు. ఇక రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌తో పాటు మిగతా వాస్క్యులార్ జబ్బుల లక్షణాలు ఇలా ఉంటాయి.
- రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ కీళ్లను ప్రభావితం చేసి, వైకల్యానికి దారితీయవచ్చు. అప్పుడు సర్జరీతో మినహా దాన్ని చక్కదిద్దడం సాధ్యం కాకపోవచ్చు.
- అరుదుగా కొందరిలో కళ్లలో రక్తపోటు పెరగడంతో గ్లకోమాకు దారితీయడం, కన్ను పొడిబారడం, రెటీనాకూ, తెల్లగుడ్డులోని స్క్లెరా పొరకు మధ్య ఇన్‌ఫ్లమేషన్ రావడం, కార్నియాకు ఇన్‌ఫ్లమేషన్ రావడం వంటి సమస్యలు రావచ్చు.

పిల్లల్లోనూ... కొలాజెన్ వాస్క్యులార్ డిసీజ్‌లోని లూపస్ పిల్లల్లోనూ రావచ్చు. దీన్ని జువెనైల్ సిస్టమిక్ లూపస్ అంటారు.


చికిత్స... ప్రధానమైన సమస్యలైన ఎస్ఎల్ఈ, రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ వంటి వాటికి రుమటాలజిస్టుల ఆధ్వర్యంలో తగిన చికిత్స తీసుకోవాలి. డాక్టర్లు ఈ సందర్భంగా జబ్బును అదుపు చేసే మందులతో పాటు అవసరాన్ని బట్టి ప్రెడ్నిసలోన్ వంటి స్టెరాయిడ్స్ కూడా ఇచ్చి చికిత్స చేస్తుంటారు. ఇది చాలా జాగ్రత్తగా అందించాల్సిన చికిత్స.



డా॥ విజయ ప్రసన్న పరిమి,
సీనియర్ రుమటాలజిస్ట్

మెడి టిప్

గురకతో వచ్చే ఆరోగ్య అనర్థాల నివారణకు...



నిద్రలో కొంతమందికి గురక వస్తుంది. గురక మంచి నిద్రకు సూచన అని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది సరికాదు. నిద్రలో అన్ని కండరాల్లాగే గొంతు కండరాలూ రిలాక్స్ అవుతాయి. దాంతో ఊపిరితిత్తులకు వెళ్లే నాళం ముడుచుకుపోయినట్లుగా (ఫ్లాపీగా) అవుతాయి. అందులోంచి గాలి వెళ్తున్నప్పుడూ, అంగిలికి తాకినప్పుడూ... అందులో ప్రకంపనలు కలిగి, గురక వస్తుంది. ఇలా గురక వస్తూ వాయునాళంలోంచి పది సెకండ్లకు పైగా గాలి ఊపిరితిత్తుల్లోకి వెళ్లకపోతే... ఆ కండిషన్‌ను 'ఆప్నియా' అంటారు. అప్పుడు తగినంత ఆక్సిజన్ అందకపోవడంతో పాటు కార్బన్ డై ఆక్సైడ్ మోతాదులు పెరుగుతాయి.. దాంతో మెదడుకు తగినంత ఆక్సిజన్ అందక, రాత్రిళ్లు నాణ్యమైన నిద్రలేక, పగలంతా జోగుతూ ఉంటారు. ఫలితంగా రక్తపోటు పెరగడం, డయాబెటిస్ ఉన్నవాళ్లలో చక్కెరలు నియంత్రణలో ఉండకపోవడం, పక్షవాతం, ఆస్తమా, సీవోపీడీ జబ్బు ఉన్నవాళ్లలో వాటి తీవ్రత పెరగడం, గుండెజబ్బులు రావడం వంటి సమస్యలూ వస్తాయి. ఒక్కోసారి స్లీప్ ఆప్నియా కారణంగా వచ్చే ఈ దుష్ప్రభావాలూ మరణానికి దారితీసే అవకాశాలూ లేకపోలేదు.

ఆప్నియాను నివారణకు పాటించాల్సిన సూచనలివి...

- మంచి జీవనశైలి అలవాట్లతో ఆప్నియాను చాలావరకు నివారించవచ్చు.
- స్థూలకాయం ఉన్నవారు బరువు తగ్గాలి.
- ఆల్కహాల్ అలవాటు ఉన్నవారు పూర్తిగా మానేయాలి. అలవాటు మానేయలేకపోతే... నిద్రపోవడానికి కనీసం నాలుగు నుంచి ఆరు గంటలకు ముందు ఆల్కహాల్ ఎట్టిపరిస్థితుల్లోనూ తీసుకోకూడదు. అయితే ఇలా మానకపోవడం చాలామందిలో ప్రమాదకరంగా పరిణమించిన దాఖలాలు స్పష్టంగా ఉన్నాయి. అందుకే ఆల్కహాల్‌ను పూర్తిగా మానేయడమే మంచిది.



ఫైనల్లో రష్మిక భమిడిపాటి

ఐటీఎఫ్ మహిళల వరల్డ్ టెన్నిస్ టూర్ టోర్నీలో హైదరాబాద్ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక ఫైనల్లోకి ప్రవేశించింది. బెంగళూరులో జరుగుతున్న ఈ టోర్నీలో శనివారం జరిగిన సెమీ ఫైనల్లో రష్మిక 6–2, 6–1 స్కోరుతో రెండో సీడ్ లన్‌లనా తరారుడీ (థాయిలాండ్)పై విజయం సాధించింది. 57 నిమిషాల పాటు సాగిన పోరులో ఆద్యంతం రష్మిక ఆధిపత్యం కొనసాగింది. తరారుడీ ఒక ఏస్ కొట్టినా ఐదు డబుల్ ఫాల్ట్‌లతో ఓటమిని ఆహ్వానించింది. మరో భారత క్రీడాకారిణి జీల్ దేశాయ్ కూడా ఫైనల్లోకి అడుగు పెట్టింది. హోరాహోరీగా సాగిన ఈ సెమీస్‌లో జీల్ 3–6, 6–4, 7–5 స్కోరుతో భారత్‌కే చెందిన మూడో సీడ్ రుతుజ భోసలేను ఓడించింది. 2 గంటల 31 నిమిషాల పాటు పోటాపోటీగా సాగిన ఈ మ్యాచ్‌లో తొలి సెట్‌ను కోల్పోయినా...పట్టుదలగా ఆడిన జీల్ విజేతగా నిలిచింది. రుతుజ 2 ఏస్‌లు కొట్టగా, జీల్ ఒక ఏస్ సంధించింది. జీల్ 7 డబుల్ ఫాల్ట్‌లతో పోలిస్తే 10 డబుల్ ఫాల్ట్‌లు చేసిన రుతుజ ఓటమిపాలైంది.

మరో విజయంపై భారత్ కన్ను



- సమం చేసే లక్ష్యంతో ఆస్ట్రేలియా
- నేడు ఇరు జట్ల మధ్య రెండో టి20
- రా.గం.7 నుంచి స్పోర్ట్స్–18, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం

తిరువనంతపురం: ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో శుభారంభం చేసిన ఉత్సాహంతో ఉన్న భారత్ ఇప్పుడు సిరీస్‌లో ఆధిపత్యం చాటేందుకు సిద్ధమైంది. ఆదివారం జరిగే రెండో టి20లో ఆస్ట్రేలియాపై వరుసగా విజయం సాధించాలనే లక్ష్యంతో సూర్యకుమార్ సేన బరిలోకి దిగుతోంది. మరో వైపు విశాఖపట్నంలో ఎదురైన పరాజయానికి ఇక్కడ బదులుతీర్చుకొని సిరీస్‌లో సమంగా నిలవాలనే పట్టుదలతో ఆస్ట్రేలియా ఉంది. అనుభవం లేని ఆతిథ్య బౌలింగ్‌ను ఆసరా చేసుకొని రెచ్చిపోయే ప్రదర్శన కనబరచాలని కంగారూ సేన ఆశిస్తోంది. అయితే ఇక్కడి గ్రీన్‌ఫీల్డ్ పిచ్ పేస్‌కు అనుకూలం కావడంతో తొలి టి20లా ఇక్కడ భారీ స్కోర్ల మజా ఉండకపోవచ్చు. మెరుపులు తక్కువైనా... పోరు మాత్రం ఆసక్తికరంగా జరిగే అవకాశముంది.


వేడ్

బౌలర్లపైనే బెంగంతా!

సీనియర్ బ్యాటర్లు లేకపోయినా... బ్యాటింగ్‌లో మాత్రం భారత్ పటిష్టంగా ఉంది. యశస్వి జైస్వాల్, ఇషాన్ కిషన్‌లు కంగారు పెట్టించే ఆసీస్ బౌలింగ్‌ను దీటుగా ఎదుర్కొన్నారు. లక్ష్య ఛేదనలోనూ దాటిని కొనసాగించారు. తొలి మ్యాచ్‌లో దురదృష్టవశాత్తూ రనౌటైన రుతురాజ్ గైక్వాడ్ కూడా తనవంతు మెరుపులు మెరిపిస్తే తర్వాత వచ్చే కెప్టెన్ సూర్యకుమార్, తిలక్‌వర్మ, రింకూ సింగ్‌లు భారత ఇన్నింగ్స్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్లగలరు. లోయర్ ఆర్డర్‌లో అక్షర్ పటేల్ రూపంలో స్పిన్ ఆల్‌రౌండర్ ఉండటం, భారీ షాట్లతో విరుచుకుపడే సత్తా ఉండటం బ్యాటింగ్ దళానికి అదనపు బలమవుతుంది. ఏ రకంగా చూసిన బ్యాటర్లపై జట్టు మేనేజ్‌మెంట్‌కు ఏ అప నమ్మకం లేదు. ఎటొచ్చి అనుభవంలేని బౌలింగ్‌తోనే సమస్యంతా! గత మ్యాచ్‌నే పరిశీలిస్తే ఒక్క ముకేశ్ కుమార్ మినహా ప్రధాన బౌలర్లుగా బరిలోకి దిగిన అర్ష్ దీప్, ప్రసిధ్‌కృష్ణలతో పాటు రవి బిష్ణోయ్, అక్షర్ పటేల్‌లు ధారాళంగా పరుగులు సమర్పించుకోవడం కలవరపెడుతోంది. అయితే ఇక్కడ బౌలింగ్‌కు అనుకూలించే పిచ్‌పై పట్టుసాధిస్తే మరో విజయం సులువవుతుంది.

ఆల్‌రౌండ్ ప్రదర్శనపై ఆసీస్ గురి

తొలి టి20లో ఆస్ట్రేలియా చక్కగా పరుగులు చేసింది. భారత్ లక్ష్య ఛేదనకు దిగితే ఆరంభంలోనే వికెట్లు తీసింది. కానీ ఆ తర్వాతే సూర్యకుమార్ నిలదొక్కుకోవడంతో కష్టాలపాలైంది. ప్రపంచకప్‌లో చెలరేగిన హెడ్, మ్యాక్స్‌వెల్ ఈ మ్యాచ్ బరిలోకి దిగే అవకాశముంది. దీంతో ఆస్ట్రేలియా బ్యాటింగ్ దళం మరింత విధ్వంసంగా మారిపోనుంది. అనుభవజ్ఞుడైన స్మిత్, ఇంగ్లిస్, టి20 స్పెషలిస్టు టిమ్ డేవిడ్‌లతో భారత బౌలర్లకు ఇబ్బందులు తప్పవు. అయితే భారత్‌లాగే గతి తప్పిన బౌలింగ్‌తో మూల్యం చెల్లించుకున్న ఆస్ట్రేలియా ఈ సారి మళ్లీ ఆ పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్త పడాలనుకుంటోంది. కలిసొచ్చే వికెట్‌పై స్టొయినిస్, అబాట్, ఎలిస్, తన్వీర్ సంఘా కట్టుదిట్టంగా బౌలింగ్ చేస్తే తప్పకుండా అనుకున్న ఫలితం సాధించవచ్చు.

జట్లు (అంచనా): భారత్: సూర్యకుమార్ (కెప్టెన్), రుతురాజ్, ఇషాన్ కిషన్, యశస్వి, తిలక్ వర్మ, రింకూ సింగ్, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్, ముకేశ్, ప్రసిధ్ కృష్ణ. **ఆస్ట్రేలియా:** మాథ్యూ వేడ్ (కెప్టెన్), స్మిత్, షార్ట్ / హెడ్, ఇన్‌గ్లిస్, స్టొయినిస్ / మ్యాక్స్‌వెల్, టిమ్ డేవిడ్, ఆరోన్ హార్డి, అబాట్, నాథన్ ఎలిస్, బెహ్రెన్‌డార్ఫ్, తన్వీర్ సంఘా.

పిచ్–వాతావరణం

గ్రీన్‌ఫీల్డ్ వికెట్ పేసర్లకు అనుకూలం. టాస్ గెలిచిన జట్టు బ్యాటింగ్ ఎంచుకోవచ్చు. ఆదివారం మ్యాచ్‌కు వానముప్పు అయితే లేదు.

‘X’ విలువ ఎంత?

ముంబై ఇండియన్స్‌కు హార్దిక్ పాండ్యా ● ప్రకటించని మొత్తానికి కుదిరిన డీల్!

భారత క్రికెట్‌లో అత్యుత్తమ పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్...ఆడిన రెండు సీజన్లలో ఆటగాడిగా మంచి ప్రదర్శన...కెప్టెన్‌గా ఒక సారి జట్టును విజేతగా నిలిపి మరో సీజన్‌లో ఫైనల్ చేర్చిన ఘనమైన రికార్డు...అన్నింటికి మించి స్థానిక ఆటగాడు...ఇలాంటి అర్హత ఉన్న క్రికెటర్‌ను ఏ ఫ్రాంచైజీ అయినా ఎందుకు వదులుకుంటుంది? క్రికెట్ కోణంలో చూస్తే మాత్రం ఇందులో ‘సున్నా’ శాతం కూడా సరైన కారణం కనిపించడం లేదు. వేరే ఇతర కారణాలు హార్దిక్ పాండ్యాను గుజరాత్ టైటాన్స్ జట్టునుంచి ముంబై ఇండియన్స్ వైపు నడిపించాయా అనేది ఆసక్తికరం. అన్నింటికి మించి ఐపీఎల్ నిబంధనలను అతిక్రమించేలా ఉన్న చర్యతో పాండ్యా బదిలీ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

(సాక్షి క్రీడా విభాగం)



హార్దిక్ పాండ్యా 2015 ఐపీఎల్‌లో ‘అన్‌క్యాప్డ్’ ప్లేయర్‌గా ముంబై ఇండియన్స్ రూ. 10 లక్షలకు తీసుకుంది. ఇక్కడే కెరీర్ మొదలు పెట్టిన పాండ్యా ఆ తర్వాత తన పదునైన ఆటతో పైపైకి దూసుకుపోయాడు. భారత్‌లో అత్యుత్తమ పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా ఎదిగాడు. ఐపీఎల్ ప్రదర్శనే అతడికి దాదాపు ఎనిమిదేళ్ల క్రితం భారత జట్టులో చోటు కల్పించింది. అతనికి పోటీనిచ్చే, అతని స్థాయి ఆటగాడు భారత్‌లో ఎవరూ లేకపోవడంతో ఏ దశలోనూ కెరీర్‌లో సమస్య రాలేదు. ముంబై ఇండియన్స్ జట్టు అతను వచ్చాక నాలుగు టైటిల్స్ (2015, 2017, 2019, 2020) సాధిస్తే ఆ విజయాల్లో పాండ్యా కీలక పాత్ర పోషించాడు. 2021 వరకు అదే జట్టులో అతని ప్రయాణం కొనసాగింది. 2022 మెగా వేలానికి ముందు నలుగురు ఆటగాళ్లనే కొనసాగించే అవకాశం ఉండటంతో ముంబై అతడిని వదులుకుంది.

నాయకుడిగా నడిపించి...

2022 ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీని సీవీసీ క్యాపిటల్ పార్ట్‌నర్స్ తీసుకుంది. మెగా వేలానికి ముందు అందుబాటులో ఉన్న ఆటగాళ్లలో హార్దిక్ పాండ్యాను రూ.15 కోట్లకు ఎంచుకుంది. ఐపీఎల్ కెప్టెన్ కావాలనే పాండ్యా కోరిక కూడా ఇక్కడ తీరింది. 2022లో విజేతగా నిలిచిన టీమ్ 2023లో కూడా ఫైనల్ చేరి ఆఖరి బంతికి త్రుటిలో ఓడింది. ఈ రెండూ సార్లు గ్రూప్ దశలో టైటాన్స్‌దే అగ్రస్థానం. 30 ఇన్నింగ్స్‌లలో 41.65 సగటు, 133.49 స్ట్రయిక్ రేట్‌తో 833 పరుగులు చేసి పాండ్యా 11 వికెట్లు కూడా తీశాడు.

ముంబై ఇండియన్స్ చొరవతోనే...

ఐపీఎల్–2024 కోసం హార్దిక్ గుజరాత్ నుంచి ముంబై ఇండియన్స్‌కు మారడం ఖాయమైంది. దీనిపై అధికారిక ప్రకటన రావడమే తరువాయి. అన్ని రకాలుగా కలిసొచ్చిన ఫ్రాంచైజీనుంచి మళ్లీ ముంబైకి మారాలని పాండ్యా ఎందుకు అనుకున్నాడనేదానిపై స్పష్టత లేదు. టీమ్ యాజమాన్యంతో ఆర్థికాంశాల్లో విభేదాలు అనేది ముందుగా వినిపిస్తున్న కారణం. తన ఫీజు పెంచమని, దాంతో పాటు తన కోసం ప్రత్యేకంగా బ్రాండింగ్ అవకాశాలు ఎక్కువగా కావాలని కోరగా, టైటాన్స్ అందుకు తిరస్కరించినట్లు తెలుస్తోంది. అయితే వరల్డ్ కప్‌కు ముందే ముంబై యాజమాన్యంతో పాండ్యా చర్చలు జరిపాడని, అక్కడ అంగీకారం రావడంతోనే వెళ్లేందుకు సిద్ధమయ్యాడని కూడా వినిపించింది. 36 ఏళ్లు దాటిన రోహిత్ మరెంతో కాలం ఐపీఎల్ కూడా ఆడే అవకాశం లేదని, అందువల్ల మున్ముందు కెప్టెన్‌గా ముంబైని నడిపించాలనే కోరిక కూడా పాండ్యా వెళ్లిపోయేందుకు ఒక కారణంగా చెబుతున్నారు. అయితే ఇవన్నీ కూడా అంతర్గత అంశాలే కాబట్టి పూర్తిగా బయటపెడితే తప్ప వీటిలో వాస్తవం ఏమిటనేది ఎవరూ చెప్పే అవకాశం లేదు. పాండ్యాతో సమస్య ఉంటే ఐపీఎల్ నిబంధనల ప్రకారం టైటాన్స్ అతడిని నేరుగా విడుదల చేసుకోవచ్చు. అప్పుడు అతను వేలంలోకి వస్తాడు. అన్ని జట్లకూ పాండ్యాను ఎంచుకునే అవకాశం ఉంటుంది. కానీ ‘ట్రేడింగ్’ సమయంలో నేరుగా గుజరాత్ యాజమాన్యంతో మాట్లాడి భారీ మొత్తం ఇచ్చేందుకు ముంబై సిద్ధమయిందంటే అంబానీ టీమ్‌కే పాండ్యాపై ఆసక్తి ఉన్నట్లు అర్థమవుతోంది.

రూ. 15 కోట్లు + ట్రాన్స్‌ఫర్ ఫీజులో 50%

అధికారికంగా 2022 నుంచి పాండ్యాకు గుజరాత్ చెల్లిస్తున్న రూ. 15 కోట్లను ఇప్పుడు ముంబై నేరుగా నగదు రూపంలో చెల్లిస్తుంది. బదిలీ ప్రకారం ఆ టీమ్ మరే ఆటగాడిని ఇవ్వడం లేదు. ఇంతే మొత్తం వేలానికి ముందు టైటాన్స్ వద్ద మిగులుతుంది. అయితే దీంతో పాటు ‘ట్రాన్స్‌ఫర్ ఫీజు’ రూపంలో గుజరాత్‌కు ముంబై భారీ మొత్తం ఇస్తోందని, ఇందులో 50 శాతం పాండ్యా ఖాతాలోకి వెళుతుందని వార్తలు వస్తున్నాయి. అసలు లొసుగు ఇక్కడే ఉంది. ఈ ఫీజు ఎంత అనే విషయంపై ఎలాంటి స్పష్టత లేదు. గణితం ప్రకారం దానిని ‘x’గా భావిస్తే దాని విలువ ఏమిటో ఎవరికీ తెలీదు. అలాంటప్పుడు ఆటగాళ్లను ఎంచుకునేందుకు టీమ్‌లకు విధించిన ‘గరిష్ట మొత్తం’ నిబంధనకు అర్థమే లేదు. ముంబై ఖాతానుంచి రూ. 15 కోట్లు మాత్రమే అధికారికంగా తగ్గుతోంది. అంతకంటే ఎక్కువగా వారు చెల్లించినా అది ఈ లెక్కలోకి రాదు. 2024 సీజన్ కోసం రూ.100 కోట్లు ఖర్చు చేసేందుకు గవర్నింగ్ కౌన్సిల్ అనుమతిచ్చింది. ప్రస్తుతం ముంబై వద్ద రూ. 5.05 కోట్లు మాత్రమే ఉన్నాయి. దాంతో ఆ జట్టు కామెరాన్ గ్రీన్ (రూ.17.5 కోట్లు), జోఫ్రా ఆర్చర్ (రూ. 8 కోట్లు)లను విడుదల చేసే అవకాశం ఉంది.

ఫైనల్లో సాత్విక్–చిరాగ్

చైనా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ



షెన్‌జెన్: భారత అగ్రశ్రేణి షట్లర్లు సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి జోడీ మరో టైటిల్‌కు కేవలం అడుగు దూరంలో ఉంది. చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్–750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో టాప్ సీడ్ భారత ద్వయం టైటిల్ పోరుకు అర్హత సంపాదించింది. శనివారం జరిగిన పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో సాత్విక్–చిరాగ్ జంట 21–15, 22–20తో హి జి తింగ్– రెన్ జియాంగ్ యు (చైనా) జోడీపై విజయం సాధించింది. 50 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో తొలి గేమ్ నుంచే రెండు జోడీలు చెమటోడ్చాయి. ప్రతి పాయింట్‌కు భారత జంట సమన్వయంతో శ్రమించింది. రెండో సెట్‌లో చైనా ఆటగాళ్లు దూకుడుగా ఆడటంతో హోరాహోరీ పోరు జరిగింది. స్కోరు 20–20 వద్ద సమంకాగా సాత్విక్–చిరాగ్ జోడీ వరుసగా రెండు పాయింట్లు సాధించి గేమ్‌తో పాటు మ్యాచ్‌ను గెలిచింది.

హైదరాబాద్, ఆంధ్ర గెలుపు

జైపూర్: విజయ్ హజారే ట్రోఫీ వన్డే టోర్నమెంట్‌లో హైదరాబాద్ వరుసగా రెండో విజయం సాధించింది. తన్మయ్ అగర్వాల్ (108 బంతుల్లో 112; 12 ఫోర్లు, 2 సిక్స్‌లు) సెంచరీ సాధించడంతో హైదరాబాద్ 17 పరుగులతో జార్ఖండ్‌పై నెగ్గింది. మొదట హైదరాబాద్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 297 పరుగులు చేసింది. ఆ తర్వాత జార్ఖండ్ 50 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 280 పరుగులకే పరిమితమైంది. సౌరభ్ తివారీ (82 బంతుల్లో 78; 8 ఫోర్లు, 1 సిక్స్), ఆర్యమాన్ (64 బంతుల్లో 63; 9 ఫోర్లు), వికాస్ (63 బంతుల్లో 61; 8 ఫోర్లు 1 సిక్స్) అర్ధసెంచరీలు సాధించారు.

భరత్, అశ్విన్ సెంచరీలు

చండీగఢ్: ఇదే టోర్నీలో అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. అరుణాచల్ ప్రదేశ్ 50 ఓవర్లలో 4 వికెట్లకు 234 పరుగులు చేసింది. ఓపెనర్ సచిన్ శర్మ (145 బంతుల్లో 100 నాటౌట్; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ సెంచరీ సాధించాడు. అనంతరం ఆంధ్ర 34.1 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి 235 పరుగులు చేసి గెలిచింది. కెప్టెన్ శ్రీకర్ భరత్ (108 బంతుల్లో 117 నాటౌట్; 16 ఫోర్లు), అశ్విన్ హెబ్బర్ (93 బంతుల్లో 103 నాటౌట్; 12 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ సెంచరీలతో కదంతొక్కారు.


సినిమా


కథలు ఊహల్లో నుంచే కాదు.. వాస్తవ జీవితాల్లో నుంచి కూడా వస్తుంటాయి. ఇలా రియల్‌గా జరిగిన కొన్ని ఘటనల ఆధారంగా కొందరు దర్శకులు రాసుకున్న కథలతో కొన్ని సినిమాలు సిద్ధం అవుతున్నాయి. రియల్ టు రీల్‌గా రానున్న ఆ చిత్రాల గురించి తెలుసుకుందాం.


రియల్ టు రీల్!



● రవితేజ


● మహేశ్ బాబు


● నాగ చైతన్య


● వరుణ్ తేజ్


● సుధీర్ బాబు


● ఖుషి, శ్రీరామ్

‘డాన్ శీను (2010)’, ‘బలుపు (2013)’, ‘క్రాక్ (2021)’ చిత్రాల తర్వాత హీరో రవితేజ, దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో నాలుగో సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను కొన్ని వాస్తవ ఘటనల స్ఫూర్తితో తెరకెక్కించనున్నట్లుగా చిత్ర యూనిట్ ఇప్పటికే వెల్లడించింది. అయితే ఇది కంప్లీట్ పీరియాడికల్ ఫిల్మ్ అని, ఆంధ్రప్రదేశ్‌లో 1991లో జరిగిన ఓ సంచలన ఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తారనే టాక్ ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. తమిళ దర్శకుడు సెల్వరాఘవన్, ఇందుజ రవిచంద్రన్ కీలక పాత్రల్లో నటించనున్నారు. మైత్రీమూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మించనున్న ఈ సినిమాకు తమన్ స్వరకర్త. మరోవైపు రవితేజ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వచ్చిన ‘క్రాక్’ కూడా కొన్ని వాస్తవ ఘటనల ప్రేరణతో తెరకెక్కి, హిట్ చిత్రంగా నిలిచిన సంగతి తెలిసిందే.

•••

హీరో మహేశ్‌బాబు, దర్శకుడు రాజమౌళి కాంబినేషన్‌లోని సినిమాపై అంతర్జాతీయ స్థాయిలో అంచనాలు ఉన్నాయి. ఆఫ్రికన్ ఫారెస్ట్ అడ్వెంచరస్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా కథనం ఉంటుంది. అయితే ఈ సినిమా కథలోని కొంతభాగం వాస్తవ ఘటనల ఆధారంగా ఉంటుందని ఈ చిత్ర రచయిత విజయేంద్ర ప్రసాద్ గత ఏడాది అక్టోబరులో ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. కథను బట్టి ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేస్తే ఎలా ఉంటుందనే అంశాన్ని కూడా రాజమౌళి అండ్ కో ఆలోచిస్తున్నారని సమాచారం. ఈ సినిమా షూటింగ్ వచ్చే ఏడాది ద్వితీయార్ధంలో ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. భారీ బడ్జెట్‌తో కేఎల్ నారాయణ ఈ సినిమాను నిర్మించనున్నారు.

•••

శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన దాదాపు 25 మంది మత్స్యకారులు బతుకుతెరువు కోసం గుజరాత్ తీర ప్రాంతంలోని వీరవల్ వద్ద చేపల వేట కొనసాగిస్తూ, 2018 నవంబరులో పొరపాటున పాకిస్తాన్ కోస్ట్‌గార్డ్ అధికారులకు బందీలుగా చిక్కారు. దాదాపు ఏడాదిన్నర పాటు జైలు జీవితం అనుభవించిన వారి జీవితాల్లోని వాస్తవ ఘటనల సమాహారంగా ‘తండేల్’ సినిమా తెరకెక్కనుంది. ‘ప్రేమమ్ (2016)’, ‘సవ్యసాచి (2018)’ చిత్రాల తర్వాత హీరో నాగచైతన్య, దర్శకుడు చందూ మొండేటి కాంబి నేషన్‌లో తెరకెక్కనున్న మూడో చిత్రం ఇది. ఇందులో సాయి పల్లవి హీరోయిన్‌గా నటించనున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ డిసెంబరులో ప్రారంభం కానుంది. అల్లు అరవింద్ సమర్పణలో ‘బన్నీ’ వాసు ఈ సినిమాను నిర్మించనున్నారు. కాగా వివాహం జరిగిన కొద్ది కాలానికే, తాను తండ్రి కాబోతున్న సమయంలోనే పాకిస్తాన్‌లో ఖైదు కాబడిన శ్రీకాకుళం మత్స్యకారుడి పాత్రలో నాగచైతన్య నటిస్తున్నట్లుగా తెలిసింది. వచ్చే ఏడాది చివర్లో ‘తండేల్’ సినిమా విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ స్వరకర్త.

•••

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్‌గా వరుణ్ తేజ్ నటించిన దేశభక్తి చిత్రం ‘ఆపరేషన్ వాలెంటైన్’. హిందీ, తెలుగు భాషల్లో రూపొందిన ఈ ద్విభాషా చిత్రంతో శక్తీ ప్రతాప్ సింగ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రంతో మానుషీ చిల్లర్ హీరోయిన్‌గా తెలుగు తెరకు పరిచయం అవుతుండగా, వరుణ్ తేజ్ హిందీకి పరిచయం అవుతున్నారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో చోటు చేసుకున్న కొన్ని వైమానిక దాడుల వాస్తవ ఘటనల సమాహారంగా ఈ సినిమాను తెరకెక్కించినట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసెన్స్ పిక్చర్స్ సందీప్ ముద్దా నిర్మించారు. తొలుత ఈ సినిమాను డిసెంబరు 8న విడుదల చేయాలనుకున్నారు. కానీ ఈ సినిమా రిలీజ్ వాయిదా పడిందని, వచ్చే ఏడాది ప్రారంభంలో విడుదల చేసే ఆలోచన ఉందని యూనిట్ వెల్లడించింది.

•••

సుధీర్‌బాబు హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ‘హరోం హర: ది రివోల్ట్’. జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో సుమంత్ జి. నాయుడు నిర్మిస్తున్న ఈ సినిమాలో సునీల్ ఓ కీలక పాత్రధారి. కాస్త రివెంజ్ టచ్ ఉన్న ఈ సినిమా 1989లో చిత్తూరు జిల్లా కుప్పంలో జరిగిన కొన్ని వాస్తవ ఘటనల స్ఫూర్తితో ఉంటుందనే టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాను ఈ ఏడాది డిసెంబరు 22న విడుదల చేయాలనుకున్నారు. అయితే ఈ తేదీకి ప్రభాస్ ‘సలార్’ చిత్రం రిలీజ్ కానున్న నేపథ్యంలో ‘హరోం హర’ చిత్రం విడుదల వాయిదా పడినట్లు తెలుస్తోంది.

•••

శ్రీకాంత్ శ్రీరామ్ హీరోగా రూపొందిన హారర్ ఫిల్మ్ ‘పిండం’. ఖుషీ రవి, ఈశ్వరీరావు, అవసరాల శ్రీనివాస్, రవివర్మ ఇతర ప్రధాన పాత్రలు పోషించారు. ఓ నిజజీవిత ఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించామని, చిత్రీకరణ సమయంలో కొన్ని ఘటనలు జరగడంతో కాస్త భయంగానే ఈ సినిమాను తెరకెక్కించినట్లుగా ఈ చిత్ర దర్శకుడు సాయికిరణ్ దైదా చెబుతున్నారు. యశ్వంత్ దగ్గుమాటి నిర్మించిన ఈ చిత్రం డిసెంబరు 15న విడుదల కానుంది. 1930, 1990.. ప్రస్తుతం.. ఇలా మూడు కాలాలతో ‘పిండం’ స్క్రీన్ ప్లే ఉంటుందని చిత్రయూనిట్ పేర్కొంది.

ఇలా వాస్తవ ఘటనల ఆధారంగా రూపుదిద్దుకుని, ప్రేక్షకులను అలరించేందుకు మరికొన్ని సినిమాలు సిద్ధం అవుతున్నాయి.


● భరత్ కృష్ణ, ప్రియా హెగ్డే

మొబైల్ డాన్

భరత్‌కృష్ణ హీరోగా నటించి, దర్శకత్వం వహించిన యాక్షన్ చిత్రం ‘డాన్ 360’. ప్రియా హెగ్డే హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో శ్రీకాంత్ అయ్యంగార్, అర్చన అనంత్, సతీష్ సారిపల్లి కీలక పాత్రలు పోషించారు. ఓ మొబైల్ యాప్‌తో రౌడీలను బుక్ చేసుకోవచ్చనే ఓ కొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రం తెరకెక్కింది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో భరత్ కృష్ణ మాట్లాడుతూ– ‘‘కొత్తదనం ఉంటే ఆ సినిమాను ప్రేక్షకులు ఆశీర్వదిస్తారు. ఈ కోవలో మా చిత్రాన్ని కూడా ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉంది’’ అన్నారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ ప్రియా హెగ్డే, సతీష్ సారిపల్లి మాట్లాడారు.

‘‘ప్రేమ, కోపం కాదు..పగ తీర్చుకోవడమే బలమైన భావోద్వేగమని ‘యానిమల్’ సినిమా ప్రయాణంలో నాకు అనిపించింది. మనతో పగను ముందుకు తీసుకువెళ్లడం అనేది చిన్న విషయం కాదు. నేను ఎందుకు ఇలా చెబుతున్నానో ‘యానిమల్’ సినిమా చూస్తే ప్రేక్షకులు అర్థం చేసుకుంటారని అనుకుంటున్నాను’’ అన్నారు దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా. రణ్‌బీర్ కపూర్, రష్మికా మందన్నా హీరో హీరోయిన్లుగా, అనిల్ కపూర్, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం ‘యానిమల్’. తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం డిసెంబరు 1న విడుదల కానుంది. ఈ సందర్భంగా సందీప్‌రెడ్డి వంగా చెప్పిన విశేషాలు...

ప్రేమ కాదు.. పగ అనేది బలమైన భావోద్వేగం



– దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా

● తండ్రీకొడుకుల భావోద్వేగమే ‘యానిమల్’ సినిమా ప్రధానాంశం. ఓ వ్యక్తి తన భావోద్వేగంతో కుటుంబం కోసం ఎంత దూరం వెళ్లాడు? అన్నదే ఈ సినిమా. ఈ సినిమాలో హింసాత్మక సన్నివేశాలను, భావోద్వేగ సన్నివేశాలను బ్యాలెన్స్ చేశాననే అనుకుంటున్నాను.

● ‘యానిమల్’ కథను తొలిసారిగా విన్నప్పుడు కొంతమంది యాక్టర్స్‌కు కొన్ని అంశాలు నచ్చలేదనే చర్చ జరిగి ఉండొచ్చు. అయితే ‘యానిమల్’ కథ రణ్‌బీర్ కపూర్‌కు నచ్చింది. పైగా నాకు బాగా నచ్చిన నటుడు. గొప్ప వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి రణ్‌బీర్ కపూర్.

● ఈ సినిమా లవ్‌స్టోరీతోనే మొదలవుతుంది. ఈ సినిమాలో హీరో పాత్రను అతని తల్లిదండ్రులు కన్నా ఎక్కువగా అర్థం చేసుకున్నది హీరోయిన్ పాత్రే అని సినిమా చూసినప్పుడు ప్రేక్షకులకు అనిపిస్తుంది. కథలో రష్మికా మందన్నా, అనిల్‌కపూర్ పాత్రలు చాలా కీలకంగా ఉంటాయి. బాబీ డియోల్‌ది విలన్ రోల్. ఆయన పాత్ర గురించి నేను ఇప్పుడే చెప్పలేను. ప్రేక్షకులు థియేటర్స్‌లో చూడాలి. నిర్మాత భూషణ్‌కుమార్‌గారు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చారు. నా సొంత సోదరుడు ప్రణయ్ ప్రొడక్షన్‌లో ఉండటం నాకు ప్లస్‌గానే అనిపించింది. నా సినిమా నాకంటే ఎక్కువగా మరొకరికి అర్థం కాదేమోనని నా సినిమాలకు నేనే ఎడిటింగ్ చేసుకుంటున్నాను. అలా ‘యానిమల్’ సినిమాకు ఎడిటింగ్ చేశాను.

● అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చేలా సినిమా అంటే స్టోరీ, క్యారెక్టర్స్‌లో ఇంటెన్స్ తగ్గిపోవచ్చు. సినిమాకు ‘ఏ’ సర్టిఫికెట్ వచ్చింది. ఇది చిన్నపాటి మైనస్ అనుకుంటున్నాను. అయితే ‘యానిమల్’ నిడివి మూడుగంటల ఇరవై నిమిషాలు ఉండటం అనేది పెద్ద సమస్య కాదని నేను అనుకుంటున్నాను. ఓ అమ్మాయి, అబ్బాయి ప్రేమకథలా వచ్చిన ‘అర్జున్‌రెడ్డి’ సినిమా మూడుగంటల ఆరు నిమిషాలైనా ప్రేక్షకులు ఆదరించారు. ‘యానిమల్’ సినిమాలో ప్రేమకథే కాదు.. కుటుంబ అంశాలను ప్రస్తావించాము. కాబట్టి నిడివి కాస్త ఎక్కువైంది. ‘అర్జున్‌రెడ్డి’ కంటే కేవలం ఓ పది నిమిషాలు ఎక్కువ అంతే. ప్రేక్షకులకు ‘యానిమల్’ కూడా నచ్చుతుందనే నమ్మకం ఉంది.

● ఇండస్ట్రీపై ‘శివ’ సినిమా చూపించినంత ప్రభావం ‘అర్జున్‌రెడ్డి’ సినిమా కూడా చూపించిందంటే నేను ఒప్పుకోలేను. ‘శివ’ సినిమా టైమ్‌లెస్ క్లాసిక్. ‘అర్జున్‌రెడ్డి’ చిత్రం ఎంత క్లాసిక్ అనేది టైమ్ చెబుతుంది.

● ఓ దర్శకుడిగా నాకు అందరి హీరోలతో సినిమాలు చేయాలని ఉంది. ‘అర్జున్‌రెడ్డి’ తర్వాత మహేశ్‌బాబుగారికి ఓ స్టోరీలైన్ చెప్పాను. రామ్‌చరణ్‌కు ఓ కథ చెప్పాను. వారు బిజీగా ఉండటం వల్ల కుదర్లేదు. అయితే ప్రభాస్‌గారితో నా తర్వాతి సినిమా ‘స్పిరిట్’ ఉంటుంది. వచ్చే ఏడాది సెప్టెంబరులో షూటింగ్ స్టార్ట్ చేసే ఆలోచనలో ఉన్నాం. అల్లు అర్జున్‌గారితో ఓ కమిట్‌మెంట్ ఉంది.

జన్మంత జాతర...

సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీబంసాల్, ఆరతి గుప్తా ప్రధాన తారాగణంగా మన్ మోహన్ మైనంపల్లి దర్శకత్వంలో చంద్ర చాంగల నిర్మిస్తున్న చిత్రం ‘సోదరా’. ఈ సినిమాలోని ‘అన్నంటే దోస్తే సోదరా.. సీక్రేట్సే లేవురా..చిన్నోడై పుడితే సోదరా.. జన్మంత జాతర’ అంటూ సాగే పాటను హీరో మంచు మనోజ్ విడుదల చేసి, మాట్లాడుతూ– ‘‘అన్నదమ్ముల మధ్య ఈగోలు, డబ్బు సమస్యలు ఉండకూడదు. హ్యూమన్ ఎమోషన్స్ నేపథ్యంలో ‘సోదర’ సినిమా తీయడం నాకు సంతోషంగా ఉంది’’ అన్నారు. ‘‘మంచు మనోజ్ నన్ను ఓ సొంత సోదరుడిలా భావించి, ఈ సాంగ్ ఈవెంట్‌కు వచ్చినందుకు ధన్యవాదాలు’’ అన్నారు సంపూర్ణేష్‌బాబు. ‘‘అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది’’ అన్నారు మన్ మోహన్. ‘‘ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరించాలి’’ అన్నారు సంజోష్, చంద్ర చగంలా. ఈ సినిమాకు సంగీతం: సునీల్ కశ్యప్.


● సంజోష్, మంచు మనోజ్, సంపూర్ణేష్ బాబు

పెళ్ళిచూపులు

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



డైవర్సీ/2వ పెళ్లి/40yrs/Govt. ఎంప్లాయ్/ 3,00,000(pm)/ వెల్ సెటిల్డ్, కుల పట్టింపు లేని అందమైన వరునికి అందమైన వధువు కావలెను (పిల్లలు ఉన్నా OK) సంప్ర : 7386550413 [H-793623]

SC హిందు మాల / B.Tech / C.Govt. టెక్నికల్ ఆఫీసర్/ DRDL/ 1 Lakh pm/ 6' ఎత్తు/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-14143]

SC హిందు మాదిగ/ M.Tech, IIT/ C. Govt. సైంటిస్ట్/ఇస్రో/1.30 Lakhs pm / 5'11" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-14143]

రజక/M.Tech/ C.Govt. Asst. మేనేజర్/ కెనరా బ్యాంక్/60,000/- pm/ 5'10" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-14143]

సొంత ఇల్లు, ఉద్యోగము ఉన్న 49 yrs, Divorcee (క్యాస్ట్: No Bar) ఒంటరి వరుడికి 30 నుండి 42 వయసు వధువు కావలెను. Mob:8984180242 / 9550113698 [DA-1115]

వైశ్య(డైవర్స్) 52/5'3 లేట్ మ్యారేజ్ B.A.,B.L. బిజినెస్ చేస్తున్న వెల్‌సెటిల్డ్ వరునికి వధువు కావలెను. (1లేదా 2వ మ్యారేజి) AP., W.G.Dist., తణుకు. సంప్ర: 93812 12746. [P-1871]

రెడ్డి/కుల పట్టింపులేదు/2వ పెళ్లి/ 43/5'9"/PG/ 5 Lakhs pm/ కోట్ల ఆస్తి గల వరుడికి వధువు కావలెను. Ph: 8367619529 [HA-14144]

హిందూ మాల/2వ పెళ్లి/పిల్లలు లేరు/ 42/5'8"/MBA/ గవర్నమెంట్ జాబ్/ సొంత ఇల్లు/ కోట్ల ఆస్తి గల వరునికి వధువు కావలెను. Ph: 8367619529 [HA-14144]

SC మాల/1990/5'8"/ B.Tech/ SWE 2 Lakhs P/M వెల్‌సెటిల్డ్ గల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9949919285 [HA-14144]

SC మాల హిందూ/B.Tech, MS 28/ USA H1B వీసా and I140 MNC 130K USD జీతం. 6 ఫీట్ ఎత్తు బాగా స్థిరపడిన కుటుంబానికి చెందిన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9705960270 [HA-14144]

SC మాల/కట్న ప్రసక్తి లేదు/B.Tech/ C.Govt. కస్టమ్స్ ఆఫీసర్/80,000/-PM/ 5'10" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 8341650195. [HA-14145]

SC మాదిగ & క్రిస్టియన్/B.Tech (EEE) /C.Govt. కస్టమ్స్ ఆఫీసర్/80,000/- PM/5'8" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు. ఫోన్: 9676995093. [HA-14145]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/ Divorcee / BIG Industrialist/ B.Tech/MS / MBA /1981/5'8"/Handsome Boy/500Cr/50L/M Income. * Cont: K.C. Reddy-Hyd-Ph:9347807015

Reddy/ B.Tech (IIT) Handsome Boy/ Job India /1994/5'9" / 1Cr/yr/30Cr *IIT/ 1995 / 5'10" / 200Cr / 50L/M Income. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/Business B.Tech/M.Tech/MS/1994/ 6'/150Cr *1997/5'11"/100Cr *1995/5'8"/500Cr *1994/5'11"/150Cr. * Cont: K.C.Reddy-Mar-Bureau-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/B.Tech/MS/H1/USA/*1996/5'11"/ 150K/50Cr *1994/5'9"/120K/150Cr. *1995/ 5'10"/200K/70Cr *1991/5'11"/200Cr. *Cont : K.C. Reddy -Hyd. Ph: 9347807015

Reddy/B.Tech /BIG Business *1995/ 5'10"/200Cr *1995/5'9"/500Cr *1990/6'/ 1000Cr *1989/5'11"/500Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015/9849321309

Reddy/B.Tech (Business) 1995/6'/150Cr *1994/5'10"/100Cr *1997/5'11"/100Cr * 1997/6'/400Cr *1995/5'8"/250Cr. * Cont: K.C. Reddy /Ph: 9849321309/ 9347807015

Reddy/ Business / B.Tech/1991/6'/80Cr *1988/5'8"/200Cr * 1994/5'11"/150Cr *1995/ 5'10"/80Cr *1994/5'11"/250Cr. * Cont : K.C. Reddy/Ph:9849321309/9347807015

Reddy/MBBS/MD/DM/MCH *1995/ 5'10"/ 400Cr*1994/5'10"/75Cr *1993/ 5'10"/50Cr *1989/5'9"/30Cr *1990/ 5'11"/100Cr. * Cont: K.C. Reddy / Ph: 9849321309/9347807015

Reddy/ USA Doctor *1990 / 6' / 50Cr *1991/5'10"/ *1989/5'9"/* 1992/5'11"/ *1998/5'8" *1995/5'8" *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/MS/H1/USA *1991/5'11"/ 200Cr *1994/5'10"/150Cr *1997/5'9"/60Cr * 1995/5'9"/50Cr *1991/5'7"/60Cr. * Cont : K.C.Reddy-Hyd- Ph:9849321309/ 9347807015

వరుడు కావలెను

Reddy/B.Tech / 1993 / 5'3"/500Cr *1997/ 5'4"/ 150Cr *M.Sc/1994/5'3"/400Cr *MBBS /1997 /5'6" / 500Cr *1998 / 5'4" / 200Cr. * Cont: K.C. Reddy- Hyd Ph: 9347807015

Reddy/ MBBS / MD / Most Beautiful/ 1999/5'4"/200Cr *1994/5'6"/100Cr *1995 /5'3"/50Cr (The only Daughter). * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/B.Tech/(NIT) Most Beautiful /1998/5'3"/70L/yr/Rich Family/* M.Sc/ 2000/5'5"/100Cr (The only Daughter) * Cont: K.C. Reddy- Ph: 9347807015

Reddy/Divorcee/ MBBS/MD/1991/5'2"/ 40Cr *B.Tech/1993/10Cr *1988/5'6"/30Cr *1985/5'5"/400Cr *MD/1994/5'5"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/1994/5'5"/15 Cr * 1994/ 5'6"/ 100Cr * 1995/5'8"/100Cr *MS/ 1994/ 5'3"/ 200Cr *1999/5'8"/15Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/ 9849321309

Reddy/B.Tech/1996/5'7"/50Cr *1995/ 5'5"/120Cr *1995/5'5"/70Cr *1993/ 5'3"/ 500Cr *1997/5'4"/150Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/1996/5'4"/30Cr * 1998/ 5'5"/ 100Cr *1996/5'7"/40Cr *1995/ 5'7"/ 10Cr *1998/5'4"/30Cr. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/1993/5'6"/50Cr *1990/5'4"/ 50Cr *1992/5'4"/25Cr *1996/5'5"/100Cr/ 1993/5'7"/100Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech / 1992 / 5'31 / 2"/40Cr/ *BA/1988/5'3"/200Cr *B.Tech/1990/ 5'3"/ 50Cr *1987/5'5"/100Cr. * Cont: K.C. Reddy. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA *1994/5'4"/10 Cr *1997/5'5"/10Cr *1997/5'8"/12Cr *1998/ 5'4"/30Cr *1996/5'5"/15Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/ 9347807015

[D-532]

క్రిస్టియన్ మాల /కట్న ప్రసక్తి లేదు/28/5'.8"/ B.Tech/C.Govt. ఇన్స్‌పెక్టర్/కస్టమ్స్ Dept / 80,000/-PM అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 6309258463. [HA-14145]

డైరెక్ట్ కాంటాక్ట్, ఆర్యవైశ్య/46yrs/5'.5"/ బిజినెస్, జాబ్, 30Cr స్థిరాస్తి గల ఏకైక అబ్బాయికి అందమైన అమ్మాయి కావలెను. (నో బ్రోకర్స్), 9182161015, 7680872085. [T-2475]

Gowda / 45Y / 5'10' / B.Tech Unmarried, 4 acres Land, House కల వరునకు వధువు కావలెను. సెల్ : 98480 86027, (W) 93986 87151 [B-1206086]

36y /బిజినెస్ చేస్తున్న ప్రాపర్టీ ఉన్న వరుడికి రెండవ/విడో పిల్లలు ఉన్న వారు అయినా సంప్రదించండి. దొరి కుల ప్రసక్తి లేదు. Ph: 7396730091, 6301055248 [H-793388]

రెడ్డి/5'3"/ 35yrs/Ph.D/ Govt.Teacher, Well Settled. Own House, డిగ్రీ చదివిన పేదింటి అందమైన అమ్మాయి కావలెను. Any Caste. Ph: 7416988768 [HA-14148]

యాదవ/ఏకైక కుమారుడు / B.Tech / C. Govt. డిజైనర్/రైల్వే / 5'8"ఎత్తు/ 28 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9963757612. [HA-14148]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, 28, 5' 10", Cloud Architect, 20 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BE, MS, 30, 5' 8", 40 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 11", Engineer, 150 K, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BE, 28, 5' 8", Hyderabad, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen, Residency Doctor, 27, 5' 7", 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, MBBS, 30, 5' 2", 75 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 28, 5' 5", Software Developer, 120 K, H1, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 27, 5' 4", SWE, 20 L P/A, 20 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 28, 6' 1", SWE, 200 K, 80 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 29, 5' 7", PG Doctor, 30 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Degree (Australia), 32, 6', Manager, 9 L P/A, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, CFA, 49, 5' 6", Sr Consultant, 18 L P/A, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 5", Sr SWE, 120 K, 4 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 4", Amazon, 200 K, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, 27, 5' 3", Analyst, 6 L P/A, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, 33, 5' 7", Hyderabad, Rich, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

వడ్డెర/కట్న ప్రసక్తి లేదు/B.Tech/ Govt.బ్యాంక్ మేనేజర్/80,000/-PM/ 5'10"ఎత్తు/29 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-14148]

దేవాంగ: (Cast No bar) 40 Yrs 5'5" fair. M.Tech, MCA, RPM వరుడునకు. వధువుకు న్నా, దైవ భక్తి గల సంప్రదాయ కుటుంబంలో వధువు కావలెను. (డైరెక్ట్) సంప్ర: 7036361292 [HA-30625]

KAPU, 52Y, 5'8", American Citizen just now applied for Divorce, expected Divorce by April 2024, then 120K, B.Tech (JNTU) & M.S. (U.S.A) Property 10 Cr with own House at U.S.A, Send Biodata & Photo to Whatsapp 8555961146 [H-788218]

రెడ్డి/48Y/Govt. ఎంప్లాయ్/1 Lakh. PM వరునికి తగిన వధువు కావలెను. Any FC only. Ph: 9701605100 [HA-14148]

★

రెడ్డి/లేట్ మ్యారేజ్/30y/నెలకు లక్ష రూపాయల ఆదాయం. HYD లో సొంత ఇల్లు కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి ఒక్లీ తెలంగాణ వధువు కావలెను. డైవర్సీ /విడో Ok కుల, కట్న ప్రసక్తి లేదు డైరెక్ట్ ఫోన్: 7989079290 [H-793432]

★★

సగర-ఉప్పర/5.6'/44 సం॥/Govt. జాబ్ / 1.30L PM / వెల్‌సెటిల్డ్ వరునికి తగిన, వెల్ సెటిల్డ్ OC,BC కులానికి చెందిన వధువు కావలెను. డైరెక్ట్ : 6305381643, కర్నూలు. [A-784466]

రెడ్డి 30 సం॥ / 5.6 / Fair / B.Tech Software Engineer 9 Lak / A.M వెల్ సెటిల్డ్ గల వరుడుకి తగిన వధువు కావలెను. (నో బ్రోకర్స్) 73866 36667 [G-624729]

వరుడు కావలెను



కాపు/45yr/5'4"/కుల పట్టింపు లేదు/ ఫెయిర్/ PG/Govt. ఎంప్లాయ్/80K (PM)/ వెల్ సెటిల్ ఫ్యామిలీ బిజినెస్ & 2 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర : 8008474869 [H-793623]

రెడ్డి/డైవర్సీ / 27y /5'4" /B.Tech/ Govt. Job Group-II/70,000/-PM Own House (Rents) కోట్ల ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9848226983 [H-793539]

కుల పట్టింపు లేదు/ విడో / 50y / Govt.Job/ Higher Education Dept./1L PM/సొంత ఇల్లు (Rents)/10 ఎ॥ ల్యాండ్/కోట్ల ప్రాపర్టీ గల Well సెటిల్ వధువుకు వరుడు కావలెను. Ph: 7842591609 [H-793539]

రెడ్డి/ డైవర్సీ /29y / Fair/BE, MBA/ SWE/1.5L P/M.కోట్ల ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను (కమ్మ/ కాపు Also ok) Ph: 9553652167 [H-793539]

రెండవ పెళ్ళి/విడో/50y/Fair/ గుంటూరు/Own Complex (Rents) ల్యాండ్/కోట్ల ప్రాపర్టీ/1 పాప US.లో సెటిల్డ్/ ఏ బాదరబందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. (సపోర్ట్ ఉండును) Ph: 7997175138 [H-793539]

కాపు/ 25y / 5'4" / డిగ్రీ / Fair / Own Houses & 9 ఎ॥ ఫాంల్యాండ్ గల అందమైన ఏకైక వధువుకు వరుడు కావలెను (Reddy Also OK). Ph: 6309344166 [H-793539]

డైవర్సీ/2వ పెళ్లి/37yrs Govt. ఎంప్లాయ్ /2,50,000/-(pm)/ వెల్ సెటిల్డ్, కుల పట్టింపు లేని అందమైన వధువుకి వరుడు కావలెను (పిల్లలు ఉన్నా OK) సంప్ర : 9959851362 [H-793623]

కమ్మ/విడో/54Y/5'2"/Gunturలో సొంత ప్లాట్లు/ Hydలో సొంత బిజినెస్/రెంట్స్/ మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తిలేని వరుడు కావలెను. (అర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్) 7799083580, 7386660643 [H-793623]

2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/40yr/M.Sc Ph.D, M.Phil/ Govt.ప్రొఫెసర్ 3 లక్షలు (pm) సొంత ఇల్లు+కారు & 100 కోట్ల ఆస్తి గల పిల్లలులేని తెల్లని అందమైన వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. సంప్ర :8341454870 [H-793623]

క్రిస్టియన్ మాదిగ / M.Sc / Govt. Jr. Asst./ రెవెన్యూ Dept./ 40,000/- pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-14143]

క్రిస్టియన్ మాల / M.Sc / C. Govt. స్టెనోగ్రాఫర్/ రైల్వే/50,000/- pm/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-14143]

రెడ్డి/చాలా అందమైన 25/5'5"/ MS/ USA జాబ్/ కోట్ల ఆస్తి/ గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. Ph: 8367619529 [HA-14144]

కమ్మ/చాలా అందమైన 25/5'4"/ B.Tech/ సాఫ్ట్‌వేర్ జాబ్/ కోట్ల ఆస్తి & గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. (US అయినా Ok). Ph: 8367619529 [HA-14144]

కుల పట్టింపులేదు/గుడ్ లుకింగ్/2వ పెళ్లి/ పిల్లలు లేరు/38/5'3"/ B.Tech/ సాఫ్ట్‌వేర్ జాబ్/ గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. Ph: 8367619529 [HA-14144]

బ్రాహ్మణ/33yrs/5'2"/ ఇంటర్/29 yrs/5'4"/ డిగ్రీ/29yrs/5'2"/MBA వధువులకు వరులు కావలెను/ రిటైర్మెంట్/ Pvt, Govt. జాబ్ & పురోహితం అయిన Ok. Ph: 9110723130 [HA-14144]

రెడ్డి విడో/కుల, మత, ఆస్తి ప్రసక్తిలేదు/ Age:29, Qly: డిగ్రీ/సొంత వ్యాపారం కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. 1st (or) 2nd (ఇల్లరికము ఓకే). Ph: 9515673252 [HA-14144]

SC మాల & క్రిస్టియన్/B.Tech (EEE) / C.Govt. Asst మేనేజర్/బ్యాంక్ ఆఫ్ బరోడా/55,000/- PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 9676995093. [HA-14145]

క్రిస్టియన్ మాల/ ఏకైక కుమార్తె/25/5'.4"/ B.Tech C.Govt. సెక్షన్ ఇంజినీర్/రైల్వే/ 60,000/- PM/ అందమైన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 6309258463. [HA-14145]

బ్రాహ్మణ/విడో/5'4"/60y/V.Fair/గవర్నమెంట్ రిటైర్డ్ పెన్షనర్/5 ఎకరాల పంట పొలం/సొంత ఇల్లు & రెంట్స్/90,000/-PM గల బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 7416785025 [H-793388]

రెడ్డి/విడో/58y/తెల్లనిచాయ/ప్రభుత్వ రిటైర్డ్/రెండు ఇల్లు గల/ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. Ph: 8977079749 [H-793388]

కమ్మ/విడో/52y/5'5"/V.Fair/Govt. HM/సొంత ఇల్లు & రెంట్స్/2 Lak PM/పొలం ఎకరాల మాగాణి /పిల్లలు లేని సాంప్రదాయక వధువుకు వరుడు కావలెను. కుల ఆస్తి ప్రసక్తి లేదు. ఇల్లరికం OK. Ph: 9492718486 [H-793388]

కమ్మ/ 55y/విడో /పెన్షనర్/సొంత ఇల్లు మరియు ఆంధ్రా, తెలంగాణలో భూములు కలిగిన వధువుకు/కుల, ధన ప్రసక్తి లేని వరుడు కావలెను. Ph: 8125989758 [H-793388]

OC/ONB/2వ పెళ్లి /38/5'4"/ ఇంటర్/ఒక పాప / Own House & 75 Lakhs వాల్యూ ప్లాట్, అందము, గుణము కలిగిన వధువుకి ఓపెన్ మైండ్ వరుడు కావలెను. పెరి అర్జెంట్. వాట్సాప్: 8187053655, 6303293337 [HA-14148]

కుల పట్టింపు లేదు/21y&23y&25y& 27y& 29y & 31y&33y&35y&37y&38y& 39y&41y& 42y& 44y&46y&48y&50y&52y" 54y&56y&58y&60y&61y& 63y/"మా సేవ" (Since 1998): PH/WA: 9291503849. [HA-14148]

క్రిస్టియన్/2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/B.Tech/ C.Govt. బ్యాంక్ క్యాషియర్/55000/-PM/ 5'4"ఎత్తు/ 33 సం॥ల పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024 [HA-14148]

యాదవ/ CA. అకౌంటెంట్ / Govt. ఎంప్లాయి/40,000/-PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-14148]

SC మాల/BE/C.Govt.Jr.ఇంజినీర్/ సెంట్రల్ రైల్వే/70,000/-PM/5'5" ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-14148]

బ్రాహ్మణ/24/5'3"/B.Sc *27/5'4"/MBA *30/ 5'3"/ B.Sc *27/5'2"/ఇంటర్ *32/5'2"/ ఇంటర్ వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్ / పురోహితులకు త్వరగా కుదుర్చబడును. Ph: 7842635086 [HA-14148]

Hindu Pandit, 25 years, 5'3", 12th Pass, Beautiful Girl, Mother was Died, Father Priest in Temple Poor Family Wants Handsome Boy:8378879264 / 65. [HA-14144]

★★

మాల, క్రిస్టియన్ వయస్సు 42 సం॥లు 2nd మ్యారేజ్ 5.3H చదువు B.Tech వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్ కావలెను. నో బ్రోకర్స్, డైరెక్ట్ ✆ : 86395 64503 [R-1151821]

రెడ్డి 43 Years, లేట్ మ్యారేజ్, Govt Job 10L p.a ఆదాయం ఉన్నా రెడ్డి వధువుకు తగిన రెడ్డి వరుడు కావలెను. మొదటి వివాహం కి ప్రాధాన్యత ఇవ్వబడును. ఫోన్ : 98485 24303 [V-797010]

వేదికలు



ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-189438]

మాల, మాదిగ స్పెషల్. IAS, IPS, IFS, IRS, గ్రూప్ I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK. Ph: 7396915712 [HA-14131]

Fast Settlement-పెళ్లి సంబంధాలు-అన్ని కులాలు-అన్ని ప్రాంతాలు. సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్ VIPవారికిPersonal Service చేస్తాము. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, Cont: 7093722724. [T-1969]

ఫ్రీ రిజిస్ట్రేషన్ యాప్‌ని డౌన్లోడ్ చేసుకొని మీకు నచ్చిన పెళ్ళి సంబంధం మీరే చూసుకోండి. www.rohinimarriagelines.com ✆ 94418 29644, 98490 58673, 94407 85888 (W) [B-950]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est: 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st 2nd డైవ/విడో సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690809 [H-793387]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14149]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14149]

Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14149]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14149]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14149]

★

కాపు వధూవరుల స్వయంవరం (Online) 17 Dec. 2023, Free Registration Bhavani Matrimony, ECIL, HYD. Ph: 9704656103/ 9533608887 [HA-679]


Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt., Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp) [HA-663]

రేపు బంగాళాఖాతంలో అల్పపీడనం!

29న వాయుగుండంగా మారే అవకాశం

సాక్షి, విశాఖపట్నం: దక్షిణ అండమాన్ సముద్రం, దానికి ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలో సోమవారం అల్పపీడనం ఏర్పడనుంది. ఇది ఈ నెల 29వ తేదీ నాటికి పశ్చిమ వాయవ్య దిశగా కదిలి ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడనుంది. ప్రస్తుత అంచనాల ప్రకారం వాయుగుండం ప్రభావం రాష్ట్రంపై అంతగా ఉండబోదని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. రానున్న ఆరు రోజులు కోస్తాంధ్ర, రాయలసీమల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అయితే, వాయుగుండంగా మారిన తర్వాత అది పయనించే దిశను బట్టి రాష్ట్రంపై దాని ప్రభావం ఉంటుందా? లేదా? అన్నది స్పష్టత వస్తుందని తెలిపింది. మరోవైపు వాయుగుండం తీవ్ర వాయుగుండానికే పరిమితమవుతుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.

విద్యుత్ బస్సులపై ఆర్టీసీ అధ్యయనం



సాక్షి, విశాఖపట్నం: కాలుష్య నియంత్రణలో భాగంగా విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టిన, వాటిని నడపాలని భావిస్తున్న వివిధ రాష్ట్రాల ఆర్టీసీ యాజమాన్యాల ప్రతినిధులకు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఏఎస్ఆర్టీయూ అధ్యయన యాత్ర నిర్వహిస్తోంది. ఈనెల 23న ముంబైలో ప్రారంభమైన స్టడీ టూర్‌లో ఏపీ, తెలంగాణ, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ రాష్ట్రాల ఆర్టీసీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఏపీ నుంచి విశాఖకు చెందిన జోన్-1 డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ బి.అప్పలనాయుడు, విజయవాడ నుంచి మరో ఇద్దరు డివిజనల్ స్థాయి అధికారులు హాజరయ్యారు. వీరు తమ అధ్యయన నివేదికను ఆర్టీసీ ఉన్నతాధికారులకు నివేదించనున్నారు. ఏపీలో అమలులో ఉన్న ఆర్టీసీ బస్సుల ట్రాకింగ్ విధానాన్ని ఇతర రాష్ట్రాల ప్రతినిధులు మెచ్చుకున్నారని చెప్పారు.

మంచు 'మాయం'



- డేంజర్ బెల్స్ మోగిస్తున్న గ్లోబల్ వార్మింగ్
- వేగంగా కరిగిపోతున్న మంచు పర్వతాలు
- 2100 నాటికి హిందూకుష్‌లో 30 నుంచి 50 శాతం మంచు కనుమరుగయ్యే అవకాశం
- ఇప్పటికే పెరూలోని హిమానీనదాల వైశాల్యం సగానికిపైగా తగ్గుదల
- పొంచి ఉన్న భారీ వరదల ముప్పు.. తీవ్ర నీటి ఎద్దడి ప్రమాదం

సాక్షి, అమరావతి: ప్రపంచవ్యాప్తంగా భూతాపం పెరిగిపోతోంది. మంచుపర్వతాలు కరిగిపోతున్నాయి. హిమానీనదాలు క్రమంగా మాయమైపోతున్నాయి. ఆసియాలోని హిందూ కుష్‌తో పాటు పెరూ మంచు పర్వతాల్లోని హిమానీనదాల తగ్గుదల పర్యావరణవేత్తలను, శాస్త్రవేత్తలను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రపంచంలోని హిమానీనదాల్లో దశాబ్ద కాలంలో 332 గిగాటన్నుల మంచు అదృశ్యమైందని అంచనా. ఇక ఆసియాలోని హిందూ కుష్ హిమాలయాలు అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, చైనా, భారత్, మయన్మార్, నేపాల్, పాకిస్తాన్ మీదుగా 3,500 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. ప్రస్తుతం ఇవి వేగంగా కరిగిపోతున్నాయి. ఈ శతాబ్దం చివరి నాటికి వాటి పరిమాణంలో 75 శాతం వరకు కోల్పోయే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇదే జరిగితే.. ఈ హిమానీనదాల దిగువ ప్రాంతాలను వరదలు ముంచెత్తుతాయని, తీవ్ర నీటి ఎద్దడి తప్పదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. దాదాపు 200 కోట్ల మంది ప్రజలపై ఈ ప్రభావం పడుతుందని చెబుతున్నారు. హిమాలయ పర్వతాల దిగువున ఉన్న 12 హిమానీనదాల్లోని నీటి లభ్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎవరెస్ట్ శ్రేణుల్లో గత 30 ఏళ్లలోనే 2 వేల సంవత్సరాలకు సంబంధించిన మంచు కరిగిపోయిందని పరిశోధకులు తేల్చారు.

భూతాపంతో భారీ నష్టం..

భూతాపాన్ని 1.5 డిగ్రీల వద్ద కట్టడి చేయడంలో ప్రపంచ దేశాలన్నీ విఫలమయ్యాయి. ఫలితంగా సెప్టెంబర్ 17న భూతాపం 2 డిగ్రీల మార్కును చేరుకుంది. ఇదే పరిస్థితి కొనసాగితే హిందూకుష్ హిమానీ నదాలు 2100వ సంవత్సరం నాటికి 30 నుంచి 50 శాతం మేర కనుమరుగవుతాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా భూతాపం 3 డిగ్రీల మార్కుకు చేరితే నేపాల్, భూటాన్‌లలో 75 శాతం మేర మంచు కరిగిపోయే ప్రమాదముంది. అదే 4 డిగ్రీలకు పెరిగితే నష్టం 80 శాతానికి చేరుకుంటుంది.

పెరూలో దారుణ పరిస్థితి..

ప్రపంచంలోని ఉష్ణమండల హిమానీనదాల్లో 68 శాతం పెరూలో ఉన్నాయి. గత ఆరు దశాబ్దాల్లో తలెత్తిన వాతావరణ మార్పుల వల్ల పెరూలోని హిమానీనదాల వైశాల్యం సగానికి పైగా తగ్గిపోయింది. 2016- 2020 మధ్య తలెత్తిన వాతావరణ మార్పులతో 175 హిమానీనదాలు అంతరించిపోయినట్టు పెరూవియన్ శాస్త్రవేత్తలు తేల్చారు. ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించి తాజా పరిస్థితిని అంచనా వేస్తున్నారు. పెరూలోని కొన్ని పర్వత శ్రేణుల్లో ప్రస్తుతం 1,050 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోనే మంచు ఉంది. 1962వ సంవత్సరంలో 2,399 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో మంచు ఉండేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భూతాపం ఇలాగే కొనసాగితే పెను వినాశనం తప్పదని వారు హెచ్చరిస్తున్నారు.

చంద్రబాబు అలియాస్ కన్నాల బాబు

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని ధ్వజం



గుడ్లవల్లేరు: రెండెకరాలున్న చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఖజానాకు కన్నం వేసి రూ.లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టాడని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ధ్వజమెత్తారు. అందుకే చంద్రబాబు అలియాస్ కన్నాల బాబుగా ప్రసిద్ధి చెందాడని ఎద్దేవా చేశారు. అంగలూరులో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సభకు మచిలీపట్నం ఎంపీ బాలశౌరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభలో కొడాలి నాని మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని మొత్తం దోచేసిన చంద్రబాబును జైలుకు పంపకూడదని టీడీపీ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బాబు నీతివంతుడైతే రూ.20వేల కోట్ల హెరిటేజ్ కంపెనీ, సింగపూర్ హోటల్ తదితర రూ.లక్షల కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. 74 ఏళ్లు వస్తే అరెస్టు చేయకూడదా? వయసు పెరిగిందని, దోమలు కుడుతున్నాయని సానుభూతి కోసం ప్రజల్లోకి వెళ్లి టీడీపీ నాయకులు అభాసు పాలయ్యారని చెప్పారు. తప్పు చేసే బాబును శిక్షించకుండా ఉండేందుకు ఆకాశం నుంచి ఏమైనా ఊడి పడ్డాడా అని ప్రశ్నించారు. బాబు చెప్పేవన్నీ 420 మాటలేనని చెప్పారు. బాబు, పవన్ సింగిల్‌గా పోటీ చేస్తే ఎలాగో గెలవలేరనే జట్టుకట్టి.. రామోజీ, రాధాకృష్ణ, పచ్చ మీడియాను కూడగట్టుకున్నారన్నారు. ప్రజలకు సంక్షేమాభివృద్ధిని అందించే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని కోరారు. ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక, కేడీసీసీ చైర్మన్ తాతినేని పద్మావతి పాల్గొన్నారు.

అతడు టీడీపీ క్రియాశీలక కార్యకర్తే..

- చంద్రబాబుతో దిగిన ఫొటోలు, ఆ పార్టీలో సభ్యత్వ కార్డే ఇందుకు సాక్ష్యం
- దళిత యువతిని మోసం చేసిన కేసులో నిందితుడు చల్లాను కాపాడేందుకు టీడీపీ విఫలయత్నం



టీడీపీలో క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉన్న లక్ష్మీనారాయణ

పట్నంబజారు(గుంటూరు ఈస్ట్): దళిత యువతిని మోసం చేసి.. అత్యాచారం చేసిన కేసులో నిందితుడిని పట్టుకునేందుకు వెళ్లిన పోలీసులతో 'అసలు అతను మా వాడు కాదు.. టీడీపీతో అతనికి ఎలాంటి సంబంధం లేదు.. పోలీసులు కావాలనే బురదజల్లుతున్నారు..' అంటూ శుక్రవారం టీడీపీ నేతలు చేసిన బుకాయింపులు వట్టిదేనని తేలింది. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుతో నిందితుడు దిగిన ఫొటోలు, పార్టీలో అతని గుర్తింపు కార్డు.. నిందితుడు చల్లా లక్ష్మీనారాయణ టీడీపీలో క్రియాశీలక కార్యకర్తేనని నిరూపిస్తున్నాయి. స్వర్ణభారతీనగర్‌కు చెందిన చల్లా లక్ష్మీనారాయణ కృష్ణా జిల్లా పెనమలూరు మండలం యనమలకుదురుకు చెందిన దళిత యువతిని పెళ్లి చేసుకుంటానని చెప్పి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అతనికి పెళ్లయిందన్న విషయం తెలుసుకున్న బాధితురాలు పెదకాకాని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు వచ్చిన కానిస్టేబుళ్లు ఇర్ఫాన్, మణిప్రసాద్‌లపై దాడి చేయటంతో పాటు గుంటూరులోని టీడీపీ కార్యాలయం గదిలో కట్టేసే ప్రయత్నం చేసిన విషయం తెలిసిందే. టీడీపీ కార్యకర్త కాదని హడావుడి సృష్టించిన ఆ పార్టీ నేతలు ఇప్పుడేం సమాధానం చెబుతారని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిందితుడైన లక్ష్మీనారాయణను కాపాడేందుకు టీడీపీ నేతలు చేసి ప్రయత్నాలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

• తెలంగాణ

కాంగ్రెస్‌తోనే ప్రజల రాజ్యం

ప్రియాంకా గాంధీ

సాక్షి ప్రతినిధి, ఖమ్మం: కాంగ్రెస్ పార్టీ మాత్రమే తెలంగాణలో ప్రజల రాజ్యాన్ని ఏర్పాటు చేస్తుందని, ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ఆ పార్టీ అగ్రనేత ప్రియాంకాగాంధీ పేర్కొన్నారు. శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా పాలేరు, ఖమ్మం, సత్తుపల్లి నియోజకవర్గాల్లో రోడ్డు షోలలో, మధిరలో నిర్వహించిన విజయభేరి సభలో ప్రియాంకాగాంధీ ప్రసంగించారు. బీజేపీ తెలంగాణలో లేదని, బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వడానికే వస్తోందన్నారు.

• తెలంగాణ

అధికారం ఇస్తే బీసీ సీఎం

ప్రధాని మోదీ



సాక్షి, కామారెడ్డి/సాక్షి, రంగారెడ్డి జిల్లా: తెలంగాణ అంతటా బీజేపీ గాలి వీస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో నిర్వహించిన సకల జనుల సంకల్ప సభల్లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బీఆర్ఎస్ నుంచి విముక్తి కోసం బీజేపీ వైపు ఆశగా చూస్తున్నారని అన్నారు. ఏడు దశాబ్దాల కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా ప్రజలు విముక్తి కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కామారెడ్డిలో సీఎం కేసీఆర్, పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిలను ఓడించి వారికి గుణపాఠం చెప్పాలని కోరారు. తెలంగాణకు బీసీని సీఎం చేస్తామని చెబుతున్నామని, అధికారం అప్పగిస్తే చెప్పినట్లు బీసీని సీఎం చేసి తీరుతామని స్పష్టం చేశారు. దళితుణ్ణి తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా చేస్తానన్న కేసీఆర్.. మోసం చేసి, సీఎం కుర్చీని కబ్జా చేశారని విమర్శించారు. సామాజిక న్యాయం బీజేపీతోనే సాధ్యమని చెప్పారు.

బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్యే పోటీ

రాహుల్‌గాంధీ



సాక్షి ప్రతినిధి, కరీంనగర్/ సాక్షి ప్రతినిధి, నిజామాబాద్/సాక్షి, ఆదిలాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే పోటీ అని.. బీజేపీ, ఎంఐఎం తెరవెనుక బీఆర్ఎస్‌కు సాయం చేస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్‌ను, కేంద్రంలో బీజేపీని గద్దెదింపుతామని.. ఆ దిశగా కేసీఆర్‌ను ఓడించడం తమ తొలి అడుగు అవుతుందని చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తొలిరోజే ఆరు గ్యారంటీలను ఆరు చట్టాలుగా మారుస్తామని హామీ ఇచ్చారు. శనివారం సిరిసిల్ల జిల్లా వేములవాడ, నిజామాబాద్ జిల్లా బోధన్, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించి కాంగ్రెస్ విజయభేరి సభల్లో రాహుల్ గాంధీ మాట్లాడారు. "తెలంగాణతో మాది రాజకీయ బంధం కాదు. కుటుంబ బంధం. పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసి కూడా సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు. కానీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడి అవినీతికి పాల్పడింది. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టులోనే రూ.లక్ష కోట్ల కుంభకోణం జరిగింది" అని ధ్వజమెత్తారు.

క్లుప్తంగా...

ఎయిమ్స్‌లో వైద్యుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్



సాక్షి, అమరావతి: సీనియర్, జూనియర్ రెసిడెంట్స్ పోస్టుల భర్తీకి మంగళగిరి ఎయిమ్స్ శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది. 32 విభాగాల్లో 77 సీనియర్ రెసిడెంట్ వైద్యుల పోస్టులను ఇంటర్వ్యూల ద్వారా భర్తీ చేయనున్నారు. అలాగే 35 జూనియర్ రెసిడెంట్ పోస్టులను సైతం భర్తీ చేయనున్నట్టు ఎయిమ్స్ ఓ ప్రకటనలో పేర్కొంది. సీనియర్ రెసిడెంట్స్ పోస్టులకు డిసెంబర్ 15న ఇంటర్వ్యూ నిర్వహించనుండగా, జూనియర్ రెసిడెంట్ పోస్టులకు డిసెంబర్ 14 పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. పూర్తి వివరాలకు https://www.aiimsmangalagiri.edu.in/ వెబ్‌సైట్‌లోని రిక్రూట్‌మెంట్స్ విభాగంలో చూడవచ్చు.

సేంద్రియ సాగు పరిశీలనకు అంతర్జాతీయ బృందం రాక

27, 28న రాయలసీమలో పర్యటన



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను అధ్యయనం చేసేందుకు కన్సల్టేటివ్ గ్రూప్ ఆన్ ఇంటర్నేషనల్ అగ్రికల్చర్ రీసెర్చ్ శాస్త్రవేత్తల బృందం ఈ నెల 27, 28 తేదీల్లో పర్యటించనుంది. బృందంలో కెన్యా, జింబాబ్వే, సెనెగల్, బుర్కినా ఫాసో, ట్యునీషియా, పెరూ, లావోస్ తదితర దేశాలకు చెందిన 60 మంది శాస్త్రవేత్తలు ఉన్నారు. వీరితో పాటు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సిరాడ్, వరల్డ్ ఫిష్, అలయన్స్ బయోడైవర్సిటీ, ఇక్రిశాట్, అంతర్జాతీయ నీటి యాజమాన్య సంస్థ, ఓఈపీ, ఇనెరా, సింటీ సంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. ఈ బృందం 5 గ్రూపులుగా విడిపోయి చిత్తూరు, అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని 9 గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేస్తుంది.

ట్రిపుల్ ఐటీలకు నూతన డైరెక్టర్లు

వర్సిటీ రిజిస్ట్రార్ గోపాలరాజు

నూజివీడు: రాష్ట్రంలోని ఆర్జీయూకేటీ పరిధిలోని నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలకు నూతన డైరెక్టర్లను నియమించినట్టు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ఎస్ఎస్‌వీ గోపాలరాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్‌గా వరంగల్ ఎన్ఐటీ ప్రొఫెసర్ ఆచార్య చంద్రశేఖర్ (సివిల్), ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్‌గా జేఎన్‌టీయూ హైదరాబాద్ ప్రొఫెసర్ ఆచార్య గుప్తా (మెకానికల్), ఒంగోలు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్‌గా చదలవాడ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ప్రొఫెసర్ ఆచార్య భాస్కర్ పటేల్ (మెకానికల్), శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ డైరెక్టర్‌గా గీతం యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఆచార్య బాలాజీ (సివిల్)లను సెర్చ్ కమిటీ ఎంపిక చేసిందని పేర్కొన్నారు.

రాష్ట్రాల ఆదాయాన్నే కేంద్రం తిరిగి ఇస్తోంది

మంత్రి గుడివాడ అమర్‌నాథ్



కశింకోట: రాష్ట్రాల నుంచి వచ్చే ఆదాయాన్నే కేంద్రం తిరిగి రాష్ట్రాలకు ఇస్తుంటే.. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి చెప్పడం విడ్డూరంగా ఉందని పరిశ్రమలు, వాణిజ్య, ఐటీ శాఖల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఎద్దేవా చేశారు. శనివారం అనకాపల్లి జిల్లా కశింకోటలో మీడియాతో మాట్లాడుతూ.. పురందేశ్వరి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిలా కాకుండా టీడీపీ అధినేత చంద్రబాబు ఆవహించిన విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో బోట్లు కాలిపోయి మత్స్యకారులు నష్టపోతే కేవలం 72 గంటల లోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధితుల కుటుంబాలకు రూ.7.50 కోట్ల పరిహారాన్ని అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. టీడీపీ తోక పార్టీ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ రాజకీయం చేయడానికి రావడం శోచనీయమన్నారు. ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి పాల్గొన్నారు.

మన గిరిజన విద్యార్థులకు అమెరికా పిలుపు

▶ మొదటి పేజీ తరువాయి

ఉన్నవ షకీన్‌కుమార్‌కు అమెరికాలోని నేషనల్ నానో టెక్నాలజీ కో-ఆర్డినేషన్ ఆఫీస్ డైరెక్టర్ బ్రాండెన్ బ్రో లేఖ రాశారు. అమెరికన్ ప్రెసిడెంట్ జో బైడెన్ సలహాదారు ఆరతి ప్రభాకర్, మాజీ ప్రెసిడెంట్ బిల్ క్లింటన్ సలహాదారు డాక్టర్ నీల్ లేన్ వంటి ప్రముఖులను గిరిజన విద్యార్థులు కలిసే అవకాశం ఉంటుందని ఆ లేఖలో పేర్కొనడం గమనార్హం.

'సీఎస్‌డబ్ల్యూ-68'కు ఆహ్వానం

వచ్చే ఏడాది మార్చి 11 నుంచి 22 వరకు అమెరికాలో నిర్వహించనున్న కమిషన్ ఆన్ ది స్టేటస్ ఆఫ్ ఉమెన్ 68వ వార్షికోత్సవం (సీఎస్‌డబ్ల్యూ-68)లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పది మంది గిరిజన విద్యార్థుల బృందాన్ని పంపాలని మరో ఆహ్వానం కూడా అందింది. సీఎస్‌డబ్ల్యూ-68లో భాగంగా నిర్వహించే సమావేశాల్లో అంతర్జాతీయ ప్రమాణాలు, విధానాలు, సవాళ్లు, కార్యాచరణ వంటి అంశాలపై చర్చించనున్నారు.

ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. వివరించే కార్యక్రమంలో భాగంగా..



శ్రీకాకుళం జిల్లా కె.శాసనాం గ్రామంలో పథకాల బ్రోచర్ అందిస్తున్న జేసీఎస్ కన్వీనర్ పురుషోత్తమరెడ్డి



తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



ఏలూరు జిల్లా చక్రదేవరపల్లి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ మండల నేతలు



తిరుపతి జిల్లా వెంకటగిరిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



పల్నాడు జిల్లా బొల్లవరంలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సాహితీ కన్‌స్ట్రక్షన్ కంపెనీ భారీ మోసం

- ఫ్లాట్లు, విల్లాల పేరుతో భారీ మొత్తంలో వసూలు
- కొనుగోలుదారులకు అప్పగించకుండా అజ్ఞాతంలోకి..
- మంగళగిరి పోలీసులను ఆశ్రయించిన బాధితులు
- హైదరాబాద్‌లోనూ 15 వందల మందికి పైగా శఠగోపం



కాజ జాతీయ రహదారి పక్కన నిర్మాణంలో వున్న సాహితీ కన్‌స్ట్రక్షన్ అపార్ట్‌మెంట్లు, విల్లాలు

మంగళగిరి: సినీ నటులతో బ్రోచర్లు ప్రారంభం.. కార్పొరేట్ తరహాలో ప్రకటనలు.. సినీ నటుల సమక్షంలోనే ప్లాట్ల కేటాయింపు.. ఇంద్రభవనాలను తలపించేలా గ్రాఫిక్స్ తదితర ప్రచారాస్త్రాలతో హోరెత్తించిన ఓ సంస్థ కొనుగోలుదారులకు భారీ ఎత్తున శఠగోపం పెట్టింది. ఇప్పటికే హైదరాబాద్‌లో 15 వందల మంది కొనుగోలుదారుల నుంచి డబ్బులు వసూలు చేసి బోర్డు తిప్పేసిన ఈ సంస్థ.. గుంటూరు జిల్లా కాజా వద్ద కూడా వెంచర్ వేసి మోసం చేసేందుకు ప్రయత్నించడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించిన ఘటన వెలుగుజూచింది. వివరాల్లోకి వెళితే.. సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బూదాటి లక్ష్మీ నారాయణ హైదరాబాద్‌లోనూ, మంగళగిరి మండలం కాజా వద్ద వెంచర్ వేశారు. పలువురు సినీ నటులతో ప్రచారం చేయడం, సినీ నటులు ప్లాట్లు కొన్నట్లుగా చెప్పడంతో కృష్ణా, గుంటూరు జిల్లాలు, హైదరాబాద్‌తో సహా రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది కొనుగోలుదారులు ప్లాట్లు, విల్లాస్‌ను కొనుగోలు చేసేందుకు కోట్ల రూపాయలు అడ్వాన్స్‌గా చెల్లించారు.

రిజిస్ట్రేషన్ చేయకుండా ముప్పు తిప్పలు..

హైదరాబాద్‌కు చెందిన పి. శ్రీధర్ అనే వ్యక్తి తన కుమార్తెల కోసం రెండు విల్లాలు కొనుగోలు చేసేందుకు రూ.కోటీ 80 లక్షలు చెల్లించారు. త్వరలోనే విల్లాలు పూర్తి చేసి అప్పగిస్తామని డబ్బులు తీసుకునేటప్పుడు చెప్పిన లక్ష్మీనారాయణ కనీసం స్థలాలను కూడా కొనుగోలు దారుల పేరిట రిజిస్టర్ చేయలేదు. 2020జూన్‌లో బాధితులు లక్ష్మీనారాయణను కలిసి రిజిస్ట్రేషన్ అన్నా చేయాలని.. లేనిపక్షంలో డబ్బులు తిరిగి చెల్లించాలని కోరగా.. రెండు ప్రామిసరీ నోట్లు, రూ.90 లక్షల చొప్పున రెండు యూనియన్ బ్యాంకు చెక్కులను ఇచ్చి 2022 అక్టోబర్‌లో బ్యాంకులో వేసుకోమని చెప్పారు. అయితే ఆ రెండు చెక్కులు బౌన్స్ కావడంతో బాధితులు లక్ష్మీనారాయణ కోసం హైదరాబాద్ వెళ్లారు. అయితే ఇలానే పలువురిని మోసగించిన కేసులో హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు అప్పటికే లక్ష్మీనారాయణను అరెస్టు చేసి జైలుకు పంపారు. జైలు నుంచి వచ్చిన తర్వాత కూడా డబ్బులు ఇస్తానంటూ వాయిదాలు వేసుకుంటూ వచ్చిన లక్ష్మీనారాయణ ఆ తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఇదిలా ఉండగా.. సాహితీ సంస్థకు చెందిన వెంచర్‌ను ఆయన బంధువు బుచ్చిబాబు హాలాయుధా ఇన్‌ఫ్రా ప్రైవేటు లిమిటెడ్ పేరుతో నడుపుతున్నట్లు తెలుసుకున్న బాధితులు అతనిని సంప్రదించారు. గతంలో జరిగిన లావాదేవీలకు తనకు సంబంధం లేదంటూ సమాధానం ఇవ్వడంతో బాధితులు తాజాగా పోలీసులను ఆశ్రయించారు. కాగా, ఈ సంస్థ ప్రతినిధులు గత ప్రభుత్వ హయాంలో కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన పలువురు తెలుగుదేశం నేతలకు వాటాలు ఇవ్వడంతో పాటు 2019 ఎన్నికల్లో మంగళగిరిలో పోటీ చేసిన నారా లోకేశ్ ఎన్నికలకు సైతం భారీ మొత్తంలో చందాలిచ్చినట్లు తెలుస్తున్నది.



బూదాటి లక్ష్మీనారాయణ

దేశవ్యాప్తంగా ప్రచారోద్యమం

- గృహ హింస, బాల్య వివాహాల నివారణకు కేంద్రం ప్రత్యేక కార్యక్రమాలు
- ఏపీలో వీటి నియంత్రణకు నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు
- దిశ యాప్, ప్రత్యేక పోలీస్‌స్టేషన్ల ద్వారా మహిళలకు రక్షణ
- బాల్య వివాహాల కట్టడికి అవగాహన కార్యక్రమాలు

సాక్షి, అమరావతి: మహిళలపై గృహహింస, బాల్య వివాహాల కట్టడి, బాలికా విద్యకు ప్రోత్సాహం, గర్భిణులు, చిన్నపిల్లల్లో రక్తహీనత నివారణ తదితర అంశాలపై కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నాలుగు వారాలపాటు ప్రచారోద్యమం నిర్వహించబోతోంది. వారానికి ఒక్కో అంశంపై నిర్వహించే ఈ ప్రచారోద్యమం శనివారం ఏపీలో ప్రారంభమవ్వగా సెర్ప్ సీఈవో ఇంతియాజ్ పాల్గొన్నారు. ఈ ప్రచార కార్యక్రమాలు డిసెంబర్ 22 వరకు కొనసాగనున్నాయి. ఏపీలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ నోడల్ శాఖగా వ్యవహరిస్తుంది. వివిధ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాలు చేపట్టనుంది. ఏపీలో దాదాపు కోటి మందికి పైగా మహిళలు ఉన్న పొదుపు సంఘాల ద్వారా శనివారం నుంచి డిసెంబర్ 1 వరకు గృహహింసకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పిస్తారు. విద్యా సంస్థల్లో అమ్మాయిల పట్ల వివక్ష నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తారు. బాల్య వివాహాల కట్టడికి డిసెంబర్ 2 నుంచి 8 వరకు పొదుపు సంఘాల స్థాయిలో చైతన్యం కలిగించడంతో పాటు ప్రతిజ్ఞ చేయిస్తారు. గ్రామ, మండల స్థాయిలో ముగ్గురేసి సభ్యులతో కమిటీలుగా ఏర్పడతారు. గర్భిణులు, చిన్న పిల్లల్లో రక్తహీనత నివారణకు డిసెంబర్ 9 నుంచి 15 వరకు గ్రామ సమాఖ్య వీవోఏ, ఏఎన్ఎంల ఆధ్వర్యంలో పోషకాహార అలవాట్లపై అవగాహన కల్పిస్తారు. డిసెంబర్ 16 నుంచి 22 వరకు గ్రామ సమాఖ్య వీవోఏలు.. గ్రామ, వార్డు వలంటీర్లతో కలిసి విద్యకు దూరమైన అమ్మాయిలను గుర్తించి.. తిరిగి స్కూళ్లలో, కాలేజీల్లో చేర్పిస్తారు.

రాష్ట్రంలో నాలుగేళ్లుగా అనేక చర్యలు..

రాష్ట్రంలో వైఎస్ జగన్ ప్రభుత్వం గత నాలుగేళ్లుగా గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా మహిళలు, బాలికల సంరక్షణ కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. గృహ హింస, లింగ వివక్ష, బాల్య వివాహాల కట్టడితో పాటు అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామ, వార్డు సచివాలయంలో మహిళా సంరక్షణాధికారులను నియమించింది. మహిళా సంరక్షణాధికారుల ఆధ్వర్యంలో దాదాపు 5,500 బాల్య వివాహాలను అడ్డుకున్నారు. ఏటా విద్యా సంవత్సరం ఆరంభంలో వలంటీర్లు, సచివాలయాల సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి.. చదువులకు దూరమైన వారిని గుర్తించి.. తిరిగి బడులకు పంపిస్తున్నారు. దిశ యాప్, ప్రత్యేక పోలీస్‌స్టేషన్ల ద్వారా మహిళలపై హింసను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది.

'సోలార్'పై వక్రించిన ఈనాడు కథ

సోలార్ పవర్ ప్రాజెక్టులపై శుద్ధ అబద్ధాలతో ఈనాడు కథనం ● చంద్రబాబు హయాంలోనే 750 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టులు కట్టబెట్టింది

- వాటి టెండర్లు, ఒప్పందాలన్నీ చేసింది కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీ
- ఇవన్నీ జరిగింది 2018, 2019 సంవత్సరాల్లో బాబు సీఎంగా ఉన్నప్పుడే
- వీటిలో 250 మెగావాట్ల ప్రాజెక్టు పొందిన ఎస్పీ ఎనర్జీ సెవెన్‌ను టేకోవర్ చేసిన అదానీ సంస్థ
- ఇందులో అదానీకి ప్రత్యేకంగా కలిగిన లబ్ధి ఏమీ లేదు
- కోర్టుల్లో వ్యాజ్యాలతో కాలయాపన చేసిందీ కంపెనీలే
- ఆ వ్యాజ్యాలను పరిష్కరించి, ప్రాజెక్టులను అమల్లోకి తెస్తున్నది జగన్ సర్కారు
- చంద్రబాబు ప్రభుత్వంలో మార్కెట్ ధరలకు మించి విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు
- దానివల్ల విద్యుత్ సంస్థలపై ఏటా అదనంగా రూ.3,500 కోట్లు భారం
- ఈ భారాన్ని 25 ఏళ్లు భరించాలి
- అందుకే అసెంబ్లీ సాక్షిగా విమర్శించిన అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం జగన్
- అలాంటి తప్పు మళ్లీ జరగకుండా సీఎం జగన్ చర్యలు
- ఇప్పుడు యూనిట్ రూ.2.49కే సెకీ నుంచి 7 వేల మెగావాట్ల సౌర విద్యుత్ సేకరణ
- ఏటా దాదాపు రూ.3,750 కోట్లు ఆదా
- ఈ వాస్తవాలను విస్మరించి ప్రజలను తప్పుదోవ పట్టించిన ఈనాడు
- 'సెకీ'తో ఒప్పందం వల్ల వ్యవసాయానికి ఢోకా లేకుండా కరెంటు



సాక్షి, అమరావతి: కడప అల్ట్రా మెగా సోలార్ పార్క్ వద్ద సోలార్ పవర్ ప్రాజెక్టులకు టెండర్లు పిలిచి, వాటిని కంపెనీలకు అప్పజెప్పింది కేంద్ర ప్రభుత్వ సంస్థ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ). అదీ టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు హయాంలోనే జరిగింది. ఒప్పందాలూ అప్పుడే జరిగాయి. ఆ ప్రాజెక్టులు పొందిన సంస్థల్లో అదానీ లేదు. 250 మెగావాట్ల ప్రాజెక్టు పొందిన ఓ సంస్థను అదానీ సంస్థ గతంలో ఎప్పుడో టేకోవర్ చేసింది. అయినా రామోజీరావు వక్రబుద్ధితో సీఎం జగన్ ప్రభుత్వంపై బురద చల్లుతూ 'అదానీ అయితే ఓకే' శీర్షికన శనివారం ఈనాడులో తప్పుడు కథనం అచ్చేశారు. నాలుగేళ్లుగా ప్రాజెక్టులు అమలు కాకపోవడానికి కోర్టుల్లో వ్యాజ్యాలు వేసిన కంపెనీలే కారణమైనా సీఎం జగన్ సర్కారే కారణమంటూ మరో బండ వేసే ప్రయత్నం చేశారు. నిజానికి డిస్కంలు కోరిన వెంటనే ప్రాజెక్టులు త్వరగా ప్రారంభించేలా వైఎస్ జగన్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కోర్టు వ్యాజ్యాల నుంచి అందరూ తప్పుకునేలా కృషి చేసి, ప్రాజెక్టులను శంకుస్థాపన వరకు తెచ్చింది. వీటన్నింటినీ విస్మరించి.. కనీస ఆలోచన, జ్ఞానం లేకుండా అసత్యాలతో, ప్రజలను పూర్తిగా తప్పుదారి పట్టించేలా కథనాన్ని అచ్చేసింది ఈనాడు. ఈ ప్రాజెక్టులు, వాటి వ్యవహారాలపై అసలు వాస్తవాలను ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏపీఎస్‌పీసీఎల్) ఎండీ, సీఈవో డాక్టర్ ఎం.కమలాకర్‌బాబు వెల్లడించారు. ఇది ఏ ఒక్కరి లబ్ధి కోసమో చేసింది కాదని స్పష్టం చేశారు. సోలార్ ప్రాజెక్టుల కోసం మైలవరం వద్ద 3 వేల ఎకరాలకు పైగా భూమిని సిద్ధంగా ఉంచినప్పటికీ, సోలార్ పవర్ డెవలపర్ (ఎస్‌పీడీ)లు కాలయాపన చేశారని, ఈ వాస్తవాలను దాచి ప్రభుత్వంపై బురద జల్లేందుకు ఈనాడు కట్టుకథలు అల్లడంలో అర్థం లేదని ఆయన స్పష్టం చేశారు. ఆయన తెలిపిన వాస్తవాలివీ..

ఈ ప్రాజెక్టుల 'కథ' ఇదీ..

చంద్రబాబు ప్రభుత్వం హయాంలో కడప అల్ట్రా మెగా సోలార్ పార్క్ వద్ద ఒక్కోటీ 250 మెగావాట్ల సామర్థ్యం గల మూడు సోలార్ ప్రాజెక్టులకు టెండర్లను సెకీ 2018 జూలై 6నే పూర్తి చేసింది. వీటిలో ఎస్పీ ఎనర్జీ సెవెన్ లిమిటెడ్ 250 మెగావాట్ల ప్రాజెక్టు ఒక దానిని దక్కించుకుంది. ప్రాజెక్టు విలువ దాదాపు రూ. 1,250 కోట్లు. మిగతా రెండు ప్రాజెక్టులను మరో రెండు కంపెనీలు పొందాయి. ఆ తరువాత ఎస్పీ ఎనర్జీ సెవెన్ సంస్థను అదానీ సంస్థ టేకోవర్ చేసింది. డిస్కంలతో ఒప్పందాలు కూడా 2018 జూలై 27నే పూర్తి చేశారు. టారిఫ్‌ను అనుమతించాలని 2019 ఫిబ్రవరిలో విద్యుత్ నియంత్రణ మండలిని డిస్కంలు కోరాయి. సెకీ, ఎస్‌పీడీలు, ఎస్‌పీడీలకు ఏపీఎస్‌పీసీఎల్‌కు మధ్య ఒప్పందాలు 2019 మార్చికి పూర్తయ్యాయి. అంటే ఇదంతా చంద్రబాబు సీఎంగా ఉండగానే జరిగాయి. ఆ తర్వాత చట్టపరమైన ప్రక్రియలు పూర్తి చేసేలోగానే ఎస్‌పీడీలు వివిధ రకాల కారణాలతో న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. అంటే ఈ నాలుగేళ్ల కాలయాపన ఎస్‌పీడీలదే గానీ ప్రభుత్వంది కాదన్నది సుస్పష్టం. వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వీటన్నింటినీ పరిష్కరించి, ప్రాజెక్టులు అమలయ్యేందుకు చర్యలు చేపట్టింది.

బాబు తప్పిదాన్ని మోయక తప్పదు

చంద్రబాబు ప్రభుత్వంలో జరిగిన ఈ టెండర్లు, ఒప్పందాలను ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం అనుసరించక తప్పదు. లేదంటే రాష్ట్ర ఖజానా నుంచి పెద్ద మొత్తంలో ఆ సంస్థలకు డబ్బు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. 750 మెగావాట్ల సామర్థ్యం గల ఈ ప్రాజెక్టులకు వన్ టైమ్ డెవలప్‌మెంట్ చార్జీలు, లాండ్ లీజు చార్జీల కింద 2018-19 ఆర్థిక సంవత్సరంలోనే టెండర్ దక్కించుకున్న సంస్థలు రూ.309.39 కట్టేశాయి. ఈ మొత్తంలో డెవలప్‌మెంట్ చార్జీల కింద మెగావాట్‌కు రూ.41.2 లక్షలను ఒక్కో సంస్థ చెల్లించింది. లాండ్ లీజ్ చార్జీలుగా మెగావాట్‌కు మరో రూ.5 వేలు చెల్లించాయి. ఇవిగాక యాన్యువల్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ చార్జీల కింద మెగావాట్‌కు రూ.3.2 లక్షలు కట్టాయి. లోకల్ ఏరియా డెవలప్‌మెంట్ చార్జీగా మెగావాట్‌కు రూ.1 లక్ష ఇచ్చేందుకు ఒప్పుకున్నాయి. వాటితో సబ్ స్టేషన్లు, లైన్ల నిర్మాణం, స్థానిక ప్రాంతాల అభివృద్ధి జరిగింది. పైగా, కేంద్ర పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్టులకు గ్రాంట్ కింద రూ. 54 కోట్లను ఏపీఎస్పీసీఎల్‌కు ఇచ్చింది. ఇప్పుడు ప్రాజెక్టులను కంపెనీలకు అప్పగించి ప్రారంభించకపోతే ఈ మొత్తం డబ్బును వడ్డీతో సహా తిరిగివ్వాలి. అదీగాక ఏపీ ఈఆర్సీ ఆమోదంతో కుదుర్చుకున్న పీపీఏలన్నింటినీ ప్రభుత్వం కొనసాగించాల్సిందే. అందువల్ల ఇప్పుడు వీటిని కాదనడానికి లేదు. పైగా, మొత్తం 750 మెగావాట్లలో ఎస్పీ ఎనర్జీ సెవెన్ లిమిటెడ్‌కు వచ్చింది 250 మెగావాట్ల ప్రాజెక్టు. అంటే ఆ సంస్థను టేకోవర్ చేసిన అదానీ సంస్థకు ఈ ప్రాజెక్టులో ఉన్నది మూడో వంతు మాత్రమే. ఇందులో అదానీకి కొత్తగా జరిగే లబ్ధి ఏమీ లేదు.

నష్టం జరిగిందనడంలో అర్థం లేదు

గత నాలుగేళ్లలో సోలార్ ధరలు ఇంచుమించు ఒకేలా ఉన్నాయి. ప్రతి ప్రాజెక్టుకి నిర్దిష్ట పరిస్థితులు ఉంటాయి. వీటిని పరిగణనలోకి తీసుకుని మాత్రమే ధరను నిర్ణయించాలి. నష్టం జరిగిందని చెప్పడంలో అర్థం లేదు. సోలార్ ప్రాజెక్టుల వల్ల మైలవరం ప్రాంతం అభివృద్ధితో పాటు సంప్రదాయేతర విద్యుత్ అందుబాటులోకి వస్తుంది. కర్బన ఉద్గారాలు తగ్గుతాయి. బహిరంగ మార్కెట్‌లో యూనిట్ రూ.6 నుంచి రూ.12కు కొనే బదులు గ్రీన్ పవర్‌ను యూనిట్ రూ.2.70కి కొనడం వల్ల డిస్కంలకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుంది.

జగన్ ప్రభుత్వంలో అంతా పారదర్శకంగానే..

వైఎస్ జగన్ ప్రభుత్వం రాగానే ప్రతి పనినీ, ప్రతి ప్రాజెక్టునూ పారదర్శకంగా, అవినీతి రహితంగా, ప్రజలకు మేలు చేకూరే విధంగానే చేపడుతోంది. అందుకోసం న్యాయ సమీక్ష, రివర్స్ టెండరింగ్ పద్ధతులు ప్రవేశపెట్టింది. ఇవి దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందాయి. ఏ ప్రాజెక్టు కోసమైనా అర్హత ఉన్న ఎవరైనా టెండర్ ద్వారా పోటీ పడవచ్చు. ఆ టెండర్లను న్యాయ సమీక్షకు పంపి, క్లియరెన్స్ వస్తేనే కేటాయిస్తున్నారు. అంత పారదర్శకంగా టెండర్ ప్రక్రియ నిర్వహిస్తుంటే, ఒక కంపెనీకి లబ్ధి చేకూరుస్తున్నారంటూ ఈనాడు చేస్తున్న ఆరోపణలు సత్యదూరమే.

ఎక్కువ ధరకు కొన్నదే బాబు ప్రభుత్వం.. ఆదా చేస్తున్నది జగన్ సర్కారు

వాస్తవానికి ప్రైవేటు విద్యుత్ కంపెనీలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూర్చేందుకు ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పీపీఏలు) చేసుకున్నదే చంద్రబాబు ప్రభుత్వం. ఈ విషయంలో చంద్రబాబుకు పెద్ద చరిత్రే ఉంది. బాబు ప్రభుత్వ హయాంలో చేసుకున్న పీపీఏల ధరలకు, ఇప్పుడు ప్రభుత్వం సెకీతో కుదుర్చుకున్న ఒప్పందంలోని ధరలకు పొంతన లేదు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు సగటు ధర కన్నా ఎక్కువకు కొనుగోలు ఒప్పందాలు జరిగాయి. అప్పట్లో సౌర విద్యుత్ యూనిట్ రూ.3.54 ఉంటే రూ.8.90 వెచ్చించారు. దాదాపు 7 వేల మెగా వాట్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందాల వల్ల విద్యుత్ సంస్థలపై ఏటా అదనంగా రూ.3,500 కోట్లు భారం పడుతోంది. వచ్చే 25 ఏళ్ళ వరకు ఈ భారాన్ని విద్యుత్ సంస్థలు భరించాలి. దీనినే అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం వైఎస్ జగన్ అసెంబ్లీలో తప్పుపట్టారు. అలాంటి తప్పు మళ్లీ జరగకుండా సెకీ నుంచి 7 వేల మెగావాట్ల సౌర విద్యుత్‌ను ప్రస్తుతం సగటు ధర యూనిట్‌కు రూ.5.10గా ఉన్నప్పటికీ, యూనిట్ రూ.2.49కే ప్రభుత్వం సేకరిస్తోంది. దీంతో ఏటా దాదాపు రూ. 3,750 కోట్లను ఆదా చేయనుంది. చంద్రబాబు హయాంలో ఎంత ఎక్కువ ధరకు ఒప్పందాలు చేసుకున్నా పట్టని రామోజీ, ఇప్పుడు అతి తక్కువకు విద్యుత్ కొంటుంటే నేరమన్నట్లుగా రాస్తున్నారు. పైగా, ఈ విద్యుత్‌ను పూర్తిగా వ్యవసాయం కోసం రైతులకు ఉచితంగా అందించనుంది. అలా ఇవ్వాలనుకోవడం తప్పంటారా? అన్నదాతలకు సాగు కోసం నీరు ఇవ్వద్దంటారా? మీ తప్పుడు రాతల పరమార్థం అదేగా రామోజీ..!

Published and printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published from Vishnu Motor Plaza,2nd Floor, 31-A, Jawaharlal Nehru Road, Ekkattuthangal, Chennai -600 032 and Printed MNS Printers Private Limited, Survey no. 76/1, Noombal Village, Velappanchavadi, Poonamallee High Road, Chennai - 600 077. Jagati Publications Limited, Survey No.172, Vegata Village, Jadigenalhalli, Hoskote Taluk,Bangaluru Rural Dist, Impression Printing & Packaging Limited, C-18-19-20, Sector -59, Noida, Uttar Pradesh-201 301, Dangat Media Pvt Ltd.,22 Dighe MIDC, Navi Mumbai, Maharashtra- 400708.
Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) RNI No:TNTEL/2008/25943